ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**గురువారము, సెప్టెంబరు 4, 2008**

**12 వ శా. స. XIV స. వాల్యూం -- VIII నంబరు -- 2**

**శక సంవత్సరము – 1930, భాద్రపదం – 13**

**THURSDAY, THE 4th SEPTEMBER, 2008**

**12 L.A. XIV S. VOL-- VIII No. - 2**

**13 - Bhadra, 1930 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ కె. నగేష్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( పదునాల్గవ సమావేశము : ఎనిమిదవ రోజు)
గురు వారము, సెప్టెంబరు **4, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానములను గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

3. ప్రకటన

04-09-08 నాడు మధ్యాహ్నం 3-00 గంటలకు కమిటీ హాలులో జరుగనున్న సెమినార్ గురించి

4. సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

5. జీరో అవర్

6. అర్జీల సమర్పణ

7. ప్రభుత్వ తీర్మానము

" జిరాయితీ పట్టా భూములు గల రైతుల సమస్యల పరిష్కారం కోసం కొల్లేరు వైల్డ్ లైఫ్ శాంక్చుయరీ బౌండరీని +5 ఫీట్ కాంటూర్ నుండి +3 ఫీట్ కాంటూరాకి తగ్గించడం గురించి "

8. చట్టబద్ధ తీర్మానము

1. 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.7 ) (నిరాకరించబడినది)

9. ప్రభుత్వ బిల్లులు

1. 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్ నెం.29 ) (ఆమోదించబడినది)

10. చట్టబద్ధ తీర్మానము

2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధా పరిషత్ (సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.8 ) (నిరాకరించబడినది)

11. ప్రభుత్వ బిల్లులు

2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధా పరిషత్ (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్. నెం.31 ) (ఆమోదించబడినది)

12. చట్టబద్ధ తీర్మానము

3. 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.4 ) (నిరాకరించబడినది)

13. ప్రభుత్వ బిల్లులు

3. 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్ నెం.6 ) (ఆమోదించబడినది)

4. 2008, జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుశిల్ప శాస్త్ర, లలితకళల విశ్వవిద్యాలయం బిల్లు

**(2008/ఎల్.ఎ.బిల్ నెం.4 )** (శాసన పరిషత్తు ఆమోదించిన విధంగా)

(ఆమోదించబడినది)

**14.** చట్టబద్ధ తీర్మానము

**4. 2008,** ఆంధ్రప్రదేశ్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల ఆర్డినెన్సు

**(2008/ఆర్డినెన్సు నెం.13 )** (నిరాకరించబడినది)

**15.** ప్రభుత్వ బిల్లు

**5. 2008,** ఆంధ్రప్రదేశ్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల బిల్లు

**(2008/ఎల్.ఎ.బిల్ నెం.5 )** (శాసన పరిషత్తు ఆమోదించిన విధంగా)

(ఆమోదించబడినది)

**&&&&&**

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Dr Nagam Janardhan Reddy Garu and others regarding non-payment of bills for the past three months to the coolies and bogus job cards to the workers under employment guarantee scheme to the poor agricultural workers in the State and taking up of un-useful and non-quality works that too with unabated corruption, is disallowed.

The second adjournment motion given notice of by Sri E. Rajender Garu and others regarding the need to implement all the assurances given by the Government earlier to the physically handicapped persons, is disallowed.

The third adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the irregularities in implementation of the National Rural Employment Guarantee Scheme which was brought with the support of the left parties in the State and defeating the very purpose of the Scheme is disallowed.

The fourth adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding large scale irregularities and corruption in the implementation of the National Rural Employment Guarantee Scheme in the State, is disallowed.

The fifth adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding corruption in various Government Departments and un-checked political corruption in different on going irrigation projects, allocation of land to private organizations, awarding contracts and corruption in implementation of Government schemes and revealing the same by the C.,A.G. in his letter dated 14th August addressed to the Chief Minister, is disallowed.

The sixth adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the delay in bringing of dead bodies of the workers belonging to Karimnagar and Nizamabad Districts from Dubai due to the negligence of the Ambassador in Dubai, is disallowed.

The seventh and the last adjournment motion given notice of by Sri Gummadi Narsaiah Garu regarding the need to regularisation of the services of contract, outsourcing employees and daily wages labourers working in I.T.D.A. and Tourism Department and also in various Departments in the State is also disallowed.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు " పేదల ఇంట్లో సంక్షోభం, కాంగ్రెస్ ఇంటికే సంక్షేమం" అని, " భూములను అమ్ముకుంటున్న ప్రభుత్వం, కిడ్నీలను అమ్ముకుంటున్న పేదలు, పేదలకు దిక్కేది, వై.ఎస్.కి హద్దేది" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. )

(' సార్, ఆంధ్రజ్యోతి చూసారా సార్ ' అంటూ బి.జె.పి. గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు తమ స్థానం వద్ద నిలబడి ఆంధ్రజ్యోతి పత్రికను ప్రదర్శిస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు )

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ " ఇది కాంగ్రెస్ పార్టీకి జాబ్ కార్డు సార్, పేదలకు కాదు " అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు)

SRI. E. RAJENDER(Kamalapur): Sir, poorest of the poor Sir. అల్లాడుతున్నారు సార్.

MR SPEAKER: Today we have Question Hour now. adjournment notice you have given regarding physically handicapped. Definitely, we can say that the matter can be resolved. Now, on the other adjournment motions regarding employment guarantee scheme దానిపైన మీరు ఏవిధంగా చర్చిస్తారో, నిర్ణయం చేసి చెప్పండి. I am calling Business Advisory Committee. During Tea break, B.A.C. will be convened and this aspect can also be taken up in the B.A.C.

శ్రీ ఈటెల రాజేందర్ : ఇంకా ఇప్పుడెక్కడ బిఏసీ సార్. సమావేశాలు ఇంకా రెండు రోజులే వున్నాయి.

(సార్ కాగ్ వాళ్ళు అసాధారణమైన రీతిలో ఉత్తరం రాసారు సార్, ఆంధ్రజ్యోతి చదివారా సార్ అంటూ బి.జె.పి. కి చెందిన గౌరవ సభ్యులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారు సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER : Kindly cooperate today. బిఏసి మీటింగ్ ఏర్పాటు చేస్తున్నానని చెప్పాను. మీరు ఇచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్‌ని, I am not getting into the Subject. మీరు చెప్పిన మేటర్‌ని హౌస్‌లో చర్చకు ఏవిధంగా తీసుకురావాలనేది, టీ బ్రేక్‌లో బిఏసీ వుంటుంది, అప్పుడు మీరు నిర్ణయం చేయండి. Even Government is giving its nod. I have called for B.A.C. during Tea Break. There are some requests coming to take up further discussions. These matters can be taken up.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): సార్, బిఏసి వద్దన్నారు మీరు. అన్ని విషయాలూ ఇక్కడే చర్చిద్దామన్నారు.

మిస్టర్ స్పీకర్ : మిగతా విషయాలు ఇక్కడ మాట్లాడదాము. కానీ బిఏసీ అనేది మాండేటరి. అది తప్పదు. In B.A.C., you can take it up.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అది కాదు సార్, పేదలకు జాబ్‌కార్డులివ్వకుండా, ప్రభుత్వం పెద్దల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు క్యాష్ కార్డు అయ్యింది సార్. అది చర్చించాలి సార్. డిబేట్ పెట్టండి సార్.

MR SPEAKER: I have called for Business Advisory Committee during tea break. There are some requests coming to take up further discussions. These matters can be taken up.

(అంతరాయం )

Yes, Minister for Legislative Affairs, I have called the Business Advisory Committee during Tea break. There are some.....

డా. కొణిజేటి రోశయ్య : సార్, ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. నేను పదేపదే హౌస్‌లో రిక్వెస్ట్ చేస్తున్నాను. కానీ, వారికి మా మొర చెవికి ఎక్కడం లేదు. సార్, మనం ఒక బిజినెస్‌ను రెగ్యులేట్ చేసుకోవడానికి మనం లోపల మాట్లాడుకుని వచ్చాం, అది పూర్తి చేసి, ఇంకా అత్యవసరమైన విషయమేదైనా వస్తే.....

(ఇది కూడా అత్యంత అవసరం సార్, అని తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు అన్నారు)

మీకు అన్నీ అత్యవసరమే. మీకు అత్యవసం కానిదేముంది. ప్రతిరోజూ అత్యవసరమే. ప్రతిరోజూ సభను భగ్నం చేయడమే. సమయమంతా పాడుచేసి, ప్రజా సమస్యలపై చర్చకు అవకాశం లేకుండా చేసి, కాలాన్నంతా వృధా చేసి, బయటకు వెళ్లి మేము ప్రజాసమస్యలను చర్చించలేకపొయ్యాం, మాకు అవకాశం రాలేదు అని చెప్పడం పరిపాటిగా మారిపోయింది. అధ్యక్షా, తాము నిర్ణయించే నిర్ణయానికి మేం కట్టుబడి వుంటాం, ఆ విధంగా నడుచుకునేందుకు సిద్ధంగా వున్నాం.

(అంతరాయం)

శ్రీ ఛాడా వెంకట్‌రెడ్డి (ఇందుర్తి): సార్, మేము తప్పు చేస్తున్నామా సార్?

( అన్ని ప్రతిపక్షాల సభ్యుల నుంచి సభకు అంతరాయం )

MR. SPEAKER : Janardhan Reddy garu... I called the BAC meeting during the Tea Break.

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు): సార్, ఈ ప్రభుత్వం కేవలం ఎదురుదాడి చేయడం తప్పిస్తే, ఒక్క ప్రశ్నకు సమాధానం ఇవ్వరు. ఒక్క సమస్య మీదా చర్చించడానికి సిద్ధంగా లేరు. ఈ రోజు రాష్ట్రంలో అమలుచేస్తున్న ఉపాధి హామీలో వీళ్లు ఎంత బొక్కుతున్నారు సార్?

మిస్టర్ స్పీకర్ : జనార్ధనరెడ్డి గారూ... ఆ సబ్జెక్టు వచ్చినపుడు దానిపైన మాట్లాడండి. టీ బ్రేక్‌లో మీ అందరితో మాట్లాడతాను అన్నారు, దానిపైన మీ అభిప్రాయమేమిటో చెప్పండి.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, మంత్రి గారు మా మీద ఎదురుదాడి చేసి, మమ్మల్ని తిట్టడం కరెక్టా? వారికి మైకిచ్చేది మమ్మల్ని తిట్టడానికేనా సార్? ఎందుకు వారు మైకు తీసుకున్నారు, ఎందుకు ఉపయోగించుకుంటున్నారు? ఒకవేళ కేవలం మమ్మల్ని తిట్టడానికే మైకు వారికిచ్చినట్లైతే, మేము ఈ సభలో ఎందుకు కూర్చోవాలి సార్?

మిస్టర్ స్పీకర్ : నేను అందుకే వారికి గాని, మీకు గాని మైకు ఇవ్వలేకపోతున్నాను. వారికి మైకివ్వండి, మైకివ్వండి అని మీరే అంటారు, వారికి మైకిచ్చిన తరువాత మళ్లా మాకివ్వండి అని అంటారు, రోజూ ఇదే వుంటుంది.

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, మంత్రిగారికి బాధ్యత వుండదా?

మిస్టర్ స్పీకర్ ః మీకు కావాల్సిందేమిటి ? మీ క్లారిఫికేషన్ ఏమిటి, మీ పాయింట్ ఆఫ్ వ్యూ ఏమిటో చెప్పండి, అందుకే మీకు అవకాశం ఇచ్చాను గదా!

డా. నాగం జనార్ధనరెడ్డి ః సార్, ఒకటి సార్. మా చెవులకు ఎక్కేదా, ఎక్కనిదా...... మేము ఇక్కడకి వచ్చి ఎన్ని సమస్యలు లేవనెత్తినా, మాకు ఒక్కదానికన్నా సరైన సమాధానం వాళ్లు ఇచ్చారా? ఇవాళ మేము ప్రభుత్వం నుంచి ఆశించేదేమంటే, మేము అడ్జార్న్‌మెంట్ మోషన్స్ ఎందుకిస్తాము సార్? ఈ సభలో మేము చర్చకు తీసుకుంటున్నవి ప్రజలకు సంబంధించిన సమస్యలు కావా సార్.
ఉ.8.40

సభలో కేవలం ఎదురు దాడి చేసి మీ చెవులకు ఎక్కడం లేదా అంటారు? మాకు చెవులు చక్కగానే పని చేస్తున్నవి. అయన కంటే వయస్సు పై బడింది కాబట్టి ఆయనకు సరిగ్గా వినపడుతుందో, లేదో?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, శాసన సభా వ్యవహారాల మంత్రి గారికి అవకాశం ఇవ్వమని తమరిని కోరిన మాట నిజమే. మేము అన్నది ఏమిటంటే ఏ సబ్జక్ట్ ఎంత సమయం తీసుకున్నది? మీకు ఇచ్చినటువంటిది ఆందోళన కరమైన విషయం. దానిలో వున్న పరిస్థితి ఏమైనా చెపుతారేమో? ఏ రకమైనటువంటిది లేకపోతే మా అందరికి రెండు, రెండు నిమిషాలు టైం ఇవ్వండి, విషయాన్ని ఎక్స్‌పోజ్ చేస్తాం అంటే కాదన్నారు. కాని తమరిని అవకాశం ఇవ్వమని చెప్పింది నిజమే. మీరు ఇచ్చింది నిజమే. పెద్దలు, అనుభవజ్ఞులు వారేదో మొర పెడుతున్నట్లు, వారి మొరను మేము అలకించనట్లు . చైర్ నుండి మా రెస్క్యూలోకి రావాలి. ఇంకా రెండు రోజులు మాత్రమే మిగిలి వున్నది. ఇప్పటి వరకు మంత్రుల వైపు నుండి సమాధానం చెప్పడానికి ఎంత సమయాన్ని తీసుకున్నారు? ముఖ్యమంత్రి గారు ఎంత సమయాన్ని తీసుకున్నారు? మేము ప్రతిపక్షం వైపు నుండి ఎవ్వరెవ్వరు ఎంత సమయాన్ని తీసుకున్నారు? మాకు అవకాశం రాకపోతే ఆందోళన చేసిన మాట నిజం. మాకు ఆందోళన చేసే హక్కు వున్నది. కాని నేను అన్నది ఏమిటంటే ఇప్పుడున్న పరిస్థితులలో సభను సజావుగా నడిపించడానికి రోశయ్య గారు పూర్తిగా మొర పెడుతుంటే మేము కాదన్నామా? That should be clear up. దానిని సెటిల్ చేయకుండా వారు ఏదో స్వచ్ఛమైన గురివింద అయినట్లు, మేమేదో ప్రజా సమస్యలను చర్చించ నట్లు. ఎవ్వరు పెట్టమన్నారు సార్? మధ్యలో బీసీలను ఉద్ధరిస్తామని రిజల్యూషన్ తీసుకువచ్చి ఒక రోజు మొత్తం పోగొట్టారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు కూడా వాళ్ళ ఇష్టమొచ్చినట్లు వాళ్ళు అర్డర్స్ జారీ చేస్తూ వుంటారు. ఎవ్వరికి ఏమి ఇవ్వాలో అసెంబ్లీలో చర్చించకుండానే ఆర్డర్స్ ఇచ్చేస్తారు. సీనియర్, పెద్ద మనిషి, ఆయనకు తెలియదా? శాసన సభ మీద విశ్వాసం వున్నదా? కనీసం మేము ఇచ్చే సలహాలను, సూచనలను వారు తీసుకుంటున్నారా? రోశయ్య గారికి ఒకటే చెపుతున్నాను. మీ వైపు నుండి అంతా పవిత్రులు, ఉత్తములు అయినట్లు, మిగతా వారు అంతా అపవిత్రులు, ఉత్తములు కానట్లు మాట్లాడవద్దు. అసెంబ్లీలో నన్ను 10 సంవత్సరాల నుండి చూస్తున్నారు. మిమ్ములను అయితే చాలా కాలం నుండి ప్రజలు చూస్తున్నారు. రాఘవరెడ్డి గారి కాలంలో తాళ్ళతో సహా మీరు ఇక్కడకు తీసుకువచ్చి పెట్టింది అందరకు తెలుసు. దయచేసి మీరు మొర ఆలకించమన్నట్లు, మేము కాదన్నట్లు మాట్లాడవద్దు. సభా సమయాన్ని ఖచ్చితంగా ఈ సమస్యల మీదు మాట్లాడడానికి ఇవ్వాలి. చెప్పాలి తప్ప మేమేదో ప్రజా సమస్యలు పట్టనట్లు మాట్లాడుతున్నట్లు చెప్పడం మాత్రం అత్యంత శోచనీయం. మేము విచారం వ్యక్తం చేస్తున్నాం.

శ్రీ ఈ. రాజేందర్: అధ్యక్షా, సభకు నేను కొత్త. రూల్స్ ప్రొసీజర్ తెలియదు. తెలిసింది మాత్రం ఒక్కటే . అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో అనేక వర్గాలకు సంబంధించిన ప్రజలు వాళ్ళ వాళ్ళ బాధలు చెప్పుకుని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తే తగు పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు. అందువల్ల ఇందిరా పార్క్ దగ్గర సుమారు 15 టెంట్లు వేసి తన సమస్యలను చెపుతావుంటే మేము వాళ్ళ బాధలను చూడలేక ఎంతో కొంత పంచుకోవాలని, పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో తమ దగ్గర వేడుకొంటున్న సందర్భంలో రోశయ్య గారి లాంటి పెద్దలు మేము ఏదో సభా సమయాన్ని వృథా చేస్తున్నట్లుగా, రోజూ కావాలని గొడవ చేస్తున్నట్లు మాట్లాడం మంచిది కాదు. మీరు సాక్ష్యం అధ్యక్షా. అనేక సమస్యలను పరిష్కరించమని లోపల మీ దగ్గర ప్రస్తావించినప్పుడు, నేను సాల్వ్ చేస్తాను. చర్చకు వచ్చేటట్లు చేస్తాను అన్నారు. ఎన్ని చర్చకు వచ్చాయి? ఒకటే ఒక అంశం చర్చకు వచ్చింది. బాధలు ఎక్కువ వున్నాయి. దయచేసి, మా బాధను ఆలకించండి. సమస్యలను ప్రస్తావించడం అనేది ప్రతిపక్షాలు తీసుకు రాకపోతే ఎవ్వరు తీసుకువస్తారు? ప్రభుత్వానికి బాధ్యత లేదా? మేము బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నామా? దయచేసి ఆ కాన్సెప్ట్ కాకుండా, తప్పకుండా మా ఆలోచలను గౌరవించి మా సమస్యల మీద చర్చ జరిగే దానికి మీరు చొరవ తీసుకోవాలని నేను భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: I will it to you also. మీరందరూ మాట్లాడుదురు గాని.

శ్రీ కె. రోశయ్య: దానిలో కూడా నాకు priority ఏమి అక్కరలేదు. వాళ్ళందరు మాట్లాడిన తరువాత తమరు అనుమతిస్తే మాట్లాడతాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, 12 వ అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి ఎవ్వరు సభా సమయాన్ని వృథా చేస్తున్నారు? ఎవ్వరు సజ్జెక్ట్‌ను డీవియేట్ చేస్తున్నారనేది, ఎవ్వరు ప్రజా సమస్యల పట్ల ఎట్లా స్పందిస్తున్నారు అనేది ప్రజలు చూస్తున్నారు. పెద్దలు రోశయ్య గారు ఈ ఇష్యూలకు స్పందించి ఏమైనా పరిష్కారం చేస్తారని మేమనుకున్నాం. తీరా వారు మొర పెట్టు కుంటున్నాం అంటున్నారు. మొర ఎవ్వరికి పెట్టుకుంటున్నారు? ప్రజా సమస్యలు అనేకం వున్నాయని మేము మొర పెట్టుకుంటున్నాం. ప్రభుత్వ పథకాలు అమలులో వైఫల్యం చెందుతున్నాయి, ఇందిరా పార్క్ దగ్గరకి, అసెంబ్లీ నడుస్తోందని ప్రతి రోజు అనేక వేల మంది సమస్యలు పరిష్కారమవుతాయని అశతో వస్తున్నారు. అనేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. అలాంటి వారి సమస్యలు పరిష్కరించడంలో ఎవ్వరు వైఫల్యం చెందుతున్నారు? వాటి గురించి సభా సమయం ఎట్లా డీవియేషన్ అవుతోంది? ఒక్కొక్క రోజు ఒక రిజల్యూషన్‌తోనో, ఒక షార్ట్ డిస్కషన్‌తోనో, లేకపోతే సమాధానం చెప్పే విధానంతో రెచ్చ గొట్టే పద్దతుల్లో ఈ సభ అటువైపు నుండి, ఇటువైపు నుండి ఎటు వైపు పోతుంది? మీరు ఒక నిర్ణయం తీసుకున్నారు. ప్రశ్నోత్తరాలు 10.30 గంటల వరకే అన్నారు. మేమేమైనా కాదన్నామా? మీరు ఏ టైం పెడితే ఆ టైంను ఫాలో అవ్వండి, మేము పూర్తిగా పూర్తిగా సహకరిస్తాం అని చెప్పినాం. సహకరిస్తున్నాం. అందువల్ల మొరపెట్టుకోవడం అనేది మేము మొర పెట్టుకుంటాం. అధికార పక్షం కాదు మొరపెట్టుకునేది కాబట్టి రోశయ్య గారు ఆ పదాన్ని వాపస్ తీసుకోవాలి. మొరపెట్టుకునేది ప్రభుత్వం కాదు. ప్రతిపక్షాలు మొరపెట్టుకోవాలి. ప్రభుత్వం అధికారంలో వున్నది కాబట్టి ప్రజల సమస్యలు పరిష్కరించేది ప్రభుత్వం కాబట్టి, పనులు ప్రజలకు కావాలి కాబట్టి ప్రభుత్వం తిరస్కార ధోరణిలో ప్రతిపక్షాలకు మొరపెట్టుకుంటున్నాం అనే మాట వాడితే మంచిది కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: నేను కూడా ఈ సభకు కొత్తగా వచ్చాను. నాకు తెలిసిన ప్రజల సమస్యల ప్రభుత్వ దృష్టికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రభుత్వాన్ని ఈ చట్ట సభలో దోషిగా నిలబెట్టి ప్రజల ముందుకు తీసుకు వెళ్ళడమే నా బాధ్యత. అంతేకాని, మేమెప్పుడు కూడా ప్రజా సమస్యలు కాకుండా వ్యక్తిగత సమస్యలను ఎప్పుడైనా చెప్పామా? ప్రజల సమస్యల గురించి ప్రతిపక్ష పార్టీగా చెప్పవలసిన బాధ్యత మా మీద వున్నదా లేదా? చెప్పవలసిన వటువంటి బాధ్యత మాది కాదా? ఈ రోజు చెవులకు ఎక్కడం లేదు అంటున్నారు. మేము చెపుతున్నటటువంటి సమస్యలు వాళ్ళచెవులకు ఎక్కడం లేదు. అది దృష్టిలో పెట్టుకోండి. వేరే విషయాలను ఏమైనా చెప్పామా? మేము చెపుతున్న విషయాలు ప్రభుత్వం చెవులకు ఎక్కించుకోవాలి. మేము చెపుతున్న విషయాలు ప్రభుత్వం చెవులకు ఎక్కడం లేదు కాని ప్రజల యొక్క గుండెల్లోకి ఎక్కుతున్నాయి. ప్రజల గుండె చప్పుళ్ళు చెపుతున్నాం తప్ప వేరే ఏమీ చెప్పడం లేదు. ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రతిరోజూ ఇందిరా పార్క్‌కు వచ్చేవారు. మంత్రులను కూడా అక్కడికి రమ్మంటున్నాం. ప్రజాస్వామ్యం మీద, చట్ట సభల మీద, ఎన్నికల వ్యవస్థ మీద ఎప్పుడు నమ్మకముంటుంది ? మేము ప్రజల విషయాల గురించి ఏమీ మాట్లాడకుండా, ప్రభుత్వం చెప్పింది విని చేతులు వూపుకుంటూ పోతే అసలు ఈ వ్యవస్థ మీద విశ్వాసం వుంటుందా? ప్రతిపక్ష పార్టీలుగా ప్రజల గుండె చప్పుళ్లు ఇక్కడ చెప్పకపోతే ఈ వ్యవస్థ ప్రజల విశ్వాసం కోల్పోతుంది. ప్రభుత్వం ఇది గుర్తు పెట్టుకోవాలి. ఏదో రకంగా రెండు, మూడూ వందల వరకు ప్రజలు అనేక సమస్యల పరిష్కారం కోసం మా దగ్గరకు వస్తుంటారు. ఏదో మాకు వున్న సమయంలో వున్నటువంటి అవకాశాన్ని ఉపయోగించుకొని మీ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళి, మేమందరం వున్నాం మీరు బాధ పడవద్దని ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం తప్ప, ఆ రకంగా అందరం వైఫల్యం చెందితే ఈ చట్ట సభలన్నా, ఈ ఎన్నికల యంత్రాంగం అన్నా. ప్రజాస్వామ్యం మీద ప్రజలు ఏవగించుకుంటారు.

Mr. Speaker: Made your point now.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, ఏదైతే ఎడ్జర్న్‌మెంట్ మోషన్స్ వస్తాయో అవి నిజంగా చాలా ప్రాముఖ్యత కలిగినవి. నేను ఇచ్చిన adjournment motion లో మీరు అంటే స్పీకర్ గారూ, తరువాత గౌ. ముఖ్యమంత్రి గారు ఇద్దరు తప్ప ఎవ్వరూ స్పందించ లేదు. నా మెట్‌పల్లి నియోజక వర్గంలో 9 మంది దుబాయ్‌లో చనిపోయారని చెప్పితే మీరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ద్వారా ఉత్తరం రాయడమే కాకుండా ముఖ్యమంత్రి గారు కూడా అన్ని విధాలుగా సహాయం చేస్తామని చెప్పిన తరువాత ఆయన గట్టిగా స్పందించినా దుబాయ్‌లో వున్న Ambassador నుండి రెస్పాన్స్ లేదు. ఇప్పటికి పది రోజులైనా శవాలు వాపస్ రాలేదు. వీరి తాలూకా ప్రజలంతా తల్లడిల్లి పోతన్నారు. గ్రామాలకు గ్రామాలు అక్కడ కూర్చొండి పోతున్నారు. అక్కడ ప్రజలు పనిచేయడం లేదు. మెట్‌పల్లి నియోజక వర్గంలో మల్లాపూర్ మండలంలో నడికుడ, రత్నాపూర్, కుస్నాపూర్,మేడిపల్లి మొదలైనా గ్రామాలకు సంబంధించి దుబాయ్‌లో చనిపోయిన వారి గురించి దుబాయ్‌లోని అంబాసిడర్ కాని, ఎవ్వరూ కూడా స్పందించడం లేదు. 10 దినాలైనా శవాలు వాపస్ రాకపోవడమనేది చాలా విచారకరం. ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చినప్పుడు తప్పనిసరిగా స్పందించాలి. మీరు చీఫ్ సెక్రటరీ గారి ద్వారా లెటర్ రాసారు. ముఖ్యమంత్రి గారు కూడా లెటర్ రాసారు. అక్కడ నుండి రెస్పాన్స్ ఏమి రాలేదు. ఈ రోజు తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మాట్లాడదాం. Ramulu garu made your point now.

ఉ. 8.50

డా. కె. రోశయ్య ః అధ్యక్షా,

(డా. నాగం జనార్ధన రెడ్డి గారి వైపు నుండి అంతరాయం)

జనార్ధన రెడ్డిగారు స్పీకరుగారితో కింద కూర్చుని మాట్లాడరండీ. మర్యాదలేకుండా కూర్చుని మాట్లాడడం పద్ధతేనా? సార్, నేనన్నటువంటి మాట వారికి ఆగ్రహం కలిగించింది. నేను "మొర పెట్టుకుంటున్నాను'' అనే మాటను విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఎందుకంటే వారికి అంత బాధ కలిగించడం నాకు ఇష్టం లేదు.

("చెవికి ఎక్కడంలేదని'' అన్నారు మీరు అని రోశయ్యగారిని ఉద్దేశించి శ్రీ కడియం శ్రీహరిగారు అన్నారు. )

మీరు మాట్లాడుతున్నప్పుడు నేను వింటూ కూర్చున్నాను. నేను మాట్లాడేటప్పుడు మీరు కూడా వినడం నేర్చుకోండి. ఇప్పుడు నేను మాట్లాడింది తప్పు అని మీరంతా మాట్లాడారు. మరి నేను దానికి జవాబు చెప్పాలి కదా.

(శ్రీ కె. అచ్చన్నాయుడు వైపు నుండి అంతరాయం)

అచ్చన్నాయుడు నేను నీకు రోజూ చెబుతున్నాను. రన్నింగ్ కామెంటరీ .....

(ఇంటరప్షన్)

MR.SPEAKER: That is not right behaviour. మీరంతా మాట్లాడారు. He is the Minister for Legislative Affairs. Let him reply.

డా. కె. రోశయ్య ః సార్, నేను తమకొకటే మనవి చేస్తున్నాను. మీరు చెయిర్‌లో ఉండి చూస్తున్నారు కదా, రన్నింగ్ కామెంటరీ ఎవరు చేస్తున్నారు? ఇది సభా సాంప్రదాయమా? అధ్యక్షా, వారు అడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చినప్పుడు నేను ఒకటే అన్నాను, లోపల మనం ఒక కార్యక్రమం ప్రకారం అనుకొని ఎన్ని సమస్యలున్నా ఆ కార్యక్రమం ప్రకారం వెడదాము అని. సార్, మీరు ఒకసారి రికార్డు వెరిఫై చెయ్యండి. ' మీరు ఏ ఆదేశాలిస్తే వాటిని శిరసావహిస్తాను' అంటూ నాకున్న ఆవేదన వ్యక్తం చేశాను. అధ్యక్షా, వారంతా నాకంటే మేథావులు. చదువుకున్నవారు, విషయ పరిజ్ఞానం కలవారు. Right to move the adjournment of the Assembly for the purpose of discussing the definite matter of urgent public importance shall be subject to the following restrictions namely;

(i) not more than one such motion shall be made at the same sitting.

(ii) not more than one matter shall be discussed on the same motion.

(iii) the motion shall be restricted to a specific matter of recent occurrence

(iv) the motion shall not raise the question of privilege.

(v) the motion shall not reopen the discussion on a matter, which has been discussed in the same session.

అధ్యక్షా, మేథావైన కిషన్‌రెడ్డి గారిని అడుగుతున్నాను. 200 మంది ఉన్న మేము ఎంత టైం తీసుకుంటున్నాము, సింగిల్ మెంబర్ అయిన వారు తన ఉపన్యాసానికి ఎంత టైం తీసుకుంటున్నారు? ఆయన ఇచ్చిన అడ్జర్నమెంట్ మోషన్ ఏమిటంటే " Corruption in different departments " మేథావైన కిషన్‌రెడ్డిగారు అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చే పద్ధతి ఇదేనా? మీరు రూల్ పుస్తకం ఎప్పుడూ చూడలేదా, చూడవలసిన అవసరం లేదా?

(ఈ దశలో శ్రీ జి. కిషన్ రెడ్డి ఆంధ్రజ్యోతి దినపత్రికలోని 'వైయస్ ప్రభుత్వం పై 'కాగ్' హం' మరియు సూర్య దినపత్రికలోని గండికోట .... వార్తలను సభకు చూపించారు. )

మీరు ఎలా చూపించినా సరే, అది పద్ధతి కాదు, క్రమశిక్షణ కలిగిన పార్టీలో ఉండి మీరు సమయాన్ని ఎలా వాడుకుంటున్నారు? ఎలా అడ్డు తగులుతున్నారు? ఇర్రెగ్యులర్‌గా అడ్జర్నమెంట్ మోషన్స్ ఇస్తున్నారు. నర్సింహయ్యగారు, వెంకటరెడ్డిగారు మీరేదో గురివింద గింజ అని చాలా మాట్లాడారు. గురివింద గింజ కింద నలుపు ఉంటుందని నాకు తెలుసు గవర్నమెంట్‌లో ఉన్నాము కాబట్టి రెస్పాన్సిబులిటీతో మాట్లాడుతున్నాము. మీకు ఫ్రీగా మాట్లాడే అవకాశముంది, ఎటుకావాలంటే అటు వాయించవచ్చు. మీరు ఎటు తిరిగీ అధికారంలోకి రారు. కూర్చున్న చోటనే ఉంటారు. నేను మనవి చేసేదేమంటే మనకున్న ఈ రోజు, రేపు, ఎల్లుండి ఈ మూడు రోజులలో ప్రజా సమస్యలను చర్చించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంటుంది.

(పాలకపక్షం సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. )

బిఏసీలో తీసుకున్న నిర్ణయాన్ని దయచేసి పాటించమని వేడుకుంటున్నాను. వేడుకుంటున్నానంటే తప్పు కాదు అయ్యా వినండి అని అర్థం. ఒకాయనెవరో నాకు చెవుడు వచ్చిందని అన్నారు. నా చెవుడు సంగతి దేవుడెరుగు నేను పీరియాడికల్‌గా చెకప్ చేయించుకుంటున్నాను. నా ఎత్తుకు సరిపోను ఉన్నాను. ఎక్సెస్ వెయిట్ లేను. నేను హాస్పిటల్‌లో చేరవలసిన పని అంతకంటే లేదు.

(సభలో నవ్వులు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**MR. SPEAKER : Question No. 9904 (61) and Question No. 9704 (62) have been postponed at the request of the Members.**

( డా. నాగం జనార్ధన రెడ్డి ఆర్థిక మంత్రిగారి మాటలను రికార్డుల నుండి తొలగించమని గౌరవ సభాపతిని కోరారు.)

## రాజమండ్రి కేంద్ర కారాగార విస్తరణ

ప్రశ్న నెం . 63 (9583)

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి) – గౌరవనీయులైన హోం, జైళ్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) రాజమండ్రి సెంట్రల్ జైలును విస్తరింపచేయడానికి, ఖైదీలకు సదుపాయాలను కలుగజేయడానికి గతంలో నిధులు విడుదల చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, నిధులు మంజూరైనప్పటికీ జైలు విస్తరణ పనులు చేపట్టకపోవడానికి గల కారణాలేమిటి ;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**హోం, జైళ్ల శాఖ మంత్రిగారు (శ్రీ కె. జానారెడ్డి ) :**

అ) అవునండీ.

జైళ్ల సంస్కరణలపై సమ్యగ్దృష్టి ప్రణాళిక )2002-2007 క్రింద రాజమండ్రి సెంట్రల్ జైలు మరమ్మత్తులు, ˇ పునరుద్ధీకరణ కోసం రు. 675.00 లక్షల మొత్తానికి మంజూరు ఉత్తరువులను జారీ చేయడమయింది.

ఆ) జైళ్ల శాఖ పనులను నిర్వహించేందుకు అధికార సంస్థ అయిన హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ సంస్థ 19.4.2006 తేదీన మెస్సర్స్ ల్యాంకో ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌కు సదరు పనులను అప్పగించింది. అయితే, సదరు సంస్థ ముడిపదార్థాల ధరలు పెరిగినందువలన ఏర్పడే నష్టాలతో పనులు కొనసాగించలేమన్న కారణంపై 2007 ఏప్రిల్ నెలలో అకస్మాత్తుగా పనులను నిలిపివేసింది.

ఇ) టెండరు ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు సంస్థపై సముచిత చర్యను తీసుకొనే విషయం పరిశీలనలో ఉంది. పరికొత్త టెండర్లను పిలవడానికి, లేదా నామినేషను ప్రాతిపదికపై పనులను అప్పగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతేగాక, ఈ విషయమై జైళ్ల శాఖ రు. 167.00 లక్షల అదనపు మొత్తాన్ని మంజూరు చేసింది.

శ్రీ ఆర్. సూర్య ప్రకాశరావుః అధ్యక్షా, వ్యాపారనిమిత్తం డచ్ వారు 1705 లో వచ్చినప్పుడు నిర్మించిన కోట రాజమండ్రి సెంట్రల్‌జైల్. 1857 లో సెంట్రల్ జైల్‌ను రెనవేట్ చేసిన తరువాత 1600 మంది ఖైదీలు ఉండడానికి ఏర్పాటు చేస్తే, ప్రస్తుతం 2000 మందికి పైగా ఉన్నారు. కొత్తగా కేటాయించిన నిధులలో 780 మందికి సౌకర్యాల కోసం నిధులు కేటాయిస్తే ఇంతవరకు పనులు పూర్తి కాలేదు. మూడు సంవత్సరాల క్రితం నిధులు మంజూరైనప్పటికీని, గౌరవ జైళ్ల శాఖ మంత్రిగారు ఇంకా వెయిట్ చేస్తున్నామని చెప్పడం సరియైనటువంటి సమాధానం కాదు. ఇది రాష్ట్రంలోనే అతి పెద్ద జైల్. సంస్కరణలను చూస్తే ఖైదీలు వివిధ చేతి వృత్తులతో బాటు కాయగూరలు పండిస్తున్నారు. ఈ మధ్యనే ఎస్టిమేట్స్ కమిటీ కూడా ఈ జైలును సందర్శించింది. సంఖ్యకుమించి ఖైదీలు ఎక్కువ ఉండడం, రాష్ట్రంలోనే అతి పెద్ద జైలు కావడం, సంస్కరణలు జరపడంలో కాలయాపన చేయడం వల్ల అక్కడున్న ఖైదీలలో సరైన పరివర్తన రావడం లేదు. నిధులు కేటాయించి సంవత్సరం పైన ఆరునెలలు అయినది, ఇంకా ఆలోచిస్తున్నామని గౌరవ మంత్రిగారు చెబుతున్నారు. మరి దీనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను అధ్యక్షా.

రాజమండ్రిలో జైల్‌ను ఆనుకొని చాలా భాగం ఓపెన్ ఏయిర్ ప్రాంతమున్నది. అందులో వారు కాయగూరలను పండించుకొంటున్నారు. ఇది వారి మనసికాభివృద్ధికి తోడ్పడుతోంది. అయితే ఈ మధ్యన అందులో పామోలివ్ తోటల పెంపకం చేపడుతున్నారు. ఇది వారి మానసికాభివృద్ధికి అవరోధంగా ఉందని ఎస్టిమేట్స్ కమిటీ వారితో కూడా చెప్పడం జరిగింది. అక్కడ పామోలివ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కూడా ఉంది.

గ్రామీణ వాతావరణంగా ఉండేటువంటి జైలులో అక్కడ ఉండే కొన్ని ఇబ్బందికర పరిస్థితులను గౌరవ మంత్రిగారు చక్కదిద్దుతారని ఆశిస్తున్నాను.

ఉ.9.00

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఆలోచిస్తానని చెప్పలేదు. వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ టెండరు రెండు సంవత్సరాలపైన అయినది. ఒక సంవత్సరం కాంట్రాక్టరు పనిచేశాడు. 2.75 కోట్ల రూపాయలు ఖర్చు అయినది. తరువాత వివిధ కారణాలచేత కాంట్రాక్టరు వెనక్కు పోయినప్పుడు అతడి పైన చర్యలు తీసుకోవడంతోబాటు వెంటనే దీనియొక్క అత్యవసరాన్ని దృష్టిలో పెట్టుకొని మళ్లీ రివైజ్డు ఎస్టిమేట్సు 1.67 కోట్ల రూపాయలు అదనంగా అయినా మంజూరు ఇస్తూ మళ్లీ వెంటనే టెండరు పిలవడం జరిగింది. 6 మాసాల్లో టెండరు పిలవడం జరిగింది. జనవరి నుంచి పిలుస్తున్నాము. 3,4 పర్యాయాలు కూడా కాంట్రాక్టర్స్ ఈ టెండరుకు రావడం లేదు. ఈ పరిస్థితిని గమనించి ఈ మధ్యనే అవసరం అయితే నామినేషన్ బేసెస్ మీద ఇచ్చి పూర్తి చేయవలసినటువంటి అవసరం వుంది. అక్కడ ఉన్నటువంటి అకామిడేషన్ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొన్నది వాస్తవం . మొత్తం ఉన్న జైళ్లలో కంటేఈ జైల్లో ఓవర్‌క్రౌడింగ్ వుంది. ఆ బ్లాక్స్ అన్ని కూలగొట్టడం మూలాన ఉన్నటువంటి మాట వాస్తవం . ఇప్పుడు ఇంకో విషయం కూడా పరిశీలిస్తున్నాము. ఇతర జైళ్లలో ఎడ్జెస్టు చేసి వాళ్లకి ఇబ్బంది జరగకుండా చేయాలనేటటువంటిది కూడా ఆలోచన చేస్తున్నాము. ఇతర జైళ్లలో ఖాళీలు ఉన్న చోట మార్పుచేసి ఖైదీలకు ఇబ్బంది లేకుండా చూడడానికి ఏర్పాటు చేయడానికి పరిశీలనలో వుంది.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: అధ్యక్షా, ఇప్పుడు గ్రామీణ వాతావరణంలో ఉండే విధంగా జైల్లో కొన్ని లక్షల రూపాయలు వస్తువులు ఖైదీలు తయారు చేస్తున్నారు. వారు బయటకు వచ్చి క్యాంటీన్లు నడపడం, వివిధ వృత్తులు, ఫర్నీచర్ తయారు చేయడం, బట్టలు నేయడం, కలంకారి వస్తువులు తయారు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఆ వస్తువులను కొనుగోలు చేసే ఆలోచన గౌరవ మంత్రిగారు చేస్తారా అని మీ ద్వారా కోరుతున్నాను. అందుచేత వాళ్లకి జీవనోపాధి వృత్తికి అన్నీ విధాలుగా దీని ద్వారా ఆదాయం సమకూరుతుంది కాబట్టి ప్రభుత్వ పరంగా వస్తువులు కొనుగోలు చేసేటటువంటి ఆలోచన ఏమైనా వుందా తెలియవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఓపెన్ ఎయిర్ జైల్ రాజమండ్రిలో ఇంచుమించుగా 15, 20 ఎకరాలలో ఓపెన్ ఎయిర్ జైల్ వుంది ఆ జైల్లోకి వాళ్ల కుటుంబాలను అనుమతించే అటువంటి ఆలోచన ఏమైనా వుందా? ఓపెన్ ఎయిర్ జైల్లో కూరగాయలు పండించడం ఇతర వృత్తులు చేసుకుంటు మళ్లీ రాత్రి సమయంలో జైల్లోకి వాళ్లు ప్రవేశించేలా, అలాగే కొన్ని కొన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టారు. ఆలాంటి ఆలోచన ఏమైనా వుందా? గౌరవ మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను. జైల్ భద్రతకి ఒక కమిటి రిపోర్టు ఇచ్చింది 100 కోట్ల రూపాయలు ప్రతిపాదన చేస్తే అది ఎంతవరకు వచ్చాయి, ఏ దశలో ఉన్నాయో చెప్పవలసిందిగా కోరుతున్నాను. పామ్ ఆయిల్ రిసెర్చి సెంటర్‌వల్ల అక్కడ ఖైదీలు ఇబ్బంది పడుతున్నారు. ఒపెన్ ఎయిర్ జైల్ చూసినట్లయితే అక్కడ గ్రామీణ వాతావరణానికి సరిపోయే జనాభా ఉన్నారు. జైల్లో పామ్ ఆయిల్ రీసెర్చి సెంటర్ తీసినట్లయితే అక్కడ ఇంకా ఖైదీలు ఉచిత సర్వీసెస్ ఉపయోగపడుతుంది. అందుచేత అది కూడా ఎప్పటిలోగా చేస్తారు? తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి రిప్రజంటేషన్ జైల్లో ఉన్న భూమిని ఆడిటోరియంకు ఇవ్వమని రిక్వెస్టు రోజు మా మీద ప్రజర్ చేస్తూనే వున్నారు. కాని భూమిని రక్షించమని గౌరవ సభ్యులు చెబుతున్నారు చాలా సంతోషం . అందువల్ల ఆ రిక్వెస్టుని వెనక్కు తీసుకుంటే చాలా బాగుంటుంది. అయినప్పటికి అక్కడ ఖైదీలు తయారు చేసేటటువంటి వస్తువులను మార్కెట్‌లో అమ్మడు అవకపోతే దాన మీద ఏమి ఇబ్బంది లేదు. సరుకు జైల్లో వున్న ప్రభుత్వం దగ్గర వున్నట్లే, మార్కెట్ చేసే టటువంటిది అక్కడ ప్రభుత్వం తీసుకుంటుంది అనేది గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. పామ్ ఆయిల్ పార్మ్ ఇది ఖైదీల ఆధీనంలోనే వున్నది. ఓపెన్ ఎయిర్ జైల్లో చేసేటటువంటి పనుల్లో అది కూడా ఒక భాగం . అయినా అది అవసరం లేదు , అప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తావుంటాము. తరువాత ఫ్యామిలి ఎలౌ చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఆ తరువాత ఇతర అకామిడేషన్ ఏర్పాట్లు అన్నీ త్వరగా చేయాలని ఉన్నది. ఏది ఏమైనా ఖైదీల విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా సౌకర్యాలు వసతులు ఉండడమే కాకుండా వారికి ఇంప్రూవ్‌మెంటు కావలసిన విధానాన్ని రోజు రోజుకు సమీక్షిస్తూ మార్పుచేర్పులతో ముందుకు సాగుతున్నాము.

శ్రీ కె.కళావెంకటరావు(వునుకూరు): అధ్యక్షా, రాజమండ్రి జైల్ కనస్ట్రక్షన్ కోసం మొదట వచ్చిన కాంట్రాక్టర్ నాకు తెలిసినంతవరకు చాలా పెద్ద కాంట్రాక్టర్. వేల కోట్ల రూపాయలు పనులు చేస్తావుంటారు. మంత్రిగారు చెప్పినట్టు నేను 600 కోట్ల రూపాయలు కాంట్రాక్టు ఏమో అనుకున్నాను. కాని 6 కోట్లు రూపాయలు అన్నారు , ఈ 6 కోట్లరూపాయలతో సంస్థకు ఏమి కాదు కాని ఇక్కడ నైతికంగా ఏమి అంటే జైలు చాలా అవసరమైనటువంటిది, విజయవాడ నుంచి 6 జిల్లాలకు సంబంధించిన ఖైదీలతో ఫుల్ ప్యాక్డు అయి వుంటుంది. అట్లాంటి జైల్ కనస్ట్రక్షన్ చేయడానికి ల్యాంకో అటువంటి సంస్థ మాకు రేట్లు పెరిగాయని చెప్పి విడిచిపెట్టి వెళ్లిపోతుండేటప్పుడు ప్రభుత్వం అలాంటి పెద్దల్ని విడిచిపెట్టేటప్పుడు మిగితా దీని తాలుకా ఇంపాక్ట్ రాష్ట్ర మొత్తం అన్ని కాంట్రాక్టుల మీద కూడా పడుతుంది. ఎవరికి వాళ్లే ఎప్పుడు కూడా సగం పనిచేసిన తరువాత నాకు నష్టం వస్తుందని పోయే పరిస్థితికి దాని మీద స్ట్రెస్ చేసి మంత్రిగారు ఎన్నీ రోజులులోగా ఆ కాంట్రాక్టురుపైన, సంస్థ పైన, చర్య తీసుకుంటారు అని తమరి ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే 6 కోట్లు , మళ్లీ టెండరు పిల్చినా మళ్లీ చేయడంవల్ల మరొక 6 కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్ట.పోయింది. అట్లాంటివి అనేక రకమైన కార్యక్రమాలను వేల కోట్ల రూపాయలలో రాష్ట్ర ం మొత్తం జరుగుతావుంటాయి. ఇక్కడ పర్శనల్‌గా ఒకరి మీద కాని ఒక సంస్థ కాని చెబుతున్నారని అనేది ఉద్దేశ్యం కాకుండా నైతికంగా ప్రభుత్వం చేపడుతున్న పనులు వల్ల ఇలాంటి పనులు చేసి వచ్చేటప్పుడు బ్లాక్ లిస్టులో పెడితే కార్యక్రమం కరెక్టుగా జరుగుతుంది. అందువల్ల పెద్ద సంస్థ అయినా చిన్న సంస్థ అయినా అనేటటువంటిది కాకుండా ప్రభుత్వం ఈ సంస్థను బ్లాక్‌లిస్టులో పెడతారా?

శ్రీ జలగం వెంకటరావు(సత్తుపల్లి): అధ్యక్షా, పామ్ ఆయిల్ రీసెర్చి సెంటర్ ఖైదీల ద్వారా నడపబడడంలేదు. ఆయిల్ పాం రీసెర్చి సెంటర్ ఎన్‌ఆర్‌పి సీడ్సు రీసెర్చి సెంటరు వారు నడుపుతున్నారు. దానిని అక్కడ నుంచి మార్చమని చెప్పారు. రీసెర్చి సెంటర్ వాళ్లకి అక్కడ గొడవ కూడా అయినది. గతంలో దాని గురించి రికార్డు మీద వుంది. దానిని ఏ విధంగా అక్కడ నుంచి మార్చదల్చుకున్నారు? ఎందుక ంటే ఖైదీలు గొడవ అయినది వాళ్లని అక్కడ నుంచి వెళ్లి పొమ్మని చెప్పారు.జైలు అధికారులు కూడా అక్కడ రీసెర్చి

సెంటర్ తీసివేయమని రాశారు. దాని గురించి హోం మంత్రిగారి సమాధానం కొంచెము తేడా వుంది. దాని గురించి కరెక్టు చేసి రీసెర్చి సెంటర్ మార్చమని చెప్పి కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు వ్యక్తపర్చినటువంటి అనుమానమే నాకు వచ్చింది. క్వొశ్చన్ ఇది అధికారులు సమీక్షించడం జరిగింది. ల్యాంకో మెసర్స్ కాంట్రక్టర్ 1.50 కోట్ల రూపాయలు నష్టం బయటకు పోవడం కంపెనీకి ఒక అవమానకరమైనటువంటిది. అందుచేత అటువంటి కంపెనీని వదిలిపెట్టడం అనేది సరైనటువంటిది కాదు. వాళ్ల మీద సరైనటువంటి చర్య తీసుకోవలసిన అవసరం వున్నదని భావించినాను. అంతకుతగ్గట్టుగా ఇప్పటికే ఇఎండి ఫోర్‌ఫిట్ చేయడం, చర్యలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వంయొక్క పరిధి చాలా చేయవలసింది వుంటే అది చేయడానికి నిర్ణయించుకొని ఉన్నాము. కాని దీంట్లో ఒక చిన్న మాట మా అధికారి ద్వారా కూడా నిర్లక్ష్యం జరిగింది అలసత్వం జరిగింది . ఆ పైన నేను ఎంక్వైరీ చేశాను కారణం ఏమిటంటే మొట్టమొదట స్పెసిఫికేషన్ 16 ఎంఎం అని చెప్పి అగ్రిమెంటులో వున్నది. తరువాత జైలు అధికారులు 20 ఎంఎం పెట్టాలని కోరి పని స్టాప్ చేసినారు. కొద్ది కాలం పనిచేసిన స్టాప్ చేసిన కారణాన్ని అతను సాకుగా తీసుకొని ఈ లెటరు ఇచ్చి ఉన్నారు. అందుచేతి స్పెసిఫికేషన్ వెంటనే చేంజ్ చేసుకోకపోవడం, మొదటనే ఆలోచించకపోవడం కాని ఈ ఆలశ్యానికి కారణం కూడా. అధికారి పైన చర్య తీసుకోడానికి విచారణ జరుగుతుంది ఏది ఏమైనా దీనివల్ల అత్యవసరాన్ని గుర్తించి చేస్తున్నాము. ఆ తరువాత ఆయిల్ ఫాం అక్కడ గొడవ విషయం అనేటటువంటిది తెలియచేస్తున్నారు. ఖైదీలతో మాట్లాడి అక్కడ ఆయిల్ ఫాం అవసరమా లేదా అనే విషయాన్ని సమీక్షించి వాళ్లకి ఇది ఉపయుక్తంగా వుంటేనే దానిని కంటిన్యూ చేస్తాము లేకుంటే వేరే ఏర్పాటు చేయడానికి అభ్యంతరం లేదు.

ఉ.9.10

## రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిచేయుట

ప్రశ్న నెం.64(9910-సి)

Dr.. Nagam Janardhan Reddy - Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) the number of projects taken up under EPC system in Irrigation Department since May, 2004.
b) package-wise details of each project
c) the details of agreement period ie., commencement date of project and completion date of project with package-wise details
d) the number of works that have been completed extension of time granted for each project- wise and
e) the quantum of liquidated damages collected from EPC contractor for not completing the projects within the agreement period and project-wise details thereof?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) A total of 65 projects have been taken up under EPC system placed below.
b) Project-wise package details placed in the statement vide columns 1 to 6.
c) Particulars furnished in the statement placed below at columns 7 to 9.
d) The number of works that have been completed within the agreement period are Nil. Extension of time granted for each project is shown in the statement placed below at column 10 to 12.
e) Rs. 5,582 crores. The project-wise details of liquidated damages collected is shown in the statement placed below at column 11.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, దీనికి కొంచెం సమయం ఇవ్వాలి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా అనాడు గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రి గారు మొట్ట మొదటి సమావేశములో ఇరిగేషన్ మీద మాట్లాడుతూ, నేను ఇపిసి విధానాన్ని ప్రవేశ పెడుతున్నాను. దీనిలో తొందరగా ప్రాజెక్టులు పూర్తి చేయాలనే సదుద్దేశముతో, నేను ప్రవేశ పెడుతున్నాను. దీనిలో ఎస్టిమేట్స్ లేకుండా, టోటల్ ప్రాజెక్టు రిపోర్టురులు గాని, ఇవి అన్నియూ కూడా ఎస్టిమేట్స్ గాని, డిజైన్స్ గాని, కాస్ట్ ఎస్టిమెట్స్ గాని, ఇవి అన్ని కూడా టోటల్‌గా కాంట్రాక్టర్స్ చేసుకుంటారని, ఆ రోజు నవగ్రహాలను ఎంపిక చేయడం, మరల క్యాటగిరి1, క్యాటగిరి2 కాంట్రాక్టర్‌లను ఎంపిక చేసి, టెండర్లు వారికి అప్పగించడం జరిగింది. నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, మంత్రి గారు ఇచ్చిన మొట్ట మొద్దటి పేజి లోనే వుంది. వంశధార ప్రాజెక్టు ఫేస్-I, ఫేస్- II. దీనిలో మొట్టమొదట 24 నెలల టైమ్ ఇచ్చారు. ఈ యొక్క అగ్రిమెంట్ పిరియడ్ ఇచ్చారు. దాని తర్వాత దాదాపు ఒక సంవత్సరం ఆరు నెలలకు ఎక్స్‌టెన్షన్ చేశారు. మరల ఈ రోజు under BOT upto 31.03.2009 - అంటే ఈ యొక్క ప్రభుత్వం వారికి ఇచ్చిన అగ్రిమెంట్ పిరియడ్ కంటే కూడా చాలా ఎక్కువ పిరియడ్ ఎక్స్‌టెన్షన్‌కు ఇస్తున్నది. గౌరవనీయులైనటువంటి ముఖ్యమంత్రి గారి ప్రభుత్వం అనుకొండి ఒక మెమో నెం.5217 ను ఇష్యూ చేశారు. ఆ మెమోలో ఏమి చెబుతున్నారంటే స్టీల్ గాని, సిమెంట్ గాని, ఇంధనం రేట్లు పెరిగినప్పుడు అది అంత కూడా ఈ యొక్క కాంట్రాక్టర్‌లకు లాభం చేకూర్చేటట్లుగా ఒక మెమో ఇష్యూ చేశారు. ఈ ఎక్స్‌టెన్షన్ పిరియడ్‌లో మొత్తం ఈ ప్రాజెక్టులో వారు ఇచ్చింది. రూ. 5.582 కోట్లు లిక్విడేటెడ్ డ్యామేజెస్ క్రింద తీసుకున్నట్లుగా వుంది. నేను మంత్రి గారిని అడుగుతున్నాను సార్, ఒక వేళ పని ప్రారంభం చేసిన తర్వాత మైల్ స్టోన్స్ ఏమి అన్నా వున్నాయా? ఒక వేళ మీరు మైల్ స్టోన్స్ నిర్ణయించి వుంటే, ఆ మైల్ స్టోన్స్‌కు ఎన్ని నెలలు మీరు టైమ్ ఇచ్చారు. ఒక వేళ మైల్ స్టోన్స్‌లో టైమ్ పూర్తి కాకపోతే, ఎంత లిక్విడేటెడ్ డ్యామేజెస్ వసూలు చేస్తున్నారు? దాని గురించి మీ దగ్గర ఏమి నిబంధనలు వున్నాయి? ఇంత పెద్ద ఎత్తున మీరు ప్రాజెక్టులు కడుతున్నప్పుడు దాదాపుగా మీరు అన్ని ప్రాజెక్టులకు, అన్ని ప్యాకేజీలకు కూడా మీరు టైమ్ ఎక్స్‌టైన్షన్ ఇచ్చారు. దానికి ముఖ్యమైన కారణాలు ఏమి? ఈ లిక్విడేటెడ్ డ్యామేజెస్‌కు కేవలం 5 కోట్ల రూపాయలే వసూలు చేయడంలో, యాక్చువల్‌గా వసూలు చేయాలిసింది ఎంత? మీరు వసూలు చేసేది ఎంత? దానికి మంత్రి గారు సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః గౌరవనీయులు మిత్రులు జనార్దన్ రెడ్డి గారు చాలా వివిరంగా అడుగుతున్నారు. ఇందులో 36 పేజీలలో సమాచారం పొందపర్చబడింది. గౌరవనీయలైన ముఖ్య మంత్రి రాజ శేఖర రెడ్డి గారు 2004వ సంవత్సరంలో ఈ సభలోనే జలయజ్ఞం గురించి మాట్లాడుతూ, త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తి చేయడానికి మేము చర్యలు తీసుకున్నామనే మాట మాట్లాడినారని చెబుతూ, ఈ ఆలస్యయానికి కారణం ఏమి? ఎక్స్‌టెన్షన్‌కు కారణము ఏమి అని చెప్పుతూ తగిన సమయంలో పూర్తి చేయడం లేదనే విషయాన్ని ప్రస్తావించారు. ఇది నూటికి నూరు పాళ్లు వాస్తవం. డా. వై యస్. రాజ శేఖర రెడ్డి గారు మొట్టమొదటసారిగా ప్రాజెక్టుల గురించి ప్రస్తావించినప్పుడు, ప్రాజెక్టులు చాలా ఆలస్యం అవుతున్నాయని, ఇవి తొందరగా పూర్తి చేయాలని, దీనికి కొత్త విధి విధానాలను నిర్ణయించాలని ఆ దిశలోనే ఈ ప్రభుత్వం ముందు అడుగు వేస్తుంది అని చెప్పిన మాట వాస్తవం. వారితో నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. ఇలాగు చెప్పడానికి కారణం 2003-04వ సంవత్సరంలో కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ యొక్క రిపోర్టు పేరా 1.8.1 ఇది కనుక చూసినట్లైతే, అనాడు కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ 30 మేజర్ అండ్ మిడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అబ్జర్వేషన్ చేశారు. దాంట్లో సగటున 586 శాతం ప్రైస్ ఇన్‌క్రిజ్ అయిందని, అదే విధంగా ఈ ప్రాజెక్టులు

పూర్తి చేయడానికి consequent accrual of benefits are getting delayed. అప్రూవల్ డిలే కారణం అవుతున్నదనే మాట అనాడు 2003-04వ సంవత్సరంలో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అబ్జర్వ్ చేశారు. దీన్ని పరిగణనలోకి తీసుకొన్నప్పటికి కూడా, ఇది దృష్టిలో వుంచుకొన్నప్పటికి కూడా, ఈ సముద్రంలో కలుస్తున్నటువంటి వృథా నదీ జలాలను కేటాయించిన నీటిని కూడా వాడుకోలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర పరిస్థితిని, ప్రాధాన్యత ఇవ్వకుండా చేపట్టిన కార్యక్రమాలను వీటిని దృష్టిలో పెట్టుకొని 65 ప్రాజెక్టులను పూర్తి చేయాలని, దీనికి కొత్త విధి విధానాలను ప్రపంచంలో అనుసరిస్తున్న ఇపిసి విధానాన్ని మనం ప్రారంభం చేశాం. దానిలో భాగంగానే ఈ ప్రాజెక్టులు తీసుకోవడం జరిగింది. ముఖ్యముగా ఇపిసి పద్దతిలో తీసుకున్నప్పటికి కూడా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాల్సినప్పటికి కూడా దీనిలో వచ్చే సాధకబాధకాలను గుర్తించాల్సినటువంటి అవసరం వుంది. మొదటగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ అనుమతులు తీసుకురావడంలో వచ్చే ఆలస్యం ఒకటి అయితే, రెండవది భూసేకరణ, మూడవది కొంత మంది మహానుభావులు రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా న్యాయ స్థానాలకు వెళ్లడం. నాలుగవది ఇంటర్ డిపార్టుమెంటల్ కో ఆర్డినేషన్. ఇక్కడ ఒకటే అధ్యక్షా, రైల్వే డిపార్టుమెంట్‌లో కో ఆర్డినేషన్ చేయాల్సినటువంటి అవసరం వుంది. నేషనల్ హైవే వుంది. ఆర్ అండ్ బి డిపార్టుమెంట్ రోడ్లు వుంది. పంచాయితీ రాజ్ వుంది. ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ వుంది. ఫారెస్టు డిపార్టుమెంట్ వుంది. అదే విధంగా ఎండోమెంట్స్ ల్యాండ్స్ విషయంలో చేసేది వుంది. ఏజెన్సీ ప్రాంతాలలో వచ్చే ఇబ్బందిని తొలగించే ప్రయత్నాలలో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో, నిర్మాణ సంస్థల కారణం కాకుండా, మరి ఈ అనుమతులు గాని, భూ సేకరణ గాని, ఎండోమెంట్స్ విషయంలో గాని, రైల్వే లైన్‌ల విషయంలో గాని, నేషనల్ హైవేలలో వచ్చే జాప్యాల వల్ల ఈ ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరుగుతున్నది. ఈ కారణాలు కాకుండా, నిర్మాణ సంస్థల లోపం వల్ల గనుక ఆలస్యం అయినట్లైతే, ఈ లిక్విడేటెడ్ డ్యామేజ్ వసూలు చేసే పరిస్థితి వుంది , విధి విధానం వుంది. దానికి అనుగుణముగానే రూ. 5,58,20,000 వసూలు చేయడం జరిగింది.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు ఏమి చెబుతున్నారంటే, అన్ని ప్రాజెక్టుల క్రింద రైల్వే లైన్‌లు వున్నాయని, నేషనల్ హైవేలు వున్నాయని చెప్పడం ఇది విరుద్ధం. కేవలం వీళ్ల యొక్క అసమర్థత, వాళ్ల కాంట్రాక్టర్స్ పని చేయని తనం. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఏవో కారణాలు చూపుతున్నారు. వీరికి అవన్నియూ అప్పుడు తెలియదా? అగ్రిమెంట్ చేసుకొనేటప్పుడు తెలియదా? ఒకటి చూడండి వీళ్లది. పుష్కర లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్‌లో ఏదైతే 1వ కిలోమీటరు నుంచి 1.35 కిలో మీటరు గాని, 11వ కిలోమీటరు నుంచి నీళ్లు ఇచ్చిన దానిలో 4 నెలలు సమయం ఇచ్చారు. అగ్రిమెంట్ పీరియడ్ ఏమో 4 నెలలు. ఎక్స్‌టెన్షన్ పీరియడ్ ఎంత ఇచ్చినారంటే దాదాపుగా 1 సంవత్సరం 6 నెలలు ఇచ్చారు. 4 నెలలు ఏమో ఎగ్రీమెంట్ పీరియడ్. ఈ రోజు ఎగ్జెన్షన్ ఇచ్చిందేమో 1 సంవత్సరం 6 నెలలు. దానికి ఏమి రైల్వే లైన్స్ వస్తున్నాయి? కాంట్రాక్టర్లకు వచ్చే ఇబ్బంది ఏమి? ఒక వేళ ల్యాండ్ అక్విజిషన్ డిలే చేస్తే , అది మీ తప్పు. ప్రభుత్వం తప్పు. ఈ రోజు కాస్టు ఏ విధంగా పెరుగుతుంది. ఇది వేల కోట్ల రూపాయల లూటీ జరుగుతుంది. ఇది కొంచెం అర్థం చేసుకోవాలని, నేను మీ ద్వారా సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఎందుకంటే వేరే ఒకసారి ఎక్స్‌టెన్షన్ ఇచ్చినప్పుడు పెరిగిన ధరలు సిమెంట్, స్టీల్ ధరలు ఇంకొక్కసారి ప్రజల మీద భారం పడబోతున్నాయి. నేను ఒకటి మంత్రి గారిని కోరుతున్నాను. దయచేసి మీ అగ్రిమెంట్ విలువ ఎంత? స్టీలు, సిమెంట్ ధరలు పెంచినందు వలన మీ ప్రాజెక్టు కాస్టు పెరిగింది ఎంత? అది ప్రాజెక్టు వైజ్ గాని, ప్యాకేజీ వేజ్ గాని ఇవ్వగలరా?
ఉ.9.20

న్యాయస్థానాలకు వెళ్లడం వలన ఆగాయి అని మన మంత్రిగారు చెపుతున్నారు. అవి ఎన్ని రోజులు ఆగాయి? ఎవరు ఆపారు? అది కూడా సభకు తెలియచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మంత్రిగారు కాగ్ రిపోర్ట్ గురించి మాట్లాడుతున్నారు. వినోద్‌రాయ్ గారు ఆగష్టు, 14,2008 కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఆఫ్ ఇండియా వారు ముఖ్యమంత్రి గార్కి ఒక లెటర్ వ్రాశారు. దానిలో క్లియర్‌గా ఉంది. "Dear Chief Minister, My Report for the year ended 31st March, 2007 has been laid on the table of the State Assembly recently and/or is likely to be taken up for discussion by the Public Accounts Committee and the Committee on Public Undertakings of the State Legislature. The following are some of my audit findings." మూడవ అంశము - "A Review of such projects on River Godavari undertaken by Godavari Water Utilization Authority reveals several deficiencies. The Agreements were in favour of contractors and did not contain suitable provisions to protect the Government interests. Contrary to the Agreements, advanced payments were made to the contractors. Liquidated damages, slow progress of work were not because of contractors. Responsibility could not be fixed on the Consultants for deviations in the quantities, designs, drawings during the execution. The projects privatized for completion before March, 2007 were not completed." పంప్ హౌసెస్ తప్పితే అన్ని ప్రాజక్టులు క్లియర్‌గా ఉన్నాయి. 24,26 నెలల్లో పూర్తి చేయాలని ఉంది. నాలుగు సంవత్సరాల కాలం దాటిపోయింది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకోండి. ఏ ప్యాకేజ్ ఎంత వరకు వచ్చింది? వీరు ఇచ్చింది ఒకసారి చూడండి. కల్వకుర్తికి సంబంధించి, 2005, మార్చిలో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం, 2007, మార్చి మాసం కల్లా కంప్లీట్ చేయవలసి ఉండగా, సెప్టెంబర్ 2009 వరకు పొడిగించారు. ప్రజాధనం లూటీ కాకుండా ఉండాలంటే ఆ రోజే మూడు నెలలో, ఆరు నెలలో ఆగి, డీటెయిల్డ్ ప్రాజక్టు రిపోర్ట్ తయారు చేసి, జి.ఓ. నంబర్.94 ప్రకారం ఎస్టిమేట్స్ తయారు చేసి ఉంటే, ఈ ప్రభుత్వానికి, ఈ ప్రజలకు వేల కోట్ల రూపాయల ప్రజాధనం మిగిలేది. మేము తొందర చేస్తున్నామని, అడ్డుపడుతున్నామనే తీరుగా ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఆఖరుకు ఏమి అయింది? అగ్రిమెంట్ పీరియడ్ మించి రెండు, మూడు, నాలుగు సంవత్సరాలు అయినా పూర్తి చేయలేని పరిస్థితిలో ఉన్నారు. కల్వకుర్తిలోని 28 ప్యాకేజ్ విషయానికి వస్తే, దానిలో కనీసం 20 శాతం, 30 శాతం పని కూడా పూర్తి కాలేదు. దీనికి సమాధానం చెప్పాలని మీ ద్వారా అడుగుతున్నాము. అసలు అగ్రిమెంట్ వాల్యూ ఎంత? సిమెంట్, స్టీల్, ఫ్యూయల్ ధరలు పెరగిన తర్వాత ప్రాజక్ట్ కాస్ట్ ఎంత పెరిగింది? ఎక్స్‌టెన్షన్ టైమ్‌లో కాస్ట్ ఎస్కలేషన్ ఇచ్చే అధికారం మీకు ఉందా? అన్ని అగ్రిమెంట్స్‌కు సంబంధించి సిఓటి ఎక్స్‌టెన్షన్ సక్రమంగా ఇచ్చారా? కారణాలు సరిగా చూపించారా? కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ లోని 28 ప్యాకేజ్‌లో కాని, 29 ప్యాకేజ్‌లో కాని భూసేకరణకు సంబంధించి ఎటువంటి సమస్యలు లేవు. అయినా ఎక్స్‌టెన్షన్ ఇచ్చుకుంటూ పోతున్నారు. దాని వల్ల ప్రజల మీద, ప్రభుత్వం మీద భారం పడుతోంది. దీనికి సమాధానం ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, జలయజ్ఞాన్ని వ్యతిరేకించే వాళ్లు ఆంధ్రదేశంలో దాదాపుగా ఎవరూ లేరు. నేను మీ ద్వారా స్పెసిఫిక్‌గా ఈ క్వశ్చన్‌కు సంబంధించి వివరాలు అడుగుతాను. వారు ఒక పెద్ద లిస్టు ఇచ్చారు. లిక్విడేటెడ్ డ్యామేజెస్ కలెక్టెడ్ అనే దాంట్లో సకాలంలో పూర్తి చేయలేని 318 అగ్రిమెంట్లకు సంబంధించి కంట్రాక్టర్ల దగ్గర నుండి ఒక్క పైస కూడా కలెక్టు అయినట్లుగా మీ రికార్డుల్లోనే లేదు. అయితే లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న మీరు 318 అగ్రిమెంట్లో ఉన్న కంట్రాక్టర్ల దగ్గర నుండి మీరు ఎందుకు కలెక్టు చేయలేకపోయారు? దానికి కారణలేమిటి? వారు ఇచ్చిన వివరణ ఏమిటి?

రెండవది, గౌ.ముఖ్యమంత్రిగారు జలయజ్ఞాన్ని ప్రారంభించినపుడే చెప్పాము, మన శక్తి, భూసేకరణ వంటి అంశాల్లో సమస్యలుంటాయి, ప్రజల కొరకు మీరు చేస్తున్న కార్యక్రమం మంచిదే అయినా, శక్తికి మించి చేయవద్దని చెప్పాము. మొదటి సంవత్సరంలో పూర్తి చేస్తామన్న ప్రాజక్టుల ద్వారా ఆయకట్టు కిందకు వచ్చే భూమి ఎంత, రెండవ సంవత్సరంలో ఎంత, మూడవ సంవత్సరంలో ఎంత, నాలుగవ సంవత్సరంలో ఎంత ? కోటి ఎకరాలు అన్నారు, కనీసం లక్ష ఎకరాలకు అయినా మనం సాగునీరు అందించే ప్రాజక్టులు పూర్తి చేయగలిగామా? లేదూ వైఫల్యం ఉంటే, ఎవరి వైఫల్యం ఎంత? ప్రభుత్వ వైఫల్యం ఎంత, కంట్రాక్టర్ల వైఫల్యం ఎంత?

అదే విధంగా, నేను ప్రత్యేకంగా తమరి ద్వారా కోరేది ఇ.పి.సి. విధానంతోనే అన్నీ అయిపోతాయనుకున్నారు. మీరు ఒక ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చాక, మీరు మరో సర్ ఆర్థర్ కాటన్ అవుదామని అనుకున్నప్పుడు, 65 ప్రాజక్టులు ఇస్తున్నప్పుడు, మీరు అంచనా వేసినపుడు, మనకు ఉన్న ఇతర అన్ని రకాల అంశాలకు సంబంధించిన ప్రాజక్టుల రిపోర్టు, మీకు సంబంధించిన ప్రణాళిక, మీకు సంబంధించిన మేధో మథనం ఎందుకు జరగలేదు? అది మీ వైఫల్యమా? వీటన్నింటిలో మీ వైఫల్యం ఎంత? వాస్తవ విషయాలు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న రాష్ట్ర మొత్తానికి చెందిన ప్రాజక్టులకు సంబంధించినది. ప్రధానంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జలయజ్ఞాన్ని చేపట్టింది. అది మంచి కార్యక్రమమే అని మేము కూడా అనుకున్నాము. అయితే ప్రాధాన్యతా క్రమంలో ప్రాజక్టులను ప్రారంభించినట్లయితే సకాలంలో వాటిని పూర్తి చేసే అవకాశం ఉంది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది, రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామన్న ప్రాజక్టుల్లో మీరు ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు? అలాగే అయిదు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించిన వాటిల్లో ఎన్ని ప్రాజక్టులు, ఏ శాతం మేరకు పనులు పూర్తి చేశారు? ఎప్పటిలోగా పూర్తి అవుతాయి అని అనుకుంటున్నారు? చాలా బ్రహ్మాండంగా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని మీరు చెప్పారు. దానికి సంబంధించి ఇప్పటి వరకు ఎన్ని లక్షల ఎకరాల వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీరు అందించగలిగారు? తర్వాత, కేటగిరి 1 కింద తొమ్మిది మంది కంట్రాక్టర్లు పనులు తీసుకున్నారు. అయితే ఈ కంట్రాక్టర్లుఅందరూ సబ్ కంట్రాక్టుకు ఇచ్చేశారు. దాని వల్ల కూడా కాలయాపన జరుగుతున్నది. అనేక రివ్యూల్లో ఇది తెలిసింది. దానిపై మీరు ఎందుకు స్పందించి చర్యలు తీసుకోవడం లేదు? సకాలంలో పనులు పూర్తి చేయని కంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోవడంలో మీరు ఎందుకు వైఫల్యం చెందుతున్నారు?

కాల వ్యవధిలో ప్రాజక్టులు పూర్తి కానందు వల్ల ఎస్టిమేట్స్ పెంచవలసిన పరిస్థితి వస్తోందని మా దగ్గర సమాచారం ఉంది. అయితే ఇప్పటివరకు ఏయే ప్రాజక్టుకు ఎంతెంత అంచనాలు పెంచారు? తర్వాత, నాణ్యతా ప్రమాణాలు పాటించనందు వల్ల ఈ మధ్య వచ్చిన వరదల వల్ల కొన్ని ప్రాజక్టుల కట్టడాలు కొట్టుకొనిపోయాయి. ఆ కాస్ట్ ఎంత? దానిపై ప్రభుత్వం స్పందించిన తీరు ఏమిటి? తీసుకున్న చర్యలేమిటి?

తర్వాత, ఎస్టిమేట్స్ పెంచడంలో అనేక అవకతవకలు జరిగాయని "కాగ్ "తప్పు పట్టింది. దాని మీద ప్రభుత్వం ఏమైనా చర్చించిందా? చర్చిస్తే, దానికి సంబంధించిన వివరాలు ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజక్టు విషయంలో టెండర్లు పిలిచిన తర్వాత ఆయకట్టు తగ్గించడం కోసం ఎందుకు సర్వే చేస్తున్నారో మంత్రిగారు చెప్పాలి. ముఖ్యంగా రెండు ప్రాంతాల్లో చేస్తున్నారు. రెండవది, తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఏకైక ప్రాజక్టు ఎస్.ఆర్.ఎస్.పి. ఫేజ్ 2 కింద 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవలసి ఉంది. ఇస్తామని చెప్పి రికార్డుల్లో కూడా ఉంది. కాని ఇంతవరకు చుక్క నీరు కూడా కరీంనగర్ జిల్లా దాటి పోలేదు. అసలు ఇస్తారా లేదా? అసలు ఇచ్చే స్కోప్ ఉందా లేదా? దానికి క్యారీయింగ్ కెపాసిటీ ఉందా లేదా కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మూడవది, ఈ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా జలయజ్ఞం కార్యక్రమం మొదలుపెట్టింది. కాని నిజాంసాగర్ ప్రాజక్టు కింద గుత్పా-అలీసాగర్ కింద గతంలో ఏదయితే ఆయకట్టు స్థిరీకరించబడిందో, అదే ఉంది తప్ప, మీరు జలయజ్ఞం ద్వారా కొత్తగా స్థిరీకరించిన ఆయకట్టు లేదు. తెలంగాణ ప్రాంతంలో ఎన్ని లక్షల ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చారో మంత్రిగారు చెప్పాలి.

SRI PONNALA LAKSHMAIAH: The subject is too wide and too large. The questions are raised from A to Z. అయినా, చెప్పడానికి సమాధానం లేదని కాని, క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి వీల్లేదని కాని నేను అనడం లేదు. అందుకే ప్రతి ప్రాజక్టు దగ్గర ఈ అంశాల మీద ఓపెన్ డిబేట్ పెట్టిన విషయం మీకందరికీ తెలిసిందే. అదే విధంగా ఈ అసెంబ్లీలో కూడా ప్రశ్నల రూపంలోనే కాకుండా, వివిధ నియమాల కింద రోజుల తరబడి డిస్కస్ చేశాము. అదే విధంగా ప్రయివేట్ టి.వి. ఛానళ్ల ముందు గంటల కొద్దీ ఒకే అంశం మీద మాట్లాడిన సంగతులు కూడా ఉన్నాయి. అయితే ఈ ప్రశ్నా సమయంలో అన్ని ప్రశ్నలకు నేను ఇక్కడ జవాబు చెప్పడానికి చాలా సమయం పడుతుంది. మీరు సమయం ఇస్తే చెపుతాను. కాని ఇంత వైడ్ సబ్జెక్టు మీద స్పెసిఫిక్‌గా ఉంటే బాగుంటుందని అనుకుంటున్నాను. I will try my best for answering the questions.

MR SPEAKER: Is it relevant to the main question? దానిపైన మీరు జవాబు చెప్పండి.

SRI PONNALA LAKSHMAIAH: Sir the subject is so wide and large that any answer in a minute may not give a correct message also. మొదట్లోనే ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. గౌ.సభ్యులు జనార్దన రెడ్డిగారు కాగ్ రిపోర్టు గురించి మాట్లాడారు. కాగ్ రిపోర్టు గురించి గతంలో కూడా చర్చకు వచ్చినపుడు నేను చెప్పాను. అయితే వారు ఏదో లెటర్ వ్రాశారని, దానికి ఈమధ్యనే ఆన్సర్ వచ్చిందని అంటున్నారు. ఒకటి, నేను ఈ సభలో ఇక్కడ నిలబడి, సిఏజి లేవనెత్తిన అంశాల మీద ప్రభుత్వం సమాధానం ఇస్తుందని చెపుతూనే, contrary to the agreement conditions, payments చేశారని మెన్షన్ ఏదయితే ఉందో, అది నూటికి నూరు పాళ్లు యధార్థం కాదని ఈ సభలో ఇక్కడ నిలబడి నేను చెప్పగలను. ప్రభుత్వం సిఏజి లేవనెత్తిన అన్నీ అంశాల మీద సమాధానం ఇస్తుంది, క్లారిఫై చేస్తుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇందులో మెన్షన్ చేయడానికి కూడా ఒక కారణం ఉంది. ప్రాజక్టు కాస్ట్ పెరిగిపోతున్నదని అని అక్కడ చూపెట్టారని ఇక్కడ చెప్పడం కౌంటర్ వాదన తప్ప మరొకటి కాదు. ప్రాజక్టుల వారీగా, ప్యాకేజీల వారీగా ఎంత ఎస్కలేషన్ పెరిగింది అని అడిగారు. ఆ వివరాలను వారికి త్వరలోనే 343 అగ్రిమెంట్లు అనుకుంటా, వాటికి సంబంధించి అందచేస్తాను. తర్వాత, వారు స్పెసిఫిక్‌గా

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు. ఈ విషయంలో ఇప్పటికిప్పుడే నేను సమాధానాలు చెప్పలేను. గతంలో వారు అడిగినపుడు, నేను చెప్పాను. అయితే మళ్లీ కావాలంటే, నేను వారికి సమాధానం పంపిస్తాను....

డా.ఎన్. జనార్ధన రెడ్డి : దేనికీ సమాధానం చెప్పకపోతే ఇక ఈ హౌజ్ ఎందుకు సార్?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారి సమర్థత గురించి మాట్లాడారు. నేను ఏమైనా మాట్లాడితే కౌంటర్ చేశారంటారు. వారి సమర్థత నాకు బాగా తెలుసు. సమర్థత ఏమిటంటే, ఇంకుడు గుంతలకు, పూడిక తీత పనులకు సమర్థత బాగా ఉంది. కాని ఇటువంటి పనులకు వారికి సమర్థత లేదు. సమాచారం రాబట్టడానికి మీరు ప్రశ్న అడగండి, నేను సమాధానం చెపుతాను. కాని ఆరోపణలు చేస్తే ఎట్లా? .....

MR SPEAKER: We will finish reply now Minister garu. Please finish reply now. Please complete the reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : వారు ఆరోపణలు చేస్తే మేము కౌంటర్ ఆరోపణలు చేయవలసి ఉంటుంది. ఎందుకు సభా సమయం వృధా చేస్తారు?

తర్వాత అధ్యక్షా, నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యం ఎంత, కంట్రాక్టర్ల వైఫల్యం ఎంత అని అడిగారు. ఎక్కడయితే కంట్రాక్టర్లు నియమ నిబంధనల కింద పని చేయకుండా ఉంటారో, వారి దగ్గర నుండి లిక్విడేటెడ్ డామేజెస్ వసూలు చేసే పద్ధతి ఉంది. దానికి అనుగుణంగానే ఈ 5 కోట్ల 58 లక్షల రూ.లు రికవరీ చేయడం జరిగిందని ఈ సభ దృష్టికి ఇంతకు ముందే తీసుకుని వచ్చాను. తర్వాత, చాడా వెంకట రెడ్డిగారు మాట్లాడుతూ, రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలనుకున్న ప్రాజక్టుల్లో ఎన్నింటిని పూర్తి చేశారు, కాగ్ రిపోర్టు గురించి ఏమి చేశారని అడిగారు. ఇప్పటికే 12 ప్రాజక్టులు పూర్తి చేసి, గత సంవత్సరం వరకు 14 లక్షల 50 వేల పై చిలుకు ఎకరాల ఆయకట్టును ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం కృషి చేసింది. పూర్తి అయింది. ఈ సంవత్సరం మరో 12 లక్షల ఎకరాలకు ఆయకట్టును ఏర్పాటు చేసే ప్రయత్నం జరుగుతోంది. ఇందులో పూర్తయిన ప్రాజక్టులు --పెద్దేరు, పెద్దగడ్డ,సూరంపాలెం, చాగల్నాడు, మడ్డువలస, ఎర్రకాలువ, కొవ్వాడ కాలువ, వెలిగల్లు, అలీసాగర్, స్వర్ణముఖి -- ఈ ప్రాజక్టులు పూర్తయ్యాయి.

ఇకపోతే, మిత్రులు రాజేందర్‌గారు ఎస్.ఆర్.ఎస్.పి. సెకండ్ స్టేజ్ కింద 6 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవలసి ఉంది, ఇంతవరకు ఇవ్వలేదన్నారు. రెండవ దశ కింద 4 లక్షల 40 వేల ఎకరాలు. గతంలోనే నీటిని నిర్ధారించి చేసిన కార్యక్రమం ఇది. గతంలో మూడుసార్లు పునాది రాళ్లు వేసినా పనులు చేపట్టలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు పనులు పూర్తి చేస్తున్నారు. ఇందులోని లోటుపాట్లను గుర్తించే, నీటి అవసరాలు గుర్తించే అత్యున్నత స్థాయిలో మొన్ననే సమావేశం నిర్వహించాము. అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. లోటుపాట్లను సరిదిద్దడానికే ఈ సమీక్షలు జరుపుతున్నాము. కాబట్టి ఎటువంటి భయాందోళనలు లేకుండా ఈ ఆయకట్టుకు నీరు ఇవ్వడం కోసమే ఎల్.ఎం.డి. విషయంలో కాని, దాని కింద ఉన్న ఆయకట్టు విషయంలో కాని ఏ రకంగా ఆదుకోవాలి, వర్షాభావ పరిస్థితుల్లో దానికి సప్లిమెంటేషన్ ఏ విధంగా చేయాలనే విషయంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. ఆ ఆలోచనకు అనుగుణంగా ప్రయత్నాలు మొదలుపెడతాము.

MR SPEAKER: Yes, anything very specific Srihari Garu? After this, I will close. That's enough now.

డా.ఎన్.జనార్ధన రెడ్డి : సార్, శ్రీహరిగారి తర్వాత నాకు ఇవ్వండి.

MR SPEAKER: We have to close it at some point Janardhan Reddy garu.

శ్రీ కడియం శ్రీహరి (ఘనాపూర్): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టింది. జలయజ్ఞానికి మా తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదు. ఆ మాటకు వస్తే, రాష్ట్రంలో చేపడుతున్న ఏ ప్రాజక్టుకు కూడా మేము వ్యతిరేకం కాదు. కాకపోతే జలయజ్ఞంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎత్తిచూపే ప్రయత్నం చేస్తున్నాము. దాన్ని సరి చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కాని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

నేను స్పెసిఫిక్‌గా మూడు నాలుగు ప్రశ్నల్ని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతాను. ఒకటి, 12వ అసెంబ్లీ యొక్క మొట్టమొదటి సమావేశంలోనే మొత్తం 8 ప్రాజెక్టుల్ని రెండు సంవత్సరాల్లో, 18 ప్రాజక్టులను 5 సంవత్సరాల్లో రూ. 46 వేల కోట్లుతో ప్రారంభించి, పూర్తి చేస్తామని చెప్పారు. మీరు ప్రకటించిన రెండు సంవత్సరాల్లో పూర్తి చేద్దామనుకున్న 8 ప్రాజక్టుల్లో ఇప్పటి వరకు మీరు ఎన్ని పూర్తి చేయగలిగారు? సార్, ఇక్కడ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 65 ప్యాకేజీలకు సంబంధించిన వివరాలు ఇచ్చారు. వీటిలో ఏ ఒక్క ప్యాకేజ్ కూడా ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఇందులో రెండు రకాల పొరపాట్లు దొర్లాయి. అది నిజమా కాదా మంత్రిగారు తెలియచెప్పాలని కోరుతున్నాను. ఇందులో ప్రాజక్టులకు సంబంధించి, date of agreement కొన్నింటిల్లో తప్పుగా ఇచ్చారు. Date of completion అయిపోయిన తర్వాత, దాన్ని పొడిగించారా లేక క్లోజ్ చేశారా అనే విషయాన్ని కూడా కొన్నింటికి మెన్షన్ చేయలేదు. దానికి సంబంధించిన వివరాలేమిటో ఆయన స్పష్టంగా తెలియచేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా. ఈవేళ 46 వేల కోట్ల రూ.లతో పూర్తి చేస్తామన్న ప్రాజక్టులు లక్షా, 36 వేల కోట్ల రూ.లకు అంచనాలు పెరిగాయని చెపుతున్నారు. మీరు ఈ రకంగా టైమ్ పెంచుకుంటూ పోతే, రెండు లక్షల కోట్ల అవుతుందా, రెండున్నర లక్షల కోట్ల రూ.లతో ఈ ప్రాజక్టులు పూర్తవుతాయా అని తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి ఈ అంచనాలు ఏ మేరకు పెరిగే అవకాశం ఉంది? ఎప్పటి లోగా ఈ ప్రాజక్టులన్నీ మీరు పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది.
ఉ 9 .40

వాళ్లప్రభుత్వం 2006 లో 5217 అనే మెమో తెచ్చారు . దానిని బహుశా మంత్రిగారు పూర్తిగా అధ్యయనం చేసి ఈ మెమోపైన వారు సంతకం చేసి ఉంటారు . అందులో ఎన్నోరకాల అవకతవకలు, అక్రమాలకు ఆమోదముద్ర వేసిన పరిస్థితి ఈ 5217లో ఉంది . ఇపిసి పద్ధతి అంటే ఏమిటి ? 2005 లో కాగ్ నివేదికను రిఫర్ చేశారు . ఎప్పటికప్పుడు అంచానా పెరుగుతోంది . రు . 100 కోట్లతో ప్రారంభించినది దాదాపు రెండు వేల కోట్ల వరకు క్రమక్రమంగా పెరుగుతోంది కాబట్టి, దానిని తగ్గించడానికి ఇపిసి పద్ధతి తెచ్చాము . కాలానుగుణంగా షెడ్యూలు టైంలో పూర్తిచేయాలని ఇపిసిలో పొందుపరిచాము . ఆ టైంలో పూర్తిచేయకపోతే కాంట్రాక్టరునుండి అపరాధ రుసుము వసూలుచేయాలని ఇపిసిలో స్పష్టంగా ఉంది . మీ పొరబాటు వలన గానీ కాంట్రాక్టరు పొరబాటు వలన గానీ ప్రాజెక్టు పూర్తిచేయడానికి రెండు మూడు సంవత్సరాల సమయాన్ని

పెట్టుకుంటూ పోతున్నారు . దీనితో కాస్ట్ పెరుగుతున్నది . దానికి బాధ్యులు ఎవరు ? ఇపిసి పద్ధతి ప్రవేశపెట్టింది కాస్ట్ ఎస్కలేషన్ కుదించడానికయితే, ఈ పరిస్థితి వలన ఇపిసి ద్వారా ఉపయోగం ఏమిటో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను . మూడవ ప్రశ్న , ఇపుడు 12 ప్రాజెక్టులు పూర్తిచేశాము, 14 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్చామని చెబుతున్నారు . 12 కాదుగదా మీరు పొందుపరచిన ఈ 65 ప్యాకేజ్‌లలో ఏది పూర్తిచేయలేదు, కానీ పూర్తిచేశాము, సాగునీరు అందిస్తున్నామని ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . 2007 మార్చివరకు లెక్కలకు సంబంధించి కాగ్ రిపోర్టు పోయినసారి బడ్జెట్ సెషన్లో సభలో ప్రవేశపెట్టారు . అందులో ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియాకు సంబంధించి ఎల్లంపల్లి ప్రాజెక్టుతో సహా ఇతర ప్రాజెక్టులలో ఏ రకమైన అవినీతి, అక్రమాలు జరిగాయి, వాటిపై కాంట్రాక్టర్లకు అదనంగా చెల్లింపులు చేసిన డబ్బును రిఫండ్ చేయాలని స్పష్టంగా చెప్పారు . కానీ దురదృష్టం ఏమిటంటే, ఒక స్టాట్యుటరీ బాడీ కాగ్ నివేదికపైన ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కూడా అనేకరకాలుగా రిమార్కులు చేయడం జరిగింది . పోయిన సంవత్సరం ఇచ్చిన దానిపైన మంత్రిగారు ఎప్పటికప్పుడు సమాధానం ఇస్తామని చెబుతూ, మరి పోయిన నెల ఆగస్టు 14 న కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గారు ముఖ్యమంత్రిగారికి నేరుగా ఒక లెటరురాసినా, ఆ కాగ్ నివేదికలో పొందుపరచిన ప్రధానాంశాలపైన ఏ రకమైన చర్యలు తీసుకోలేదు . ప్రభుత్వధనాన్ని ఆదా చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదు . కాంట్రాక్టర్ల కొమ్ముకాస్తున్నారు, ఇది చాలా అన్యాయం అని చెబితే మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . ఈ జలయజ్ఞం ధన యుజ్ఞంగా మారింది, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు ధన యజ్ఞంగా మారింది . రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టులు పూర్తికావడం లేదు . మేము లేవనెత్తిన అంశాలపైన స్పష్టమైన సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను .

MR SPEAKER: Minister garu, now I have to close it. This will be your final reply. After this, subject will be closed.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : స్పీకర్ సర్, ఇప్పుడు అడిగిన గౌరవనీయులు మంచిమిత్రులు కడియం శ్రీహరిగారు, పొరబాటు ఉంటే వారి సలహాలు తప్పకుండా పాటిస్తాము . ఇప్పటికే 18 ప్రాజెక్టులలో 8 ప్రాజెక్టులు అలీసాగర్, గుత్ప, పుష్కర, తాడిపూడి, వంశధార ఈ అయిదు పూర్తి కావడంతో పాటు, జివిఎల్ ఐ మొదటి ఫేజు పూర్తయింది . నీళ్లు విడుదల చేయడం మిగిలింది . దేవాదుల మొదటి ఫేజు నిర్మాణ కార్యక్రమం పూర్తయింది . ప్రయోగాత్మకంగా , అయ్యా వారు కూడా ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేశారు . వారికి కొంత ఓపిక ఉంటే మంచిది . వాస్తవాలో, అవాస్తవాలో వినాలి . వింటే తెలుస్తుంది . పద్ధతి లేకుండా, మర్యాద లేకుండా హౌస్‌లో నిలబడి నేను ఈల్డ్‌కాకముందే ఈ పద్ధతి ఏమి బాగుంటుంది ? విడుదల చేయలేదని చెబుతున్నారు . అబద్ధాలు చెప్పే ఖర్మ మాకు లేదు . అబద్ధాలతో ఆరోపణ చేసే అలవాటు మీకు ఉంది . దానికి నేనేమి చేస్తాను . సభాపతి సమయం తీసుకోకుండా, నేను మాట్లాడేప్పుడు ఈల్డ్ కాకముందే లేచి మాట్లాడే సంస్కృతి మీకు ఉంది . నేను చెప్పేది వినడానికి ఓపిక కావాలి . వినాలి . అదేవిధంగా ఏదో పొరబాటు జరిగాయి అని ఈ 36 పేజిలో అన్నారు . అది నాకయితే అర్థం కాలేదు . ఏదన్నా రాతపూర్వకంగా, లేదా సభద్వారా ఇస్తే ఈ మొడాలిటీ దీనిని కరక్టు చేసి ఇస్తాను . ఉద్దేశ్యపూర్వకంగా పొరబాట్లు చేసే అవసరం గానీ, అవకాశం గానీ ప్రభుత్వానికి గానీ మాకు గానీ లేదు . ఇందులో నాకయితే కనపడడంలేదు . మూడవది టైం ప్రకారం, మెమో ప్రకారం అడిగారు . ఇపిసి కాస్ట్ ఎస్కలేషన్ గురించి అడిగారు .

కాగ్ రిపోర్టు గురించి అడిగారు . ఒక్కమాట, ఒక్క సెంటెన్స్‌కు కూడా సమాధానం చెప్పకుండా అడ్డం వస్తే ఎట్లా ? సర్వసాధారణంగా మైనర్ ఇరిగేషన్ సోర్స్‌కు ప్రపంచవ్యాప్తంగా మూడు సంవత్సరాలు కాలపరిమితి అయితే, మధ్య తరహా ప్రాజెక్టులకు ఐదు నుండి ఎనిమిది సంవత్సరాలకు , భారీ ప్రాజెక్టులకు పది సంవత్సరాల పై చిలుకు పడుతుందని ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతున్న విధి విధానం . దీనిని పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి జతచేసి త్వరితగతిన పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నాము . The decision was taken. For what the decision was taken? If the decision is not taken, it will take time to take a decision again. A decision taken is better than a decision not taken. Whereas, you never taken any decision and you have only publicized. Whereas, this Government, with conscious efforts and concerned approach, took the decision that this projects must be completed earliest possible which may give benefits to generations and generations to come. You have denied for many generations such kind of opportunity. మేము తీసుకున్న నిర్ణయంలో ఏమన్నా పొరబాటు ఉంటే, ఆలస్యం జరిగితే సవరించడానికి, కొత్తవిధానాలు తీసుకునిరావడానికి నిరంతరం కృషిచేస్తున్నాము . 14 లక్షల 50 వేల ఎకరాల ఆయకట్టు చరిత్రలో మొదటిసారిగా ఏర్పాటుచేయడం జరిగింది . మరో 12 లక్షల ఎకరాలు చేస్తాము . ఈ 65 ప్రాజెక్టులు కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుందని, ఆశించినమేరకు కోటి ఎకరాల ఆయకట్టును ఏర్పాటుచేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనే విషయం చెబుతూ, కాగ్ విషయానికి సంబంధించి వారి గౌరవసభ్యులే అధ్యక్షులు . ఇక్కడకు తీసుకుని వచ్చి మాట్లాడుతున్నారు . అక్కడ మాట్లాడుతారు . ప్రభుత్వం సమాధానం ఇస్తుంది అని చెప్పిన తరువాత కూడా అదే ప్రశ్న మళ్లీ రెండవసారి అడుగుతున్నారు . ఇంతకంటే నేనేమి చెప్పను ?

( టిడిపి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరొక నిముషం వినండి. If you can bear with me for one minute. Kindly bear with me. This a very elaborate question. Kindly bear with me. The Minister has replied. ఒక్క నిముషం వినండి . దీంట్లో అనేక అంశాలు అడిగారు . మినిస్టరుగారు ఇచ్చిన సమాధానానికి మళ్లీ సప్లిమెంటరీ అడిగారు . మినిస్టరుగారి సమాధానం మీకు సంతృప్తికరంగా ఉందని నేను అనుకోవడంలేదు . The question here is, he has given his Government's position. వారు చెప్పింది ఇది . శ్రీహరిగారూ, after this, I am closing this matter. Now, anyone of you. After this, I am closing. Any one of you.

శ్రీ కడియం శ్రీహరి : స్పీకర్ సర్, మంత్రిగారు ఈసభను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు ఇచ్చిన వివరాలద్వారా చెప్పదలచుకున్నాను . నిజామాబాద్ జిల్లా మీ స్వంత జిల్లా . ఈరోజు అలీసాగర్, గుత్ప ప్రాజెక్టుల ద్వారా కొత్త ఆయకట్టు వచ్చిందా సార్ ? స్థిరీకరణ జరిగిందా ? వారేమి చెబుతున్నారు . మేము 8 సంవత్సరాలలో పూర్తిచేసిన కొన్ని ప్రాజెక్టులలో అలీసాగర్, గుత్ప కూడా పూర్తిచేశాము . 14 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అంటున్నారు.. ఈ ప్రాజెక్టుల ద్వారా నిజాంసాగర్ టెయిల్ఎండ్‌లో వున్న ఆయకట్టులో మీ నియోజకవర్గాన్ని కలుపుకుని స్థిరీకరణ చేశారు తప్ప కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేదు . పేజి నెం . 29 ను మంత్రిగారు ఒకసారి చూసుకోవాలని కోరుతున్నాను . గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ప్యాకేజ్ 45, 46 వరకు కాంట్రాక్టరు వచ్చి కె . సుదర్శన రెడ్డి అండ్ అదర్స్, వారు 2007 వరకే ఈ రెండు ప్యాకేజిలు పూర్తిచేయాల్సి ఉండగా,

ఇది సౌత్‌కెనాల్, నార్త్ కెనాల్‌లకు నీళ్లు ఇచ్చే కెనాల్స్‌కు సంబంధించిన ప్రాజెక్టులై వుండి ఆ 2007లో పూర్తి చేయవలసిన దానిని 2009 వరకు ఎక్స్‌టెండ్‌చేసి దేవాదుల మొదటిదశ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేశామని చెప్పుకోడానికి మీకు ఏ రకంగా మనసొప్పుతున్నది ?

ఉ.9.50

ఇంత కంటే అన్యాయం, అసంబద్ధమూ, అవాస్తవమూ అయిన విషయం ఏమైనా వుంటుందా ? మంత్రి గారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. జలయజ్ఞం కాంగ్రెస్ పార్టీ వారికీ, వారి నాయకులకూ, అధికారులకూ ధనయజ్ఞంగా మారింది. ప్రజల సొమ్మును దోచుకు తినడానికి మాత్రమే తప్ప, రైతులకు ఉపయోగపడేది ఏమీ లేదు.

( మైక్ కట్ చేయబడింది )

MR. SPEAKER : You have repeatedly stated. That's enough. Minister garu, do you want to add anything.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సర్, 2 ప్రశ్నలను అడిగారు నా కంటే ముందు ఈ శాఖను నిర్వహించిన గౌరవ సభ్యులు. నేను ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నానని చెప్పారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సభను తప్పుదోవ పట్టించవలసిన అవసరం నాకు కాని, ఈ ప్రభుత్వానికి కానీ లేదు. కొద్దిగా ఓపిక పడితే మీ బండారం బయటకు వస్తుంది.

( తిరిగి అంతరాయం )

ఏమి మాట్లాడతావయ్యా, కూర్చో. చాల్లే, కూర్చో. నేను సమాధానం చెబుతున్నాను. మధ్యలో లేచి కౌంటర్ గ్యారంటీ అంటే ఎట్లా చెప్పాలి ? సభను తప్పుదోవ పట్టించవలసిన అవసరం నాకు కాని, ఈ ప్రభుత్వానికి కానీ లేదు. నేను చాలా స్పష్టంగా నా సమాధానంలో చెప్పాను. అలీసాగర్, గుత్ప, పుష్కర, తాడిపూడి, వంశధార గురించి చెప్పాను. వంశధారలో అంతర్రాష్ట్ర జల వివాదాలు వున్నప్పటికి కూడా ఆర్.సి. జెయిన్‌కు ఇచ్చాము. నేను దేవాదుల విషయంలో కూడా చాలా స్పష్టంగా చెప్పాను, నిర్మాణ కార్యక్రమం పూర్తయింది, నీరు విడుదల చేసే అవసరం వుంది, ఈ నీరు ప్రయోగాత్మకంగా ధర్మసాగర్ చెరువు వరకూ తీసుకురావడం జరిగింది. మీరు రికార్డులు చూడండి. ఈ మాటలకు భిన్నంగా నేను మాట్లాడితే నన్ను ఉరి తీయండి, లేకపోతే వారిని బయటకు పంపించండి.

రెండో ప్రశ్న, దేవాదులలో కాంట్రాక్టర్ గురించి ప్రస్తావన చేస్తున్నారు. పనులు పూర్తి కావడానికి మంచి సూచనలు చేయడం కాని, లేక నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం కాని, అటువంటి అలవాట్లు వీరికి లేవు. మీరు ఎవరి గురించి మాట్లాడుతున్నారు ? ఎవరండీ ఆ సుదర్శన్ రెడ్డి ? వారు మంత్రిగా వున్నపుడు, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు వున్నపుడు, ఒక ప్రాజక్టును ఈ రాష్ట్రంలో అతి తక్కువ కాల

వ్యవధిలో నిర్మించి ఇచ్చారని ఒక పెద్ద పురస్కారం అందజేసారు. అది ఆనాడు చేసారు. ఇంత పారదర్శకంగా ఇపిసి సిస్టమ్‌లో .....

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీకు వినే ఓపిక వుంటే వినండి, లేకపోతే ఊరుకోండి. ఊరికే గోల చేస్తే ఎట్లా ? ఎవరో కాంట్రాక్టరును నేను తీసుకొచ్చి పెట్టలేదు. ఇపిసి కాంట్రాక్టరు, పోటీలో వచ్చిన కాంట్రాక్టరు. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, నిన్న కాక మొన్న జరిగిన బై ఎలక్షన్‌లో వారికి టికెట్ ఇస్తే, వారిపై బురద చల్లి ఆయనను అప్రతిష్ట పాలు చేయడానికి మాత్రమే జల యజ్ఞంలో ఇట్లా చేస్తున్నారని చెబుతున్నారు తప్ప పనుల విషయంలో మాత్రం నిర్మాణాత్మకమైన సూచనలు చేయడంలేదు.

మీరు మంచి సలహాలు ఇవ్వండి, సూచనలు చేయండి, ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచిస్తుంది. ఈ ప్రభుత్వం కాని, మా ముఖ్యమంత్రి గారు కాని, ఆడిన మాట తప్పే అవకాశమేలేదు. మీ సంగతి మాకు బాగా తెలుసు. ఎందుకు ఈ విధంగా మాట్లాడతారు, ఒక గౌరవ సభ్యునిగా వుండి.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER : That's the final reply from the Government. The matter is closed. If you want to register your protest..... మీరు కావాలంటే మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేయండి. If you are not satisfied, I am not blaming you for that. You can express your protest on that.

( తిరిగి అంతరాయం )

జనార్ధన రెడ్డి గారూ, ఇది ఓన్లీ ప్రొటెస్ట్. There is no further reply from the Government. మీరు అడగడం, వారు చెప్పడం అనేది కాదు. The main crux has been dealt with. ఆరోపణలు మళ్లీ ప్రత్యారోపవణలు చేయడం కాదు.

( తిరిగి అంతరాయం )

My request to you is, it is not the question of deviation.

(INTERRUPTIONS)

You kindly bear with me. మీరు ఒక్క ప్రశ్న అడిగినా, ఆయన 4 సమాధానాలు చెప్పినా, మీకు సంతృప్తి వుండాలని అనడం లేదు. మీరు ప్రొటెస్ట్ తెలియజేసి క్లోజ్ చేయండి. The matter has to be closed. It cannot go on like this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : సర్, హౌజ్‌లో వున్న మనందరి బాధ్యత ప్రభుత్వ ధనం ఎక్కడ దుర్వినియోగమవుతున్నా దానిని అరికట్టవలసిన అవసరం వుంది. అన్ని పార్టీల వారమూ ఇక్కడ అడుగుతున్నాము. మీరు కూడా ఆలోచించాలి. సమయం కంటే కూడా మనకు ఇష్యూ ఇంపార్టెంట్. ఈ ఇష్యూ గురించీ, ఇటీవలి కాలంలో జరిగిన డవలప్‌మెంట్స్ గురించీ కూడా ఆలోచించాలి. మంత్రి గారి సమాధానంలో చాలా స్పష్టంగా " The number of works that have to be completed within the agreement period are nil " అని చెప్పారు.

మంత్రి గారిని ఎంత రికవర్ చేసారని అంటే, రు.5.582 కోట్లని సమాధానంలో చెప్పారు. ' కాగ్ ' చాలా స్పష్టంగా అడిగారు. ఆగస్టు 14, 2008 నాడు నేరుగా ముఖ్యమంత్రి గారికే వ్రాసారు. మంత్రి గారు నవ్వుతూ సమాధానం చెప్పి తప్పించుకోవడం కాదు. ఇది పేద ప్రజలు కట్టే టాక్స్ డబ్బులు. ముఖ్యమంత్రి గారి డబ్బులో, మంత్రి గారి డబ్బులో కాదు. ఇవి పేద ప్రజల డబ్బులు. ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతూ వుంటారు, ధర్మకర్తనని. ఇక్కడ ఆల్ పార్టీస్ వారు వున్నారు. ఈ లెటర్ చూస్తే తెలుస్తుంది.

A review of the projects on the river Godavari by the Godavari Water Utilization Authority reveals several deficiencies. ఆ డెఫిషియన్సీస్‌లో, the agreements were in favour of the contractors and did not contain suitable provisions to protect the Government interest. అంటే ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్ల తరపున పని చేస్తున్నది తప్ప ప్రజల తరపున పని చేయలేదని చాలా స్పష్టంగా ' కాగ్ ' వారు చెప్పారు. ఈ దేశంలో అకౌంట్స్ అన్నీ స్క్రూటినీ చేసేది ' కాగ్ ' వారే. ఇది వారు చెప్పిన మాటలే చెబుతున్నాను. ఇరిగేషన్ మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలి. రోశయ్య గారు కూడా ఇక్కడే వున్నారు. ఇక రెండో కామెంట్ చూస్తే, " contrary to the agreement advance payments were made to the contractors" అగ్రిమెంట్స్‌కు కాంట్రారీగా కూడా అడ్వాన్స్ పేమెంట్స్ చేసారు. Liquidated damages on slow progress of works were not recovered from the Contractors. ఆయన సమాధానంలో 5 కోట్లు అంటే పెద్ద అమౌంట్ కాదన్నట్లుగా చెప్పారు. మీరు ఒరిజినల్‌గా చెప్పింది రు.46000 కోట్లు, ఈ రోజు జరిగిన ఖర్చు రు.1.36 లక్షల కోట్లు. అసలు ఎంతయిందో ప్రభుత్వం చెప్పడం లేదు. మీ మాడిఫికేషన్స్ ప్రకారంగా రు.1.36 లక్షల కోట్లా, లేక 2 లక్షల కోట్లా, లేక 3 లక్షల కోట్లా ? ఎంత మొత్తమనేది చెప్పే పరిస్థితి కనిపించడం లేదు.

ఒక స్వీపింగ్ మెమో ఇస్యూ చేసారు. మెమో నెం.5217, తేది 23-2-06. అంటే అప్పటికే టెండర్లు పిలిచారు. ఈ ముఖ్యమంత్రి గారు చేసిన వాటినన్నిటినీ రాటిఫై చేసారు. కాంట్రాక్టర్లు ఏమైతే అడిగారో, అవన్నీ రాటిఫై చేసారు. వారికి ఎంత డబ్బులు కావాలో ఇచ్చారు, ఎస్టిమేషన్లు మార్చారు, అవన్నీ రాటిఫై చేయడానికి ఒక జిఓ ఇస్యూ చేసారు. ఇందులో లాస్ట్‌లో చెప్పారు.
ఉ.10.00

ఇక్కడ కన్సల్టెన్సీ పెట్టారు. అసలు డిపార్ట్‌మెంట్‌లో ఎవరూ లేరు. ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా అడిగేదేమంటే, ఎంతమంది 2004లో స్టాఫ్ ఉన్నారో, ఏ సంవత్సరం వరకూ చేశారో చెప్పమనండి.ఎంత మంది స్టాఫ్‌ని పెట్టారు? ఎన్ని వేలకోట్ల రూపాయలు వచ్చాయి? ముఖ్యమంత్రిగారు చెప్పాలి. ఇక్కడ కన్సల్టెన్సీ పెట్టారు. ఇప్పుడు నేను చెబుతాను. ఇది మన కోసం కాదు. రాష్ట్ర ప్రజానీకానికి అర్థం కావాలి. Responsibility could not be fixed on the consultants for deviation in quantity, designing and drawing during execution. వీరు కన్సల్టెన్సీపెట్టామన్నారు. అందులో టోటల్‌గా చాలా స్పష్టంగా చెప్పారు. రెస్పాన్సిబిలిటి వారికి ఏమి ఫిక్స్ చేయలేదు. వీరు రెవ్యూచేయ లేదు. ఫైనల్‌గా the projects prioritized for completion before March, 2001 were not implemented. ఈ రోజు నేను ఒకటే అడుగుతున్నాను. పి.ఏ.సి., ఉంది. ఒకటే ఆలోచించాలి. ఎల్లంపల్లికి సంబంధించి ఇదే హౌజ్‌లో మేము 18 రోజులు పోరాడాము. అప్పుడు మమ్ములను సస్పెండ్ చేశారు. అంతకుముందు సిఏజిలో పెట్టారు. రు.361 కోట్లు అనుచితంగా ఇచ్చారని చెప్పారు. అది అయింది. సుమోటో లోకాయుక్త తీసుకున్నారు. లోకాయుక్త

అవన్నీ ఎస్టాబ్లిష్ చేశారు. ఆ రిపోర్ట్ బయటకు రాకుండా ప్రభుత్వం కోర్ట్‌కి వెళ్లారు. ప్రభుత్వంలో పని చేసే వ్యక్తే వెళ్లారు. ఇంతవరకూ రానివ్వకుండా చేశారు. ఈ రోజు వరకూ ఇచ్చేపరిస్థితి లేదు. హైకోర్ట్ ఈ రిపోర్ట్‌ని ఈ రోజే రిలీజు చేయమని చాలా స్పష్టంగా చెబితే మళ్లీ కోర్ట్‌లో అడ్డంపడి మళ్లీ రిలీజు చేయలేదు. పిఏసి,కి ఎల్లింపల్లి ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వలేదు. సిఏజి రిపోర్ట్ ఇవ్వలేదు. ఫైల్స్ ఇవ్వలేదు. యాక్షన్ తీసుకునే పరిస్థితి లేదు. ఈ దేశంలో మొట్టమొదటగా లోకాయుక్తని మనం పెట్టుకున్నాము. ఎక్కడయినా అవినీతి జరిగితే దానిని బయట పెట్టాలని పెట్టూకున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రాజ్యాంగపరంగా సిఏజీని పెట్టారు. ఒకోసారి ప్రభుత్వం తప్పు చేసినా, ఎస్టాబ్లిష్‌చేయడానికి సిఏజి,ని పెట్టారు. మేము అపోజిషన్ పార్టీగా డాక్యుమెంటరీ ఎవిడెన్స్ పెట్టాము. ఈ రోజు సిఏజి., చాలా స్పష్టంగా ఇచ్చారు. ఇది వారి సొంత డబ్బులు కాదు. ప్రజలు ట్యాక్స్‌లు కడుతున్నారు. ఇది ప్రజాధనము. మనందరం దీనిని ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి. మంత్రిగారిని అన్ని ఫైల్స్‌ని పెట్టమనండి. మనము చూద్దాము. ప్రజాధనాన్ని కాపాడదాము. ఒకవేళ కరెక్ట్ అయితే ఫైల్స్ ఉంటే మేము ఒప్పుకుంటాము, అంతేగాని, మీరు ఏదో కావాలని చేసుకుని వెళ్లిపోదామంటే కాదు. ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టింది ఎంత? నాలుగు సంవత్సరాల్లో ఈ సంవత్సరం కాకుండా ఖర్చు పెట్టింది రు.26,000 కోట్లు. వారు టెండర్స్ పిలిచింది రు.1.30, రు.1.50 లక్షలు. ఇంకా 20 సంవత్సరాలు ప్రజానీకం మీరు చేసిన అవినీతికి బలి అవుతారాఅని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం ఉత్తర్వు ఇష్యూ చేసిన తరువాత ఎన్ని సంవత్సరాలయినా కాంట్రాక్ట్ రేట్లు పెరుగుతాయి. రాష్ట్ర ప్రజానీకానికి ప్రాజెక్ట్‌లు పూర్తి కావు. నీరు ఉండదు, మీరూ ఉండరు. కానీ ఇది మాత్రం శాశ్వతంగా ప్రజల మీద భారంపడే అవకాశం ఉంది.

( అంతరాయం )

సభాపతిగా రాష్ట్రంలోని ప్రజల ఇంట్రస్ట్‌ని కాపాడాలి. ఇది ప్రజల ఇంట్రస్ట్. నేను ప్రొటెస్ట్ చేయడం లేదు. ప్రజల ఇంట్రస్ట్‌ని కాపాడడానికి ప్రజా ధనాన్ని కొల్లగొడుతూంటే, దానిని గట్టిగా మళ్లీ తీసుకురావడానికి ఎన్నో మార్గాలున్నాయని చెబుతున్నాను. నాలుగు సంవత్సరాల నుండి చేస్తున్నాము. కాబట్టి మేము అడిగేదేమంటే, మొత్తం అన్ని ఫైల్స్‌ని బయటకు పెట్టమనండి , ఇక్కడే వారు మాట, మాట మారుస్తున్నారు. ఫైనల్‌గా అన్ని ఫైల్స్ పెట్టి అన్ని పార్టీల లీడర్స్‌తో స్క్రూటినైజ్ చేయమనండి. మొత్తం బయటకు వస్తాయి. ఆ విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారిని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశాన్ని ఏర్పాటు చేయమనండి. లేదంటే, ప్రొటెస్ట్ చేస్తాము.

MR. SPEAKER : Minister garu, would you concede to their demand?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: డిమాండా?, ఏమి డిమాండ్? అధ్యక్షా, దాని గురించి మాట్లాడమంటారా? ఇంతకుముందు నా ఛాంబర్స్‌లో ఫైల్స్ పెడితే ఏమి అయింది?

( అంతరాయం )

చూసే ప్రజలకు బాగా తెలుసు. వారు మాత్రమే మాట్లాడి జనానికి గొప్ప చేశామని అంటే ఎలా? ఎక్కడెక్కడ కాలువలు, సొరంగాలు, పనులు జరుగుతున్నాయో జనానికి బాగా తెలుసు. చూసే జనానికి అంతా తెలుసు. ఇక్కడున్న వారురాజకీయ లబ్ధి కోసం ఆలోచన చేయడం జనాలందరికి తెలుసు. ఇది ప్రాజెక్టులను

అడ్డుకోవడానికితప్ప మొదటి నుండి పెద్ద మనుషులు ఈ సభలో కానీ, చర్చా వేదికలో ప్రతీ ప్రాజెక్ట్ దగ్గర డిబేట్‌లలో ఈ ప్రభుత్వం పారదర్శకంగా సమస్యలను ముందు ఉంచింది. అదీకాక, ఈ రోజు వారు కొత్త దుకాణం, మేము అంతా చూస్తామని అంటున్నారు. ఫైల్స్ చూపించమంటున్నారు. ఇందులో ఏదో దాగి ఉంది. ఇంతదాకా చూశారు. కొండను త్రవ్వారు, ఎలుక కాదుకదా, చీమ కూడా దొరకలేదు. మళ్లీ అంతా త్రవ్వుతారట. సమాధానం కావాలంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అంటే, మేము దానికి ఒప్పుకోము. ప్రజా పనులు నెరవేరుస్తాము. ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఈ రోజు కొద్దిగా ఆలస్యంగా వచ్చారు. నేను మొదలే సమాధానం చెప్పాను. అప్పుడు వారు సభలో లేరు. దానికి నేను బాధ్యుడిని కాను. ఏదో తప్పిదం చేసినట్లు వ్రాత సమాధానంలో 'నిల్'అని ఉందని వారు అంటున్నారు. అది వాస్తవం, అందుకే రికార్డ్ తీసి చూపించమనండి. ఇక్కడ ఉన్న సభ్యులను అడగమనండి. తమరు కూడా చూశారు. ఇది కరెక్టెడ్ జవాబుఅని చెబుతూ రెండు పూర్తి అయ్యాయని చెబుతున్నాను. 15 ప్యాకేజ్‌లు పూర్తి అయ్యాయి. ఈ సమాధానం సంతృప్తి పరుస్తుందని అనుకుంటాను. సిఏజి రిపోర్ట్ గురించి అంటున్నారు. సిఏజి రిపోర్ట్ నాకన్నా వారికే బాగా తెలుసు. అనుభవం ఉన్నవారు. ఈ రోజు ప్రశ్న లిక్విడేటర్ డ్యామేజ్ గురించి ఉంది. ప్రశ్న సిఏజి మీద లేదు. అయినా గౌరవ ప్రతిపక్ష సభ్యులు వారే పిఏసికి అధ్యక్షులు. ఈ విషయంలో వారికి బాగా తెలుసు. ఎక్కడ ఎప్పుడు ఏమి చేయాలనేది వారికి తెలుసు. కాబట్టి వారికి వివరణ ఇవ్వవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. ఇంకొక మాట అంటున్నారు. నవ్వుతున్నాడు, నవ్వుతున్నాడు, నవ్వుతున్నాడని వారు అంటున్నారు. ఔను, నేను సాధారణంగా నవ్వుతూ ఉంటాను. నవ్వడం ఒక యోగం, నవ్వించడం ఒక భోగం, నవ్వలేకపోవడం ఒక రోగం. దానికి ఎవరేమి చేస్తారు? లిక్విడేటర్ డ్యామెజస్ గురించి రు.5.58 కోట్లు, వారి పనుల కోసం ఎక్కడ ఆలస్యం జరిగిందో దానికి ఇచ్చాము.లోకాయుక్త విషయం తీసుకుంటే, దేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో పెట్టారు. చాలా సంతోషం. దాని మీద గౌరవం ఉండాలని కోరుతున్నాను. మనం ప్రతిష్టాత్మకంగా లోకాయుక్త వ్యవస్థ ఏర్పడిన నేపధ్యంలో లోకాయుక్త గురించి గౌరవం లేకుండా మాట్లాడడం మంచిది కాదు. వాస్తవాలు తెలుసుకొని చెబితే బాగుంటుంది. లోకాయుక్త పరిధిలో మొత్తం ఫైల్స్ వారి దగ్గర ఉన్నాయి, వారు ఇప్పటికీ ఒరిజినల్ ఫైల్స్ అందచేయలేదు. అదే విషయం పి.ఏ.సి.,కి మిగతా చోట్ల చెప్పాము. వాస్తవాలు ఆ విధంగా ఉంటే లోకాయుక్త గొప్పతనాన్ని సొంతం చేసుకుంటునే లోకాయుక్త ఫైల్స్ తమ దగ్గర ఉన్నాయనే విషయాన్ని మభ్య పెట్టి మరుగున పెట్టి ఈ సభను, ప్రజలను మభ్యపెడుతూ తప్పిదం చేస్తున్నారు. రాజకీయ లబ్ధి కోసం చెబుతున్నారు. ఈ ఫైల్స్, దీని గురించి ఎన్ని రోజులయినా చర్చ పెట్టమనండి. ప్రతీ దానికి సమాధానం ఇస్తాము. ఏ మాత్రమూ వెనకడుగు వేసేది లేదు. పునాదిరాళ్లు వేసి మరచిపోయే చరిత్ర వారిది. పునాదిరాళ్లు వేసి పనులు చేసే చరిత్ర మా ముఖ్యమంత్రిగారిది, ఇంతకన్నా ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు.

SRI YANUMALA RAMAKRISHNUDU : I am the Chairman of the Public Accounts Committee. I am concerned with it.

**ఉ. 10.10**

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇష్యూ లాస్ట్ టైం సమావేశాలలో కూడా వచ్చింది. పిఏసి సమావేశాలలో కూడా మెంబర్స్ అందరూ irrespective of political parties wanted the Yelampally project files should be placed before the P.A.C. లాస్ట్‌టైం కూడా డిస్కషన్ వచ్చినప్పుడు లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్ గారు కాని, ఈ మినిస్టర్ గారు కాని చాలా సుస్పష్టంగా మేం వెంటనే ఆ ఫైల్స్ తెప్పించే ఏర్పాటు చేస్తామని ఈ హౌస్‌కి వాగ్దానం చేశారు. మేం పిఏసిలో ప్రతి మీటింగ్‌లో

కూడా రెయిజ్‌చేయడం జరిగింది. మేం సిఎజి దగ్గరకు వెళ్లినప్పుడు కూడా ఈ విషయం రెయిజ్ చేశాం. చాడా వెంకటరెడ్డి గారికి కూడా ఆ విషయం తెలుసు. హైకోర్టుకి కాని, లోకాయుక్తకు కాని ఎప్పుడు కూడా గవర్నమెంటు ఫైల్స్ పంపాలనుకున్నప్పుడు కాపీలు గవర్నమెంటు దగ్గర పెట్టుకుంటారు. గవర్నమెంటు దగ్గర కాపీలు లేకపోవడమంటూ వుండదు. మేం నాలుగైదు సార్లు పిఏసిలో చాలా సుస్పష్టంగా అడిగితే ఆ ఫైల్స్ మా దగ్గర లేవంటూ అధికారులు సమాధానం చెప్పడం జరిగింది. కమిటీలకు సంబంధించి మీరు స్పీకర్‌గా ప్రధానమైన వ్యక్తి కాబట్టి మీరు మా రెస్క్యూకు రావాలి. ఒక కమిటీ ఏదైనా సమాచారానికి సంబంధించిన ఫైల్స్ అడిగినప్పుడు వాటిని ప్రొడ్యూస్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద వుంటుంది. పిఏసి కమిటీ వేసి రెండు సంవత్సరాలై పోయింది. సిఎజి రిపోర్టు వచ్చికూడా సంవత్సరం అవుతున్నది. పిఏసి తరపున ఆ ఫైల్స్ అడుగుతుంటేమా దగ్గర లేవంటూ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. హైకోర్టులో కాని, లోకాయుక్తలో కాని ఒరిజినల్ ఫైల్స్ సమర్పించాలనుకున్నప్పుడు గవర్నమెంటు దగ్గర కాపీలైనా వుంచుకుంటారు. ఇది ముఖ్యమంత్రి గారికి తెలుసు. ఇక్కడున్న అందరికీ తెలుసు. ఎల్లంపల్లి కి సంబంధించిన ఫైల్స్ పిఏసికి ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుంది? వెనుకాడుతుందంటే గవర్నమెంటు ఇందులో ఏదో తప్పు చేసిందన్న విషయం సుస్పష్టంగా తెలుస్తుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు వారం రోజుల్లోపల ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్ పిఏసి ముందు పెడతామని వాగ్దానం చేయాల్సిన అవసరముంది. దానిపై సమాధానం చెప్పాలని కోరుతున్నాను. You are also custodian of the Committees. That is nothing but a mini Assembly. The mini Assembly wanted the files should be placed before the Committee. అవి పెట్టించాల్సిన అవసరం కూడా తమరికి వుందని , ఆ విధంగా కమిటీ ముందు ఫైల్స్ వుంచాల్సిన బాధ్యత గవర్నమెంటుకు వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, you made it very clear. He will clarify the whole situation.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, యనమల రామకృష్ణుడు గారు అపారమైన అనుభవం కలిగిన వ్యక్తిగా చెబుతున్నారు. తమరు కూడా మా హక్కులను కాపాడాలి. కమిటీలను వేసేది మీరే. మీరు వేసిన కమిటీలకుసంబంధించి రికార్డులను కమిటీ ముందుంచే విషయంలో కూడా గవర్నమెంటు ఏం చేయదలచుకుందో చెప్పమనండి.

MR.SPEAKER: Let me set the record straight.

(తెలుగుదేశం గౌరవ సభ్యులు డా.ఎన్.జనార్ధన రెడ్డి మరియు శ్రీ కడియం శ్రీహరి గారి నుండి అంతరాయం )

శ్రీ యనమల రామకృష్ణుడుః కాపీస్ పెట్టమనండి.....

MR.SPEAKER: On your point raised definitely the Public Accounts Committee has sought certain reports from the Irrigation department. The Irrigation Department has said that the original files are with the Lok-ayuktha. That is what you have said. Subsequently, a letter has been sent from the A.P. Legislative Assembly, asking for certified copies. Those certified copies will be sent to the Committee. Recently, the matter was brought to my notice. Wherein a letter has been addressed to the Chief Secretary, asking if not the originals, the certified copies to be submitted to the Committee. They will be submitted shortly to the Committee.

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, ఒకవైపు ప్రజా సమస్యలు చర్చించబడడం లేదన్న బాధ వున్నా అతి ముఖ్యమైన సమస్యకు సంబంధించిన అంశం ఇది. ప్రభుత్వానికి పదే పదే అన్ని ప్రతిపక్షాల వారు ఇక్కడ చెబుతున్నారు. బైట ప్రభుత్వ పక్షం వారు కూడా చెబుతున్నారు. భూములమ్మి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లకు డబ్బులిచ్చారు తప్ప పనులు జరగడం లేదు. ఆ డబ్బులతోకాంట్రాక్టర్లు రియల్ఎస్టేట్వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇంతకంటేప్రాధాన్యత గల అంశం ఏముంటుంది? ప్రాజెక్టులు పూర్తి కావడం లేదనిఅందరూ గగ్గోలు పెడుతున్నారు. ఖచ్చితంగా 65 ప్రాజెక్టులను లక్ష కోట్ల రూపాయలతో పూర్తి చేసి కోటి ఎకరాలకు నీరందిస్తామన్న ప్రభుత్వం పాత సేద్యం లెక్కలనే చూపించి సేద్యం పెరిగిందంటే ఇంతకంటే ఆత్మవంచన మరొకటి లేదు.సేద్యం స్థిరీకరించబడింది కాని సేద్యం పెరగలేదు. కోటి ఎకరాలలో పది శాతమైనా కొత్తగా రాలేదు. అయినా సరే వారు ఒప్పుకోవడానికి సిద్ధపడడం లేదు. ఇది ప్రభుత్వం యొక్క ఫెయిల్యూర్. వెనుకబడిన ప్రాంతాలైన తెలంగాణా ప్రాంతంలో మీరు ప్రాజెక్టులు మొదలుపెట్టండి మీకున్నప్రభుత్వయంత్రాంగ శక్తిని ఎంచుకొని ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ పనులు అంటే భూసేకరణ కాని ఇతర పనులు కాని చేపట్టే అంశంపై ఆలోచించి సత్వరమే మీరుపనులు చేస్తే ప్రాజెక్టులు పూర్తి అవుతాయి. లేకపోతే వెనుకబడిపోతారని చెప్పడం జరిగింది. ఆ విధంగా పూర్తి చేస్తే అది జలయజ్ఞం అవుతుంది లేకపోతే ధన యజ్ఞంగా మారిపోతుందని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అధ్యక్షా , ఇలాంటి పరిస్థితులను గమనించే మేం ఎన్నో సూచనలు చేశాము. మంత్రి గారికి చెప్పాము. ముఖ్యమంత్రి గారికి లేఖలు రాశాము. ఎన్నో వేదికల మీద కూడా చెప్పాము.అయినాఈప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు మంత్రి గారు రైల్వేలు భూసేకరణకు అడ్డుపడుతున్నాయని ఒప్పుకుంటున్నారు. ప్రభుత్వ భూముల డబ్బులు కోట్ల రూపాయలు దుర్మార్గులకు కట్టబెడితే ఇప్పుడవి ప్రభుత్వం చేతుల నుంచి చేజారి పోయినట్లు తేటతెల్లమవుతున్నది. ఇది మీరు ఒప్పుకోవడానికి నామోషీనా? ఇది చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్నట్లుంది. భూమి సేకరించే వారొకరుంటారు. దానికి డబ్బు ఇచ్చే వారొకరుంటారు. ఇద్దరికీ సమన్వయం వుండదు. సేకరించినా డబ్బివ్వడం వుండదు. ఈ విధంగా గవర్నమెంటు, కంట్రాక్టర్లు కుమ్మక్కై డబ్బులిచ్చారు. ఇది మీ అసమర్థత తప్పమరొకటి కాదు. నాలుగు సంవత్సరాలైనా సరే మీరు చేసిందేమిటి? మీ లోపాల్ని సరిచేసుకోలేకపోయారు. ఉదాహరణకు ఎస్ఆర్ఎస్పికి సంబంధించి కొడకళ్ల దగ్గర గోదావరి జలాలను సూర్యాపేట, నకిరేకల్కు తరలించడానికి రేట్ వేరియేషన్ నిర్ణయించి ఫైల్ మీదగ్గరకొస్తే అది ఇంకా పెండింగ్లో వుంది. ఇంతకంటే బాధ్యతారాహిత్యమేమైనా వుంటుందా? ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే కేవలం మాటల వల్ల కాదు. చేతలు కావాలి. మీ అధికారులు శక్తికి మించి చెబుతున్నారు. మీ అధికారులు చిత్తశుద్ధితోపని చేయడానికి సిద్ధపడడం లేదు. ఒకరిమీద ఒకరు తయారైప్రజా ధనాన్ని నాశనం చేస్తున్నారు. ఎటువైపు చూసినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుందని మీరు గొప్పలు చెబుతున్నారు. లక్ష కోట్లలో కోట్లకు పైగా రూపాయలకు సంబంధించి 318 పైచిలుకు అగ్రిమెంటు చేసుకున్న కాంట్రాక్టర్స్ ఎంత శక్తిమంతులు? వాళ్లు మీ బంధువులా? ఎవరి బంధువులు? వారిపైన ఎంత ప్రేమ మీకు? ఈ అంశాలకు సంబంధించి చెప్పమంటే మంత్రి గారి దగ్గర సమాధానం లేదు. ఇది నేనంటున్నమాట కాదు. నర్సింహయ్య గారు. చెప్పింది కాదు సార్ ఇది. వినోద్రాయ్ గారు రాసిన లెటర్స్కు సంబంధించిన విషయాలునేను చెబుతున్నాను. ప్రజా ధనాన్ని కాంట్రాక్టర్లకిచ్చినతీరు గురించి అందులో అతి తీవ్రంగా వుంది. ఇవి సరిచేసుకోమన్నా సరిచేసుకోలేకపోవడం మీ వైఫల్యం కాదా? మీరు జలయజ్ఞం చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మీ గొప్పదనాన్నే చెబుతున్నాము. మేం బురద చల్లడం లేదు. మీప్రాజెక్టుల విషయంలోమీకు, మీ అధికారులకు చిత్తశుద్ధి వుంటే ప్రాజెక్టులవారీగా వివరాలు ఇవ్వమనండి. ఏది ఎందుకు ఆగిందో చెప్పమనండి. వివరాలు సభ ముందు పెట్టమనండి. దొంగలు దొంగలు కలిపి వూళ్లు దోచుకుంటున్నారు. ఇంతకంటే దుర్మార్గం ఇంకా ఏమైనా వుందా? అందుకనే ఇది చాలా

ప్రాముఖ్యత గల అంశం. వరదల నరికట్టామంటున్నారు లక్మయ్య గారు. మనం సిగ్గుపడాలి. ఎస్ ఆర్ ఎస్పిలో నీళ్లు లేని నాడు నాగార్జున సాగర్ కింద భద్రాచలం ప్రాంతంలో గొదావరి క్రింద కొట్టుకుపోయింది. కాని ఇక్కడ మనకు చుక్క నీళ్లు లేవు. మరి వరదను ఎందుకు ఆపలేకపొయారు? నాలుగేళ్ల జలయజ్ఞంలో మీరు చేసిందేమిటి? మూతి మీద మీసాలు పోయాయి. ముంజేతి రూపాయలు పోయాయి. సోమయాజులనే పేరు రాకపోయిందని అల్లాడే పరిస్థితిలో ఈ జలయజ్ఞం వుంది. జలయజ్ఞం పేరుతో మీరు మాటలు చెప్పి ప్రజాధనాన్ని వంచన చేస్తున్నారు. ఖచ్చితంగా ఈ అంశంలో ప్రజలు మిమ్మల్నివెంటాడి పంగనామాలు పెడతారు. మీరు వర్క్‌వైజ్‌గా చర్చపెట్టండి. ఆల్ పార్టీస్‌ను పిలవండి. ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను పిలవండి. మీ వైఫల్యమెంత, వారు తిన్నదెంత? నీరు తిన్నదెంత? వారు తిన్నది మీరిచ్చిందా? మీరు తిన్నది వారిచ్చిందా? ఇవన్నీ తెలియాల్సిన అవసరమున్నది. వీటన్నింటినీ దాచుకోవడమంటే ప్రభుత్వానికి ఇంతకంటే నిస్సహాయత ఏమైనా వుంటుందా? ఇది నిర్జీవమైన ప్రభుత్వం. కాంట్రాక్టర్లకు ప్రజా ధనాన్ని దోచిపెడుతున్న ఈ ప్రభుత్వ వైఖరి పట్ల మా సిపిఎమ్ పార్టీ తరఫున నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాం.

(సభలో వున్నసిపిఎం పార్టీసభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

ఉ.10.20

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, మంత్రిగారు ఒక బాధ్యతారాహిత్యమైన మాట మాట్లాడారు. కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలు అభివృద్ధిని అడ్డుకోవాలని కోర్టులకు వెళ్లారని ప్రకటించారు. యస్, తప్పకుండా చేస్తాం . మేము ఆనాడు చెప్పాం, రెండు పంటలు పండించుకుని మూడో పంట కోసం నీరు ఇవ్వాలనే డిమాండును ప్రభుత్వం నెరవేర్చడం ఇంపార్టెంటా? లేక కష్టాలతో, కన్నీళ్లతో, ఆత్మహత్యలతో, దుబాయి బాట పట్టి అల్లాడుతున్న తెలంగాణా ప్రాంతానికి నీరు ఇవ్వడం ముఖ్యమా అని మేము ఆనాడు ప్రభుత్వాన్ని అడిగినప్పుడు, ప్రభుత్వం దగ్గర జవాబు వుందా? తెలంగాణా ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రాజెక్టు యస్ఆర్‌యస్పి . ఈరోజు మంత్రిగారు చాలా గొప్పగా సమాధానం చెబుతున్నారు. మంత్రిగారికి చాలా స్పష్టంగా తెలుసు, ఆత్మవంచన చేసుకుంటున్నారు. ఆత్మగౌరవంతో మాట్లాడాలి. యల్‌యండి క్రింద ఏ ఒక్క రోజైనా పోలీసు కాపలా లేకుండా వరంగల్ జిల్లాకు నీరు ఇచ్చారా అని అడుగుతున్నాను. ఈరోజు యస్ఆర్‌యస్పి క్యారీయింగ్ కెపాసిటీ 3500 క్యూసెక్కుల నీరు వదలిపెడితేనే నాలుగుసార్లు తెగిపోయింది. 3500 క్యూసెక్కుల నీరు వదిలితేనే తెగిపోతే, మరి ఫేజు-2 క్రింద నల్గొండ జిల్లా, వరంగల్ జిల్లాకు నీళ్లెలా ఇస్తారు? ఇవన్నీ దొంగలెక్కలు తప్ప, కాకి లెక్కలు తప్ప మరొకటి కాదు. 14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చామన్నారు, ఇది శుద్ధ అబద్ధం, ఈ నాటికి కూడా నల్గొండ జిల్లా నీళ్లను చూడలేదన్నది సత్యం . మేము దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం .

ఇక రెండో విషయం - పోలవరం ప్రాజెక్టు విషయంలో మేము కోర్టుకు వెళ్లామని మంత్రిగారు చెప్పారు. తప్పకుండా పోతాం సార్. ఖమ్మం జిల్లాలో గ్రామాలు, వేలాది ఎకరాల గిరిజన భూములను నీట ముంచి, రెండు పంటలు పండించుకునే వారికి మీరు నీళ్లు ఇస్తున్నారు. కాబట్టి ఆ ప్రాజెక్టును ఆపాలని మేము కోర్టుకెళ్లాం . అయితే కోర్టు ఆదేశాలను కూడా తుంగలో తొక్కి ముందుకు పోతున్న ప్రభుత్వ చర్యను దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నాం .

మూడోది పులిచింతల విషయం . వీళ్లు ప్రతిపక్షంలో వున్నపుడు స్వయంగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిగారు ఆనాడు ఈ ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి మోటార్లను కాలబెట్టారు. మొత్తం ధ్వంసం చేశారు. వారి మీద కేసులు కూడా పెట్టబడ్డాయి. కానీ ఈనాడు వీళ్ల పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదే ప్రాజెక్టును మళ్లీ కొనసాగించడమన్నది రాజకీయం కాకపోతే ఏమిటని ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు అన్నీ వివరంగా చెప్పనవసరం లేదు. బ్రీఫ్‌గా చెప్పి నిరసన వ్యక్తం చేయండి. It is a Question Hour. What is this? Register your protest now.

శ్రీ ఈటెల రాజేందర్ : తెలంగాణా ప్రాంతంలో ఏదైతే ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామని చెబుతున్నారో అది శుద్ధ అబద్ధం . మేము దీన్ని వ్యతిరేకిస్తున్నాం . చేవెళ్ల ప్రాజెక్టు ఏదైతే ఉందో, దానికి సంబంధించి కాంట్రాక్ట్ డిసైడ్ చేయబడి, టెండర్స్ ఫిక్స్ అయిన తర్వాత, మెదక్ జిల్లాకు సంబంధించి అనేక ప్రాంతాలను ఆ ప్రాజెక్టు నుంచి డెలిట్ చేయాలనే దుర్మార్గమైన కుట్రను ఈ ప్రభుత్వం చేస్తోంది. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, కాంట్రాక్టర్లకు డబ్బును దోచిపెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, ఇది నిజం కాదా అని అడుగుతున్నాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌ను 2008 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినా అది ఇప్పటివరకు కరీంనగర్‌లో వుండే రోడ్డును కూడా దాటలేదు. కాగ్ రిపోర్టులో ఎంతో స్పష్టంగా చెప్పబడింది ప్రజాధనం దుర్వినియోగం అయిందని. అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలకు నిధులు కేటాయించమని కొన్ని లక్షల ప్రజానీకం వేడుకుంటున్నప్పటికీ, వారికి న్యాయం చేయకుండా , ఈరోజు కేవలం కొద్దిమంది కాంట్రాక్టర్లకు డబ్బును దోచిపెడుతున్నందుకు, ప్రభుత్వపరంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే చర్యలను తెలంగాణా రాష్ట్ర సమితి పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఇప్పటికి కూడా అల్లాడుతున్న తెలంగాణా ప్రాంతంలోని సాగునీరు ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయనందుకు నిరసనగా, మేము కోరినట్లుగా ప్రతిపక్షాల వారందరినీ కూర్చోబెట్టి మొత్తం ప్రాజెక్టుల పూర్వాపరాలను చర్చించడానికి కమిటీ వేయడాన్ని మంత్రిగారు బాధ్యతారహితంగా రెజెక్ట్ చేసినందుకు టిఆర్‌యస్ పార్టీ ప్రొటెస్ట్ చేస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(టిఆర్‌యస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మీద్వారా చాలా సంక్షిప్తంగా ప్రశ్నలు అడిగాను. ఒక ప్రశ్నకు మాత్రమే మంత్రిగారు సమాధానం చెప్పారు, దానికి కూడా సరైన విధంగా సమాధానం ఇవ్వలేదు. ప్రధానంగా ఈ సాగునీరు ప్రాజెక్టులు అవసరమని మేము భావించి అనేక సందర్భాలలో చెప్పాం . జలయజ్ఞానికి సంబంధించి అది ధనయజ్ఞమని అన్నప్పటికీ కూడా, ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా సభలోనే చెప్పారు, అవును అది ధనయజ్ఞమేనని. జలయజ్ఞమా లేక ధనయజ్ఞమా అన్నది ఇక్కడ చర్చ కాదు . గుడ్డివాడికి కావలసింది కళ్లు, ప్రజలకు కావలసింది సాగునీరు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి మేము చాలా స్పెసిఫిక్‌గా అడిగాం . రెండు సంవత్సరాలలో పూర్తి చేయబడే ప్రాజెక్టులు ఏవి? కాలపరిమితి నిర్ధేశించిన ప్రాజెక్టులు ఏవి? ఐదు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజెక్టులు ఏవి? చెప్పాలని అడిగాం . ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించి నిజంగా చెప్పాలంటే, అది అనేక సంవత్సరాల పోరాటం . మీరు చేపట్టారు, చాలా సంతోషం . అయితే నాలుగు సంవత్సరాలు గడచినా ఈనాటికి దానికి సంబంధించి అగ్రిమెంట్లు కూడా కానటువంటి పరిస్థితులుంటే ప్రజలు ఎలా నమ్ముతారు ప్రభుత్వాన్ని? సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ముందు తెలంగాణా ప్రాంతంలోని ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇవ్వండి, తర్వాత రాయలసీమ, ఆంధ్ర ప్రాంతాలకు ఇవ్వండని చెప్పినా, దాన్ని పెడచెవిన పెట్టి, అన్ని ప్రాజెక్టులను ఒకేసారి చేపడతామని ముందుకు వ చ్చారు. ఈరోజు

ప్రాజెక్టుల నిర్మాణంలో అనేక అవకతవకలు, డిజైన్స్‌లో మార్పులు, నాణ్యతా లోపాలు, అవినీతి చోటు చేసుకుంటున్నాయి, అది మేము చెప్పడం కాదు, ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల CAG (Comptroller and Auditor General) తప్పు పట్టడం జరిగింది. వాళ్లు లేఖ రాశారు, దానికి సంబంధించి మేము కూడా పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ తరపున సంబంధిత అధికారులకు లేఖలు రాశాం . అధికారులను పిలిపించి అడిగాం . ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్టును అడిగితే మాదగ్గర లేదన్నారు. సర్టిఫైడ్ కాపీస్ అడిగితే కూడా లేవన్నారు. మీరేమో సర్టిఫైడ్ కాపీలు ఇప్పిస్తామన్నారు. మేము వాటిని అడిగితే ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు. మేము ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి చాలా స్పెసిఫిక్‌గా అడిగాం . ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు లోపించడం పట్ల, ఎక్కడైనా కట్టలు కొట్టుకపోయాయా అని అడిగితే దానికి మంత్రిగారి నుంచి సరైన సమాధానం రాలేదు. పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు సబ్‌కాంట్రాక్టర్లకు ఇచ్చి మొత్తం ప్రభుత్వ సొమ్మును దోచేస్తున్న పరిస్థితి వుంది. అధ్యక్షా, ప్రభుత్వ సొమ్మంటే ప్రజల సొమ్ము, ప్రజల సొమ్మంటే పన్నుల రూపేణా వచ్చిన సొమ్ము . ఇలాంటి దోపిడీని అరికట్టడం చాలా అవసరం . కాగ్ తప్పుబట్టినా దాన్ని గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైంది. సరైన సమాధానం ఇవ్వడంలో, జరిగిన తప్పులను సరిదిద్దడంలో, చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది. ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి మీటింగు పెడితే, ఏ ప్రాజెక్టులో ఏఏ అవకతవకలు జరిగాయో పరిశీలించి చెబుతామనుకుంటే, మంత్రిగారు భేషరతుగా ఫ్లోర్‌లీడర్స్ మీటింగు పెట్టడానికి నిరాకరించారు. ప్రాజెక్టులపై చర్చ జరగడానికి ప్రభుత్వం సుముఖంగా లేకపోతే, పారదర్శకత లేకపోతే, జవాబుదారీతనం లేకపోతే ఎలా? ఇంత పెద్ద ఎత్తున్న జరుగుతున్న ప్రాజెక్టులకు సంబంధించి జరుగుతున్న అవినీతి కుంభకోణాలు, లోపించిన నాణ్యతా ప్రమాణాలు తదితర విషయాలను మాప్రతినిధి వర్గం ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన పరిస్థితి వుంది. వీటిని సరిజేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రాజెక్టులకు సంబంధించిన అవినీతి కుంభకోణాలు, లోపించిన నాణ్యతా ప్రమాణాలు, తదితర విషయాలను చర్చించే నిమిత్తం ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ ఏర్పాటు చేయమని కోరినా మంత్రిగారి నుంచి సరైన సమాధానం రాలేదు. ఐదు సంవత్సరాలలో పూర్తి చేయాలనుకున్న ప్రాజెక్టులు 8 సంవత్సరాలలో కూడా పూర్తయ్యే పరిస్థితులు కనబడడం లేదు. చాలా ప్రాజెక్టులు నత్త నడక నడుస్తున్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లను పట్టించుకునే పరిస్థితి లేదు. కాంట్రాక్టర్లు సబ్‌కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చి ప్రజాధనాన్ని దోచేస్తున్న పరిస్థితి . అడ్వాన్స్ మోబిలైజే షన్ క్రింద పెద్ద ఎత్తున నిధులు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్న పరిస్థితులున్నాయి. ఇలాంటి అనేకమైన విషయాలు వున్నాయి కాబట్టే వాటిని చర్చించాలని చెప్పి ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ ఏర్పాటు చేయమంటే మంత్రిగారు దానికి నిరాకరించారు, దానికి సిపిఐ పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. )

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, లక్ష కోట్ల రూపాయలతో 65 ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్న ప్రభుత్వం ఏమీ చేయలేదు . అసలు ఈ ప్రభుత్వంలో గానీ, ఇరిగేషన్ శాఖలో గానీ, కాంట్రాక్టర్లకు డబ్బులు అందజేయడం, అందులో కమిషన్స్ తీసుకోవడం తప్ప మరే జవాబుదారీతనం లేకుండా పోయింది. ఇంజినీర్లలో జవాబుదారీతనం లేదు, అధికారుల పర్యవేక్షణ కొరవడి ప్రాజెక్టులు నిర్మాణ దశలోనే కొట్టుకపోతున్నాయి. ఆనకట్ట లకు గండ్లు పడడం పరిపాటైపోయింది. ఒక్కొక్క ప్రాజెక్టుకు గత నాలుగేళ్లలో ఒకేచోట నాలుగుసార్లు వరుసగా గండ్లు పడిన సంఘటనలు ు కనిపిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని వంశధార ప్రాజెక్టుగానీ, నాగావళి పరివాహక ప్రాంతంలోని కరకట్టలకు 2005 లో 15 గండ్లు పడ్డాయి, రూ. 2కోట్లు ఖర్చు పెట్టి వాటిని పూడ్చారు.

ఉ 10.30

అధ్యక్షా, 2006లో కూడా మళ్లీ అక్కడనే 18 చోట్ల గండ్లు పడితే రెండు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. 2007లో గండి పడితే మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. మళ్లీ ఇప్పుడు గండ్లు పడ్డాయి. అసలు ఈ ప్రాజెక్టులు, కొన్ని ప్రాజెక్టులకు అయితే పూర్తి కాకుండా కాలువలు కట్టారు. కాలువలలో గడ్డి, చెట్లు మొలుస్తున్నాయి. ఈ రోజు ఆదిలాబాద్ జిల్లా జైపూర్ మండలంలో సలపలవాగు ప్రాజెక్టు నాణ్యతా లోపం కారణంగా ప్రమాదకరమైన పరిస్థితిలో వుంది. ర్యాలివాగు ప్రాజెక్టుకు కూడా గండిపడింది. నేను ఈ సందర్భంగా కోరేది ఒక్కటే. ఈ ప్రభుత్వానివి అన్నీ కాకి లెక్కలు. వాస్తవాలు అన్నీ కాకి లెక్కలు. ప్రభుత్వం ఏమంటుంది అంటే మావి కాకి లెక్కలు, వాళ్లవి కరెక్ట్ లెక్కలు అంటుంది. ఒక కాన్‌స్టిట్యూషన్, ఒక రాజ్యాంగబద్ధంగా వున్న కాగ్‌ను కూడా మీరు లెక్క చేయడం లేదు. ఇది చాలా దురదృష్టకరం. ఒక కాన్‌స్టిట్యూషన్ బాడీ అయిన కాగ్‌వి కాకి లెక్కలు, మీవి వాస్తవ లెక్కలు అంటున్నారు. మేము ఏమంటున్నామంటే ప్రభుత్వానివి కాకి లెక్కలు, కాగ్‌వి కరెక్ట్ లెక్కలు. దీని మీద నివేదిక ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అంతా బాగుందని మంత్రిగారు అంటున్నారు. నేను ఈ ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నాను. మీ దగ్గర అవినీతి లేనట్లయితే, ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసినట్లయితే మీరు చెప్పినటువంటి విషయాలు వాస్తవాలు అయితే స్పీకరు గారి సమక్షంలో ఫైల్స్ పెట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఎందుకు భయం ఈ ప్రభుత్వానికి? మీరు అవినీతిపరులు. మీరు ప్రాజెక్టుల గురించి చెబుతున్న లెక్కలు అన్నీ కాకి లెక్కలు కాబట్టి వాటిని పెట్టడానికి ఈ ప్రభుత్వం భయపడుతుంది. నేను అంటున్నాను, మీది నిజమే అయితే స్పీకరు గారి సమక్షంలో ప్రతిపక్ష పార్టీలకు, ఫ్లోర్ లీడర్స్‌కు ఈ ఫైల్స్ చూసేటటువంటి అధికారం మా అందరికీ వుంది. కాబట్టి ఈ ప్రభుత్వానికి దమ్ము వుంటే ఆ ఫైల్స్ పెట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఈ రోజు అనేక విషయాలు చెప్పాము. ఈ రోజు ఫైల్స్‌కు సంబంధించి గానీ, ప్రాజెక్టులకు సంబంధించి గానీ పెద్దయెత్తున ప్రభుత్వ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, ఈ రోజున ఇపిసి క్రింద ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారు. ఇంతకు ముందు చెప్పినట్లు ఈ ధనం ఏదైతే వుందో అది ప్రజల డబ్బు, మనమందరమూ కూడా ఈ ప్రజల డబ్బుకు ధర్మకర్తలమే తప్ప, సార్ ఇష్టారాజ్యంగా ఖర్చు పెట్టుకొని మీరు ఎక్కడికక్కడ, ఎవరికంటే వాళ్లకు ఇస్తామంటే సరిపోదు. ప్రతి పైసాకు లెక్క చెప్పవలసి వుంది. అసెంబ్లీ స్పీకరుగా మీరు వీళ్లను అడగవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వాన్ని అడగవలసిన అవసరం వుంది. ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత ఏ డబ్బు ఖర్చు పెట్టినా దానికి నయాపైసా కూడా లెక్క అడగవలసినటువంటి బాధ్యత మాకు వుంది. నేను ఒక్కటి అడుగుతున్నాను అధ్యక్షా. చివరిగా ఒక్కటి నేను చెబుతున్నాను. మీరు ఇప్పుడు ఫైల్స్ పెట్టకపోతే ఆరు నెలల తరువాత మీ దగ్గర నుండి ప్రజలే ఫైల్స్ తీసుకుంటారు. 2009 ఎన్నికల తరువాత ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా హెచ్చరిస్తూ ప్రభుత్వ వైఖరికి నిరశనగా వాకౌట్ చేస్తున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : The issue is closed now. Janardhan Reddy garu, the matter is closed.

SRI. NAGAM JANARDHAN REDDY : I have an appeal Sir.

MR. SPEAKER : The matter is closed. మినిష్టరు గారు చెప్పారు కదా. They have not agreed on that.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : మేము అన్నీ అడిగాము.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు.....

( అంతరాయం )

చంద్రబాబు నాయుడు గారు, ఒక్క నిమిషం కూర్చోండి. దాని పైన from the opposition side మీరంతా డిమాండ్స్ పెట్టారు, the Government has responded to that. దాని పైన మిగతా అపోజిషన్ పార్టీల వారు వారి రియాక్షన్ చెబుతూ, వారు వాకౌట్ చేశారు కాబట్టి after that, the matter has to close. వారు నిరశన తెలిపే సమయంలో ఎందుకు నిరశన తెలిపారో అనే మాట చెబుతూ నిరశన తెలిపి ఇష్యూను క్లోజ్ చేశారు. ఇప్పుడు ఫైనల్‌గా గవర్నమెంటు నుండి రిప్లయ్ వచ్చిన తరువాతనే కదా మిగతా పార్టీలన్నీ కూడా నిరశన తెలిపారు, మధ్యలో తెలపలేదు కదా. There are 4 political parties who have registered their protest and walked out. If you want to do that do otherwise, I will go to the next question. ఆల్‌రెడీ మీరు అడిగారు. The issue is closed. The debate cannot continue. My suggestion to the Hon'ble Members is the matter is closed. మీరు అడిగారు, వారు చెప్పారు. You are not happy with the reply. మిగతా ఫ్లోర్ లీడర్స్ they have protested and walked out.

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : ఈ హౌస్ కూడా ప్రజలకు జవాబుదారీతనం సార్. అసెంబ్లీకి కూడా తప్పనిసరిగా జవాబుదారీ తనంగా వుంటుంది. ప్రపంచములోని ప్రజాస్వామ్యాలు అన్నీ మనం చూస్తున్నాం. కొన్ని,కొన్ని సమస్యల పైన వారం రోజులు, పది రోజులు కూడా చర్చకు పట్టుబట్టిన సందర్భాలు పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ వుంటాయి. అట్లా అని చెప్పేసి మీరు ప్రొటెస్ట్ చేయకపోతే వెళ్లిపోండి, ఇప్పుడే ప్రొటెస్ట్ చేయండి అని అనడం కరెక్ట్ కాదు. ఇది సామాన్యమైన విషయం కాదు. మీరు కన్విన్స్ అయ్యారో, లేదో చెప్పండి. మెమో నెంబరు 5217 ఇచ్చారు. ఎప్పుడు అధ్యక్షా? వర్క్‌లు ఇచ్చిన తరువాత ఈ మెమో ఇష్యూ చేశారు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు నన్ను అడిగారు కాబట్టి నేను చెబుతాను. ఒక్క నిమిషం మీరు వినాలి. నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లడం లేదు.

(INTERRUPTIONS)

ఒక్క నిమిషం కూర్చోండి, క్వొశ్చన్ అవర్‌లో వున్నాము. క్వొశ్చన్ అవర్‌లో కూడా కొన్ని పరిమితులు వుంటాయి. For every issue we have to come to a conclusion. ఇక్కడ మిగతా పార్టీల వారు కంక్లూజన్ చేసేటప్పుడు వారి నిరశన తెలిపి బయటకు వెళ్లారు. మీరూ ఆ విధానాన్ని వాడుకుంటే వాడుకోండి. If you want to register your protest kindly register your protest. నేను మిమ్ములను ప్రొటెస్ట్ చేయమని అనడం లేదు. మీరు కావాలంటే రిజిస్టర్ చేయండి రికార్డులలో మీ నిరశన అని. గవర్నమెంటు వైపు మీరు కొన్ని డిమాండ్స్ పెట్టారు. గవర్నమెంట్ రెస్పాండ్ అయ్యి దాని పైన వారి స్పందన తెలిపారు. ఆ స్పందన వచ్చిన తరువాత I have to close the matter and go to the next question. లేదు, లేదు ఇది ఇలాగే కంటిన్యూ చేయాలని మీరు అనుకుంటున్నారు. ఇది ఇలాగే కంటిన్యూ చేయాలంటే క్వొశ్చన్ అవర్‌లో ఇది సాధ్యం కాదు. I have called the BAC, you come and meet me in the BAC.

ఏ విధంగా టేకప్ చేయాలో దానిలో మీరు సూచనలు ఇవ్వండి. That is the only way out. ఇప్పుడు సుమారు ఆల్‌మోస్ట్ ఒకటిన్నర గంట సేపు ఒక ప్రశ్న మీద జరిగింది. మీరు అడిగేటటువంటి విషయాలు మీరు అడిగారు, వారు చెప్పేది చెప్పారు. వారితో సమాధానం చెప్పియ్యాలని మీరు అంటున్నారు. I am not the one who has to mediate in between. We have to come to the conclusion. All the other political parties have protested and walked out. మీరేమో మేము ప్రొటెస్ట్ తెలపం, ఇలాగే కొనసాగాలని అంటున్నారు. కొనసాగించాలంటే క్వొశ్చన్ అవర్‌లో సాధ్యం కాదు. I have called the BAC meeting immediately during the Tea break. You come to me. Whatever is your opinion you come forward with it. That is the only way out. There is no ambiguity.

( అంతరాయం )

శ్రీ కె.కళా వెంకట్రావు : ఫైల్స్ తెప్పించమని చెప్పండి సార్.

( అంతరాయం )

MR. SPEAKER : Venkat Rao garu you go through the Precedents and come back. Now please sit down. This is the only option left with you. There is nothing more on that. మీరు డిమాండ్స్ పెట్టారు, వారు చెప్పేది చెప్పారు. ఇప్పుడు మీరు అడిగారు. గతంలో మేము చేశాము, ఇది అవసరం లేదని వారు అన్నారు.

( అంతరాయం )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : సియం గారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబు నాయుడు గారూ, నేను మిమ్ములను అవమాన పరచడం కాదు, ఇక్కడ వున్న పరిస్థితిని నేను చెప్పాను. మీ నిరశన తెలిపి మీరు క్లోజ్ చేయండి. గవర్నమెంటు, మినిష్టరు గారు చెప్పారు. మీరు డిమాండ్ పెట్టారు. దానికి వారు ఏ విధంగా నిర్ణయాలు తీసుకున్నారనేది చెబుతూ ఈ నిర్ణయానికి వారు అంగీకరించలేదు. నిరశన తెలుపుతూ మిగతా పార్టీల వారు వెళ్లిపోయారు. మీరు ఈ విధంగా ambiguityలో వుండి నన్ను అడిగితే ఏమి చేయమంటారు? ప్రతి ఒక్కటీ నేనే సూచించాలా? జనార్థన రెడ్డి గారూ మీకు నిరశన తెలుపు, బయటకు రా, ఈ విధంగా కూర్చో అని చెప్పాలా? ఏ స్టేటస్‌లో హౌస్ వుంది అనేది చెప్పాను. మీరు బయటకు పోము అంటారా? హౌస్ నడవద్దంటారా? ఎలా అవుతుంది ఇది? The matter is closed.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్ : అపోజిషన్ లీడర్స్‌కు మైకు ఇవ్వడానికి బాధ అయితే ఎలా? ప్రజల బాధ కదా ఇది, రెండు నిమిషాలు మైకు ఇవ్వండి.

ఉ. 10.40

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. దానికి నేను ఏమి చెయ్యను? నేను ఉన్న పొజిషన్‌ను ఎక్స్‌ప్లెయిన్ చేసాను. Well, I am going to the next question ...... You either register .... మీరు నిరసన తెలపండి, లేదంటే హౌస్‌ను ముందుకు నడవనివ్వండి. You register your protest అని

చెప్పాను. నేను నిరసన తెలపనూ, హౌస్‌ను ముందుకు నడవనివ్వను అంటే ఎట్లా? Are you registering .....

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి: సార్, నేను ఒక అపీల్ చేస్తున్నాను. ఒక్క ప్రశ్నకైనా మాకు సక్రమమైన సమాధానం రావడం లేదు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు. సక్రమమైన సమాధానం రానప్పుడు ముఖ్యమంత్రి గారిని సంబంధిత ఫైల్స్‌ను సభ ముందు పెట్టమని కోరడంలో తప్పు ఏముంది? మొత్తం ఫైల్స్‌ని పెట్టమనండి. ఎక్స్‌టెన్షన్ అఫ్ టైమ్‌ని ఏ విధంగా ఇచ్చారో, ఎట్లా వీళ్లు పేమెంట్ చేసారో మేము నిరూపిస్తాము. మంత్రికి, కాంట్రాక్టర్స్‌కి, ముఖ్యమంత్రికి లై డిటెక్టర్ టెస్టులను చేయించండి.

మిస్టర్ స్పీకర్: జనార్ధన్ రెడ్డి గారు! ఇష్యూ అదే కదా! మీరు డిమాండ్ పెట్టారు. మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. ఈ విషయంలో ఏమేమి చేసుకొచ్చారో వారు రిప్లైలో చెప్పారు. There is no need అని చెప్పారు. That is the Government version. దానికి అభ్యంతరం తెలిపే మిగతా పార్టీలు వాకవుట్ చేశాయి. You have also the same option.

(INTERRUPTIONS)

The matter is very clear. హౌస్‌కి ఒక సాంప్రదాయం ఉంది. వారందరూ నిరసన తెలిపి ఎందుకు బయటకు వెళ్లారు. ఎందుకంటే, ఇష్యూ క్లోజ్ అవ్వాలి, ఇంకొక అంశానికి వెళ్లాలని వారు బయటకి వెళ్లారు. How can you .....

What is the way out .....

(INTERRUPTIONS)

That is what I have enlightened ..... శ్రీహరి గారు! మీరు ఒక మాట వినండి. It is an executive ................ వారు సమాధానం చెప్పారు. మీరు డిమాండ్స్ పెట్టారు. అందులో స్పీకర్‌ని ఇన్‌వాల్వ్ చెయ్యడం ఏమిటండి? You have .......

(INTERRUPTIONS)

No, No ... I am sorry. You are totally in a very ambiguous situation. Ambiguity, ఎందుకంటే, you have asked the ........ xxx If you are not happy, నేను మిమ్మల్ని నిరసన తెలపమన్నాను. మీరు నిరసన తెలపాలనుకుంటే తెలపండి. అది మీ ఇష్టం.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ శాసనసభలో కార్యక్రమాలు నిబంధనల ప్రకారం జరుగుతాయి. ఆ నిబంధనల ప్రకారం ప్రశ్నోత్తరాల సమయం జరుగుతోంది. ఉ. 10.30 గంటలకు ఎట్టి పరిస్థితులలోనూ ప్రశ్నోత్తరాలను ముగించి, షార్ట్ నోటీస్ క్వశ్చన్స్‌కి వెళ్తామని చెప్పారు. మీరు పదే పదే ఆ విషయాన్ని చెప్పారు. వారందరూ అనుభవజ్ఞులు. ఈ సభలోనే నిర్ణయం తీసుకోవాలని వారంటున్నారు. ఇక్కడే నిర్ణయాలు జరుగుతాయా? ప్రతి దానికి ఒక ప్రొసీజర్ ఉంది. వారు ప్రశ్న వేశారు. ప్రశ్నకు సంబంధం లేని అనేక అంశాలను మాట్లాడారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ చే అంతరాయం)

సార్, ప్రశ్నకు సంబంధించిన జవాబు మంత్రి గారు చెప్పారు. ఆ జవాబు వారికి తృప్తిని ఇవ్వకపోవచ్చు. చాలా సందర్భాలలో మంత్రి గారిచ్చిన జవాబుతో సభ్యులకు తృప్తి కలగపోవచ్చు. మేము అనుకున్న

సమాధానం రాలేదని వారికి అనిపించొచ్చు. దానిని మేము ఆక్షేపించడం లేదు. ఇక్కడ ఒక విధానం ఉంది. మరొక రూపంలో వారు సభముందుకు ఆ ఇష్యూని తీసుకురావచ్చు. అన్ని విషయాల పై వారు చర్చించవచ్చు. మేము ఏ విధంగా చెబితే ఆ విధంగా శాసన సభ నడవాలి, అందరూ తీసుకున్న నిర్ణయాలు మాకు అక్కరలేదు, మేము ఎంత సేపు మాట్లాడాలనుకుంటే అంత సేపు మైక్ ఇవ్వాలి, మేము ఏమి మాట్లాడితే అదే, మంత్రులు కూడా మేము చెప్పిన విధంగా జవాబు చెప్పాలి అంటే ధర్మం కాదు. అనుభవజ్ఞులైన వారు ఈ విధంగా వ్యవహరించడం సబబు కాదు. వారు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. చంద్రబాబు నాయుడి గారికి మీరు అవకాశం ఇస్తే, వారు ప్రొటెస్ట్ చేస్తారని అనుకున్నాము. వారు ప్రొటెస్ట్ చెయ్యకుండా, ఇరిగేషన్, ఇతర విషయాల గురించి మాట్లాడారు. మాట్లాడిన తరువాత ఏమి చెయ్యాలో అని సందిగ్ధావస్థలో పడ్డారు. ఆ విధంగా సభాకార్యక్రమాలను అడ్డుకుంటున్నారు. మనకు స్పష్టమైన విధానాలున్నాయి. రూల్స్ ప్రకారం వాళ్లు ఏ విధంగా అయినా ప్రొసీడ్ కావచ్చు. అంతేకాని, మేము కొంతమందిమున్నా సభలో కార్యక్రమాలన్నిటినీ హైజాక్ చేస్తాము, సభా కార్యక్రమాలు మేము చెప్పినట్లుగా జరగాలి అనడం ప్రజాస్వామ్యంలో ఉండవలసిన లక్ష్యం కాదు. ప్రజలు న్యాయనిర్ణేతలుగా ఉన్నారు. తెలుగుదేశం పార్టీ వారు జిల్లాలలో తిరుగుతున్నారు. ఎన్నో విషయాలు చెబుతున్నారు. మనకింకా మూడు రోజులున్నాయి. అప్పుడు కూడా చెప్పవచ్చు. బాగా కష్టపడండి. ప్రభుత్వం చేసిన అవకతవకలను చెప్పండి. అంతేకాని, మా పబ్లిక్ మీటింగ్‌లాగే సభ జరగాలి అంటే ఎట్లా? నిబంధనల ప్రకారం సభ నడవాలి.

MR. SPEAKER: That cannot be allowed. Enough is enowugh. If you want to register your protest you will be permitted. Now no more submissions. మీరు నిరసన తెలపాలనుకుంటే తెలపండి. Otherwise, I am going to the next question

It is already 10.45 am. Rest of the questions are deemed to have been answered(అనుబంధము-1).

Now, Short Notice Questions ....

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు "ఇదేమి రాజ్యం?'', "ఇదేమి రాజ్యం?" అంటూ నినాదాలు చెయ్యసాగారు)

If you want to register .... మీరు నిరసన తెలిపి, మీ అభిప్రాయాలను చెప్పండి. It will be allowed....

(INTERRUPTIONS)

అదే చెప్పాను కదా! If you want to ..... మీరు నిరసనను వ్యక్తం చెయ్యండి. I am asking ..... మేము ప్రొటెస్ట్ తెలియజేయమంటే it cannot be ...

(INTERRUPTIONS)

Would you like to .........

(INTERRUPTIONS)

You see, the reply ...... గవర్నమెంట్ తరపున ఎవరైనా రిప్లై చెయ్యవచ్చు. The Government's reply ..... వారి రిప్లై మాత్రమే ఫైనల్ అని అన్నారు. మీరు నిరసన తెలపాలనుకుంటే తెలపండి. The reply is final ...

(INTERRUPTIONS)

He has made it very clear. .... If you don't want ....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, సి.యం గారిని అడుగుతున్నాను. ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ రిపోర్ట్ ఇచ్చారు. ఆ రిపోర్ట్ పైన గవర్నమెంట్ యాక్షన్ తీసుకోవాలి. ఈరోజు extraordinary situationలో .............

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి: సార్ ప్రశ్న దేనిపైన? ఈ ప్రశ్నపై ప్రభుత్వం 35 పేజీల సమాధానాన్ని ఇచ్చింది. దాని తరువాత దగ్గర దగ్గర ఒకటిన్నర గంట ఈ ప్రశ్న పై చర్చ జరిగింది. వారు CAG గురించి మాట్లాడుతున్నారు. ప్రశ్నలో CAG గురించి ఎక్కడుంది? Is it there any where? CAG రిపోర్ట్ పై అసెంబ్లీలో చర్చిస్తారా? PAC చర్చిస్తుంది కదా!

ఉ. 10.50

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి ః ప్రభుత్వం నుంచి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన అబ్జెక్షన్స్‌ను...It is a known parliamentary practice, ప్రభుత్వం నుంచి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు సమాధానాలు ఇవ్వడం జరుగుతుంది. దాన్ని పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ రెవ్యూ చేస్తుంది. There is a Committee headed by the opposition party to look after the subject matter. మన సాంప్రదాయం ప్రకారం అపోజిషన్ పార్టీ తెలుగుదేశం వాళ్లే వున్నారు కాబట్టి దాన్ని గురించి ఇక్కడ చర్చ చేయవలసిన అవసరమేముంది. మా రిక్వెస్ట్ ఏమంటే, సబ్జెక్టు గురించి ఏమన్నా వుంటే ప్రొటెస్ట్ చేయమనండి, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టుకు, దీనికీ ఏవిధమైన సంబంధం వుందో నాకైతే అర్థం కాలేదు సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, మీరు ప్రశ్న ఒక్కసారి చూడండి.

(a) The number of projects taken up under EPC System in Irrigation Department since May, 2004,

(b) Package wise details of each project,

© The details of agreement period i.e., commencement date of project and completion date of project with package wise details;

(d) The number of works that have been completed within the agreement period if not completed extension of time granted for each project package wise, and

(e) The quantum of liquidated damages collected from the EPC contractor for not completing the projects within the agreement period and project wise details thereof? "

సిఏజీ వాళ్లు ఏమడిగారు, the Agreements were in favour of contractors and it did not contain suitable provision to protect the Government interest. Is it not the interest of the Government? మీరు అది ప్రొటెక్ట్ చేయలేకపోతున్నారు, మీరు ఆన్సర్ చెయ్యడం లేదు, సిఏజీ చెప్పినా మీరు వినడం లేదు, ఇంకొకపక్క చూస్తే....

(అధికారపక్ష గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఇది రిమార్క్సు కాదు అధ్యక్షా, extraordinary letter, ఆగస్టు, 14 వ తేదీన పంపిస్తే, ఈ లెటరు వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి బాధ్యత ఏమంటే డిపార్టుమెంట్ రెవ్యూచేసి, యాక్షన్ తీసుకోవాలి. మీరు యాక్షన్ తీసుకోకుండా, కనీసం ఏమాత్రం బాధపడకుండా, కొన్ని వేల కోట్ల రూపాయలు, లక్షల రూపాయలు ఇదంతా ఎవరిడబ్బు అధ్యక్షా? ముఖ్యమంత్రి గారిని మేము అడుగుతున్నాం. ఈ రోజు ఎస్టిమేట్స్ చూస్తే, ఎంత స్వీపింగ్ ఆర్డర్ అధ్యక్షా. ఆయన (ముఖ్యమంత్రిని ఉద్దేశించి) నవ్వుతాడు అధ్యక్షా. ★★ * కాబట్టి, నవ్వుతారు తప్ప, ఇంకొకటి మీకు కనపడదు. ఈ రాష్ట్రాన్ని ★★ చేస్తున్నారు....

MR. SPEAKER: Don't make personal allegations. That is not proper on your part. You are turning the House into something else.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : పర్సనల్ అలిగేషన్స్ కాదండీ. It is on record. ఏంటండీ? ఇలాంటి మెమోలు ఇష్యూ చేస్తారు.

MR. SPEAKER: Chandrababu Naidu garu! You have to be very specific. మీరు వేరే విధంగా డీవియేట్ చేసి మళ్లీ ఏదో చెయ్యాలనంటే, it is not permitted. I am sorry! I have given reasonable time to you on this subject The House cannot be permitted for making personal allegations. What is this? నేను మీకు ప్రొటెస్ట్ తెలుపమని చెప్పాను. ఒక్కసారి కాదు నాలుగు సార్లు అడిగారు, he has replied for 6 times. What more do you want?

(ఇలాగైతే మేమెందుకు రావాలండి, తప్పులు ఎత్తిచూపడానికే వచ్చాము అంటూ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్‌లీడర్ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అభ్యంతం వ్యక్తం చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

I have already asked you to register your protest. ఇంతకంటే ఫ్లెక్సిబుల్‌గా ఛైర్ ఏం చేస్తుందండీ, it is already 11' o clock. నేను ఆల్‌రెడీ చెప్పాను, దీనిపైన మీకు డిబేట్ కావాలంటే, బిఏసీ మీటింగ్ ఏర్పాటుచేసాము, అక్కడ మాట్లాడి we will finalize అని కూడా చెప్పాను. I am sorry! This cannot go on like this. Enough is enough. It cannot be converted into a Ball game. ఇది అసెంబ్లీ అండీ. Assembly is ruled by certain rules, regulations, practices and conventions. అన్నీ తీసివేసి పక్కనపడేసి, ఒకళ్లమీద ఒకళ్లు ఆరోపణ చేసుకోవడం ఏమిటిది? ఈ రోజు ఏం జరుగుతోంది. It is already 11'o clock. ఇంతకన్నా ఓపికతో సభను ఏం నడిపించాలి. ఒక్క ప్రశ్న కూడా కాలేదు, రెండు గంటలైపోయింది. I have already made it clear that I will allow you if you want a discussion on the subject matter. నేను ఈ రోజు బిఏసీ మీటింగ్ పెడతాను, షార్ట్ డిస్కషన్ కావాలంటే, అది కూడా

* Expunged as order by the Chair

అలౌవ్ చేస్తాను అన్నాను. అదీ కాదన్నారు. మీరు ప్రొటెస్ట్ కావాలంటే రిజిస్టర్ చేయమని చెప్పాను, అది కూడా కాదన్నారు... Then how will the House move? Enough is enough. Now, the rest of the questions are all....

(INTERRUPTIONS)

**Any personal allegations during the course of the debate are all expunged from the records.** ఎప్పుడైనా పర్సనల్ అలిగేషన్స్ చేసేటప్పుడు, దయచేసి నోటీస్ ఇవ్వాలి, so that against whom you are making personal allegations will get a right to reply. That's enough now.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు తమ స్థానాల వద్ద నుంచి వచ్చి ట్రెజరీ బెంచెస్ వద్ద నిలబడి " ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడీ రాజ్యం, దొంగల రాజ్యం, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – అవినీతి రాజ్యం, అక్రమాల రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఇప్పటికే 11 గంటలవుతోంది. ఒకే ప్రశ్నపైన హౌస్ బ్లాక్ అయితే ఎట్లా? We have a responsibility, we have an agenda to be completed. ఈ విధంగా హౌస్ నడుస్తుంటే, మళ్లీ అంశాలు ఎప్పుడొస్తాయి, ఎప్పుడొస్తాయి అంటే ఎట్లా? Unless, I get the support from you, the House cannot move forward. ఒక్క ప్రశ్న మీద 11 గంటల వరకు ఆపితే, క్లోజ్ కాకుండా ఎట్లా వుంటుంది. Any way, I convene the BAC meeting now. I request all the Floor Leaders to kindly attend the BAC meeting.

The House is adjourned for ten minutes tea break.

(Then the House adjourned at 10.55 a.m., for ten minutes tea break)

( సభ తిరిగి ఉదయం గం.11. 51 నిమిషాలకు ప్రారంభమైంది. అధ్యక్ష స్థానంలో ప్యానల్ స్పీకర్ శ్రీ నాదెండ్ల మనోహర్ వున్నారు)

MR. SPEAKER: There is an Announcement to be made now.

## ప్రకటన

## 04-09-08 నాడు మధ్యాహ్నం 3-00 గంటలకు కమిటీ హాలులో జరుగనున్న సెమినార్ గురించి

I am to announce to the House that the Seminar on "Sanitation Challenge and International Year of Sanitation" is arranged under the auspices of Andhra Pradesh Legislators' Forum for Human Development and MDGs at 3.00 PM today the 4th September, 2008 in Committee Hall No.1, Andhra Pradesh Legislative Assembly. The Officials of UNICEF are participating in the Semi9nar.

All the Members are requested to attend and participate in the Seminar.

All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

1) A copy in each of the 24th and 25th Annual Report & Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 1996-97 and 1997-98, as required under Section 619 (2) of the Companies Act, 1956.

2) A copy of the Notification issued in G.O.Ms.No. 85, Energy (Power.I) Department, dated 2nd July, 2008, as required under Section 2(2) of the Andhra Pradesh Essential Services Maintenance At, 1971.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ప్రొటెస్ట్ చేయడానకి అవకాశం ఇవ్వాలని అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: Now let us go to Zero Hour. Question Hour is already over. No protest is now allowed.

(తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల అంతరాయం కొనసాగింపు)

శ్రీ కడియం శ్రీహరి: ప్రొటెస్ట్ చేస్తాం సార్.

## జీరో అవర్

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ): 1994 వ సంవత్సరంలో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రిక్రూమెంట్ కొరకు ఫిజికల్ టెస్ట్, రిటెన్ టెస్ట్, ఇంటర్వ్యూలు అన్ని జరిపిన తరువాత ఎన్నికల తేదీ ప్రకటించిన కారణంగా సీల్ చేసి వాయిదా వేయడం జరిగింది ఆ ఇంటర్వ్యూలో సెలక్ట్ అయిన వాళ్ళకు ఇంతవరకు అపాయింట్‌మెంట్ అర్డర్స్ ఇవ్వలేదు. తరువాత సుప్రీం కోర్టు కూడా వయో పరిమితి కి మినహాయింపు ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వాలని ..

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వాలని వెల్‌లోకి వెళ్ళారు.)

ఛైర్మన్: సత్యనారాయణ రెడ్డి గారు ఒక్క నిమిషం కూర్చోండి. Question Hour is already over. సమయం ఎంతైందో మీరే చూడండి. Let us now go to Zero Hour.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు అంతరాయం కొనసాగింపు)

దయచేసి సభా సమయాన్ని వృథా చేయవద్దు. జీరో అవర్‌లో చాలా మంది సభ్యులు సమస్యలు ప్రస్తావించడానికి ప్రయత్నిస్తున్నారు. వాళ్ళకు కూడా అవకాశం ఇద్దాం. దయచేసి కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, సభలో ప్రస్తావించవలసిన అనేకమైన ప్రజా సమస్యలు వున్నాయి. ఇప్పుడే ధరల పెరుగుదల మీద చర్చించుకోవాలనుకున్నాం. ఇప్పటి వరకు దీని గురించి చర్చకు రాలేదనుకున్నాం. ఎన్నో అంశాలు మాట్లాడుకోవలసినవి వున్నాయి. దీని వలన ప్రజలు ఎదురు చూస్తున్న సమస్యల పరిష్కారం గురించి సభలో చర్చించుకునేందుకు ఆస్కారం లేకుండా పోతుంది. దీనికి కారణం ఎవ్వరనేది నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మనకు వున్నది ఇంకా రెండు రోజులు అంటే రేపు, ఎల్లుండి మాత్రమే. ఐదారు తేదీలు మాత్రమే. ఈ రెండు రోజులు కూడా కాస్త శ్రమ ఎక్కువ అనుకోకుండా సభను సజావుగా నడుపుకోవడానికి లిమిటెడ్‌గా మాట్లాడి కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి సూచనలు ఇస్తే ప్రభుత్వం తగు విధంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటుంది. అప్పుడే ప్రజలకు ఒక రకమైన సద్భావన కలుగుతోంది. అలా కాకపోతే, ఈ సభలు ఎందుకు నడుస్తున్నాయో వాళ్ళకు, మాకు, ఎవ్వరికీ అర్థం కావడం లేదు. అందువలన పధాన ప్రతిపక్ష నాయకులకు ముఖ్యంగా పెద్దలు చంద్రబాబు నాయుడి గారికి మనవి చేసేదేమిటంటే మీరు ఇంతకు ముందు మాట్లాడింది ఏదో మాట్లాడారు. ఆ కార్యక్రమం అయిపోయింది. మరల జీరో అవర్ అని కొందరు మిత్రులు మాట్లాడారు. హౌస్‌లో మనం అంగీకరించిన బిజినెస్ ఏదైతే వున్నదో దాని ప్రకారం టేకప్ చేసేందుకు దయచేసి దోహద పడండి. లేకపోతే భావ్యంగా వుండదు. సభను సజావుగా

నడుపుకుందాం. స్పీకర్ గారు నిర్దేశించిచుటువంటి సభా కార్యక్రమాల్లో మీరు పాల్గొనండి. మేము కూడా పాల్గొంటాం.

శ్రీ నారాచంద్రబాబునాయుడు: రోశయ్య గారూ, ఏమిటి మైక్ ఇవ్వద్దని చేయి ఊపుతున్నారా? మీరు కాదు హౌస్‌ను రన్ చేసేది చైర్. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోండి. పర్మిషన్ లేకుండా మీకు మైక్ ఎట్లా వచ్చింది?

శ్రీ కె.రోశయ్య: మీరే మైక్ తీసుకున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: ప్రధాన సమస్య మీద ప్రజా ధనం దుర్వినియోగమువుతోందని ఒక ప్రతి పక్షంగా మా బాధ్యత నేరవేర్చాలి కాబట్టి అడిగాం. Abrupt గా హౌస్‌ను ఎడ్జర్న్ చేశారు. ప్రొటెస్ట్ చేసే అధికారం ప్రతి ఒక్క రాజకీయ పార్టీకి వుంటుంది. మేము ప్రొటెస్ట్ చేస్తామంటున్నాం. ఏజెండా ఏదైతే వున్నదో దానిని abrupt చేశారు. మేము ప్రొటెస్ట్ చేసిన తరువాత జీరో అవర్‌లో మిగిలిన ఏజెండాను తీసుకోండి. అప్పుడు మేము కూడా సహకరిస్తాం.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు అంతరాయం కొనసాగింపు)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి: 1994 వ సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రిక్రూమెంట్ కొరకు ఫిజికల్ టెస్ట్, రిటెన్ టెస్ట్, ఇంటర్వ్యూలు అన్ని జరిపిన తరువాత ఎన్నికల తేది ప్రకటించిన కారణంగా రిజల్ట్స్‌ను సీల్ చేసి వాయిదా వేసి ఎన్నికల తరువాత ఇస్తామన్నారు. ఆ ఇంటర్వ్యూలో సెలక్టయిన వాళ్ళకు ఇంతవరకు అపాయింట్‌మెంట్ లేదు. తరువాత సుప్రీం కోర్టు కూడా ఆ నాడు ఇంటర్వ్యూలకు సెలక్టయిన వాళ్ళకు వయో పరిమితికి మినహాయింపు ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు పీలేరులో జరిగిన బహిరంగ సభలో కూడా తప్పకుండా వీళ్ళకు ఉద్యోగాలిస్తామని పునరుద్ఘాటించారు. తరువాత పోయిన డిసెంబర్ 14 వ తేదీన గౌ. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఎవ్వరైతే ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాల ఇంటర్వ్యూలకు సెలక్టయ్యారో వాళ్ళందరికి ఉద్యోగాలు తప్పక ఇస్తామని హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు అమలు కాలేదు. వాళ్ళ వయో పరిమితి దాటి పోతుంది కాబట్టి దయచేసి దీనిని తీవ్రంగా పరిగణించి ఇప్పటికైనా వాళ్ళకు ఉద్యోగాలు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల అంతరాయం కొనసాగింపు)

మ. 12.00

శ్రీ పి. శశిధరరెడ్డి : స్పీకర్ సార్, రాష్ట్రంలో లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈ ప్రభుత్వం పై గంపెడాశతో ఉన్నారు.....

ఛైర్మన్ : శశిధర రెడ్డిగారు ఒక్క నిముషం .

(ఈ దశలో శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు ప్రొటెస్ట్ చెయ్యడానికి మైక్ ఇవ్వనందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ పి. శశిధరరెడ్డి (మెదక్) : రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరవస్తువులకు అనుగుణంగా లక్షలాది మంది ప్రభుత్వోద్యోగులకు 40 శాతం ఇన్‌టెరిమ్ రిలీఫ్ ఇస్తూ మంచి పిఆర్‌సీని ఇవ్వవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. హనుమంతరావు : నోట్ చేసుకున్నాను సార్, సంబంధిత మంత్రి గారికి వెంటనే పంపించి వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఛైర్మన్ : అదే విధంగా సత్యనారాయణ రెడ్డి గారిది కూడా నోట్ చేసుకోండి.

శ్రీ ఘంటా మురళీరామకృష్ణ (చింతలపూడి): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయ కూలీ దగ్గరనుండి, అధికారులవరకు అందరూ విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి పిల్లలను బాగా చదివించుకోవాలని కోరుకుంటున్నారు. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా కోట్లాది రూపాయల గ్రాంట్లు గ్రామీణ ప్రాంతాలలోఉన్న పాఠశాలలలోని సౌకర్యాలను మెరుగుపరచడం కోసం, టీచింగ్ స్టాఫ్ ట్రైనింగ్ కోసం వెచ్చించడం జరుగుతోంది. గ్రామాలలో మనం శాంక్షన్ చేసిన ఎస్ఎస్ఏ స్కూల్స్ చాలా పాతవిగా ఉన్నాయి. ఈ పాత స్కూల్స్‌ను మరమ్మత్తులు చేయించకుండా కొత్త స్కూల్స్ శాంక్షన్ చెయ్యడమనేది ఎంతవరకు సమంజసమని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. అదేవిధంగా కొన్ని ఇంటీరియర్ ప్రాంతాలలో స్కూల్ బిల్డింగ్‌కు నిధులు శాంక్షన్ అయినా స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ప్రభుత్వం స్థలాలను కొనుగోలు చెయ్యడానికి పూనుకోవాలని కోరుతున్నాను. అలాగే కొన్ని పాఠశాలలో గ్రౌండ్స్‌ను చదును చెయ్యకుండా వదిలివేయడం వల్ల వర్షాలు పడినప్పుడు స్కూల్ బిల్డింగ్స్‌లోకి నీరు చేరుతున్నది. ఇంకొక విషయమేమంటే రహదార్ల పక్కన ఉన్న పాఠశాలలకు కాంపౌండ్ వాల్ ఉండడం లేదు.

శ్రీ కె. సత్యనారాయణ : సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఇది సర్వశిక్షా అభియాన్ కు సంబంధించిన క్వశ్చన్ కాబట్టి వారు చెప్పినవాటిలో కొన్ని అమలు జరుగుతున్నాయి, అమలు జరగనివాటిపై పరిశీలనలు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ఈశ్వర్ (మేడారం) : అధ్యక్షా, బీహార్ రాష్ట్రంలోని ధన్‌బాద్ లో నెలకొల్పిన ఇండియన్ మెడికల్ స్కూల్ ఆఫ్ మైనింగ్ యూనివర్శిటీ వారు ఇంకొక రెండు కొత్త యూనివర్శిటీలను కొత్తగా ఏర్పాటు చెయ్యాలని నిర్ణయం తీసుకున్న దరిమిలా ఒకటి మధ్యప్రదేశ్‌లో మరొకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక కోరినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోగానీ, విశాఖపట్టణంలో గానీ ఈ యూనివర్శిటీని ఏర్పాటు చెయ్యమని నివేదిక పంపించినట్లు తెలిసింది. కానీ, ఈ మైనింగ్ యూనివర్శిటీని తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి సింగరేణి సంస్థ వారు నిర్వహిస్తున్న కోల్ మైన్స్ ఏరియాలో నెలకొల్పినట్లైతే అర్థముంటుంది. ఈ కోల్ బెల్ట్‌కు దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేకత ఉంది. కోల్ మైన్స్ ఉన్నటువంటి ఈ ప్రాంతంలో మైనింగ్ యూనివర్శిటీని పెడితే అక్కడ ఉన్నటువంటి ప్రజలకు అనేకమైన అవకాశాలు దక్కుతాయి, అదేవిధంగా అక్కడ పరిశోధనలు కూడా చేసుకునే అవకాశముంటుంది. దానికి సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. 400 ఎకరాల భూమి, దానికి సంబంధించి డబ్బులు సమకూర్చే పరిస్థితి కూడా సింగరేణి సంస్థకు ఉన్నది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి : నోట్ చేసుకున్నాము సార్, సంబంధిత మంత్రిగారికి తెలియచేసి తగు చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధక్షా, నేను ప్రస్తావించబోయే అంశం దేశ సార్వభౌమాధికారానికి సంబంధించినటువంటిది. భారత, అమెరికా దేశాల అణు ఒప్పందాలకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జిబుష్ అమెరికన్ కాంగ్రెస్‌కు వ్రాసిన లేఖను వాషింగ్టన్ పోస్టు అనేటువంటి పత్రిక ఈ రోజు బయటపెట్టింది. ఈ లేఖల సారాంశాన్ని, ఆంక్షలను భారతప్రభుత్వం బయటపెట్టలేదు. అణు ఒప్పందాన్ని రద్దు చేయడానికి ఈ ఒక్క లేఖ సరిపోతుంది. ఈ విధంగా అయితే అమెరికా భారతప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేసే అవకాశాలున్నాయని వామపక్షాలు హెచ్చరించాయి. అదే నిజమయింది. కాబట్టి ఈ ఒప్పందాన్ని రద్దు చేయమని కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ సభలో ఈ ప్రస్తావన అవసరమా కాదా అనేది నేను వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాను. భారతదేశం ఇప్పటివరకు ఏర్పరచుకొన్న ఒప్పందంమేరకు కట్టుబడి ఉన్నదన్న మాట వాస్తవం . అంతర్గత లేఖల ప్రస్తావన ఈ ఒప్పందానికి సంబంధం లేదు. ఇది ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు సమాధానంగా తెలియచేస్తున్నాను. చాలామంది ప్రభుత్వం తప్పులు చేస్తున్నట్లుగా (ప్రతిపక్షంవైపు చూపిస్తూ) వాళ్లే దేశ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉన్నారని ప్రజలు అపోహ పడే ప్రమాదం ఉందికనుక ఈ విషయాన్ని తెలియచేస్తున్నాను.

మ.12.10

جناب محمد مقتداء خاں: جناب اسپیکر صاحب! یہ مسئلہ، Modernization of Slaughter Houses کا ہے۔ گذشتہ تین سال سے میں نمائندگی کر رہا ہوں لیکن جب بھی اس مسئلہ پر بات ہوتی ہے، بلدیہ منسٹر صاحب جلد سے جلد کام کرنے کا وعدہ کرتے ہیں، لیکن اس کو تکمیل نہیں کیا جاتا۔ میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب، جناب کونیرو رنگا راؤ صاحب سے گذارش کروں گا کہ وہ اس مسئلہ کو جلد سے جلد تکمیل کر کے اس کو ختم کریں، کیونکہ اسپیکر صاحب، یہ ایک آدمی کا مسئلہ نہیں ہے، بلکہ ہزاروں غریب لوگوں کے کھانے پینے کا مسئلہ ہے، اور ان کے روزگار کا مسئلہ ہے۔ لوگ وہاں پر فاقہ کشی کر رہے ہیں، لیکن حکومت کے کان پر جوں تک نہیں رینگتی۔ میں آپ کے ذریعہ گذارش کروں گا کہ بلدیہ کے کمشنر صاحب اور منسٹر صاحب غریبوں کے اس مسئلہ پر جلد سے جلد توجہ دیں اور اس کو حل کریں، کیونکہ یہاں پر کئی غریب لوگ فاقہ کشی سے دوچار ہیں۔

جناب محمد فریدالدین: اسپیکر صاحب! معزز رکن اسمبلی نے جو کہا ہے، میں نے اس کو نوٹ کر لیا ہے، متعلقہ وزیر سے کہہ کر اس پر ایکشن لیا جائے گا۔

శ్రీ కె.లక్ష్మణమూర్తి(నాగూరు): అధ్యక్షా, ఉపాధ్యాయులకు సంబంధించిన అంశం . ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులు నగరానికి సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చారు. ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదు. ఇప్పటికి ఉపాధ్యాయులు బదిలీలు, ప్రమోషన్సు జరగలేదు. ఏకీకృత సర్వీస్ రూల్సు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఇస్యూస్ ఆ విధంగానే ఉండిపోయాయి గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్సు ఈరోజు వరకు రిషెడ్యూల్డు చేయబడలేదు. అదే విధంగా అప్రంటీస్ ఉపాధ్యాయులు మొదటి 2 సంవత్సరాలవరకు సంబంధించిన ఇటువంటి 12 అంశాలతో ఈ రోజు నగరానికి వచ్చి ఉన్నారు. ఈ సమస్యలు చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయి అనేక పోరాటాలు చేస్తున్నప్పటికి పరిష్కారం కాలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం . హనుమంతరావు: అద్యక్షా, పెద్దలు ఉపాధ్యాయుల సమస్యల మీద ప్రస్తవించారు. ఈ విషయాన్ని నోట్ చేసుకున్నాము, సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది హోం శాఖకు సంబంధించిన అంశం . మన రాష్ట్ర రాజధానిలో గత సంవత్సరం మే 18న, మక్కామసీదులో జరిగినటువంటి బాంబు పేలుళ్లు కాని అదే విధంగా సచివాలయానికి ఎదురుగా వున్న లుంబినీ పార్కులో అగస్టు 25న, అదే విధంగా గోకుల్ చాట్‌బండార్‌లో జరిగినటువంటి పేలుళ్ల వల్ల సుమారు 53 మంది చనిపోవడం జరిగింది. 250 మందికి గాయాలు అయ్యాయి. ఈ బాంబు పేలుళ్లు జరిగి సంవత్సరం కావస్తున్నప్పటికి కూడా ఈ ప్రభుత్వం ఒక్క దోషిని అరెస్టుచేయలేదు. ఈ ప్రభుత్వం గతంలో ముజీబ్ అనేటటువంటి తీవ్రవాది ఎ.కె.47 రైఫిల్‌తో ఒక ఐపిఎస్‌ను చంపితే ఆయనకు న్యాయస్థానం జీవిత ఖైదు విధిస్తే ఆయనకు క్షమాబిక్ష పెట్టినటువంటి ప్రభుత్వం . ఈ విషయంలో ఆక్టోపస్ చట్టాన్ని తీసుకొని

వస్తామని, మహారాష్ట్ర లో వున్న మోకాలంటి చట్టాన్ని తీసుకొని వస్తామని, మతతీవ్ర వాదాన్ని అరికడతామని ఈ ప్రభుత్వం చెప్పడం జరిగింది. దానిపైన ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకోలేదు.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, వారి చెప్పిన విషయాన్ని గమనంలోకి తీసుకొని సీరియస్‌గా ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, మనం బడ్జెటు సమావేశాలు ఫిబ్రవరి నెలలో ప్రారంభం చేసుకున్నాము. ఆ టైమ్‌లో కురిసిన అకాలవర్షాలవల్ల భారిగా రైతాంగానికి నష్టం జరిగింది. మా నియోజకవర్గంలో అన్నీ మండలాలల్లో అపరాలు, మిర్చి, పత్తి పంటలు బగా నష్టపోయాయి. అందులో పూర్తిగా గిరిజన రైతులు. అధికారులు వచ్చి సర్వే చేశారు. ఇంతవరకు సహాయం అందలేదు. మళ్లీ తిరిగి అగష్టులో కురిసిన వర్షాలవల్ల వరదలు వచ్చి మోకాలు ఎత్తున వున్న పైర్లు కొట్టుకుపోయాయి భూముల్లో మేటలు వేశాయి. ఈ మేటలకు సంబంధించిన లెక్కలు ఇంకా బయటపడలేదు. అట్లాగే ప్రకృతి వైపరిత్యాల మీద సెంట్రల్ గవర్నమెంటు ఒక జి.ఒ. ను తీసుకొని వచ్చింది. ఆ జి.ఒ.ను ఇప్పటి దాకా అమలు చేయలేదు. దాని ప్రకారంగా రైతుకు ఎక్కువ లాభం చేకురాలి, అవి అన్నీ కాకుండా కొత్త జి.ఒ. తీసుకొచ్చి వాళ్లకి నష్టాలు పెట్టే విధంగా చేస్తున్నారు.

శ్రీ ఎం . హనుమంతరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సయ్యగారు వర్షాల వల్ల రైతులకు నష్టం జరిగిందని తెలియచేశారు. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. మురళీ మోహన్(ఎచ్చర్ల): అధ్యక్షా, చిన్న తరహా గ్రామీణ పరిశ్రమల శాఖ మంత్రిగారికి సంబంధించినది. ప్రియతమ ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు ఫిబ్రవరి నెలలో ఒక ప్రోగ్రాములో ఎస్.సి., ఎస్.టి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఎవరైన పరిశ్రమ పెడితే వారికి 5 కోట్ల రూపాయల వరకు హామీ ( కొలేట్రాల్ సెక్యూరిటి)లేకుండా ఇస్తామని చెప్పి మన ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. తద్వారా పరిశ్రమలు పెట్టాలనుకొనే అనేక మంది ఎస్.సి., ఎస్.టి. కుర్రవాళ్లు అప్లయి చేసుకోవడం జరిగింది. ఇప్పటివరకు జి.ఒ. రాలేదు. దాని విషయంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా మంది రిప్రజంటు చేస్తున్నారు. అదే విధంగా ఎ.పి.ఐ.డి.సి.లో కూడా ఎస్.సి., ఎస్.టి.లకు ఏమైనా రాయితీలు ఉన్నాయా మీద ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.సూర్యారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరిన మేరకు ఆ నాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి దళిత, గిరిజన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన హామీకి ఇప్పటివరకు కట్టుబడి ఉన్నాము. ఈ దళిత, గిరిజన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కావలసినటువంటి పావలా వడ్డీ జి.ఒ. ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. హామీ లేని రుణాలు ఇచ్చే జి.ఒ. విడుదల చేయడంలో కాస్త ఆలస్యం జరిగింది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి నిర్ణయం కనుక ఈ నిర్ణయం అమలు చేసే విషయంలో కాస్త ఆలశ్యం అయినది. దళిత గిరిజన వర్గాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం, ఇప్పటికే ఫైనాన్సు డిపార్టుమెంటు ఆర్..బి.ఐ. వారికి అనుమతి కోసం పంపించడం జరిగింది. త్వరలోనే దీనికి సంబంధించిన జి.ఒ. కూడా విడుదల చేస్తామని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి(కొవ్వూరు): అధ్యక్షా, రైతులకు గిట్టుబాటు ధర గురించి మార్కెటింగ్ శాఖ మంత్రిగారికి సంబంధించినది. గత 9 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వ హయంలో డెల్టా ప్రాంతమైనటువంటి మా నెల్లూరు జిల్లాలో రెండవ పంట వేసుకొనే అదృష్టం రైతులకు కలుగలేదు. మా ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు పదవి చేపట్టిన తరువాత వరుసుగా 3 సంవత్సరాలు రెండవ పంట వేసుకొనేటటువంటి అదృష్టం మా డెల్టా ప్రాంతం రైతాంగానికి కలుగడం అదృష్టంగా నేను భావిస్తున్నాను. ఈ రెండవ పంట వేసుకున్న రైతులు బాగా పంటలు పండించుకున్నారు. వారు పండించిన పంటకు గత రెండు నెలల క్రితం ఒక పుట్టి ధాన్యానికి 8 వేల రూపాయలు వున్నది. ఈ రోజు మిల్లర్లు అంతా కూడా ఏకమై రైతుల్ని దగా చేస్తూ వాళ్లకి కావలసిన కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా ఈరోజు 5,600, 5,400 రూపాయలకుధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి వుంది. ఈ సందర్భంలో తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమంటే ఈ పర్మిట్లు ఉండడంవల్ల మిల్లర్లు అందరు కూడా ఏకమై రైతుల్ని దోపిడి చేస్తున్నటువంటి పరిస్థితులలో ఈ రోజు రైతు సంక్షేమ అయిన ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం రైతుల్ని ఆదుకొని వాళ్లకి కావలసినటువంటి కనీస మద్దతు ధర ఇచ్చే ప్రయత్నంలో ఖచ్చితంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

మ.12.20

శ్రీ ఎం . హనుమంతరావు: రైతులకు సంబంధించినటువంటి ధాన్యం గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వ పరిశీలనలో వుంది. సభ్యులు చెప్పినది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధింత మంత్రి గారి ద్వారా తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.

CHAIRMAN: This is Member's maiden speech. So, all of you encourage her to participate.

شریمتی سمن راٹھوڑ: اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب کے علم میں یہ بات لانا چاہتی ہوں کہ عادل آباد کے گریجن علاقہ میں ملیریا اور ڈائریا سے 600 لوگ مر چکے ہیں، اور گذشتہ سال مارچ کے بعد سے 200 لوگ مر چکے ہیں۔ آپ نے بتایا تھا کہ ایجنسی علاقہ اٹنور کے لئے ڈاکٹر کی بھرتی کے احکام جاری کر دئے گئے ہیں، لیکن آج تک اس پر عمل آوری نہیں کی گئی ہے۔ گریجن علاقہ کے عوام کو بچانے کے لئے آپ نے کیا اقدامات کئے ہیں؟ میں گذارش کرتی ہوں کہ آپ اٹنور گریجن علاقہ کے لوگوں کو بچانے کے لئے ایک ہاسپٹل قائم کریں۔ میں جاننا چاہتی ہوں کہ آپ اٹنور کے ضلع ہیڈ کوارٹر میں ڈاکٹر کی بھرتی کب تک کریں گے؟ میں یہ بھی کہنا چاہتی ہوں کہ اٹنور بس ڈپو گذشتہ 20 سالوں سے اٹنور ہی میں تھا، لیکن آپ کے آنے کے بعد اس کو منتقل کر دیا گیا۔ میں جاننا چاہتی ہوں کہ آپ اس بس ڈپو کو سابقہ مقام پر کب تک دوبارہ منتقل کریں گے؟ شکریہ۔

---

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవనీయ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

## అర్జీల సమర్పణ

CHAIRMAN: Now, let us take up petitions.

SMT.CHRISTINE LAZARES: Through you, I am submitting a petition relating to 41 women from DWACRA groups. They were doing service for the mid day meals scheme. They have been removed due to Nandi Foundation taking over in Ranga Reddy District.

CHAIRMAN: Please pass on the petition.

శ్రీ సున్నం రాజయ్యః ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి. దాదాపు 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వారిని అందరిని రెగ్యులరైజ్ చేయాలి. మినిమమ్ ఏజ్ కూడా ఇంప్లీమెంట్ చేయడం లేదు. వెంటనే చేయాలి.

శ్రీ జె. రంగా రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది హమాలీ కార్మికులు వున్నారు. వివిధ రంగాలలో వారు పని చేస్తున్నారు. వాళ్ల సమస్యలు చాలా జటిలంగా వున్నాయి. హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రత్యేకంగా లేబర్ మంత్రి గారు శ్రద్ధ తీసుకొని చేయాలి.

## ప్రభుత్వ తీర్మానము

### " జిరాయితీ పట్టా భూములు గల రైతుల సమస్యల పరిష్కారం కోసం కొల్లేరు వైల్డ్ లైఫ్ శాంక్చుయరీ బౌండరీని +5 ఫీట్ కాంటూర్ నుండి +3 ఫీట్ కాంటూరాకి తగ్గించడం గురించి "

CHAIRMAN: Now let us take up the Government Resolution. Yes, Minister for Forests, Environment, Science and Technology.

SRI SATRUCHARLA VIJAYA RAMA RAJU: Sir, I beg to move:

"That large number of farmers owning Zeroythi Patta lands in an extent of 14932 Acs. were also included in Kolleru Wildlife Sanctuary at the time of notification in G.O.Ms.No.120 EFS&T (For.III) Department dated 4-10-1999. That these farmers are not able to get adequate income from traditional agriculture without applying chemical fertilizers. The compensation proposed to be paid for acquiring these lands will cause heavy burden on the State Exchequer.

This House unanimously resolves to request the National Board of Wild Life, Government of India and the "Central Empowered Committee" to recommend for

reducing the boundary of Kolleru Wildlife Sanctuary from +5 Feet Contour to +3 Feet Contour to mitigate the problems of the farmers. "

CHAIRMAN: Motion moved. Can you briefly elaborate on this?

శ్రీ ఎస్. విజయ రామారావుః అధ్యక్షా, ఇప్పుడు వెస్టు గోదావరిలో, అలాగే కొంత భాగం కృష్ణలో ఉండేటటువంటి కొల్లేరు వైల్డ్ లైఫ్ సాంక్చుయరీ, ఈ పక్షుల పునరావాస కేంద్రాల కోసం ఏర్పడుతుంది. అక్కడ వున్నటువంటి +10 contours లో +5 contours వరకు ఈ యొక్క వన్య మృగాల సంరక్షణ అనేటటువంటి చట్టం క్రింద వస్తుంది. గౌరవనీయులైన రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కాదు. గతంలో వున్నటువంటి ప్రభుత్వం అక్కడ సంప్రదాయకమైనటువంటి ఈ వ్యవసాయం చేసుకోవడానికి ఈ +5 కాంటూర్‌లో వాళ్లు ఈ సంప్రదాయకం అయినటువంటి ఎరువులను వాడి, ఈ వ్యవసాయం చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. ఈ అనుమతి ఇవ్వడంలో ఈ రైతులకు అక్కడే వారికి జిరాయితి పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది. ఏ రైతులు అయితే ఈ సంప్రదాయక వ్యవసాయం ద్వారా ఈ రసాయనిక ఎరువులు వేయకుండా పండించడం వల్ల, వాళ్లకు సరైనటువంటి మద్ధతు ధర రాక, గిట్టుబాటు ధర రాక వాళ్లు నష్టపోతున్నారు. అందుచేత ఏదైతే 0 - +5 contour వరకు వుందో, ఆ రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలంటే, అక్కడ cost of land చాలా ఎక్కువగా వుంది. కొన్ని వందల కోట్ల రూపాయలు కూడా ప్రభుత్వం తాలుక భారం పడేటటువంటి అవకాశం వుంది. కాబట్టి అందుకు హౌజ్ ఏకగ్రీవంగా ఒక యునానిమస్ Resolution adopt చేస్తూ, ఈ ప్లెస్ 5 వుండేటటువంటి కాంటూర్స్‌ను, ప్లెస్ 3 వరకు తగ్గించవలసిందిగా, ఈ చట్ట సభ ఏకగ్రీవంగా ఒక Resolution adopt చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ఏదైతే +5 Feet contour నుంచి +3 Feet contour వరకు తగ్గించడానికి మేము పూర్తిగా సహకరిస్తాము. మేము కూడా దీనిని సమర్థిస్తున్నాము. అయితే ఈ రోజు గవర్నమెంట్ answer చేయాలి. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత + 3కి, +5 పెట్టాలనే ఉద్దేశంతో మీరు ప్రొక్లయిన్స్ పెట్టి, బాంబులు పెట్టి బ్లాస్టు చేసి పెద్ద ఎత్తున ఆరాచకం సృష్టించారు. ఏదో యుద్ధం జరిగినట్లు, అక్కడ వారు అంత anti social elements అయినట్టు అందరిని భయభ్రాంతులను చేసి, ఎవరైన బయటకు వస్తే వారిని భయపెట్టేసి, ఎమర్జెన్సీలో కూడా అంత భయపడిన సందర్భాలు లేవు. ఇటీవల నేను అక్కడికి వెళ్లాను. ఈ రోజు రియాక్షన్ ఏమిటంటే, నేను పోయినప్పుడు కోల్లేరుకు వెళ్లాను. ఎంత భయకరమైన వాతావరణం అంటే, అంత భయకరమైన వాతావరణం అక్కడ. ఎమర్జెన్సీ కంటే అంత దారుణమైన వాతావరణం. ఆ రోజు నేను వెళ్లినప్పుడు, ఈ గవర్నమెంట్ కావాలని చేశారు. ఆ రోజు వీరు చెప్పారు. నేను జీవో ఇష్యూ చేశానని చెప్పారు. కాని, ఎప్పుడు కూడా అమలు చేయలేదు. మేము అమలు చేయకపోతే మీరు ప్రొక్లయిన్స్ పెట్టి, బాంబులు పెట్టి మొత్తం బండ్స్ అన్ని రిమూవ్ చేసి, ప్లస్ 3 నుంచి ప్లస్ 5 వరకు తీసుకు వచ్చారు. ఏదైతే మీరు ఈ రోజు ఆలోచించారో, ఈ మాత్రం జ్ఞానం ఆ రోజు వుండి వున్నట్లైతే, ఈ మాత్రం ఆలోచన ఆ రోజు వుండి వున్నట్లైతే, మూడు లక్షల మంది వడ్డీస్ అదే మాదిరిగా యస్సీ. యస్టీ కూడా పూర్తిగా చేపల పైన ఆధారపడ్డారు. వడ్డీస్ కూడా చేపలే పట్టుకుంటారు. రెండున్నర సంవత్సరాలు, మూడు సంవత్సరాలు అధ్యక్షా, మీరు ఈ రోజు చెప్పుతున్నారు. జిరియితీ భూములు వున్నాయి. జిరియితీ భూములు అంటే అవి స్వంత భూములు. ఆ జిరియితీ భూములను కూడా మీరు ఏమి చేశారంటే నష్ట పరిహారం ఇవ్వాలి. రాజ్యంగ పరంగా మీరు ఎక్కడైన చూస్తే, ఒక ప్రాజెక్టు తీసుకున్నా, ఏమి జరిగిన నష్ట పరిహారం ఇచ్చిన తర్వాతనే, మీరు ఆ ల్యాండ్ తీసుకుంటారు. ఇది ప్రజా ప్రభుత్వం, మీరు కూడా చట్ట

ప్రకారంగా పని చేస్తున్నారు. చట్టాన్ని వ్యతిరేకించి, అక్కడ వున్న వాళ్లను భయభ్రాంతులను చేసి, మీరు ఎవరైన మాట్లాడితే రాజ్య ద్రోహం కేసు పెడుతున్నారు. ఏమి వారు చేసిన రాజ్యద్రోహం అని నేను అడుగుతున్నాను. వాళ్ల భూమిలో వ్యవసాయం, చేపలు పట్టుకుంటూ వుండే వారు. వెంగళ రావు గారు వున్నప్పుడు చేపల చెరువులకు ప్రోత్సహించారు. అందువల్ల వాళ్లు అన్ని చేసుకున్నారు. చేసుకున్న తర్వాత అధ్యక్షా, ఈ ప్రభుత్వం చాలా దారుణంగా ఒక రాక్షసత్వంగా ప్రవర్తించారు. ఇంకొక్క ప్రక్క వారిని సరండర్ చేసుకొని, మీరు గాని పంచాయితీ ఎన్నికల్లో సర్పంచులు గాని, జడ్పీటీసీలు గాని మాకే సపోర్టు చేస్తే, మా పార్టీకే సపోర్టు చేస్తే మీకు మినిమమ్ compensation ఇస్తాము. లేకుంటే అది కూడా ఇవ్వమని అన్నారు.

మ.12.30

వారు రెండు సంవత్సరాలు ఎంత దారుణంగా బాధ పడ్డారంటే, కనీసం బయటకు రావడానికి కూడా భయపడి, ఆ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి వెళ్లి కూలీలుగా స్థిర పడ్డారు. కూలీలుగా స్థిరపడి చాలీ చాలని కూలీలతో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ రోజు మీరు చూస్తే మొత్తం 14 వేల ఎకరాలు అన్నారు. మీరు ఆలోచన లేకుండా చేసిన చర్యలకు ఎవరు రెస్పాన్సిబుల్ అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వారు రెండు సంవత్సరాలు వ్యవసాయం చేసుకోలేదు. వారికి జీవనోపాది లేదు. మీరు ఏ మాత్రం వారికి సహాయం చేయలేదు. దానికి మీరు ఏమి సమాధానం చెపుతారు? ఈనాడు మేము ఈ తీర్మానాన్ని ఆమోదిస్తామనే చెపుతున్నాం. ఈ రోజు మీకు ఈ అంశం మీద ఇంటరెస్ట్ ఉండి కాదు. అక్కడ ఈ రోజు ఒక తిరుగుబాటు ప్రారంభం అయ్యింది. మేము అక్కడికి వెళ్లిన తర్వాత తెలుగుదేశం పార్టీ తరపున నేను ఒక హామి ఇచ్చాను. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రప్రభుత్వానికి గాని, కేంద్రప్రభుత్వానికి గాని +3 కాంటూరు పెట్టుకొనే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే +3 కాంటూరు ప్రకారం చేస్తామని హామి ఇచ్చాము. దానికి భయపడి మీరు ఎన్నికల్లో ఆ ప్రక్కకు వెళ్లడానికి భయపడి ఈ రోజు +3 కాంటూరు తీసుకువచ్చారు. ఈ రెండు సంవత్సరాలు వారు కష్టపడ్డారు. ఒక కమిటీ వేసి దాని ప్రకారం నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. రెండు సంవత్సరాలు వారు తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు. బాధ పడ్డారు. నరక యాతన పడ్డారు. ఆ విధంగా మీరు వారిని చాలా దారుణంగా అప్రజాస్వామిక పద్ధతుల్లో ఇబ్బందులకు గురిచేశారు. ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని నేను అడుగుతున్నాను. ఆ ప్రాంతానికి మీరు వెళ్లడానికి భయపడి ఈ రోజు +3 కాంటూరు తీసుకువస్తున్నారు. జరిగిన దానికి నష్టపరిహారం కేటాయించాలి. బేషరతుగా అవన్నీ కూడా సెట్ చేయవలసిన అవసరం ఉంది. అంతర్గత డ్రెయిన్స్ అన్నీ బాగు చేయాలి. డా. మిత్ర చెప్పినట్లు సముద్రంలోకి 25 వేల క్యూసెక్కుల నీరు పోవలసి వస్తే, అక్కడ చాలా తక్కువగా వెళ్లే పరిస్థితి వస్తోంది. దీని వలన చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఆ విధంగా ఆలోచించినప్పుడు డ్రెయిన్స్ అన్నీ కూడా రిపేర్ చేయించవలసి ఉంది. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ 3 లక్షల మంది దీని పైన ఆధారపడి ఉన్నారు. అదంతా మీరు దెబ్బ తీశారు. దానికి మీరు ప్రాపర్ యాక్షన్ తీసుకోవాలి. డ్రెయినేజ్ వ్యవస్థను బాగుచేయడం, నష్టపరిహారం చెల్లించడం ఈ ప్రభుత్వం చేయాలి. ఈ రోజు మీరు చేసిన పనినే మూడు సంవత్సరాల క్రితం చేసి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు . అక్కడ ఉన్నటువంటి అట్టడుగు వర్గాల పేదలు అంతో, ఇంతో కొల్లేరు సరస్సు మీద ఆధారపడి చేపలు పట్టడం, ఇతరత్రా అవసరాలతో బ్రతికే వారి బ్రతుకు తెరువు కోసం ఇప్పుడు ఈ తీర్మానం చెప్పింది. బ్ర తుకు తెరువు కోసం

కాదు అనే వారు ఈ సభలో ఉంటారని నేను అనుకోను. మేము దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాం. కాని దీని మూలం గురించి కూడా రెండు మాటలు చెప్పాలి. మంత్రిగారు ఒక మాట గుర్తు చేసుకోవాలి. దీనికి సంబంధించి మనం జూబ్లీ హాల్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నాము. దాంట్లో కేంద్రం నుండి అధికారులు వచ్చి బాధితులతో సమావేశమయ్యారు. కొల్లేరుకు సంబంధించి రైతులు ఎంత నష్టపోతున్నారో చెప్పినా, ఎంత ప్రాధేయపడినా కనీసం ఆనాడు వినడానికి కూడా సిద్ధపడలేదు. ఆ రోజున అన్ని పార్టీల వాళ్లు వచ్చి, కొల్లేరు వద్ద ఎంత బీభత్సం సృష్టిస్తున్నారో చెప్పుకున్నారు. ఆ రెండు జిల్లాల వాళ్లు ఆర్డర్ కాటన్ ఏ విధంగా అయితే మరచిపోలేరో, ఇప్పుడు ఆనాటి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరును కూడా మరచిపోలేరు. ఆ కలెక్టరు పేరు ఇప్పుడు ఇక్కడ చెప్పితే అంతగా బాగుండదేమో ! నేను అనేది ఏమిటంటే, ఎక్కడకెక్కడ బాంబులు పెట్టారు నీళ్లు జాగీరు అంతా పోతున్నట్లుగా. ఇక్కడ ఉన్నదంతా మేము సర్దుకుంటామండీ, తర్వాత వెళ్లిపోతామండీ, చేతికి వచ్చిన పంటను తీసుకునిపోతామంటే కూడా, నీళ్ల జాగీరంతా సముద్రంలోకి పోతున్నట్లుగా బాంబులు పెట్టారు. ఆరోజు భయానక వాతావరణం సృష్టించారు. చేపలు పట్టుకునే వారు అల్లాడిపోయారు. వాళ్లు ఎంత చలించపోయారండీ ? ఆ చలించిపోయిన నాడు మేమంతా చెప్పాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరం ఉంది, ఈ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ చేయదలచుకుంటే, సముద్రంలోకి నీళ్లు పోయే స్లూయిస్ దగ్గర సరి చేయండి అని చెప్పితే, అది మాత్రం చేతకాలేదు. రసాయనాలు వాడితే, చేపలు పెరిగితే, వీరికి కాలుష్యం వస్తే, జాతీయ స్థాయిలో ఉండే పక్షులు లేకుండా పోయాయంట.

ఇది రాజకీయ కాలుష్యానికి సంబంధించిన తీర్మానం. ఈ తీర్మానం ద్వారా మళ్లీ రాజకీయం చేయబోతున్నారు. ఎన్నికలు రాబోతున్నాయి, కాబట్టి ఓట్లు దగ్గరకు వస్తున్నాయనే దుర్బుద్ధితో ఆడుతున్న నాటకం. అందుకే మీరు ఎంత నష్టపరిహారం ఇచ్చారు, ఎంత ఇవ్వలేదో వివరాలివ్వండి. మేము ఇంత నష్టపరిహారం ఇచ్చాం, ఇంత ఇవ్వలేకపోయాం, ఇంత మందిని బాంబులతో పరిగెత్తింప చేశాము, మేము ఇన్ని రకాలుగా ఆదుకున్నా, నష్టపరిహారం మా exchequer కు చాలడం లేదని చెప్పండి మీరు. సార్ ఇది ఎట్లా ఉందంటే, మా దగ్గర ఎప్పుడూ ఒక మాట చెపుతారు. ఒక వ్యాపారి ఎప్పుడు ఏది అడిగినా లేదని చెప్పేవాడంట. పాపం, ఆ వ్యాపారికి ఖర్చులంటే భయం, మనకు ఓట్లు అంటే భయం, ఆ వ్యాపారి ఏం చేశాడు క్షవరం చేయించుకుంటూ ఉంటే, క్షవరం చేస్తూ చేస్తూ కత్తి ఇక్కడ దాకా (గొంతు వరకు)తీసుకునివచ్చాడంట. అప్పుడు అడిగాడంట. ఏమ్మా, ఇంట్లో ఉన్నావా, మొన్న పచ్చడికి వస్తే పెట్టలేదు, కాస్తంత పెట్టకపోయినావా అతనికి అని అన్నాడంట. ఎందుకని ? మచ్చిక చేసుకోవడానికి. మీరు ఓట్ల మచ్చిక చేసుకోవడం కోసమే దీన్ని ఇప్పుడు తీసుకుని వచ్చారు. ఇప్పుడు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రజలు బెంబెలెత్తిపోతున్నారు. అందుకనే ఏదో ఒక పద్ధతిలో బి.సి. లను, కింది వర్గాలను ఆకట్టుకోవాలని చెప్పేసి చేసే దుర్మార్గమైన ప్రయత్నం. మీరు ఇప్పటి దాకా చేసిన నష్టానికి ఎంత చెల్లించారు? ఇంకా ఎంత చెల్లించవలసి ఉంది? ఎప్పటిలోగా చెల్లిస్తారు? మీరు పునరావాసం కల్పిస్తున్నారు బాగానే ఉంది. + 3 కంటూరు వరకు. దానికి సంబంధించిన అప్పులు నువ్వు ఇస్తావా? తల మీద తన్ని వసూలు చేసుకున్నాడు బ్యాంకు వాడు ఇంతకు ముందు. ఇప్పుడు మళ్లీ వాడికి నువ్వు అప్పు ఇస్తావా? ఆ వివరాలు చెప్పవలసిందిగా తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. అయితే ప్రధానంగా ఇందులో కొన్ని సందేహాలున్నాయి. వాటికి ప్రభుత్వం నుండి సానుకూలమైన స్పందన రావాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రధానంగా ఈ తీర్మానంలో చెప్పినట్లుగా 14,932 ఎకరాల జిరాయితీ భూమికి సంబంధించి, వారికి నష్టపరిహారం ఇప్పించాలి. దానికి సంబంధించి అధికారులు నిజంగానే అక్కడ బాంబులు పెట్టి గందరగోళం సృష్టించి, రకరకాల పద్ధతులు అవలంభించి, అక్కడి వాడిని ఏ విధంగా ఖాళీ చేయించారో మళ్లీ నేను ఇక్కడ చెప్పి సభా సమయం వృధా చేయను. ఇంతకు ముందే మిత్రులు చెప్పారు.

నేను చెప్పదలచుకునేది ఏమిటంటే, వాతావరణ కాలుష్యాన్ని తొలగించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి. పరిరక్షించడానికి ప్రభుత్వం ప్రధానమైన పద్ధతుల్లో చర్యలు తీసుకుంది. అయితే ఈ విషయంలో అక్కడి ప్రజలు చాలా కష్టనష్టాలకు గురయ్యారనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తుంచుకోవాలి. అయితే వాళ్లకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం చెల్లించలేము కాబట్టి, ఖజానా మీద భారం పడుతుంది కాబట్టి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపితే బాగుంటుంది. ఈ తీర్మానంలో ప్రధానంగా +5 కంటూరు నుండి +3 కంటూరుకు తగ్గించారు. అయితే ఒక మాట చెప్పేదేమింటే, కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించాము, అక్కడి నుండి డబ్బు రాలేదు అని కాకుండా, అవసరమైన పద్ధతుల్లో, కేంద్రం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి చేస్తే, మంచిదే, లేకపోతే, ఆలస్యం అయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి, గతంలో నష్టపోయిన మత్స్యకారులకు గాని, ఇతర బి.సి. వర్గాలకు కాని నష్టపరిహారం చెల్లించాలి. ఇప్పటికే వారంతా చాలా నిరాశ, నిస్పృహల్లో ఉన్నారు. చాలా అసంతృప్తితో, ఆందోళనతో ఉన్నారు కాబట్టి వారికి న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.
మ.12.40

డా.కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, మేము ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము. అయితే, 14,932 ఎకరాల జిరాయితీ భూమిని పర్యావరణ కింద తీసుకున్నప్పుడు, ఎంత మంది రైతులు అనే నంబరు కూడా తీర్మానంలో చెప్పి ఉన్నట్లయితే బాగుండేది. అదే విధంగా దీంట్లో నిజంగా చేపలు పట్టే వాళ్లు లేక వేరే వాళ్లు ఎవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారో తెలిసినట్లయితే, మనం చాలా స్పష్టంగా నష్టపరిహారం అందించే అవకాశం ఏర్పడేది. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో డబ్బులు దండిగా ఇవ్వొచ్చు. ఎందుకంటే, ఈ డిపార్టుమెంటులో యుటిలైజేషన్ తక్కువుగా ఉంది కాబట్టి. కొల్లేరుకు వచ్చే వలస పక్షుల కోసం ఈ కార్యక్రమం బాగానే ఉంది. కాని అక్కడి ప్రజల జీవన స్థితిగతులు దెబ్బతింటాయి, వాళ్లు ఆర్థిక ఇబ్బందులు పడతారు కాబట్టి వారికి ప్రత్యామ్నాయ పరిస్థితులు కల్పించాలి. వాళ్లకు ఖచ్చితంగా నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే, యాక్టివిటీస్ ప్రారంభిస్తే బాగుంటుందని టి.ఆర్.ఎస్. పార్టీ తరఫున భావిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, కొల్లేరు ప్రాంతానికి సంబంధించి రైతుల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఆ రోజున కొద్దిగా మానవతా దృక్పథంతో ఆలోచించండి, అక్కడి రైతులు చాలా ఆందోళనతో ఉన్నారు, ప్రభుత్వ అధికారులు చాలా దురుసుగా దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు , చాలా రోజుల నుండి ఆ యొక్క భూముల్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు, గతంలో అక్కడ చేపలు చెరువులు తవ్వుకోడానికి మనమే అవకాశం ఇచ్చాం, తప్పు వారిది కాదు, కాబట్టి వారికి ప్రత్యామ్నాయం చూపించండి, లేకపోతే అప్పుడు చేతికి వచ్చిన పంటను అయినా వారు తీసుకునేందుకు కొద్దిగా సమయం ఇవ్వండని చెప్పినా ఈ ప్రభుత్వం వినిపించుకోలేదు. సమయం ఇవ్వలేదు. చాలా మంది తమ భూముల మీద బ్యాంకుల నుండి అప్పులు తీసుకున్నామని ఆ కాగితాలు చూపించి, ఆ అప్పులు కట్టుకున్న తర్వాత భూములు తీసుకోండని

విన్నవించుకున్నా, ప్రభుత్వం అప్పుడు కనికరం చూపించలేదు. అసలు ఈ ప్రభుత్వానికి ఎన్విరాన్‌మెంట్ మీద కాని, పేద ప్రజల పునరావాసం గురించి కాని ఒక సమగ్రమైన అవగాహన ఉన్నట్లుగా కనిపించడం లేదు. ఆనాడు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ పేరుతో అక్కడి రైతులకు చెందిన భూముల్ని తీసుకున్నారు. మళ్లీ ఈరోజు అదే ప్రభుత్వం అదే రైతులకు సంబంధించి +5 కంటూరు నుండి +3 కంటూరుకు తగ్గిస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. అసలు ఈ ప్రభుత్వం యొక్క ఎత్తుగడ ఏంటి? పర్యావరణ పరిరక్షణ గురించి ప్రభుత్వానికి ఒక విధానమంటూ ఏదైనా ఉందా? అసలు ప్రభుత్వం యొక్క strategy ఏంటి? ఈ తీర్మానం కేవలం ఎన్నికల ఎత్తుగడేనా? ఎన్నికలు వస్తాయి, ఎన్నికల్లో వాళ్ల ఓట్లు తీసుకుని మళ్లీ మీరు పాత విధానాన్నే అవలంభిస్తారా?

శ్రీ వట్టి వసంత కుమార్ (ఉంగుటూరు): అధ్యక్షా, ఈ రోజు కొల్లేరు సరస్సుకు సంబంధించి +5 కంటూరు నుండి +3 కంటూరు పరిధిలో కొల్లేరు రిజర్వుడ్ ఫారెస్టు పరిధిని తగ్గించేందుకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ తీర్మానాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషించదగ్గ విషయం. అయితే ఇంతటి సెన్సిటివ్ ఇష్యూను కూడా రాజకీయంగా ఉపయోగించే ప్రయత్నాలను మా ప్రతిపక్ష పార్టీల మిత్రులు చేస్తున్నారు. ఇందాకే గౌ. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ నేను కొల్లేరు వెళ్లాను, అక్కడంతా భయానక పరిస్థితులున్నాయి, ఇది చేశారు, అది చేశారు అని అన్నారు. దయచేసి వారిని కోరుతున్నాను--ఒకసారి వెనక్కి తిరిగి ఆలోచించుకోమని.

కొల్లేరు యొక్క పూర్వాపరాల్లోకి వెళ్లితే, అనాదిగా బెల్టు గ్రామాలుగా సుమారు 67 గ్రామాలు ఈ కొల్లేరు పరిధిలో ఉంటే, కొల్లేరులో చేపల వేటనే ప్రధాన వృత్తిగా చేసుకుని బ్రతుకుతున్న వాళ్లు ఎస్సీ, ఎస్టీ, బి.సి. ఇతర వర్గాలు వాళ్లు ఉంటే, ఆ బెల్టు గ్రామాల పరిధిలో ఉన్న నీటిని వ్యవసాయ పనులకు ఉపయోగించుకుంటూ వస్తున్నారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న 1994-99 సంవత్సరాల మధ్యలో వారి పార్టీకి చెందిన ఎమ్.ఎల్.ఏ.లు, మంత్రులు వాళ్ల సహకారంతో దాదాపు 55 వేల ఎకరాల ప్రభుత్వ భూమని పెద్ద పెద్ద చేపల వ్యాపారస్తులు ముందుకు వచ్చి వందల కొద్ది ఎకరాల్ని చేపల చెరువులుగా తవ్వించడంలో వాళ్లు పార్టీ నాయకుల పాత్ర గణనీయంగా ఉంది అనే విషయం అక్కడి ప్రజానీకానికి తెలుసు. ఎకరానికి పది వేల రూ.లు చొప్పున లంచాలు వసూలు చేసి అప్పుడు అక్కడ ఉన్న వాళ్ల పార్టీ నాయకులు, ఎమ్.ఎల్.ఏ.లు, మంత్రులు గట్టున నిలబడి, అధికారులు ఎవరూ నోరు ఎత్తకుండా, అన్యాక్రాంతం చేశారు ప్రభుత్వం యొక్క భూముల్ని. ఈ విషయంలో కొంత మంది అధికారులు, కలెక్టర్లు అడ్డం పడితే, వారిని రాత్రికి రాత్రి ట్రాన్స్‌ఫర్ చేయించే కార్యక్రమం కూడా చేసిన ప్రభుత్వం వాళ్లది. అటువంటి వాళ్లు ఈనాడు ఇక్కడకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. దయచేసి గమనించండి. ఇటువంటి పరిస్థితులు ఏర్పడగా, అక్కడ నుండి సాగునీటి నిమిత్తం గోదావరి నీరు ఏదయితే కిందకు దిగుతున్నదో, కిందకు వెళ్లడానికి మార్గం లేక , వేలాది ఎకరాల భూమి ముంపుకు గురవుతుండగా, ఒక ఎన్.జి.ఓ. హైకోర్టు, సుప్రీంకోర్టులను కూడా మూవ్ చేస్తే, ఆ హైకోర్టు, సుప్రీంకోర్టులు డైరక్షన్స్ ఇచ్చినా ఆ రోజున వీరికి విచక్షణ కూడా లేకుండా, 76 వేల ఎకరాల భూమిని కొల్లేరు వైల్డ్ లైఫ్ శాంక్చ్యురి కింద రిజర్వు చేస్తూ 1998 సం .లో జి.ఓ ఎం.ఎస్. నంబరు 120ను జారీచేసింది చంద్రబాబునాయుడు ప్రభుత్వం అని ఈరోజు సభాపూర్వకంగా తెలియచేస్తున్నాను. ఆ జి.ఓ.ను వాళ్లు జారీ చేసే సమయంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆ రోజున గజిట్ నోటిఫికేషన్‌లో ఇప్పుడు ఏదయితే,ఈ 16 వేల ఎకరాల జిరాయితీ భూమి భాగమై ఉందని అన్నారో, ఆ రోజున ఆ గెజిట్ నోటిఫికేషన్‌లో ఈ 16 వేల ఎకరాల భూమి యొక్క సర్వే నంబర్లను పొందుపరిచింది ఈ ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు చెపుతున్నారు......

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

సార్, I am not yielding. Let me complete. దయచేసి వినండి.

(అంతరాయం)

ఛైర్మన్ : మీకు కూడా అవకాశం ఇస్తాను. కూర్చోండి.

శ్రీ వట్టి వసంత కుమార్ : 1998లో వీళ్లు జి.ఓ. జారీ చేసి, మ్యాప్‌లో +5 కంటూరును వీళ్లు గుర్తిస్తే, ఆ మ్యాప్ ప్రకారం 96 వేల ఎకరాల భూమి +5 కంటూరు పరిధిలోకి వస్తుంది అధ్యక్షా......

(అంతరాయం)

దయచేసి నేను చెప్పే వాస్తవాల్ని అంగీకరించండి. మీరు పది మంది గొంతెత్తి నా గొంతును ఆపలేరు. నేను డిటేల్డ్‌గా వివరాలు చెపుతున్నాను. మీరు చేసిన తప్పుల్ని ఇప్పటికైనా ఒప్పుకోండి...

(అంతరాయం కొనసాగింపు)

ఈరోజు అయినా ఒప్పుకోండి. ఈ తప్పులన్నీ మీ ప్రభుత్వం చేసినావా కాదా? ఆనాడు మీ ప్రభుత్వంలో ఉన్న ఎమ్.ఎల్.ఏ.లు, మంత్రులు ఎకరానికి పది వేలరూ.ల చొప్పున డబ్బులు పుచ్చుకుని పర్మిషన్ ఇచ్చిన విషయాన్ని నేను ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాను. అక్కడ ఉన్న రైతాంగానికి ఆనాడు మీ ప్రభుత్వంలో ఉన్న ఒక మంత్రి, ఎంత అన్యాయంటే, ఒక పారిశ్రామికవేత్త చేత 8 కి.మీ. పొడవున సుమారు 1600 ఎకరాలను ఏక చెరువుగా తవ్వించాడు. ఈరోజున అతను వాళ్ల పార్టీని వదిలి బయటకు వెళ్లిపోయాడు. దయచేసి గమనించమని కోరుతున్నాను. 2004వ సంవత్సరంలో ...

(అంతరాయం)

వాళ్లు వినడానికి సిద్ధంగా లేరు అధ్యక్షా. వాళ్లు నిజాలు వినడానికి భయమైతే ఇటువంటి గందరగోళాన్ని సృష్టించమనండి.

మ . 12 . 50

ఇది వారు చేసింది తప్పు అని అంగీకరించడానికి సిద్ధపడితే, దయచేసి నిశ్శబ్దంగా కూర్చుని మేము చెప్పే వాస్తవాలు వినాలని కోరుతున్నాను . దయచేసి నేను చెప్పే వాస్తవాలు వినమని కోరుతున్నాను . 1998 లో జివో వీళ్లు జారీచేసిన తరువాత, సుప్రీంకోర్టుకు మేము జివో ఇచ్చేశాము, మా చేతులు దులిపేసుకున్నాము అని ఏదో తాంబూలాలు ఇచ్చాము, తన్నుకుచావండి అన్న రీతిలో వీరు వ్యవహారం చేస్తే, 2004 లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి సుప్రీంకోర్టు మన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారికి మూడుసార్లు నోటీసులు జారీచేశారు . మీరు కొల్లేరు 5వ కాంటూరు పరిధిలో ఉన్న భూమిమీద చర్యలు తీసుకుంటారా ? లేకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రింద పరిగణించవలసి వస్తుందని వారికి లెటర్లు రాస్తే ..

( టిడిపి నుండి అభ్యంతరం )

ప్రతిపక్ష నాయకుడుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి మీ సభ్యులను కూర్చోబెట్టి వాస్తవాలు వినేందుకు సహకరించాలని కోరుతున్నాను. 2004 లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి జబర్దస్తీగా కాళ్లుచేతులకు సంకెళ్లు వేసి రెజ్లింగ్‌రిమిట్‌లో గోదాలోకి పంపిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఏర్పడింది. 5వ కాంటూరు క్రింద ఉన్న భూముల మీద చర్యలు తీసుకోకపోతే ..........

( టిడిపి గౌరవసభ్యులు, సభ్యురాండ్రు వెల్ వద్దకు వచ్చి అవాస్తవాలు మాట్లాడుతున్నారంటూ తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు )

ఛైర్మన్ : మీకూ అవకాశం ఇస్తాను. కూర్చోండి. మీకూ అవకాశం ఇస్తాను. What is this? I will give opportunity. Let the Member complete.

శ్రీ వట్టి వసంతకుమార్ : అధ్యక్షా, వారిని దయచేసి కూర్చోమని చెప్పండి. వాస్తవాలు ప్రపంచానికి తెలుస్తాయనే భయం వారికి ఉంటే ఈ రకంగా వ్యవహారం చేస్తారు. ముందు వారిని ఆర్డరులో పెట్టండి. తరువాత నేను మాట్లాడుతాను.

CHAIRMAN: Please take your seat. Let him complete. I will give an opportunity. దయచేసి కూర్చోండి. నాగం జనార్ధన రెడ్డిగారూ, మీరు ముందు కూర్చోండి. మీరు విన్నారా ? ఏంటమ్మా మీరు అట్లా మాట్లాడుతారు. గౌరవసభ్యులను కంప్లీట్ చేయనివ్వండి. ముందు దయచేసి మీరు కూర్చోండి. Please, sit down. Please take your seats.

శ్రీ వట్టి వసంతకుమార్ : కొల్లేట్లో పుట్టాము, కొల్లేట్లో పెరిగాము. సార్, నాగం జనార్ధన రెడ్డిగారు అబ్బా అంటున్నారు, కొల్లేరంటే ఆయనకు ఏమి తెలుసు. కొల్లేరు గ్రామాలలో పుట్టాము. దాదాపు కృష్ణా, వెస్ట్ గోదావరి జిల్లాల్లో 2 లక్షల 30 వేల ఎకరాల పరిధిలో ఈ కొల్లేరు సరస్సు ఉంది. భూ కబ్జాదారులు ఎవరో అక్కడకు వస్తే కొల్లేరు దగ్గర ప్రతి ఒక్కరూ చెబుతారమ్మా. వేలాది ఎకరాల మీద ............

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యుడు శ్రీ ఎన్. దివాకర రావు లేచి అభ్యంతరం తెలుపగా, టిడిపి గౌరవసభ్యుడు శ్రీ కె. శ్రీహరి కాగితం చూపింతుతూ ఇది చదువు, నువ్వు అమాయకుడివి అని అన్నారు, వెల్ వద్దకు వచ్చిన మిగిలిన టిడిపి గౌరవసభ్యులంతా తమ అభ్యంతరం తెలుపసాగారు )

ఛైర్మన్ : శ్రీహరిగారూ, please sit down. I request the Members please sit down.

శ్రీ వట్టి వసంతకుమార్ : ఈ రోజు ఈ కొల్లేరు సమస్యకు ఇంతటి తీవ్రత రావడానికి కారణం ఏమిటి ? ప్రభుత్వం రెండున్నర సంవత్సరా క్రితం ఈ కొల్లేరు మీద చర్య తీసుకోడానికి కారణం ఏమిటి ? దయచేసి దీని పూర్వపరాలు గమనించండి. మీకు వినడానికి ఇష్టం లేకపోతే మీ ఇష్టం. ఇది పద్ధతి కాదు. కొల్లేరు మీద 1998 లో జివో ఎంఎస్ నెం. 120 ఇష్యూచేసిన తరువాత ఆనాడు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం సుప్రీంకోర్టు యొక్క నోటీసులను వాళ్లు బేఖాతరు చేస్తే, రాష్ట్రప్రభుత్వం చీఫ్ సెక్రటరీకి మూడుసార్లు నోటీసులు ఇవ్వడం జరిగింది. కంటెంప్ట్ ఆఫ్ కోర్టు

క్రింద చర్యలు తీసుకోవలసి వస్తుందని వాళ్లు చెప్పిన పరిస్థితిలో 2004 నాటికి సుప్రీంకోర్టు వారి పరిధిలో ఎంపవర్డ్ కమిటీని కానిస్టిట్యూట్ చేసి, ఆ కమిటీ పర్యవేక్షణలో సుప్రీంకోర్టు ఆ విధంగా కమిటీని వేసి జివో నెం . 120 తు . చ తప్పకుండా అమలుచేసే విధంగా చూడాలని బాధ్యతలు అప్పగించారు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ 120 జివో ప్రకారం ఏదయితే గజెట్ నోటిఫికేషన్ ఇచ్చిందో దాని పరిధిలో ఉన్న భూములన్నింటికీ సుప్రీంకోర్టు ఆదేశం తు . చ తప్పకుండా అమలుచేసే విధంగా మానీటర్ చేయాలని బాధ్యతలు అపగించారు . పరిస్థితి దయచేసి గమనించండి . 2004 లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఈ ప్రభుత్వానికి కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి కుస్తీ పట్టే గోదాలోకి దింపే పరిస్థితిలో గత ప్రభుత్వం ఆ పరిస్థితులను తీసుకుని రావడం జరిగింది . సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆ రోజులలో కొల్లేరుపై చర్య తీసుకోక తప్పని పరిస్థితులు ఆరోజు ఏర్పడడం జరిగింది . అంతే కాదు . మరొక ముఖ్యమైన విషయం మనం గమనించాలి . సుప్రీంకోర్టు ఎంపవర్ కమిటీ కానిస్టిట్యూట్ కాకముందు, ఆ కాంటూరుకు సంబంధించి విషయం ఈ ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీ పరిధిలో ఉంది .

మ.1.00

ఎప్పుడైతే గత ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయలేకపోయిన పరిస్థితులు ఏర్పడ్డాయో, ఈ విచక్షణను రాష్ట్ర అసెంబ్లీ నుంచి తీసివేసి కేంద్రంలో వున్న సెంట్రల్ వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ బోర్డ్ అని ప్రధాన మంత్రి గారి అధ్యక్షతన గల కమిటీ యొక్క పరిధిలోకి, అంటే ఎంపవర్డ్ కమిటీ పరిధిలోకి సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం చేర్చడం జరిగింది.

ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొల్లేరులో వున్న పరిరక్షిత ప్రాంతంలో వున్న ఏరియాను తగ్గించుకోవడానికీ, పెంచుకోవడానికీ వున్న అవకాశాన్ని రాష్ట్ర అసెంబ్లీ చేతులలోంచి పోగొట్టిన ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కింది. 16000 ఎకరాల భూమి, వారి తాతల తండ్రుల నుంచి వచ్చిన జిరాయితీ భూమిని వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ కొన్ని లిమిటేషన్స్‌తో, ఆంక్షలతో వరి వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే వారికి అనుమతిని ఇవ్వడం జరిగింది.

అదే రకంగా, వారు డ్రెయిన్స్ గురించి మాట్లాడారు. డ్రెయిన్స్ త్రవ్వించలేదని మాట్లాడారు. ఈ ఘనత కూడా వారికే దక్కుతుంది. 5వ కాంటూర్ క్రిందనున్న డ్రెయిన్స్‌లో త్రవ్వడానికి వీలు లేదు, యంత్రాలు పని చేయడానికి వీలు లేదు, ముట్టుకోవడానికి కూడా వీలు లేదని వారి ప్రభుత్వంలోనే ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాలను ఈ సంవత్సరం మా ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి, సవరించి, 5వ కంటూర్ క్రింద కూడా డ్రెయిన్స్ త్రవ్వడానికి తగిన నిధులను మంజూరు చేస్తూ, ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ రోజు వచ్చి రాజకీయ పరంగా లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ఇది సబబు కాదు. కొల్లేరులో వున్న పేద, బడుగు వర్గాల వారి బ్రతుకు తెరువు కోసం 16000 ఎకరాల జిరాయతీ భూమి వారికి చెందడమే కాకుండా, 3, 5 కాంటూర్‌ల మధ్యలో వున్న నిరుపేదలైన ఎస్‌సిలు, వడ్డె కులస్తులు వేసవి కాలంలో రబీ పంట పండించుకుంటారు. కొల్లేరు వరద తీసివేసిన తరువాత, అర ఎకరంలోనో, ఎకరంలోనో ఆ నిరుపేదలు వ్యవసాయం చేసుకుంటారు. దానికి కూడా ఈ ప్రభుత్వం అనుమతిస్తూ తీర్మానం చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

( తెలుగు దేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

CHAIRMAN: I have told you that I will give you an opportunity. Please get into the subject.

శ్రీ దేవినేని రాజశేఖర్ ః స్పీకర్ సర్,

( తిరిగి అంతరాయం )

సర్, వారి టిడిఎల్పి నాయకులు మాట్లాడింది మేము ప్రశాంతంగా విన్నాము. వారు అక్కడ 45 మంది వున్నారు, మేము ఇక్కడ 180 మందిమి వున్నాము. వారు మాట్లాడేటపుడు మేము గొడవ చేస్తే వారు ఒక్క సెకండ్ కూడా మాట్లాడలేరు.

( తిరిగి తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

మమ్మల్ని మాట్లాడనివ్వరా ? ఎందుకు మాట్లాడనివ్వరో చెప్పమనండి. వారిని డిబేటుకు రమ్మనండి. సర్, వారిని కూర్చోమనండి.

( తిరిగి అంతరాయం )

మేము గొడవ చేస్తే అసెంబ్లీలో ఒక్క సెకండ్ కూడా మాట్లాడలేరు.

( తిరిగి అంతరాయం )

CHAIRMAN: I am here to take care of the proceedings of the House. Please, sit down.

( తిరిగి అంతరాయం )

శ్రీ దేవినేని రాజశేఖర్ ః అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు సభలో ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. కొల్లేరు చాలా ప్రాచీన కాలం నుంచీ వలస పక్షులకు మాన్యంలాగ తయారైంది. దురదృష్టం ఏమిటంటే, ఇందాక ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, .....

( తెలుగుదేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

ఎవరు భూకబ్జాదారులో లెక్కలతో సహా చెబుతాను. 1999 లో ఒక జిఒ వచ్చింది. మేము జిఒ ఇచ్చాము కాని దానిని అమలు పరచలేదని చెప్పారు. కాని, వారు జిఒ ఇచ్చిన తరువాత దాదాపు కొన్ని వేల ఎకరాల భూమిని వారి క్యాబినెట్‌లో వున్న మంత్రులు కాని, వారి నాయకులు కాని, ఆ రోజున వున్న జిల్లా కలెక్టర్లపై వత్తిడి తీసుకొచ్చి, వారు వినకపోతే, వారిని ట్రాన్స్‌ఫర్ చేసి కొన్ని వేల ఎకరాలు భూమిని, అక్కడ వున్న వడ్డె కులస్తులు, ఎస్‌సిలు ఎవరైతే వున్నారో, వారి చేతికి రు.10000 ఇచ్చి బడా పారిశ్రామికవేత్తలతో, త్రవ్వేయడం జరిగింది. దాదాపు కొల్లేరు అంతా ఆక్రమణలకు గురైంది. మురుగునీటి కాల్వలు కూడా ఆక్రమణలకు గురయ్యాయి.

అందువల్ల చిన్నపాటి వరద వస్తే విజయవాడ వరకూ మునిగిపోవడం జరిగేది. ఆ తరువాత 2004లో ఎన్నికలు వచ్చిన తరువాత, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కొల్లేరు ప్రక్షాళన చేయబడి, 2006లో తుఫాను వచ్చినపుడు వరదలు రాకుండా కాపాడబడింది. కొల్లేరును ప్రక్షాళన చేయకపోతే విజయవాడ వరకూ పూర్తిగా మునిగిపోయేది. ఆ రోజున ఆ విధంగా ప్రక్షాళన చేయబట్టి ఈ రోజు కృష్ణా జిల్లా మొత్తం, డెల్టా ప్రాంతం మొత్తం బ్రతికి బట్టకట్టింది. ఆ రకంగా చేయడం వల్ల, సిఎం గారు ఎంతో ధైర్యంతో చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదం తప్పింది.

అంతకు ముందు ఎవరూ పట్టించుకోలేదు. నేను ఇంకొకటి చెబుతున్నాను. మా పార్టీలో వున్న వారు కూడా సిఎం గారి దగ్గరకు వెళ్లి కొల్లేరును కొట్టవద్దని చెబితే అందుకు సిఎం గారు ఒప్పుకోకుండా, వున్నదానిని ఆక్రమించేసారు, దానిని ప్రక్షాళన చేయాలి, అని ఒక దృఢమైన స్టాండ్ తీసుకున్నారు కాబట్టే కృష్ణా డెల్టా మనకు మిగిలింది.

అధ్యక్షా, ఆ పరిస్థితులలో, వారు ఇందాక చెబుతున్నారు, బాంబులు పెట్టి భయభ్రాంతులను చేసారని. బాంబులు ఎవరు పెట్టారు ? అక్కడ బడా పారిశ్రామికవేత్తలు కట్టిన గట్లు కొట్టడానికి బాంబులు పెట్టి పేల్చడం జరిగింది. వడ్డె కులస్తులకు, ఎస్సిలకు కంపెన్సేషన్ ఇచ్చి వారికి బ్రతకడానికి కావలసిన ఏర్పాట్లు చేసిన మాట వాస్తవమా, కాదా చెప్పండి. ఈ రోజున వారు అనుభవిస్తున్నారా లేదా అనేది గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని కోరుతున్నాను. కొంతమంది బాధ పడవచ్చు. క్రింద వున్న జనం కొంతమంది బాధపడి వుండవచ్చు. దానికి గాను 5వ కాంటూర్ నుంచి 3వ కాంటూర్ వరకూ తగ్గించి పేదవారు ఎవరైతే వున్నారో, ఎవరి గురించైతే వీరు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారో, ఆ వడ్డె కులస్తులు, ఎస్సిలకు వారి కన్నా ఎక్కువ బాధ్యతాయుతంగా చేయూతనివ్వాలని, ఈ రోజున ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టామని సభకూ, గౌరవ సభ్యులకూ మనవి చేస్తున్నాను.

మ.1.10

ఆ రోజు లెక్కలు ఒక్కసారి తీసుకుంటే, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఆక్రమించిన వారిలో, చేపల చెఱువులు చేస్తున్న వారిలో ఎవరయినా నిజంగా అక్కడ ఉన్న వడ్డీల, ఎస్.సిల ఆధీనంలో ఆ ఎకరాలు ఉన్నాయా? ఎవరి ఆధీనంలో చెఱువులు ఉన్నాయో చూసినట్లయితే లెక్క తెలుస్తుంది. ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఆ లిస్ట్‌ని ప్రాజెక్ట్ చేయమనండి. మొత్తం కూడా బడా బడా వ్యాపారస్థులు, ఎక్కడెక్కడి నుండో వచ్చి చేపల చెఱువులు చేస్తున్న వారున్నారు. అక్కడి లోకల్‌వారు లేరు. అక్కడ లోకల్‌వారికి రు.3,000, రు.5,000 ఇచ్చి ఎగతోయడం న్యాయమా? ఆ పారిశ్రామికవేత్తలు చేసింది తప్ప మరొకటి కాదు. దానికి అనుగుణంగా ఈ రోజు దీనిని చేస్తున్నారు. దీనికి మేము పూర్తిగా సహకరిస్తాము. ఎవరయితే క్రింది జనాలు ఉన్నారో, వడ్డీలు, ఎస్.సిలు ఉన్నారో, వారికి న్యాయం జరుగుతుందనే దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. దీనిని పూర్తిగా బలపరుస్తున్నాము.

ఛైర్మన్‌: విజయరామరాజు గారు మాట్లాడండి.

( అంతరాయం )

I will give you the opportunity. చంద్రబాబునాయుడుగారు దయచేసి వినమంటున్నాను. వారు మాట్లాడేటప్పుడు మీరు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారిని ముందు జవాబు చెప్పనివ్వండి. తరువాత మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః జి.ఓ.యం.యస్.నెంః120, 1999లో జారీ చేయడం జరిగింది. అప్పుడు ప్రభుత్వంలో ఎవరున్నారో నేను సభకు వేరే చెప్పవలసిన అవసరం లేదు. గౌరవ ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుగారు ఏమన్నారంటే, దీనికి మనం అక్కడ సెంట్రల్ ఎంపవర్‌మెంట్ కమిటికి వ్రాయవలసిన అవసరం లేదు. నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయితేఅని అన్నారు. దేవుడి దయవల్ల వారు అవుతారో, లేదో తెలియదుకానీ, అసెంబ్లీలో చేస్తామన్నారు. వారికి తమ ద్వారా నేను ఛాలెంజ్ చేస్తున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన తరువాత వారు ఎలా చేస్తారు. Because, it is the order of the Supreme Court. తప్పకుండా అసెంబ్లీలో చేయమనండి. వారు నిజంగా అసెంబ్లీలో చేస్తే శాశ్వతంగా రాజకీయాల నుండి నేను తప్పుకుంటాను. సభను తప్పుదోవ పట్టించడం కాదు. మాకు ప్రజల మీద ఎటువంటి కక్ష, కార్పణ్యాలు లేవు. ముఖ్యమంత్రిగారు రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరువాత అనేక ధైర్య, సాహసోపేతమయిన కార్యక్రమాలు చేశారు. నాకు తెలుసు. 30 సంవత్సరాలు శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నాను, ఈ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని సంక్షేమ కార్యక్రమాలు వారు చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, ఇందిరమ్మ కార్యక్రమం, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలు మొదలైనవి చేస్తున్నారు.

( అంతరాయం )

భారతదేశంలోనే ప్రతీ నాయకులు, జాతీయంగా, అంతర్జాతీయంగా రాజకీయంలో ఉన్న వారు కూడా ముఖ్యమంత్రిగారిని ఆదర్శంగా చేసుకొని చెబుతున్నారు. కాబట్టి ఇంతటి ముఖ్యమంత్రి దొరికినందుకు మేము అంతా గర్విస్తున్నాము. అక్కడ అప్పుడు ఆక్రమదారులు బడావ్యాపారులు ప్రభుత్వ కొమ్ముకాసిన ఏజెంట్స్ వారు. ఈ ముఖ్యమంత్రి దానిని సాహసోపేతంగా తీసుకోకపోతే మూడు లక్షల ఎకరాల పంట పోవడమే కాదు. ఏలూరు, విజయవాడ కొట్టుకుపోయేవి. ఆ పరిస్థితి నుండి రక్షించుకున్న ఘనత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారిది. ఈరోజు ఎంత మంది పేదలు అక్కడ ఉన్నారో, వారి సంక్షేమం కోసం దాదాపు రు. 45 కోట్లు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది.

( ఈ సందర్భంలో శ్రీ పి. కేశవ్ రాజభక్తి, రాజభక్తిఅని అనసాగారు )

మాకు తప్పకుండా రాజభక్తి ఉంది. వారికి ఉన్నది కుళ్లు భక్తి. ఈ రోజు అక్కడ ఉన్న పేదలకు సంబంధించి యునానిమస్‌గా ఈ రెజల్యూషన్‌ని పాస్ చేసాము. దయచేసి మాకు అందరూ కలిసి ఈ రెజల్యూషన్‌ని చర్చ లేకుండా ఏకగ్రీవంగా ఒప్పుకోవాలని అంటున్నాను.

( అంతరాయం )

డ్రైనేజ్ అన్నింటిలో కూడా డీ-సిల్టింగ్ జరుగుతోంది. దీనికి సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి స్పష్టమైన ఆదేశాలు దొరికాయి. డ్రైనేజ్ డీ-సిల్టింగ్ కార్యక్రమం అయిన తరువాత వాటికి మాడ్రనైజేషన్ జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః తమరు ఎలాంటివారితో మాట్లాడించారో చూశారు. ఎదురుదాడి ఇలా ఉంటుంది.

CHAIRMAN: That is not good making any personal remarks. The personal remarks, if any made are expunged.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఉత్తర్వు నెం:891, 42 ఎకరాల అసైన్‌మెంట్ ల్యాండ్ పట్టాలు చేసుకొని ముఖ్యమంత్రిగారు పేదవారి భూములు అలా అసైన్‌మెంట్ ఇచ్చి ఏ మాత్రమూ సిగ్గు పడకుండా ఎదురుదాడి చేయిస్తున్నారు. తీవ్రమైన విషయాలను అసెంబ్లీలో చూస్తున్నాము. ఎవరైనా ప్రజల కోసం మాట్లాడితే మాకు బాధ లేదు. మేము సమాధానం చెబుతాము. సొంత లాభాలు పొంది ముఖ్యమంత్రిగారికి ★★ [*] ఆయన మెప్పు కోసం ఎదురుదాడి చేస్తే మంచిది కాదు. దానిని గట్టిగా గర్హిస్తున్నాము. ఈ ప్రభుత్వం ఏ మొఖము పెట్టుకొని చేస్తున్నారో తెలియడం లేదు.

( అంతరాయం )

నేను ఎప్పుడూ ఓడిపోలేదని అటు నుండి మంత్రిగారు అంటున్నారు. వారు ఓడిపోతే వారికి రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీఅని వారు మరచిపోతున్నారు. చరిత్రను మరచిపోతే అది మంచిది కాదు. వేరే విషయాలు మాట్లాడకూడదు. సబ్జక్ట్‌కి కన్‌ఫైన్ కావాలి. అలా అయితే నాకు బాధ లేదు. వారికి రాజకీయ భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ. అది మరచిపోరాదు. వారిని కూర్చోమనండి.

( అంతరాయం )

ఛైర్మన్ః మంత్రిగారూ, వారు పూర్తి చేసిన తరువాత మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను చాలా స్పష్టంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

**మ. 1.20**

అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమంటే అక్కడ వేరేవాళ్ల అనుభవంలో, ఆకుపేషన్‌లో ఏదైతే వుందో అలాంటి పెద్ద పెద్ద వాళ్లందర్నీ తీసుకొచ్చే ఘనకార్యంవీళ్లు చేశారు. అక్కడ చూస్తే పేదవారి జనాభా మూడు లక్షలుంటేఅందులో 60 శాతం వడ్డీలు, అది కూడా చేపల వృత్తిపైన ఆధారపడిన వారు,30 శాతం ఎస్సీలు, మత్స్యకారులు, చేపల వృత్తిపైన ఆధారపడిన వారు మిగిలిన పది శాతం ఇతర బీసీలున్నారు. 1947 నుంచి వారి ఆధీనంలో వుంది 1947 నుంచి వారి ఆధీనంలో వుంటే ఏక్‌సాల్ పట్టా చేసుకొని అనుభవించారు. కొంత జిరాయితీ భూమి వుంది. అంటే 22 వేల ఎకరాల జిరాయితీ భూమి వుంది. అలాంటి వారిని వున్నపళంగా బైటికి పొమ్మని ప్రొక్లెయిన్స్ పెట్టించి, బాంబులేయించి వేరే దేశం వాళ్లని వెళ్లగొట్టడానికి యుద్ధం ప్రకటించి వాళ్లతో యుద్ధం చేసినట్లు ఆ పేద ప్రజల్ని భయభ్రాంతుల్నిచేసి కలెక్టర్ గారు వీరంగం చేసి వెళ్లగొట్టారు. మీకు ధైర్యముంటే మీరు రండి నేనూ వస్తాను. పోదాము. మీరు వస్తే ఆ ప్రాంతంలో మీ కథేంటో వాళ్లే తేలుస్తారు. అది వాస్తవం. నేను అక్కడికి మీకోసం యాత్రలో భాగంగా వెళ్లాను. ఒక రాత్రంతా అక్కడుండి చూశాను. చాలా దారుణంగా బ్లాస్టింగ్ చేసి మొత్తం గట్లన్నీకొట్టేశారు. అందుకే నేను ఆరోజే చెప్పాను. నేను ఆ రోజే హామీ ఇచ్చాను. నాకొచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం సుప్రీం

[*]Expunged as order by the Chair

కోర్టు ఆదేశాల మేరకు శాసనసభకు అధికారం వుంది. ప్లస్ ఐదడుగుల కాంటూర్ నుంచి ప్లస్ మూడడుగుల కాంటూర్‌కు తగ్గించడానికి తీర్మానం చేస్తున్నారు. ఇది ఎగ్జామ్‌చేశారో లేదో నాకు తెలియదు. లేక మొక్కుబడిగా చేస్తున్నారేమో నాకు తెలియదు. అలా చేయాలంటే ఈ శాసనసభ చేయాలి తప్ప మళ్లీ డిల్లీకి పంపించాలని మీరంటున్నారు. పేద ప్రజల పొట్టలు కొట్టిన రోజునే ఈ తీర్మానం చేసి పంపించి వుంటే పరిస్థితి ఇంకొక విధంగా వుండేది. మీకు ఏమాత్రం మానవత్వం లేదు. పేద ప్రజల జీవితాలతో ఆడుకున్నారు. మీరు అక్కడికి పోలేరు. వారు తిరుగుబాటు చేస్తే మీకు పుట్టగతులుండవనే ఈ తీర్మానం పాస్ చేస్తున్నారు దీనిని రాజకీయంగా ఉపయోగించుకున్నారు. ఈ తీర్మానం కూడా మళ్లీ ఒకసారి ఎగ్జామిన్ చేయండి. మనకు అధికారం వుంది. ఇక్కడే పాస్ చేద్దాం. పేద ప్రజలను కాపాడదాం. ఆ రోజు చాలా దారుణంగా వాళ్లను భయభ్రాంతుల్ని చేశారు. కాబట్టి నేను ఒకటేమిమ్మల్ని కోరుతున్నాను. మీరు చేసిన దారుణమైన పని వల్ల వాళ్లు పూర్తిగా నష్టపోయారు. వాళ్లకు నష్టపరిహారం కట్టించాలి. మీరు చాలా అనాగరికంగా ప్రవర్తించారు. వున్నపళంగా వాళ్లను బైటికి పంపివేయడం వల్ల వాళ్లకు జరిగిన నష్టానికి నష్టపరిహారం కట్టించాలి. రెండవది వాళ్లకున్న భూములకు గాను చూస్తే వాళ్లకు రు. 30 కోట్లో లేక రు. 40 కోట్లో అప్పుగా ఇచ్చారు. ఆఅప్పులకు సంబంధించి వడ్డీని బేషరతుగా మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. మూడవది వాళ్ల భూములను పొలాలుగా తయారు చేసుకోవడానికి డబ్బులు కావాలని చెప్పారు. వాటిని మీరు ఇవ్వాలి. ప్రొక్లెయిన్స్ పెట్టించి ఆ గట్లన్నీ కొట్టించారు కాబట్టి ఆ బండ్స్‌ను మీరే రెవైవ్ చేయించాలి. వాళకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాను. జీవో నెంబర్ 120 మేం తీసుకొచ్చినా ఏ రోజూ యాక్షన్ తీసుకోలేదు. కాని మీరు ఆ జీవోను అడ్డం పెట్టుకొని పేదల పొట్టల్ని కొట్టిన విషయాన్ని మరచిపోతున్నారు. ఇది చాలా దారుణం. చాలా అనాగరికం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎవరైతే అక్కడ వడ్డీలున్నారో వాళ్లు రాజకీయంగా తెలుగుదేశం పార్టీలో వుంటున్నారని కక్ష కట్టి ఇంత దారుణం చేశారని వాళ్లందరూ చెప్పారు. వాళ్లందరూ విజ్ఞప్తి చేసిందేమంటే చేపల చెరువులున్న వాళ్లలో మెజారిటీ ప్రజలు పేదవారే. ఆ ఊరివాళ్లంతా చేపల చెరువుల పై వచ్చే ఆదాయాన్ని అనుభవిస్తున్నారు. ఆ ఆదాయంతోనే తమ జీవనోపాధి పొందుతున్నామని, మూడు పూటలా తినగలుగుతున్నామని, పిల్లల్ని చదివించుకోగలుగుతున్నామని చెప్పారు. చేపల వృత్తి ద్వారా జీవనోపాధి పొందుతున్న అలాంటి పేద ప్రజలకు మీరు పూర్తిగా పొట్ట కొట్టారు. వాళ్లకు జీవనోపాధి లేకుండా చేశారు. ఈ ముఖ్యమంత్రికి ఏ మాత్రం విజ్ఞత వుంటే చెంపలేసుకొని క్షమించమని కోరుకుంటే తప్ప ఆ పేద ప్రజల విషయంలో క్షమాపణ కలుగదు. ఎందుకంటే మీరు, తెలిసే, కావాలనే చేశారు. పేద ప్రజల్నిచాలా ఇబ్బందులు పెట్టారు. ఆ పేద ప్రజల రెండు రోజులు తిండి లేకుండా, నిద్ర లేకుండా గడిపారు. ఆ రోజున ఆ ప్రాంతంలో రైతుగా వున్న వ్యక్తి ఈరోజున ఏలూరులో, భీమవరంలో, విశాఖపట్నంలో రిక్షా కార్మికుడిగా పని చేస్తున్నారు. వాళ్ల గోడు వింటే చాలా బాధేస్తుంది అలాంటి వన్నీ మీరు మీ చేతకానితనం వల్ల చేశారు. అందుకు మీరు వారికి క్షమాపణ చెప్పాలి. వారికి పూర్తిగా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్.శ్రీరంగనాధరాజు(అత్తిలి): అధ్యక్షా, మా పశ్చిమ గోదావరి జిల్లాలోని కొల్లేరు సరస్సు కాంటూరుకు ససంబంధించి ప్లస్ ఐదు నుంచి ప్లస్ మూడుకు తగ్గించడానికి తీర్మానం ఈ సభలో ప్రవేశపెట్టినందుకు మా జిల్లా ప్రజల తరపున నేను స్వాగతిస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ 120 జీవోను ఇంప్లిమెంట్‌చేయలేదని చెప్పారు. మరి ఆ జీవోను ఆ రోజు ఎందుకు తెచ్చారని నేను మీ ద్వారా అడుగుతున్నాను. అలాగే ఒక ప్రక్కన గ్రామాలుండి రైతులు, ప్రజలుండగా అవి డిలిట్ చేయకుండా కలిపేసి ఎందుకు జీవో తెచ్చారని అడుగుతున్నాను. అలాగే గతి లేని పరిస్థితుల్లో కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ముఖ్యమంత్రి డాక్టర్‌రాజశేఖర రెడ్డి గారు తప్పనిసరిరైన పరిస్థితుల్లోనే ఇంప్లిమెంట్ చేయడం కోసం డిమాలిష్ చేయడం జరిగింది. తప్పనిసరైన పరిస్థితుల్లోనే ఇలా చేయవలసి వస్తున్నదని మా పశ్చిమ గోదావరి జిల్లా శాసనసభ్యులు,

నాయకులు అందరికీ అందుకు అందరూ సహకరించాలని కోరటం జరిగింది. ఎక్కడా వయెలేషన్ జరగకుండా లా అండ్ ఆర్డర్ సిచువేషన్ తలెత్తకుండా , ఏ ఒక్క క్యాజువాలిటీ జరగకుండా వుండటానికి జిల్లాలోని అందరూ సహకరించటం జరిగింది. అయితే కొంతమంది అధికారులు అవార్డు తీసుకోవాలన్న అత్యుత్సాహం ప్రదర్శించటం వలన కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. ఇప్పటికైనా దానిపై రీ థింక్ చేసి ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టనందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే 15 గ్రామాలలో సుమారు వంద కోట్ల రూపాయల మేరకు చేపల రైతులు బాకీలు పడివున్నారు. దయచేసి వాటి ఎగ్జెంప్షన్‌అ కోసం సీరియస్‌గా ట్రై చేసి ఆబాకీలకు సంబంధించిన వడ్డీని ప్రభుత్వమేభరించాలని మనవి చేస్తున్నాను. చేపల రైతులు ఇప్పుదిదాకా చెల్లించాల్సిన వడ్డీని మరియు రాబోయే వడ్డీనె కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే సొసైటీలకు సంబంధించిన భూముల2500 ఎకరాల భూముల అప్పులకు సంబంధించిన వడ్డీ మాఫీ కూడా చేయాలని కోరుతున్నాను. వంద కోట్ల రూపాయల ప్యాకేజీ విషయంలో కూడా అటవీ శాఖ మంత్రి గారు మరియు ముఖమంత్రి గారు ఎప్పటికప్పుడు ప్రయత్నం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆ రోజున జూబిలీ హాలులో సుప్రీం కోర్టు తీర్పుననుసరించి జరిగిన పర్యావరరణ పరిరక్షణ కమిటీముందు ఆ రైతులు కాళ్లావేళ్లాపడి మా అప్పుల సంగతి ఏమిటని ప్రాధేయపడ్డారు. నేను మంత్రి గారిని కేటగేరికల్‌గా అడిగాను. పునరావాసం రాని వారి సంగతి గురించి, అప్పు పాలైన వారి సంగతి గురించి అడిగాను. మంత్రి గారు మిగతా విషయాలన్నీచెప్పారు కాని దానికి మాత్రం సమాధానం రాలేదు. సాహసించే ముఖ్యమంత్రుల్లో మన ముఖ్యమంత్రిగారు ముందుంటారు అది నేను కాదనడం లేదు. ఎందుకంటే ఆ రోజు బాంబులు కూడా సాహసంగానే వేశారు. ముఖ్యమంత్రి గారు కూడా go ahed అన్నారు. రైతుల అప్పుల్నిమాఫీ చేస్తామని చెప్పండి. అది వదిలేసి మీ సాహసం గురించి చెప్పుకుంటే ఎట్లా? ఆ రైతుల అప్పుల్ని మాఫీ చేసే విషయంలో ఏ రకమైన చర్య తీసుకుంటారో చెప్పండి ఎందుకంటే ఎండి ఒకరు ఏడుస్తున్నారు. నిండి ఒకరు ఏడుస్తున్నారు. దాని గురించి చెప్పకుండా మీ సాహసం, గొప్పదనం గురించి చెప్పుకుంటే ఎలా?

మ.1.30

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, మంత్రిగారు పెట్టిన రెజల్యూషన్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. చెరువులకు సంబంధించి జిరాయతీ పట్టాలున్న రైతులు మాదగ్గర కూడా వున్నారు. మెట్‌పల్లి నియోజకవర్గం, కత్లాపూర్ మండలం, కలికోట గ్రామంలో కూడా జిరాయతీ పట్టాలున్న భూములను కోల్పోయిన రైతులున్నారు . కావున ఆ గ్రామ రైతులకు కూడా నష్టపరిహారం ఇప్పించాలని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, నేను ఇదివరకే మనవి చేశాను. ప్రభుత్వం అక్కడ వుండే ప్రజల మీద కక్ష గట్టి చేయడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే వాటిని అమలు చేయడం జరిగింది , సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే అక్కడ వుండే ఆక్రమణలను తొలగించడం జరిగింది. అక్కడ సామాన్యుల కంటె బడాబడా భూస్వాములు, పారిశ్రామికవేత్తలే ఆ చెరువును ఆక్రమించుకున్నవారిలో అధికంగా వున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం from + 5 feet Contour to +3 feet Contour కు తగ్గించడానికి Central Empowered Committee కి మాత్రమే అధికారం వుంది. అందుకే ~~ఈరోజు ఈ~~ రెజల్యూషన్‌ను పాస్ చేసి

అక్కడికి పంపిస్తున్నాం . వడ్డీ రాయితీలు, అప్పుల గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు, అది ప్రభుత్వ పరిశీలనలో వుంది.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, 8 సంవత్సరాల 8 నెలల 13 రోజులు కదా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నది ! ఇంత సుదీర్ఘమైన కాలం ముఖ్యమంత్రిగా వుండి – నేను జీఓ జారీ చేశాను గానీ అమలు చేయలేదని అంటాడే, అసలేమైనా ఇంగిత జ్ఞానం వుండి మాట్లాడుతున్నాడా? ఆలోచన ఉండి మాట్లాడుతున్నాడా?

( ఈ దశలో అధికార పార్టీ సభ్యులు– షేమ్ షేమ్ అని గట్టిగా అన్నారు .)

ఏమిటండీ ఇదీ? అసలు ఈ సమస్యకు ఆదిపురుషుడు ఎవరు? 8 సంవత్సరాల 8 మాసాల 13 రోజులు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడుగారు . అధ్యక్షా, ఒకడు తన తల్లిదండ్రుల నిద్దరినీ హత్య చేశాడట . సరే, మామూలుగా జరిగే పోలీసు అరెస్టు, జైలు, ప్రాసిక్యూషన్ అన్నీ జరిగాయి. కోర్టుకు పెట్టారు, కోర్టులో ఎవిడెన్స్ అంతా అయిపోయింది, ఇతనే తల్లిదండ్రులను హత్య చేశాడనే విషయం పూర్తిగా రుజువైంది. తర్వాత జడ్జిగారు ముద్దాయిని అడిగాడట, నీవేదైనా చెప్పుకునేది వుందా? అని. చంద్రబాబు లాంటి ముద్దాయిని అడిగారట . అప్పుడు ముద్దాయి ... అయ్యా అయ్యా, తల్లిదండ్రులు లేనివాణ్ణి, నన్ను కాపాడండి, నన్ను క్షమించండని కోరాడట . తల్లిదండ్రులను హత్య చేసిన వాడు ఈ పెద్ద మనిషి, మళ్లీ తనను కాపాడమంటాడు . నేను జీఓ ను ఇంప్లిమెంటు చేయలేదు కదా, మీరే కదా ఇంప్లిమెంటు చేసింది అని అంటున్నాడు చంద్రబాబు నాయుడుగారు. అంటే మీరేమో ఆ జీఓ ను జారీ చేశారు, ఆ జీఓను మీరు అమలు చేయలేదు. ఒక environmentalist Public Interest Litigation వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. ఇది ఇంప్లిమెంట్ చేయండి, లేకపోతే contempt of court అవుతుందని చెప్పి సుప్రీంకోర్టు చాలా కేటగారికల్‌గా చీఫ్ సెక్రటరీని ఆదేశించడం జరిగింది . మీరు ఇచ్చిన జీఓ heritage గా మాకు వస్తే, దాన్ని తప్పనిసరిగా మేము ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వచ్చి ఇంప్లిమెంట్ చేస్తే, దాన్ని మళ్లీ మీరు తప్పు పడతారా? ఏమైనా ఆలోచన వుందా మీకు? బాంబులు పెట్టి చెరువులన్నీ పగులగొట్టారని అంటున్నారు. ఇంత ఆషాఢభూతులను నా జీవితంలో ఏ ఒక్కణ్ణి చూడలేదండీ ! ఎక్కడేమి కావాలంటే అది మాట్లాడతారు. ఇవన్నీ చేసి, మళ్లీ అక్కడికి పోయి నేను 5వ కాంటూరు నుంచి మూడో కాంటూరు వరకు తగ్గిస్తానని అంటున్నారు. ఈ ఐదు కాంటూర్లు, మూడు కాంటూర్లు ఎవడు చేయమని చెప్పాడు మీకు ? ఈ జీఓ ఇవ్వమని సుప్రీంకోర్టు గానీ, మరొకరు గానీ ఎవరైనా చెప్పారా మీకు? తప్పనిసరి పరిస్థితి ఏమైనా వుండి వుందా మీకు? ఎందుకు చేశారండీ? ఆరోజు మీ ప్రభుత్వంలో మంత్రులుగా వున్నవారు వేల ఎకరాలలో చెరువులు త్రవ్వించారు, చెరువులు త్రవ్వి విపరీతంగా డబ్బులు సంపాదించారు, అదంతా బాగానే వుంది. ఎకరానికి రూ. 10 వేలు లంచం తీసుకున్నారని రుజువు చేస్తామని వసంతకుమార్‌గారు అంటున్నారు, ఆ రుజువుకు మీరు సిద్ధపడతారా? 16వేల ఎకరాలు ఏవిధంగా మీరు తీసుకుని నష్టపరిహారం ఇవ్వకుండా వుంటారని అంటారు, తీసుకున్నది ఎవరు? 16వేల ఎకరాల జిరాయతీ భూములు చెరువులకు తీసుకుని జీఓ జారీ చేసింది మీరా? లేక మేమా? నష్టపరిహారం ఇవ్వకుండా ఎలా తీసుకుంటారని మమ్ములను అడుగుతారే? ఏమైనా ఆలోచన వుండి మాట్లాడుతున్నారా? ఏమైనా అర్థం వుందా? Kolleru Wildlife Sanctuary యొక్క బౌండరీని 5వ కాంటూరు నుంచి 3 వ కాంటూరు వరకు తగ్గించే అధికారం ఈ రాష్ట్ర అసెంబ్లీకి గానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గానీ లేదు. మనమల్లా చేస్తున్నదేమంటే, తగ్గించమని Empowered Committee కి రికమెండ్ చేస్తున్నాం , యునానిమస్‌గా తీర్మానం చేసి Empowered Committee కి రికమెండ్ చేస్తున్నాం .

దయచేసి దీన్ని రీకన్సిడర్ చేయమని Empowered Committee ని అడుగుతున్నాం . మీరు మొత్తానికి మొత్తం తీసుకెళ్లి ఎంపవర్డ్ కమిటి చేతిలో పెట్టి ఈరోజు మమ్ములను తప్పుపడుతున్నారా? మీకు ఆలోచన వుండి మాట్లాడుతున్నారా లేక మాట్లాడుతున్నారా? మీకు అవగాహన వుండి మాట్లాడుతున్నారా లేక మాట్లాడుతున్నారా? ఎప్పుడు ఎవరికి ఏది కావాలంటే అది మాట్లాడేస్తారు. రాజకీయ లబ్ధి కోసం ఏమి కావాలంటే అది మాట్లాడతారు . అక్కడికి పోయి, ఇదేదో మేము తప్పు చేసినట్లుగా మాట్లాడుతారు . ప్రతి విషయంలో కూడా ఇలాగే కదా మీరు చేస్తున్నది? చంద్రబాబునాయుడుగారూ, అబద్ధాలు చెప్పడంలో, సత్య దూరమైన మాటలు చెప్పడంలో మిమ్ములను మించిన వాడెవడైనా వున్నాడా? ఈ భూప్రపంచంలో ఎవ్వడైనా పుట్టాడా అని అడుగుతున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని రూ. 5.25 లు చేసిందెవరు ఈ రాష్ట్రంలో? 1994 వ సంవత్సరంలో మీ మామ రామారావుగారు అధికారంలోకి రావడానికి రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చేసిన ప్రధానమైన వాగ్దానం అది అవునా కాదా? ఆ రెం డు రూపాయలకు కిలో బియ్యాన్ని రూ. 5.25 లు చేసిన ఘనత మీదే కదా ! మళ్లీ ఇప్పుడు మీరేమంటున్నారు, ఛ ఛ, అసలు రెండు రూపాయలు కూడా అవసరం లేదు, ఉచితంగా బియ్యం ఇస్తామంటున్నారు. నవ్వుకుంటున్నారు మిమ్ములను చూసి ప్రజలు . తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వుండి, రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని రూ. 5.25 లు చేసి, ఈరోజు అధికారం లేకపోయేసరికి, చంద్రబాబు నాయుడుగారికి పిచ్చి పట్టిందని అనుకుంటున్నారు. ఏమీ అనుకోవడం లేదు మిమ్ములను ప్రజలు . హార్స్ పవర్ రూ. 50 లుంటే దాన్ని రూ. 350లు, రూ. 450 లు, రూ.550 లు చేసి, మేము అధికారంలోకి వస్తే ఉచితంగా కరెంటు ఏడుగంటలు కాదు, 12గంటలు ఇస్తాం, 16 గంటలు ఇస్తామని చెబుతారా? తొమ్మిది గంటలున్న కరెంటును కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏడు గంటలకు తగ్గించారని చెబుతారా? రైతులకు మీరు తొమ్మిది గంటలపాటు కరెంటు ఇచ్చారా? మీరు ఇచ్చామన్న 9 గంటల కరెంటును మేము ఏడు గంటలకు తగ్గించామా? నోటికి ఏది వస్తే అది మాట్లాడుతూ, అబద్ధాలు చెప్పడం తప్ప, మీకు ఎప్పుడైనా నిజం మాట్లాడడం చేతనవుతుందా? తొమ్మిది గంటల కరెంటు మీరు ఇవ్వలేదు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు. )

మ 1.40

తొమ్మిది గంటల కరెంటును మీరు ఇచ్చిన వాళ్లా? మీరు ఇస్తున్న 9 గంటల కరెంటును మేము 7 గంటలకు తగ్గించామా? నోటికి ఏదొస్తే అది అబద్ధాలు మాట్లాడడం తప్ప మీకు ఎప్పుడైనా నిజం మాట్లాడడం చేతనవుతుందా? 9 గంటల కరెంటును మీరు ఇవ్వలేదు. 2003వ సంవత్సరం జనవరి నెల నుండి 9 గంటల కరెంటు కాదు మీరు ఇచ్చింది. 2003వ సంవత్సరం, జనవరి నెల నుండి మీరు ఇచ్చిన కరెంటు 7 గంటలే అని నేను రుజువు చేస్తాను. ఎప్పుడైనా, ఎక్కడైనా రుజువు చేస్తాను. నోటికొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడడం తప్ప మరొకటి చేతకాదే? ఇవ్వాళ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నాలుగు మాసాల తరువాత మమ్ములను అనుకుంటున్నారు. మేము ఏదైనా చెబితే నూటికి నూరు పాళ్లూ మాట మీద నిలబడతామని.

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

CHAIRMAN: Please resume your seats.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : మాట చెప్పినదానికి వెనక్కు తిరిగే సమస్య మాకు లేదని రాష్ట్ర ప్రజలు మమ్ములను అనుకుంటున్నారు. కాని మిమ్ములనేమో చంద్రబాబు నాయుడు మాటలు అంటే కేవలం అబద్ధాలు తప్ప, నిజాలు మాట్లాడడం రాదని మిమ్ములను గురించి అనుకుంటున్నారు. మాకు మీరు సరా, సాటా ఎక్కడా అని నేను అడుగుతున్నాను.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టారు )

Sir, the House is not in order. Please ask them to go back to their seats. I have to complete, please bring the House to order.

CHAIRMAN: Don't walk upto the podium every time. దయచేసి మీరు కూర్చోండి. యస్, ముఖ్యమంత్రి గారు.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల నుండి అంతరాయం )

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : ఎవరండీ ప్రజలను మోసం చేసింది? ప్రజలను మోసం చేసింది మేమా? ప్రజలను మోసం చేసింది మేమయ్యా? ఊరుకో, నోటికొచ్చిందల్లా మాట్లాడతావు.

( అంతరాయం )

డా.యన్. జనార్ధనరెడ్డి : మోసం కాదు, దోపిడి.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మోసం, వెన్నుపోట్లు మా ఇంటా, వంటా లేవు. జనార్ధన్, మోసం, వెన్నుపోట్లు మా ఇంటా, వంటా లేవు. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచారు మీరు. అసలు మనుషులయ్యా మీరు? మీరు మనుషులా? పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచారే మీరు. మీరు అసలు మనుషులయ్యా? అర్థం వుండే మాట్లాడుతున్నారా?

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. CHAIRMAN: I request the Hon'ble Members to go back to their seats. Let the Chief Minister complete his reply. Please don't make this a habit. Don't rush to the Well of the House for everything. Please resume your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి.

CHAIRMAN: Please go back to your seats.

డా.వై.యస్. రాజశేఖరరెడ్డి : ప్రతిసారీ ఇది హేబిట్ అయిపోతుంది.

( అంతరాయం )

ఛైర్మన్ : దయచేసి కూర్చోండి. Please sit down. కూర్చోండి అమ్మా. ఇది కరెక్ట్ కాదు. దయచేసి Hon'ble Members, please go back your seats.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు స్పీకరు పోడియంను చుట్టుముట్టి '' ముఖ్యమంత్రి గారు ఎట్లా మాట్లాడుతున్నారో తెలియకుండా మాట్లాడుతున్నారు, ఆ స్థానాన్ని కొంచెం గౌరవించండి, సభా మర్యాద పాటించాలి '' అంటూ నినాదాలు చేయసాగారు )

CHAIRMAN: I request you please go back your seats.

డా.వై.యస్. రాజశేఖర రెడ్డి : తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, సుప్రీంకోర్టు Empowered Committee కి, వాళ్ల పరిధిలోకి పోకముందు ఆ రోజు అసెంబ్లీలో తీర్మానం చేయడానికి అధికారం వుంది. ఆ తీర్మానాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వానికి అధికారం వుంది. వాళ్ల పుణ్యమా అని చెప్పి ఈ రోజు మొత్తం కేసు సుప్రీం కోర్టు Empowered Committee చేతులలో వుంది. మన చేతులలో ఏమీ లేదు. ఇవాళ మనం ఏం చేస్తున్నాం ఈ తీర్మానం ద్వారా we are requesting the Supreme Court - మళ్లీ ఇది కన్సిడర్ చేయండి, ఐదు నుండి మూడు కంటూరు పరిధిలోకి తగ్గించమని కోరుతున్నాము. అధికారం మన చేతులలో లేదు. ఆ అధికారాన్ని వాళ్ల చేతులలో పెట్టిన ఘనత వాళ్లది. అది గమనించి I urge upon the House to pass the Resolution unanimously.

CHAIRMAN: The question is:

" That large number of farmers owning Zerothi Patta lands in an extent of 14,932 acres were also included in Kolleru Wildlife Sanctuary at the time of notification in G.O.Ms. No.120, EFS&T (For.III) Department dated 04-10-1999. That these farmers are not able to get adequate income from traditional agriculture without applying chemical fertilizers. The compensation proposed to be paid for acquiring these lands will cause heavy burden on the state exchequer.

This House unanimously resolves to request the National Board of Wild Life, Government of India and the "Central Empowered Committee" to recommend for reducing the boundary of Kolleru Wildlife Sanctuary from +5 Feet Contour to +3 Feet Contour to mitigate the problems of the farmers. "

(PAUSE)

The motion was carried and the Resolution was adopted.

CHAIRMAN: The House is adjourned to meet at 4.30 p.m., today.

(Then the House was adjourned at 1.45 p.m., to meet again at 4.30 p.m., Thursday, the 4th September, 2008)

(సభ తిరికి సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభమైనది)

(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

CHAIRMAN: We will take up the first bill.

## చట్టబద్ధ తీర్మానము

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.7 )

(నిరాకరించబడినది)

SRI M.A. GAFOOR: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 7 of 2008) promulgated by the Governor on 31st July, 2008"

MR. SPEAKER: Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్ నెం.29 )

(ఆమోదించబడినది)

SRI KONATHALA RAMA KRISHNA (DEPUTIZING MINISTER FOR EXCISE AND PROHIBITION): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: అధ్యక్షా కోరం లేదు.

CHAIRMAN: Please do your work. Others will do their work.

శ్రీ పి. కేశవ్: కోరం ఉందో లేదో మీరు వెరిఫై చేసి చెప్పండి. 27 మంది ఉన్నారు.

ఛైర్మన్: కూర్చోండి.

శ్రీ కొణతాల రామకృష్ణ: సార్, గౌరవసభ్యులు ఇక్కడ కూడా మిమ్మల్ని తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నారు. ఇది మంచిది కాదు. వారిని లెక్కపెట్టమనండి.

శ్రీ కె. రోశయ్య: సార్, కేశవ్ గారు, శ్రీనివాస యాదవ్ గారు వాళ్లిద్దరూ, మిగతా వారిని లెక్కపెట్టి, వారిని లెక్కపెట్టుకోవడం మరచిపోయి కోరం లేదనుకుంటున్నారు. వాళ్లను కూడా కలిపి లెక్కపెడితే ఉండవలసిన కోరం కంటే ఇంకా నలుగురు సభ్యులు అదనంగా ఉన్నారు. దయచేసి వారిని లెక్కపెట్టుకోమనండి.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, కేశవ్ గారికి ఇంకా అనుమానం తీరలేదనుకుంట, ఇంకా లెక్కపెడుతూనే ఉన్నారు.

CHAIRMAN: It is a very lively way to begin the evening. Let us go ahead with the business.

శ్రీ కొణతాల రామకృష్ణ: సార్, వారి పార్టీ నుండి నలుగురు సభ్యులే ఉన్నారు. అందుకే కోరం లేదని అనుకుంటున్నారు. వాళ్లకు సీరియస్‌నెస్ లేదు. ప్రతిపక్షం నుండి నలభై మంది వచ్చి ఉండాలి. ఈ ఫార్మ్‌లో వాళ్లు మమ్మల్ని ప్రశ్నించే హక్కు ఉంటుంది కాబట్టి వారు ఉపయోగించుకోవాలి.

అధ్యక్షా, జూలై, 31, 2008 న ఒక ఆర్డినెన్స్ ద్వారా గౌరవ గవర్నర్ గారు కొన్ని అమెండ్‌మెంట్స్‌ని ఎక్సైజ్ యాక్ట్‌లో తీసుకురావడం జరిగింది. ఈ అమెండ్‌మెంట్ తాలుకా ముఖ్య ఉద్దేశ్యం చెబుతాను. ఆంధ్ర రాష్ట్రంలో మొలాసిస్ తయారవుతుంది. మనకు కొంత ప్రొడక్షన్ ఉంది. ఈ రాష్ట్రంలో డిమాండ్‌కి సప్లైకి చాలా వేరియేషన్ ఉంది. ఆల్కాహాల్‌కి, ఫార్మా ఇండస్ట్రీస్‌కి, కెమికల్ ఇండస్ట్రీస్‌కి, క్యాటిల్ ఫీడ్‌లకు సంబంధించి ఈ

రాష్ట్రంలో అయిదు లక్షల టన్నుల మొలాసిస్ అవసరం అవుతుంది. కాని, మనకు ఈ ఏడాది మూడు లక్షల ఎనభై వేల టన్నుల మొలాసిస్ మాత్రమే ఉంటుందని ఒక ప్రాథమిక అంచనా వేయడం జరిగింది. మనకు ఉత్పత్తి తక్కువగా ఉంది. ఇక్కడ తయారవుతున్న మొలాసిస్ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకూ వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మనకు కావలసిన మొలాసిస్ లభించడం లేదు కాబట్టి ఇక్కడున్న ఇండస్ట్రీస్ సఫర్ అవుతున్నాయి. ఈ మొలాసిస్ మూమెంట్‌లో ఒక కంట్రోలర్‌ని తీసుకురావాలని, చెరుకు ఉత్పత్తి ఎక్కువగా ఉన్న రాష్ట్రాలైన తమిళనాడు, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్‌లు కంట్రోలర్ ఆడిటర్స్‌ని పెట్టుకొని వాళ్ల రాష్ట్రంలో తయారవుతున్న మొలాసిస్ ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఉండడానికి ఆంక్షలు పెట్టుకున్నాయి. అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ఇటువంటిది తీసుకురావాలనే ఆలోచనతో ఈ అమెండ్‌మెంట్‌ని తీసుకురావడం జరిగింది. లేనిపక్షంలో, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్తే మనకు కొరత ఏర్పడి పై నుండి దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే, ఈ అమెండ్‌మెంట్‌ని తీసుకొచ్చాము. ఈ అమెండ్‌మెంట్‌ని గౌరవసభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: It is a very minor amendment.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, అన్నీ మైనర్ అమెండ్‌మెంట్సే. రాష్ట్రంలోని మొత్తం భూములను అమ్మడానికి అమెండ్‌మెంట్ చేసుకున్నా, మాట్లాడకుండా ఆమోదించండి అని మంత్రి గారు అంటారు. ప్రతిపక్ష సభ్యులకేమో సీరియస్‌నెస్ లేదు, రాలేదని అంటారు. అసలు సభలో మా గోడు వినేది ఎవరు? కోరం అనేది పాటించాలని తమరికి, అధికార పార్టీకి గుర్తు వచ్చింది. సంతోషం. జనం ఏమనుకుంటారోనని అప్పుడప్పుడు మాకు అవకాశం ఇస్తారు.

ఛైర్మన్: అపోజిషన్ పార్టీ ఈజ్ ది వాచ్‌డాగ్ అఫ్ డెమోక్రసీ.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మంత్రి గారు ఉద్దేశ్యాలు, కారణాలు చెబుతూ మొలాసిస్ ప్రొడక్షన్ బయట రాష్ట్రాలకు తరలిపోతుంది కాబట్టి ఇక్కడున్న ఇండస్ట్రీస్‌కి షార్టేజ్ వస్తుందని చెప్పారు. నేను బిల్లును కూలంకషంగా స్టడీ చెయ్యలేదు. ఇప్పుడు వారు చెబితే అర్థం అయ్యింది. ఈ ప్రభుత్వానికి మద్యం మీద మమకారం అనేది ఉదయం నుండి రాత్రి వరకూ ఉంటుంది. అది తప్ప ఇంకేమీ ఈ ప్రభుత్వం ఆలోచించదని నాకు స్పష్టంగా అర్థం అవుతోంది. మొలాసిస్ మీద ఎందుకు ఇంత ప్రేమా అని ఆలోచిస్తే, మద్యం సరఫరాకి కావలసిన రెక్టిఫైడ్ స్పిరిట్ తయారు చెయ్యడానికి , ఈఎన్‌ఏస్ తయారుచెయ్యడానికి ఇది ప్రాథమిక రా మెటీరియల్. ఆ ఇండస్ట్రీస్ సఫర్ అవుతాయి. మెడిసిన్స్ కూడా. మీరు ఆలోచించేది ఈ మందు. ఆ మందుకి ఒకటి, రెండు శాతం కూడా వెళ్లదు. పేద ప్రజలు వైద్యమో, వైద్యమో అని అనుకుంటుంటే మీరు మద్యమో, మద్యమో అనంటున్నారు. పేద వాడి మందుల కోసం ఉపయోగపడే ఒకటి, రెండు శాతం అన్నారు. 99 శాతం ఇది ....

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

సార్, చట్టపరమైన వ్యాపారాలను చెయ్యకూడదని ఈ శాసనసభ ఎప్పుడైనా నిషేధాన్ని విధించిందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

సా 4.40

ప్రత్యక్షంగా ఎటువంటి సంబంధాలు లేని విషయం కూడా మంత్రిగారికి గుర్తు చేస్తూ, ఈ రోజు ఒకటి చెబుతున్నాను. మొలాసిస్ మీద ఎక్కడా లేని ఇంట్రెస్ట్ వచ్చింది సార్. ఇండస్ట్రీ సఫర్ అవుతుందంటే నేను ఏ ఇండస్ట్రీనా అని అనుకున్నాను. మద్యం తయారయ్యే ఇండస్ట్రీ సఫర్ అవుతుందంటే ప్రభుత్వానికి గుండెలో దడ మొదలవుతుంది సార్. ఆ లాబీ అంతా కూడా ఎక్కడ వీళ్ల మీద పడతారో, వీళ్లకు ఎక్కడ ఇబ్బందులు వస్తాయో, వీళ్ల ఖజానాకు ఎక్కడ ఇబ్బంది వస్తుందోనని మా రోశయ్య గారు, మొత్తం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కదిలి హడావుడిగా ఈ బిల్లును తెచ్చిపెట్టినట్లుగా వుంది. చెరకు రైతుల కష్టాలు మాత్రం ఈ ప్రభుత్వానికి పట్టవు. చెరకు రైతుల కష్టాలు తీర్చడానికి ఈ ప్రభుత్వానికి తీరిక లేదు, ఆలోచన లేదు, కనీసం ప్రయత్నం చేయడం లేదు. కాని ఈ ఎక్సైజ్ బిల్లు మీద మాత్రం అపారమైనటువంటి ప్రేమను తీసుకువచ్చి, అపారమైన ప్రేమతో ఈ రోజు ఈ రెగ్యులేటరీ యాక్ట్ పెడుతున్నారు సార్. దయచేసి ఈ ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే మీకు ఈ మద్యం మీద వున్న ప్రేమను కొంచెం తగ్గించుకోండి. దాని మీద వచ్చే ఆదాయం మీద వున్నటువంటి ఆలోచనలో కూడా కొంచెం మీలో మార్పు రావాలి. పేదవాళ్ల గురించి, వాళ్ల కష్టాల గురించి కొంచెం ఆలోచించండి. అన్నిట్లోను ఇదే రకంగా మేము చెప్పే మాటలను విని వాటికి మీరు బిల్లులు తెచ్చే ప్రయత్నం చేయాలి తప్ప ఇదేదో రైతాంగానికి లాభం జరిగిందంటే అటువంటి పరిస్థితి లేదు. ఇండస్ట్రీనా, పది మందికి ఉపయోగపడే ఇండస్ట్రీనా అంటే లేదు. ఏ రకంగా చూసినా కూడా కేవలం మద్యం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందనే దానిని మరొక్కసారి నిరూపించుకుంది. ఈ బిల్లును పాస్ చేయడానికి మేము అటు ఆమోదం, ఇటు తిరస్కారం ఏమీ చెప్పకుండానే ఈ ప్రభుత్వానికి వదిలి వేస్తున్నాము.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, ఈ మొలాసిస్ నియంత్రణ ఉత్తర్వు గురించి మంత్రిగారు ఇప్పుడే వివరణ ఇచ్చారు. మన రాష్ట్రంలో షుగర్ ఇండస్ట్రీ పూర్తిగా దెబ్బతినడానికి గత ప్రభుత్వం దగ్గర నుండీ మొదలుకుంటే అది అట్లాగే కంటిన్యూ అవుతుంది. నిజాం షుగర్స్ సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద 7 యూనిట్స్ తెలంగాణా ప్రాంతములో స్థాపించారు. వాటన్నింటినీ కూడా ఒకటొకట, ఒకటొకటి మొత్తంగా కూడా పూర్తిగా అమ్మకానికి రావడం జరిగింది. చివరకు హెడ్ ఆఫీసు కూడా అమ్మేశారు. రైతులు పెద్దయెత్తున ఆందోళన చేశారు. ఇక్కడ ఈ షుగర్ ఇండస్ట్రీని డెవలప్ చేయాలి. తరువాత చెరకు రైతులకు ప్రభుత్వం అదనంగా రాయితీ ఇచ్చి మీరు ఆదుకోవాలి. తరువాత ఏమంటే కార్మికులకు అన్యాయం జరుగకుండా చూడాలి. ఏ మాత్రం వినిపించుకోకుండా ఆ భూములను అమ్ముకున్నారు, ఫ్యాక్టరీలు అమ్ముకున్నారు, హెడ్ ఆఫీసు అమ్ముకున్నారు, ఇవన్నీ అమ్ముకున్నారు. ఇప్పటికీ కూడా ఈ నిజాం షుగర్స్‌కు సంబంధించినటువంటి ఆస్తులు, భూములు ఎక్కడెక్కడ వున్నాయి? చాలా మంది కార్మికులు దాని మీద ఆధారపడి బ్రతికినటువంటి కార్మికులు వీధిపాలయ్యారు. వారందరూ అడుగుతున్నారు. కనీసం మాకైనా ఇవ్వండి. ఏదైనా ఒక నామినల్ రేటుకు ఇస్తే, అక్కడ మేము ఇళ్లు కట్టుకోడానికి కూడా అవకాశం వుంటుంది. ఆ ఫ్యాక్టరీలు అమ్ముకున్నా ఇప్పటిదాకా వున్నాము. వాటన్నింటినీ కూడా పూర్తిగా ప్రయివేటు వాళ్లకు ఇస్తున్నారని చెప్పినా కూడా వినకుండా వాటిని పెద్దవాళ్లకు, లేకపోతే ఇంకెవరికో ధారాదత్తం చేయడం జరుగుతుంది. కార్మికులకు, రైతులకు ఉపయోగపడేటటువంటి విధానాలు, నిర్ణయాలు తీసుకోవడం లేదు. కానీ ఇలాంటి ఆలోచనలు, నిర్ణయాలు తీసుకుంటున్నారు. మరి దీని విషయంలో మా అభిప్రాయాలు మేము చెబుతున్నప్పటికీ కూడా ముఖ్యంగా రైతుల విషయంలో, కార్మికుల విషయంలో, దాని మీద ఆధారపడి బ్రతుకుతున్నటువంటి ప్రజల విషయంలో ఆలోచించాలని చెప్పి ప్రత్యేకంగా కోరుతున్నాము. ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లుగా దీనికి ఇంత

ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, ఆ రైతుల సమస్యలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది కూడా మేము చెప్పదలచుకున్నాము. వాటిని దృష్టిలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు(చింతపల్లి) : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మొలాసిస్ మన రాష్ట్రంలో నియంత్రణ లేక మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు పోతుంది దాని వల్ల మనకు ఆదాయం తగ్గుతుందని, ఇది పెట్టడం వల్ల ఆదాయం పెరుగుతుందనే ఉద్దేశ్యంతోనే ఇది పెడుతున్నారు. తమ ద్వారా మంత్రిగారిని కోరేది, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే చెరకు విస్తీర్ణం తగ్గిపోతుందని ఈ బిల్లులో ఇచ్చారు. దీనికి కారణం ఏమిటనేది కూడా ప్రభుత్వం ఆలోచించాలి. చెరకు రైతులు పంటల వల్ల వచ్చిన నష్టాలకు అనేక కష్టాలు పడి ప్రతి జిల్లాలో కూడా కలెక్టరేట్ ముందు ధర్నాలు కూడా నిర్వహించారు. ముఖ్యంగా ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు కలుగజేసుకొని ఒకరేటు ఫిక్స్ చేస్తే బాగుంటుంది. ఇంతవరకూ ఆ రేటు కూడా అమలు పరచలేదు. ఇది 9 నెలల పంట. ఫ్యాక్టరీ వాళ్ళు సకాలంలో వాళ్లకు ఒక్కొక్కసారి కటింగ్ ఆర్డర్ ఇవ్వడం లేదు. కటింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడం వల్ల రైతులు ఏమి చేయాలో తెలియని స్థితిలో వుండి ఒక్కొక్కసారి వీళ్లే ఫైరింగ్ ఆర్డర్ ఇచ్చుకుంటున్నారు. వీళ్లల్లో కొంతమంది అయితే చెరకు తోటలను అగ్నికి వేస్తున్నారు. అది వేస్ట్ క్రింద కాలిపోతుంది. మొత్తం కాల్చేసుకుంటున్నారు. దానితో ఆటోమేటిక్‌గా పంట తగ్గిపోతుంది. మరలా శిస్తు తగ్గిపోవడానికి కూడా అవకాశం వుంటుంది. అలాగే వీళ్లకు ఇవ్వవలసిన డబ్బులు, బకాయిలు సకాలంలో చెల్లించక పోవడం వల్ల రైతులు అప్పులు చేసుకొని, పెట్టుబడులు పెట్టుకొని చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. అలాగే ఈ మొలాసిస్ ఎక్కువగా వుండడం వల్ల సారా ఎక్కువగా తయారవుతుందనే ఉద్దేశ్యం వుంది. ఇప్పటికే ఈ బెల్టు షాపులకు ఇచ్చి కూడా బెల్టు షాపులు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ అనేక బెల్టు షాపులు వచ్చాయి. ఎక్కడైతే పెట్టుబడులు పెట్టకూడదని అన్నారో అక్కడ పెట్టారు. పెట్టుబడులు పెట్టి ఇప్పుడు యస్‌సి, యస్‌టి, మైనారిటీలకు ఎవరైతే ఓన్ షాపులు పెట్టుకున్నారో వాళ్లే బెల్టు షాపులు పెట్టి, లోపల ఎవరైతే ఇంటీరియర్‌లో వుంటారో, లేకపోతే స్లమ్ ఏరియాలో వుంటారో వీళ్లందరినీ కూడా అనేక ఇబ్బందులు పెట్టి, అలాగే సారా ప్యాకెట్లు దొరికినవని కేసులు పెట్టి, ఒక్కొక్కసారి గంజాయి వున్నదని కూడా కేసులు పెట్టి నాన్-బెయిలబుల్ మీద పెట్టడం జరుగుతుంది. ఈ బిల్లుకు సంబంధించిన ఇవన్నీ తమ ద్వారా దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. రైతులు పడ్డ కష్టాలు అన్నీ కూడా మన మంత్రిగారికి బాగా తెలుసు. మన రాష్ట్రంలో మంచి బెల్లం, ఎక్కువ బెల్లం బాగా దొరికేది విశాఖ జిల్లా అనకాపల్లిలో. మంత్రిగారి వూరే. నాది కూడా అదే జిల్లా. ఈ బిల్లు రైతు సంక్షేమాన్ని, చెరకు రైతులు పడుతున్న కష్టాలన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని గిట్టుబాటు ధర వచ్చేటట్లుగా అన్ని విధాలా ఆదుకుంటే, బకాయిలు కూడా సక్రమంగా చెల్లించి అన్నీ కూడా సకాలంలో ప్రభుత్వం చేసినట్లయితే చెరకు విస్తీర్ణం పెరుగుతుంది, పంట పెరుగుతుంది. మొలాసిస్ కూడా పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం వచ్చే అవకాశం వుందని తమ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

డా.కె. నగేష్ : అధ్యక్షా, దీనిలో మేము డిస్కస్ చేసేది ఏమంటే ప్రకృతి యూజ్ అని, పదార్థం యూజ్ అని రెండు వర్డ్స్ చెప్పారు. పదార్థంలో యథార్థ ప్రయోజనం. సో, టెక్నికల్‌గా మంత్రిగారు మాకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తే బాగుండేది. ఎందుకంటే మొలాసిస్ అనే పదార్థం ఎక్సైజ్ చట్టము క్రిందకు రాదు. దాని ద్వారా తయారయ్యేటటువంటివి మాత్రమే ఈ ఎక్సైజ్ చట్టము క్రిందకు వస్తాయి. కాబట్టి మేము డెఫినెట్ యూజ్ క్రింద, ఎక్సైజ్ యూజ్ క్రింద తీసుకువస్తామనే భావన వుందని అనుకుంటున్నాము. ఒకవేళ నా అవగాహన తప్పు అయితే మంత్రిగారు చెప్పాలని కోరుకుంటున్నాను. మిగతా రాష్ట్రాలు ఎప్పుడూ వాళ్ల మొలాసిస్ మీద

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉత్తర భారతదేశంలో గానీ, దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాలు ఆ రకంగా తీసుకున్నాయి. ఇప్పటిదాకా మరి తీసుకొనే అవకాశం లేకుండా వుంది. సారా ప్రొడక్షన్ మీద రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నిర్ణయం తీసుకొనే అవకాశం వుంది. కానీ మొలాసిస్ మీద చట్ట పరంగా లేదు. కోర్టు ద్వారా వచ్చినటువంటి అధికారం ద్వారా గానీ లేదా కోర్టు ద్వారా వచ్చినటువంటి అవకాశం ద్వారా దీనిలో షెడ్యూలు-7 ప్రకారంగా ఈ నిర్ణయం తీసుకొనే అవకాశం ఏర్పడింది. కాబట్టి ఈ సంవత్సరం తీసుకోవాలనే ఆలోచనకు వచ్చాము. మా ఆలోచన ఏమైనా, ఏమి కాకపోయినా మొలాసిస్ ప్రొడక్షన్ 2007-08వ సంవత్సరంలో తగ్గిపోయింది. రానున్న సంవత్సరంలో ఇంకా ఎక్కువ తగ్గిపోతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం A.P. Beverages Company గానీ, విదేశీ మద్యం, మన దగ్గర తయారైనటువంటి, స్వదేశంలో తయారైనటువంటి విదేశీ మద్యం గానీ వీటన్నింటికీ అందించాలంటే మేము చట్టం చేయకుండా వుండటమనేటటువంటి పరిస్థితి లేదు కాబట్టి ఇది ప్రవేశ పెట్టారని భావిస్తున్నాము. దీనిని చాలా స్పష్టంగా అడగాలని మేము అనుకుంటున్నాము. ఎందుకంటే ఈ రోజు మా ఎంఎల్ఏల తరపున మా హరీష్ రావుగారు, మేము అందరమూ కలసి చెరకు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వవలసిందని, సరైన పద్ధతిలో రావడం లేదని మంత్రి గీతారెడ్డి గారిని కలవడం జరిగింది. మీరు మంచి మనస్సుతో ఆలోచించితే కానీ రైతులకు వచ్చేటటువంటి అవకాశం లేదు. ఎక్కడైతే ప్రొడక్షన్ తక్కువవుతుందని మీరు ఆలోచిస్తున్నారో, గిట్టుబాటు ధర కూడా అదే పద్ధతిలో మీరు ఆలోచించినట్లయితే ఈ బిల్లుకు సార్థకత వస్తుందని మేము భావిస్తున్నాము. ఎందుకంటే 5 లక్షల టన్నులకు మీకు మొలాసిస్ అవసరమనుకుంటే 3.8 లక్షల టన్నులు మాత్రమే మన స్టేట్‌లో ప్రొడక్షన్ వుంది.

సా. 4.50

ఐదు లక్షల టన్నుల మొలాసిస్ మన రాష్ట్రానికి అవసరముంటే 3.8 లక్షల టన్నులు మాత్రమే మన రాష్ట్రంలో ప్రొడక్షన్ వున్నది. మిగతా 1.2 లక్షల టన్నుల మొలాసిస్ అవసరం వుంది కాబట్టి బయటకు వెళ్ళకుండా అరికట్టడానికి ఈ బిల్లును తీసుకొస్తున్నామని చెబుతున్నారు. జూలకంటి రంగారెడ్డి గారు చెప్పినట్లుగా తెలంగాణలో వున్నటువంటి ఫ్యాక్టరీలు అమ్మేటటువంటి పరిస్థితి వచ్చింది. వున్నవాటిని మూసివేసి కొరత ఏర్పడింది అంటే, ఇది ప్రభుత్వం తాత్కాలికంగా కావాలనే చేస్తున్నట్లు వుందనే భావన తెలంగాణ ప్రజలకు వస్తోంది. మేము కోరేదేమిటంటే ఇప్పటికైనా చెరకు రైతులను కాపాడమని కోరుతున్నాను. ఎందుకంటే, గత నాలుగైదు సంవత్సరాల నుండి అసెంబ్లీలో చెరకు రైతులకు గిట్టుబాటు ధర మీద కొట్లాడుతునే వున్నాం. ఇప్పటికీ, గిట్టుబాటు ధర కల్పించడానికి సరైన ప్రమాణాలు కాని, నిర్దిష్టమైన ఆలోచన విధానాలు కాని చేయలేదు. దానితో పాటు, ప్రభుత్వ అవసరాలు తీర్చడం కోసం ఎక్సైజ్ పాలసీని ఎంత సమర్థించినా మాకు వున్న ఓట్ల శాతం తక్కువ కాబట్టి మీరు ఎట్లయినా బిల్లును తీసుకువస్తారు. నిజంగా గ్రామాల్లో బెల్టు షాపులను కంట్రోల్ చేయాలంటే ఒక వ్యక్తి ఎన్ని బాటిల్స్‌ను తన దగ్గర స్టోర్ చేసుకోవచ్చునో అనే దాని మీద క్లారిటీ లేకపోవడం వలనా..

CHAIRMAN: The Bill is about transporting molasses. What is this? వేర్వేరు సబ్జెక్టులకు పోతే ఎట్లా?

శ్రీ జి. నగేష్: ఎక్సైజ్ పాలసీలో ఒక పాయింట్ గురించి మాట్లాడుతున్నాను అధ్యక్షా. కొరతను నివారించేందుకు మార్గం చెపుతున్నాను. I am not deviating from the subject. Just I want to suggest the Government to take necessary and appropriate action to control the belt

shops. ఒక్కొక్క వ్యక్తి ఎనిమిది బాటిల్స్ అంటే 8 X 4 = 32 పావు లీటర్ల బాటిల్స్ దాచుకునే అవకాశం వుంది. ఎక్సైజ్ వాళ్ళు ఎక్కడికో పోయి పట్టుకుంటున్నారు కాని చట్టపరంగా అది కరెక్ట్ కాదు. ఒక వ్యక్తి దగ్గర ఎన్ని లీటర్లు, ఎన్ని ఫుల్ బాటిల్స్ పెట్టుకోవచ్చునో అనే నిర్ణయం తీసుకుని, అంత కంటే ఎక్కువ బాటిల్స్ స్టోర్ చేయడాన్ని ఆపకలిగితే కచ్చితంగా బెల్ట్ షాపులను కంట్రోల్ చేయడానికి అవకాశం వుంటుంది. అప్పుడు ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళకు, పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్ళకు, రెగ్యులర్‌గా హేబిట్యువల్ డ్రింకర్స్‌కు ఇబ్బంది లేకుండా వుంటుంది. ఎక్సైజ్ పాలసీలో నేను చెప్పిన విషయాలన్నీ మీకు ఉపయోగపడతాయని భావిస్తూ ఈ బిల్లు మీద నిర్ణయాన్ని ప్రభుత్వానికే వదిలి వేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సర్, ఈ బిల్లుకు సంబంధించి వ్యతిరేకించవలసిన అవసరం లేదు కాని, ఈ బిల్లులో 2007-2008 సంవత్సరంలో మొలాసిస్ ఉత్పత్తి బాగా పడిపోయింది, 2008-09 సంవత్సరంలో ఇది మరింత తగ్గే అవకాశం వుందనే విషయాన్ని గమనించడం జరిగిందన్నారు. ఇది వాస్తవం అధ్యక్షా. ఈ రోజు మొలాసిస్‌కు సంబంధించి ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం ఎంత? ఎందుకంటే, ఈ రోజు గవర్నమెంట్ అజమాయిషీలో కాని, కో-ఆపరేటివ్ సెక్టార్‌లో కాని, ప్రైవేట్ సెక్టార్‌లో కాని పనిచేస్తున్న షుగర్ ఫ్యాక్టరీలు ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 38 వున్నాయి. వీటిలో 1.30 టన్నుల చెరకు క్రష్ అవుతోంది. రైతులకు సంబంధించి, గీతా రెడ్డి గారు, చక్కెర శాఖా మంత్రి గారు ఎక్సైజ్ శాఖా మంత్రి గారు ప్రక్కప్రక్కన కూర్చొన్నారు. ఎక్సైజ్ శాఖా మంత్రిగారు ఆయన సంగతి ఆయన చూచుకుంటున్నారు. ఆయనకు ముందున్న రోశయ్య గారు మొలాసిస్ ద్వారా లాభం రావాలని అనుకుంటున్నారు. గీతా రెడ్డి గారు మాత్రం రైతుల సంగతి పట్టించుకోవడం లేదని మనవి చేస్తున్నాను. గీతా రెడ్డి రైతులను బాగా చూస్తేనే రామకృష్ణ గారికి లాభం వస్తుంది. రామకృష్ణ గారు బాగా ఆదాయం తీసుకు వచ్చి ఇస్తేనే రోశయ్య గారు ఖర్చు పెడతారు. ఆనందంగా వుంటారు. రామకృష్ణ గారు డబ్బులు బాగానే లాగుతున్నారు. రోశయ్య గారు సంతోషంగా వుండాలన్నా, రామకృష్ణ గారికి మొలాసిస్ మీద ఆదాయం బాగా రావాలన్నా , రైతులు సంతోషంగా వుండాలి. ముఖ్యమంత్రి గారు గిట్టుబాటు ధర గురించి చాలా సార్లు హామీ ఇచ్చారు. మొలాసిస్ ఉత్తత్తి ఎందుకు తగ్గుతుందంటే గిట్టుబాటు ధర లేక. పోయిన సంవత్సరం చెరకకు ఇచ్చిన రేటు రూ.1170లు ఈ సంవత్సరం కూడా ఇస్తామని ముఖ్యమంత్రి గారు చాలా సార్లు చెప్పారు. కాని, ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ లో ఇవ్వ లేదు. అప్పుడు కూడా రూ.1050 లు ఇచ్చిన మాట వాస్తవం. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరమున్నది. అదే విధంగా ప్రైవేట్‌రంగంలో వున్న ఫ్యాక్టరీల దగ్గర వున్న మొలాసిస్‌ను ప్రభుత్వమే కొంటుందా? వాళ్ళు ఏమి చేస్తున్నారో తెలియవలసిన అవసరమున్నది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ మీద ప్రభుత్వం సభా కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ 31.08.06న, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మరల ప్రభుత్వం తీసుకోవాలని రికమండ్ చేస్తు నివేదికి ఇచ్చినా, ఇంత వరకు దాని మీద చర్య తీసుకోలేదు. ఇప్పుడు 2008 వ సంవత్సరంలో వున్నాము. ఇంకొక ఆరు నెలలకు జనరల్ ఎలక్షన్స్ వున్నాయి. సభా కమిటీ చాలా ప్రాంతాలు తిరిగి రైతులందరి అభిప్రాయాలు సేకరించి నివేదిక ఇచ్చారు. నివేదిక ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయింది. ఆ ఫ్యాక్టరీని ప్రభుత్వం తీసుకుంటుందో? లేదో అని, ప్రభుత్వ నిర్ణయం కోసం అక్కడ పనిచేసే కార్మికులు, అక్కడ వున్నటువంటి రైతులు ఎదురు చూస్తున్నారు. కాబట్టి ప్రైవేటైజ్ చేసిన ఫ్యాక్టరీలను ప్రభుత్వం తీసుకుని రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి, మరిన్ని సౌకర్యాలు కల్పించినట్లయితే మొలాసిస్ ఉత్పత్తి బాగా పెరుగుతోంది. అప్పుడు ప్రభుత్వానికి కూడా లాభం జరుగుతుంది. గిట్టుబాటు ధరలు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదే విధంగా నీటి కొరత, విద్యుత్ కొరత, ఎరువుల కొరత , డీజిల్ కొరత మొదలైనవన్నీ వున్నాయి. బ్యాంకులనుండి సకాలంలో అప్పులు మంజూరు కావడం లేదు. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీ కూడా సకాలంలో రైతులకు అందడం లేదు. ముఖ్యమంత్రి

గారు గిట్టుబాటు ధర విషయంలో ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. మొలాసిస్ గురించి ఆలోచన చేస్తున్నారు తప్ప దాని మూలాల దగ్గరకు వెళ్ళడం లేదు. రైతులు చెరకు ఉత్పత్తిని బాగా పెంచితేనే మొలాసిస్ ఎక్కువ వస్తోంది. రైతులు కష్టపడి పనిచేసి చెరకు ఉత్పత్తిని పెంచినప్పుడే రామకృష్ణగారు సంతోషంగా వుంటారు. కాబట్టి, గీతారెడ్డి గారిని కోరేది ఒకటే. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు న్యాయం చేయవలసిందిగా మనవి చేస్తూ, సభా కమిటీ ఇచ్చిన నివేదికను అమలు చేసి, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం టేకప్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

CHAIRMAN: I can only request the Members to cooperate and let us not go into such a deviation from the Bill.

శ్రీ ఎం. శశిధర్ రెడ్డి: స్పీకర్ సర్, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ బిల్లును ఒకే ఒక అంశం మీద స్వాగతిస్తున్నాను. మొలాసిస్ డిమాండ్ కు తగ్గ సప్లయ్ లేదని, డిమాండ్‌కు సప్లయ్‌కు మధ్య చాలా వేరియేషన్ వుందని మంత్రి గారు చెప్పారు. మన అవసరాల కన్నా చాలా తక్కువగా ఉత్పత్తి అవుతోంది. ఉత్పత్తి తగ్గడానికి కారణం చెరకు విస్తీర్ణం తగ్గడం. చెరకు విస్తీర్ణం తగ్గి పోవడానికి కారణం గిట్టుబాటు ధర లేకపోవడం. గత తెలుగుదేశం ప్రభుత్వం నిజాం షుగర్‌కు సంబంధించిన నాలుగు ఫ్యాక్టరీలను ప్రైవేట్ వ్యక్తులకు అతి చౌకగా అమ్మి వేయడం వలనా గిట్టుబాటు ధర లేక చెరకు రైతులకు ఇబ్బంది వచ్చింది. ఎందుకంటే, మెదక్‌లో నాకు కూడా ఒక నిజాం షుగర్ ఫ్యాక్టరీ వుంది. వేరియేషన్ తగ్గించడానికి మొలాసిస్ ఉత్పత్తి పెరగాలంటే చెరకు విస్తీర్ణం పెంచాలి. రైతుకు తగిన గిట్టుబాటు ధర వచ్చినప్పుడే చెరకు విస్తీర్ణం పెరుగుతుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత అతి చౌకగా అమ్మి వేసిన షుగర్ ఫ్యాక్టరీలపై వేసిన సభా సంఘం ఇచ్చిన నివేదికను కచ్చితంగా అమలుపరచి, ఆ ఫ్యాక్టరీలను ప్రభుత్వం తీసుకున్నప్పుడే రైతుకు గిట్టుబాటు ధర వస్తోంది. ఆ సభా సంఘంలో నేను కూడా ఒక సభ్యుడిని. ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీలను తీసుకొని గిట్టుబాటు ధర కల్పించినప్పుడే చెరకు విస్తీర్ణం పెరిగి, తద్వారా మొలాసిస్ ఉత్పత్తి కూడా పెరుగుతోంది. అప్పుడు రాష్ట్ర అవసరాలకు కావలసిన మొలాసిస్ మన రాష్ట్రంలోనే ఉత్పతి అవుతుంది. కంట్రోల్ యాక్ట్ గురించి ఏదైతే ఎమెండ్ చేస్తున్నారో దానిని పూర్తిగా స్వాగతిస్తున్నాం.

శ్రీ గాదె వెంకటరెడ్డి: ఇది చాలా సింపుల్ ఎమండ్‌మెంట్. మన రాష్ట్రంలో మొలాసిస్ ప్రొడక్షన్ ఎంత వస్తుంది, ఎంత అవసరముంటుంది అనే విషయాన్ని కోర్టు ఆర్డర్స్‌ను దృష్టిలో పెట్టుకొని అన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత, స్టడీ చేసిన తరువాత ఈ ఎమెండ్‌మెంట్‌లో " intoxicate " అనే పదానికి బదులు "material " అనే పదాన్ని చేర్చారనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. 1961 మొలాసిస్ కంట్రోల్ యాక్ట్ ఏదైతే వున్నదో దాని మీద చర్చిండడానికి నేను 1993లో ఎక్సైజ్ మినిష్టర్‌గా పని చేసినప్పుడు ఆల్ ఇండియా లెవల్లో జరిగిన ఒక కాన్ఫరెన్సుకు కూడా పిలవడం జరిగింది. దానికి వీరప్పమొయిలీ గారు ఇన్-చార్జ్. అప్పుడు ఆయన ముఖ్యమంత్రిగా వున్నారు. ఆల్ ఇండియా లెవల్లో ఒక కమిటీ కూడా వేయడం జరిగింది. దానిలో నేను శాసన సభ్యుడిగా వున్నాను. ఆ నాడు వున్న దేశ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మొలాసిస్‌ను ఎక్స్‌పోర్ట్ చేయడానికి కాని ఇంపోర్ట్ చేసుకోవడానికి కాని మూవ్‌మెంట్ ఫ్రీగా వుండేటట్లు కంట్రోల్ అనేది లేకుండా చేయడం జరిగిందనే విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను. అదే 1993 సంవత్సరంలో descending order అని మనవి చేస్తున్నాను. కాని, ఈ నాడు వున్న పరిస్థితులు ఎట్లా వున్నాయి?

సా. 5.00

ఈనాడు ఉన్న పరిస్థితులలో  తెలుగుదేశం వాళ్లు బాధ పడతారేమో,  గానీ  చక్కెర ఫ్యాక్టరీలను తక్కువ ధరకు ఎందుకు అమ్మవలసి వచ్చింది?  ఏప్పుడైతే వాటిని అమ్మారో, ఎప్పుడైతే ఎగుమతి చేసుకోడానికి పర్మిషన్ ఉందో, మన రాష్ట్రంలో  ప్రొడ్యూస్ అయిన మొలాసిస్  మనకు  దొరకడం లేదు కాబట్టి ఇతర రాష్ట్రాలు కంట్రోల్‌లో పెట్టుకున్నాయి కాబట్టి మన రాష్ట్రం కూడా కంట్రోల్‌లో పెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకని ఈ నాడు ఈ అమెండ్‌మెంట్‌ను  తీసుకురావలసి వచ్చింది. చాలా సంతోషించదగ్గ విషయం .  ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం వల్ల  సారాయి, బెల్టు షాపులకు  డైవర్ట్ చేస్తున్నారని కేశవ్ మాట్లాడడం  అర్థం లేని విషయం. చాలా ఇండస్ట్రీస్‌కు, కాటిల్‌కు,  ఆఖరుకి మనిషికి కావలసిన కొన్ని  దగ్గుమందుల తయారీకి  ఈ ఆల్కహాల్‌ను ఉపయోగించవలసిన అవసరం వస్తుంది.  దానికి తోడు శశిధర్ రెడ్డిగారు మంచి సూచన చేశారు అదేమంటే  ఈనాడు చక్కెర కర్మాగారాలు ఎందుకు మూతపడవలసి వచ్చింది?  ఎందుకు ప్రొడక్షన్ తగ్గింది? రైతుకు సరైన ధర రాకపోవడమా?  లేక ప్రైవేటు కర్మాగారాలు  మొలాసిస్ ప్రొడ్యూస్ చేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవడమా?  అనే విషయాన్ని మనం  క్షుణ్ణంగా  పరిశీలించవలసిన అవసరం ఉంది. Molases cannot be exported till we achieve fulfillment  అనే మాట లేకపోతే మనం చాలా దెబ్బతింటాము.  ప్రైవేటు వాళ్లు  ఏధరకు ఈ మొలాసిస్‌ను అమ్ముకుంటున్నారు అనే విషయాలలో  నియంత్రణ అనేది చాలా అవసరమని తెలియచేస్తూ ఈ అమెండ్‌మెంటును పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (తాడేపల్లిగూడెం)ః  అధ్యక్షా,  ఈ రోజు ఎక్సైజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన అమెండ్‌మెంటును కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తిగా సమర్థిస్తున్నాను.  గత సంవత్సరపు మొలాసిస్  ఉత్పత్తిని ఆధారంగా తీసుకొని  మన రాష్ట్రంలో మొలాసిస్ తగినంతగా  రావడం లేదనే  ఉద్దేశ్యంతో ఇది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం.  ఈ నిర్ణయాన్ని మన రాష్ట్రంలో  అవసరమైన వాటిలో ఉపయోగించుకొని  తద్వారా  ఈ రాష్ట్రం యొక్క ఉత్పత్తిని పెంచవచ్చు.  ఈ విషయమై కేశవ్ గారు మాట్లాడుతూ సారాయి తప్ప ఈ ప్రభుత్వానికి  వేరే రకమైన ఆలోచన లేదని  చెప్పడం దురదృష్టకరం.  ఈ అమెండ్‌మెంటు ద్వారా రాష్ట్రం యొక్క ఆర్థిక వనరులను పెంపొందించుకోవడాన్ని  ప్రభుత్వం యొక్క ఆలోచనలను  పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణః  ప్యానెల్ స్పీకర్ సార్,  ముఖ్యంగా అన్ని పార్టీల వాళ్లు ఈ బిల్లును  పూర్తిగా వ్యతిరేకించడం లేదు అందుకని  సమర్థిస్తున్నారని భావిస్తున్నాను.  కేశవ్ గారు, రంగారెడ్డిగారు, దేముడుగారు, నగేష్‌గారు, కిషన్‌రెడ్డిగారు, శశిధర్‌రెడ్డిగారు, గాదె వెంకటరెడ్డిగారు, సత్యనారాయణగారు మాట్లాడారు. వారు మాట్లాడినప్పుడు  ముఖ్యంగా అమెండ్‌మెంట్ కంటే  చక్కర ఉత్పత్తి తగ్గింది, చక్కెర పరిశ్రమ నష్టాల గురించే ఎక్కువ డిబేట్ నడిచింది.  వాస్తవానికి షుగర్‌కేన్ ఉత్పత్తి తగ్గడం కూడా ఒక ముఖ్యమైన అంశం.  షుగర్ కేన్ ఉత్పత్తి తగ్గకుండా ఉండాలనే  ముఖ్యమంత్రిగారు  ఒక నిర్ణయం తీసుకొని గత ప్రభుత్వం కొన్ని కోపరేటివ్ షుగర్ ఫాక్టరీలను అమ్మివేయగా, మిగిలిన వాటిని తిరిగి  కోపరేటివ్ వ్యవస్థ ద్వారా నడపాలని మంచి నిర్ణయం తీసుకున్నారు.  మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత  నిజాం షుగర్ ఫాక్టరీ పై హౌస్ కమిటీ వేయడం జరిగింది.  అయితే అది ఇప్పుడు న్యాయపరమైన సమస్యగా కోర్టులో ఉంది.  గత ప్రభుత్వం అమ్మివేసిన కొన్ని షుగర్ ఫాక్టరీలను  తిరిగి పునరుద్ధరించడానికి  మంత్రిగారు గీతారెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు  ఆధ్వర్యంలో కోజనరేట్ చేసి  వీటినుండి డిస్టిలరీ యూనిట్లను పెట్టాలనే ఆలోచనతో  ఇంకా ఎక్కువగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రొఫెషనల్ మానేజ్‌మెంటు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో

సుమారు రు. 300 కోట్ల రూపాయలతో ఆధునికీకరణ చేసే కార్యక్రమం మొదలైంది. గత ఏడాది మనకు పంచదార ధర గణనీయంగా తగ్గిపోయింది. దీనివల్ల రైతులకు కొన్ని చోట్ల పేమెంట్ ఇవ్వలేని పరిస్థితులలో, అంతర్జాతీయంగా క్రషింగ్‌కు సమస్య వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకొని ప్రైవేటు ఫ్యాక్టరీలకు కోపరేటివ్ ఫ్యాక్టరీలు కూడా ఆఖరు చెరుకు వరకు క్రషింగ్ చెయ్యాలి అని అదనంగా క్రషింగ్‌కు టన్నుకు రు.100 ల చొప్పున ప్రైవేటు ఫ్యాక్టరీలకు చెల్లిస్తూ నాన్ అగ్రిమెంట్ కేన్ కు కూడా క్రషింగ్ చెయ్యాలని చెప్పడం జరిగింది. ఒక్క ఫ్యాక్టరీ తప్ప మిగతా అన్ని ఫ్యాక్టరీలు నష్టాలలో ఉన్నప్పుడు గత ఏడాది సుమారు రు. 62 కోట్ల రూపాయలు ప్రభుత్వం సహాయమందించి ఆదుకోవడం జరిగింది. ఈ ఏడాది కూడా ఇవ్వవలసిన పేమెంట్స్ ఇంకా ఉన్నాయి. ఇప్పటికైతే కోట్లాది రూపాయల నష్టంలో కోపరేటివ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. రు. 58 కోట్ల రూపాయలు ప్రభుత్వం వాటికి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడింది. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. Modernisation, co-generation ఇవన్నీ వస్తే చెరకు పండించే రైతుల ఇబ్బంది తొలగుతుందనే ఆలోచనతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా విదేశాలకు, పక్క రాష్ట్రాలకు ఎగుమతి చేసే విషయంలో 1961వ సంవత్సరంలో కంట్రోల్ ఆర్డర్ తీసుకురావడం జరిగింది. తరువాత 1993 డీకంట్రోల్ చెయ్యడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కంట్రోల్ పెట్టవలసిన అవసరం ఉంది కాబట్టి ఈ రకమైన కంట్రోల్ పెడుతున్నాము తప్పించి ఏ సారాయి గురించో, మరో విధంగానో కాదు. వీటితో చాలా ఉపయోగాలున్నాయి. వాటిని తీర్చవలసిన నైతిక బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టి ఈ సవరణ తీసుకురావడం జరిగింది. ఈ విషయమై కిషన్‌రెడ్డిగారు టాక్స్‌ల పరంగా చాలా చర్యలు తీసుకువస్తున్నారని అన్నారు.

సా.5.10

వారికి కూడా తెలుసు గుజరాత్‌లో మొన్ననే ఎన్నికల అయిపోయిన తరువాత 4 శాతం వున్న ట్యాక్స్‌ని 5 శాతానికి పెంచారు. 12.5 శాతం ఉన్న ట్యాక్స్‌ని 15 శాతానికి పెంచేశారు. అక్కడ లాగా ఇక్కడ మేము అయితే చేయడం లేదు. ఎక్కడ కూడా ట్యాక్స్ పెంచలేదు. ట్యాక్సెస్ అన్ని తగ్గించుకొనే చేస్తున్నాము. కేవలం ఆదాయం దృష్టిలో పెట్టుకొని చేసినటువంటి ఎమెండుమెంటు కాదు. ఇక్కడ మన రాష్ట్ర అవసరాలు తీర్చాలనే తీసుకొచ్చిన ఎమెండుమెంటు కాబట్టి దీనిని మీ ద్వారా గౌరవ సభ్యులందరిని ఆమోదించాలని మరొకసారి కోరుతున్నాను.

***<u>Statutory Resolution</u>***

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Excise (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 7 of 2008) promulgated by the Governor on 31st July, 2008"

(PAUSE)

The motion was negatived and statutory resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

CHAIRMAN: Now, I shall put the clauses to vote.

**Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title:**

CHAIRMAN: There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMA KRISHNA, (Deputizing the Minister for Excise and Prohibition): Sir, I beg to move:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2008 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

## చట్టబద్ధ తీర్మానము

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధా పరిషత్ (సవరణ) ఆర్డినెన్సు (2008/ఆర్డినెన్సు నెం.8 ) (నిరాకరించబడినది)

SRI M.A. GAFOOR: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No. 8 of 2008) promulgated by the Governor on 14th August, 2008."

CHAIRMAN: Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య విధా పరిషత్ (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్. నెం.31 ) (ఆమోదించబడినది)

SRI VANAMA VENKATESWARA RAO(Minister for A.P.V.V.P): Sir, I beg to move:

"That the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now, objects and reasons.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు:అధ్యక్షా, ప్రత్యేకంగా వైద్య, విధాన పరిషత్తులో ఉన్నటువంటి 90 శాతం ఉద్యోగస్థులకు పెన్షన్సు విషయంలో కాని సర్వీస్ నిబంధనల విషయంలో కాని న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తరువాత ఈ ఆసుపత్రులను స్ట్రెంథన్ చేయాలని, ప్రత్యేకంగా వైద్య విధాన పరిషత్తులో ఎక్కువగా నియామకం చేయాలనే ఉద్దేశ్యంతో అన్ని విధాల పెన్షన్ సౌకర్యం దానితో డిప్యూటేషన్ మీద వారి అందరికి కూడా న్యాయం చేయలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ వైద్య, విధాన పరిషత్తు అనేది 1986లో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో వున్న ప్రాంతీయ ఆసుపత్రులను స్ట్రెంథన్ చేయలనే ఉద్దేశ్యంతో వైద్య, విధాన పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగింది. 142 ఆసుపత్రులలో ఈ రోజు 30 పడకల ఆసుపత్రుల నుంచి 350 పడకల ఆసుపత్రుల వరకు వివిధ స్థాయిలలో ప్రత్యేకంగాఈ ఆసుపత్రులలో వైద్యుల నియామకం, వైద్య సిబ్బందిని నియామకం చేయడం జరిగింది. చట్ట ప్రకారంగా ఉద్యోగస్థుల సర్వీసెస్ ఈ రోజు వరకు ఏర్పడకపోవడం, పరిపాలన కారణంగా విలీనం ప్రక్రియ జాప్యం చేయడం జరిగింది. వైద్య, విధాన పరిషత్తు లో ప్రస్తుతం పనిచేస్తున్న 90 మంది ఉద్యోగులు ప్రారంభం నుండి ఆరోగ్యశాఖలో డెప్యూటేషన్‌లో ఉన్నారు. అందువల్ల ఈచట్టంలోని నిబంధనల ప్రకారం వారిని వైద్య విధాన పరిషత్తులో విలీనం చేయుటకు వీలుపడలేదు. అంతేగాక వారి మాతృ శాఖల వారి అందరిని కుడా ఈ శాఖలో రిక్రూట్ చేసుకొనే పరిస్థితి లేకపోవడం జరిగింది. అందువల్ల ఈ పరిషత్తు పోస్టుల నుంచి సిబ్బందిని నియమించుట ఆచరణ యోగ్యం కాదు. అందవల్ల త్వరలో వాళ్ల అందరిని కూడా వైద్య విధాన పరిషత్తులో చేర్చాల్సిన తక్షణ ఆవశ్యకత వుంది. ఈ చట్టం చేయడంవల్ల 1986 తరువాత ఆరోగ్య శాఖ డైరక్టర్ కార్యాలయం నుంచి APVVP డిప్యూటేషన్ ఉద్యోగులందరు అలాగే ఆరోగ్యశాఖ డైరక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల విలీనం వల్ల వారికి న్యాయం జరుగుతుంది. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ వి.నరేందర్‌రెడ్డి: అధ్యక్షా, వైద్య, విధాన పరిషత్తు యాక్ట్‌కు ప్రభుత్వం చేపట్టిన ఎమెండుమెంటును స్వాగతిస్తున్నాము. వాస్తవంగా దీనిలో డైరక్టరేట్ ఉద్యోగస్థులో డాక్టర్సు ఉన్నారు. వాళ్లు వైద్య, విధాన పరిషత్తు లోపల విలీనం అవడం కోసం వాళ్ల ఆప్షన్ కోసం టెక్నికల్‌గా ఉద్యోగుల సంఘాల కోరిక మేరకు మీరు చేస్తున్నట్లు వుంది. 1986 లో వైద్య విధాన పరిషత్తు ఏర్పడ్డ పరిస్థితి లోపల ఆ రోజుల్లో అర్బన్ ఏరియా ఆసుపత్రులలో డివిజన్ హెడ్ క్వార్టర్సు లోపల ఒక మంచి ఆసుపత్రులుగా వాటి కి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తయారు చేసుకొని, బిల్డింగ్స్ తయారు చేసుకొని డాక్టర్సుని పెట్టుకొని అక్కడ అన్నీ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ రోజుల్లో వున్న పరిస్థితికి ఈ రోజుల్లో వున్న పరిస్థితికి, ఇప్పుడు 22 సంవత్సరాల తరువాత ఉన్న పరిస్థితికి పేషెంట్సు విపరీతంగా ఆసుపత్రుల మీద ఆధారపడుతున్నారు. ఎందుకంటే చుట్టుప్రక్కల ఉన్న 3,4 నియోజకవర్గాలకు సంబంధించి కానీయండి 10,12 మండలాలకు సంబంధించి రోగులు ఈ ఆసుపత్రుల మీద మేజర్‌గా ఆధారపడుతున్నారు. ఇప్పటివరకు కొత్తగా ఉద్యోగస్థులను ఎవర్ని ఆసుపత్రులలో డాక్టర్సును పర్మినెంటు పోస్టులో అపాయింట్ చేయకుండా కేవలం డెప్యూటేషన్ మీద తీసుకున్న వారిని మీరు రెగ్యులరైజ్ చేయాలని చేస్తున్నారు. ఎక్కువగా కాంట్రాక్టు బేసెస్‌లో చేస్తున్నారు. శానిటేషన్ మొదలుకొని మిగతా అన్నిటికి సంబంధించిన ఆసుపత్రులలో పనిచేసే క్లరికల్ లెవెల్ స్టాఫ్ అంతా కూడా ఔటుసోర్సింగ్ పద్ధతిలో

చేస్తున్నారు. ఈ మధ్య శానిటేషన్ జిల్లాకు ఒక్కరికే మీరు ఇచ్చారు. దానిని మీరు ఒకసారి ఆలోచించండి దాదాగిరి, గుండాయిజం చేసే అడ్డులుగా ఉన్న కొంతమంది వ్యక్తులు వీటి అన్నీటిని స్వాధీనపర్చుకొని ఆసుపత్రులలో కూడా వాళ్లు ఎంట్రీ అయిపోయినారు. ప్రత్యక్షంగా నేను వరంగల్‌లో చూస్తున్నాను. రెగ్యులర్‌గా రాజకీయంగా అండదండలు ఉన్న వ్యక్తులు కొంతమంది భయపెట్టేసి ఎప్పటి నుంచో పనిచేసే ఉద్యోగస్థులను తీసివేస్తున్నారు. ఔటుసోర్సింగ్ ద్వారా తీసుకుంటున్న వాళ్ల దగ్గర డబ్బులు వసూలు చేసి వాళ్లను ఉద్యోగంలో పెట్టడం 2 సంవత్సరాల కోసం వాళ్లకి మీరు కాంట్రాక్టు ఇచ్చినట్లు ఉన్నారు. 2 సంవత్సరాల తరువాత వచ్చిన కాంట్రాక్టరు మళ్లీ డబ్బులు తీసుకొని మళ్లీ చేసే పరిస్థితి వున్నది. కాబట్టి వాళ్లు అందరిని కూడా మీరు రెగ్యులరైజ్ చేయండి ఇవాళ ఏరియా ఆసుపత్రుల మీద వర్క్‌లోడు బాగా పెరిగింది. ఏరియా ఆసుపత్రులకు ఎక్కువగా యాక్సిడెంటు కేసులు వస్తున్నాయి. ట్రామా సెంటర్సు కావాలి అవి అన్ని కూడా ఏరియా ఆసుపత్రులలో 100 పడకల ఆసుపత్రులలో అన్నిటిలోను ట్రామా సెంటర్సు పెట్టండి. కాళ్లు చేతులు విరగ కొట్టుకొని ఏరియా ఆసుపత్రికి వస్తే వచ్చిన వాళ్లు అక్కడ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్సుకు ఎక్కడకో పంపించడం జరుగుతోంది. కాబట్టి దీనిమీద ఆలోచించాల్సిన అవసరం వుంది. ఇవాళ 108 సేవలు ద్వారా అసుపత్రుల పేషెంట్సు అందరిని వాళ్లు తీసుకొని వదిలిపెడుతున్నారు. ఇప్పుడు విపరీతంగా వత్తిడి ఏరియా ఆసుపత్రుల మీద ఉన్నది. దయచేసి దానికి తగ్గట్టుగా సౌకర్యాలు మనం ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. ఇది ఉద్యోగస్థుల సంఘాల కోర్కె మీద మీరు చేసేది కరక్టె . ఏరియా ఆసుపత్రులకు కొన్నింటికి మీరు ఆరోగ్యశ్రీ ఇచ్చారు. దానికి తగ్గ సౌకర్యాలు లేవు కాబట్టి వాటిని కూడా మెరుగుపర్చవలసిన అవసరం వుంది. ఇవాళ 100 పడగల ఆసుపత్రులు కూడా సరిపోవడం లేదు. కాబట్టి 100 పడకల ఆసుపత్రులన్నిటిని అప్‌గ్రేడ్ చేసి 200, 300 పడకల ఆసుపత్రులుగా చేయండి. డివిజన్ హెడ్ క్వార్టర్సు లోపల ఇబ్బంది అవుతుంది. వాటికి ఎక్విప్‌మెంటు కావలసిన అవసరం వున్నది. మినిమమ్ ఎక్విప్‌మెంటు అన్ని ఏరియా ఆసుపత్రులలో లేకపోయింది అక్కడ వచ్చిన పర్పస్ సర్వ్ కాలేదు..

సా.5.20

మొన్న 108 అంబులెన్స్ ద్వారా తీసుకొని వచ్చిన పేషంట్లందరిని అక్కడకు పంపిన తర్వాత దీనిలో డయాగ్నసిస్ చేయడానికి సంబంధించిన పరికరాలు లేని పరిస్థితిలో, మరల తిరిగి వాళ్ల ను ప్రైవేట్ ఆస్పత్రులకు పంపుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి అన్ని టెస్టులు చేయించుకోవాలంటే, వాళ్లకు ఇబ్బంది అవుతోంది. కాబట్టి ఈ హాస్పిటల్స్‌లో సౌకర్యాలు కల్పించవలసిన అవసరం వున్నది. మీరు ఈ రకంగా చేసినా కూడా డాక్టర్లు రావడం లేదు. అయితే మేము డాక్టర్లు రావడం లేదని అనుకోవడం లేదు. ఎందుకంటే మీరు ఇచ్చే రూ. 17,000, రూ. 22,000, రూ. 25,000లకు డాక్టర్లు వచ్చే పరిస్థితి ఈనాడు లేదు. ఎందుకంటే ఏరియా ఆస్పత్రి ఛైర్మన్‌లము, అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌లము శాసన సభ్యులమే, మేము ప్రత్యక్షంగా చూస్తున్నాము కదా, ఏదైతే ఈ జీతాలతో వాళ్లు పని చేయాలంటే కూడా ఇబ్బందిగా వున్నది. కాబట్టి మీరు జీతాల పరంగా ఉద్యోగస్థుల గురించి ఆలోచించండి. వాళ్లు కూడా ఆందోళనలు చేస్తున్నారు. ఏదైతే కేంద్రంలో పని చేస్తున్నటువంటి డాక్టర్‌లకు గాని, ఇక్కడ పని చేస్తున్నటువంటి డాక్టర్‌లకు గాని వేతనంలో డిఫరెన్స్ వుందనేది వాళ్లు చెబుతున్నారు. కాబట్టి వాళ్లకు కావాలసినటువంటి వేతనాలలోని డిఫరెన్స్‌ని సరిచేసినట్లైతే డాక్టర్లు కూడా సరిగా వచ్చే అవకాశం వుంటుంది. మీరు ప్రధానంగా వీటి మీద కూడా శ్రద్ధ వుంచి, వీటిని కూడా బిల్లులో పొందుపరిచి తీసుకొని వచ్చి వుంటే, ఇంకా బాగుండేదని, తెలుగు దేశం పార్టీ తరపున మేము భావిస్తున్నాం.

శ్రీ ఎం. ఏ. గఫూర్‌: అధ్యక్షా, మేము రిజోల్యూషన్ మూవ్ చేయడంలో ఉద్దేశం ఏమిటంటే సార్, అర్డినెన్స్‌లు ఎటువంటి పరిస్థితులలో అవసరం? ఏదైన అత్యవసరమైనటువంటి సమయాలలో అర్డినెన్స్ ఇవ్వవచ్చును. కాని, అర్డినెన్స్ అనేది ఒక యథాలాపముగా ఇచ్చేటటువంటి ప్రక్రియగా మార్చేశారు. ఇంక శాసన సభ ఎందుకు? అందుకోసమే ఈ అర్డినెన్స్ విధానం మంచిది కాదనేటటువంటి ఉద్దేశం వుంది. అందుకే మేము స్టాట్యుటరీ రిజోల్యూషన్ మూవ్ చేశాం. ఇంకా ఈ బిల్లు వరకు వచ్చినప్పుడు సార్, బిల్లుకు సంబంధించి అభ్యంతరకరమైనటువంటిది కాదు. అయితే ఇది చాలా కాలంగా నలుగుతున్న సమస్య. వైద్య విధాన పరిషత్తు ఎప్పుడో ఏర్పాటు అయింది. కాని, వైద్య విధాన పరిషత్తుకు సంబంధించినటువంటి విధి విధానాలు గాని, సిబ్బంది గాని ఎవరిని తీసుకోవాలనేది రిక్రూట్‌మెంట్ గాని ఇటువంటిది ఏమి లేకుండా, అక్కడిక్కడ ప్రోగు చేసి తీసుకొని వచ్చి వైద్య విధాన పరిషత్తు నడపడం ఏట్లా? కాబట్టి, వాళ్లందరిని అబ్జార్బ్ చేసుకునేందుకు ఇప్పుడు ఒక అవకాశం ఇస్తానని అంటున్నాడు, మంచిదే. మాకు ఏమి అభ్యంతరం లేదు. కాని, దాంట్లో సినియార్టీ ప్రాబ్లమ్స్ అన్ని రాబోతున్నాయి. కాబట్టి నేను గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, దయచేసి మీరు చట్టం చేయండి. ఏమి అభ్యంతరం లేదు. ట్రిబ్యునల్ కూడా already 2007లో మీరు ఇచ్చిన దానిని స్టే చేసింది. మీరు ఈ చట్టాన్ని పాస్ చేసిన తర్వాతనైనా సరే, మీరు ఉద్యోగ సంఘాలతో చర్చించండి. ఉద్యోగ సంఘాలతో చర్చించి, డాక్టర్లు ఒకరే కాదు. పారా మెడికల్ సిబ్బంది వున్నారు. తర్వాత మినిస్టీరియల్ సిబ్బంది వున్నారు. నర్సులు వున్నారు. వీరందరి యొక్క సినియారిటీ విషయంలో తగాదాలు రాకుండా, ఇప్పుడే కనుక పునాది మంచిగా వేస్తే, ఆ తర్వాత వచ్చే కంప్లయింటులు వుండవు. ఆ రకంగా చేయాలని ఒకటి సార్, రెండవది ఇప్పుడు డెప్యుటేషన్ మీద తీసుకోవడం వల్ల వైద్య విధాన పరిషత్తులో 610 జీవో కూడా అమలు కావడం లేదు. ఈ 610 జీవో అమలు చేయాలనేది ప్రభుత్వం యొక్క ఉద్దేశం. కాని, వైద్య విధాన పరిషత్తులో మాత్రం డెప్యుటేషన్‌ల రాజ్యం సాగుతోంది. కాబట్టి 610 జీవో కాకుండా, ఎవరు మేనేజ్ చేసుకుంటే, ఎవరు పైరవీ చేసుకుంటే వారు ఏరియా ఆస్పత్రికి వెళ్లిపోతున్నారు. కాబట్టి 610 జీవోను కూడా ఖచ్చితంగా అమలు చేయాలని, మేము అభిప్రాయపడుతున్నాం. జీపీఎఫ్ గాని, పెన్షన్ గాని, ఇతరత్రా సౌకర్యాలు వర్తించవని అక్కడ పని చేసే వారు ఆందోళనపడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయింది. గౌరవ ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకుడుగా వున్నప్పుడు చాలాసార్లు ఆయనను కలువడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఈ డాక్టర్ల కొరత వుంది. నేను కూడా ఒప్పుకుంటాను. కాని, పారా మెడికల్ సిబ్బంది కొరత లేదు. పారా మెడికల్ సిబ్బంది చాలా మంది వున్నారు. మీరు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా తీసుకున్నారు. అన్ని అర్హతలు వున్నప్పటికి కూడా వీరు నాలుగున్నర సంవత్సరాలుగా మీ చుట్టూ తిరుగుతున్నారు. కాని రెగ్యులరైజ్ చేయడం లేదు. ఉద్యోగానికి కనుక ముందు ఉద్యోగ భద్రత కలిగి వుంటే, వారి యొక్క డ్యూటీలో సిన్సియారిటీ వుంటుంది, కమిట్‌మెంట్ వుంటుంది. అవుట్‌పుట్ కూడా బాగుంటుంది. ఎప్పుడైతే ఉద్యోగానికి భద్రత లేదో, సర్వీసుకు భద్రత లేదో వారు పనిచేయడం కూడా అడికాడికే, అరకొరగానే పని చేస్తాడు. మీకు ఇక్కడ మాత్రం డాక్టర్లు దొరకడం లేదు. డాక్టర్లు దొరకడం లేదని మీరు చెబుతుంటారు. దొరికే ఉద్యోగుల సంగతి మీరు ఏమి చేస్తున్నారు? పారా మెడికల్ ఉద్యోగులు, స్టాఫ్ నర్సులు మీ దగ్గర చాలా మంది వున్నారు. వీరందరిని ఎందుకు రెగ్యులరైజ్ చేయరు మీరు? ఎంపియస్‌హెచ్ గాని, ల్యాబ్ టెక్నీషియన్లు గాని, ల్యాబ్ అసిస్టెంట్‌లు గాని, నర్సులు గాని, స్టాఫ్ నర్సులు గాని వేల సంఖ్యలో ఈ వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్నటువంటి వారు చాలా ఆందోళనపడుతున్నారు. ఇప్పుడు వైద్య విధాన పరిషత్తులో వుండే ఉద్యోగుల క్షేమాన్ని చూస్తామని మీరు చెబుతున్నారు. వైద్య విధాన పరిషత్తు మాత్రమే కాదు, వైద్య ఆరోగ్య రంగంలో వుండేటటువంటి వేలాదిమంది అవుట్ సోర్సింగ్ పేరుతో, కాంట్రాక్టు బేసిస్‌లో పని చేస్తున్నటువంటి ఉద్యోగులను కూడా మీరు రెగ్యులరైజ్

చేస్తేనే ప్రభుత్వానికి సిన్సియార్టీ వుందని అర్థం చేసుకోవచ్చు. అట్లాగనుక చేయకపోతే peaceful method తప్ప, ఏది అవసరం అయితే అది మాత్రమే మాట్లాడుతారు తప్ప, సమగ్రమైనటువంటి దృక్పథం ఈ ప్రభుత్వానికి లేదు అని చెప్పాల్సినటువంటి అవసరం వుంటుంది. కాబట్టి మేము గౌరవ మంత్రి గారిని కోరుతున్నాము. ఉద్యోగులకు సంబంధించినటువంటి అన్ని విషయాలను మీరు రెగ్యులరైజ్ చేయమని కోరుతున్నాను. సార్, ఈ ఏరియా ఆస్పత్రికి సంబంధించినటువంటి ఫంక్షనింగ్‌ను కూడా మంత్రి గారు చూడవలసిన అవసరం వుంది. ఒక పర్టిక్యులర్ ఇన్స్‌డెంట్ వైద్య విధాన పరిషత్తుకు సంబంధించి గూడురులో ఒక ఏరియా ఆస్పత్రి అక్కడ వుంది. ఆ ఆస్పత్రిలో అవినీతి జరుగుతుంది. డాక్టర్లు మందులు అమ్ముకుంటున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని విజిలెన్స్ అధికారులు దర్యాప్తు జరిపి, అక్కడ వున్నటువంటి సూపరింటెండెంట్ మీద యాక్షన్ తీసుకొని సస్పెండు చేయండని, విజిలెన్స్ రిపోర్టు వస్తే, ఇంతవరకు ఏ యాక్షన్ లేదు. నోముల నర్సింహయ్య గారు కూడా లెటర్ వ్రాశారు. అయ్యా, ఈ రకంగా విజిలెన్స్ రిపోర్టు కూడా వచ్చింది. చూడండని. ఇంత వరకు కూడా యాక్షన్ లేదు. సార్, నేను ఎందుకు కోట్ చేస్తున్నానంటే, ఆస్పత్రుల యొక్క ఫంక్షనింగ్ ఎప్పుడైతే విజిలెన్స్ వారు రైడ్ చేసిన తర్వాత, వారు రిపోర్టు ఇచ్చిన తర్వాత కూడా ఇంతవరకు చర్యలు లేకపోతే, ఏమి మెసేజ్ వస్తోంది? కాబట్టి ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందనే ధోరణి మాత్రం సిబ్బందికి వుండకూడదు. ఆ రకంగా మీరు చర్యలు తీసుకోవాలి. మేము ఈ బిల్లును బలపరుస్తూనే, ఈ అసోసియేషన్‌తో మాట్లాడండి. సినియారిటీ కాంప్లికేషన్స్ రాకుండా చూడండి. 610 జీవో ను ఖచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోండని, నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, ఆరోగ్య శాఖకు సంబంధించి దీనిని మరింత పటిష్టవంతంగా తీర్చిదిద్దాలని, భావించి ఈ బిల్లు తీసుకొచ్చారని నేను భావిస్తున్నాను. అందులో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించినటువంటి ప్రధాన వ్యవహారం . అంటే ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు, గతంలో వున్నటువంటి వైద్య శాఖ డైరక్టరు, వైద్య విద్య డైరక్టరు, కుటుంబ సంక్షేమము డైరక్టరు, ఎయిడ్స్ కంట్రోలర్ డైరక్టర్ చాలా వున్నాయి. వీటికి సంబంధించి ఇప్పుడు ఏమిటంటే ఆరోగ్య శాఖ దాంట్లో వున్నటువంటి ఉద్యోగులను 1986 లోని 29వ చట్టంలో పేర్కొన్నటువంటి క్రమము, ఈ వైద్య విధాన పరిషత్తులో ఎప్పుడైతే వాళ్లు consent రావడానికి ఇచ్చినారో, దానికి సంబంధించి కేవలం డిప్యుటేషన్ మీదనే వారికి అవకాశం కల్పించారు. అందు వల్ల ఈ బిల్లు ద్వారా రెగ్యులెరైజ్ చేసేటటువంటి, ప్రమోషన్స్ ఇచ్చేటటువంటి విషయంలో, నిబంధనలకు ఇబ్బంది లేకుండా, నిబంధనలకు సమస్య లేకుండా చేయడానికి ఏదైతే నిబంధన వుందో, ఈ రోజు ఇది విలీనాలకు సంబంధించిన సమస్యగా ఈ బిల్లు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి విలీనం చేయబడినటువంటి వీరి హోదాలు చెల్లుబాటు చేయుటకు తగిన సవరణలు, తీసుకొచ్చినట్లు తెలియదు. అయితే తమ ద్వారా మేము, మంత్రి గారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే, ఈ వేళ మొత్తం మీద ఆరోగ్య శాఖకు సంబంధించి ప్రధానంగా మనం చర్చించడానికి అవకాశం లేనట్లుగా వుంది. ఈ బిల్లుకు సంబంధించి కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొని రావాలి. ఇప్పుడు వైద్య విధాన పరిషత్తు క్రింద హాస్పిటల్స్ వున్నాయి. అలాగే, ఆరోగ్య శాఖ డైరక్టర్ క్రింద కొన్ని హాస్పిటల్స్ వున్నాయి. వైద్య విద్య గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అనేక మెడికల్ కాలేజ్‌లు వున్నాయి. వీటికి సంబంధించి ఇక్కడ పని చేసే సిబ్బంది విషయంలో కొంత మనం కఠినమైన చర్యలు తీసుకోవాలి. అయితే ఒకే శాఖలో ముగ్గురు మంత్రులు నియమించబడ్డారు. అయితే ముగ్గురు మంత్రులు కూడా తమ తమ అధీనంలోని శాఖలలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి సంబంధించి, డాక్టర్స్‌కు సంబంధించి కొంత వాళ్ల సమస్యలను పరిష్కారం చేయడానికి లేదా సమస్యలు చర్చించడానికి చొరవ తీసుకోవాలి. పటిష్టవంతంగా ఆరోగ్య శాఖను తీర్చిదిద్దవలసిన అవసరం వుంది. దానికి

సంబంధించిన విషయంలో కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తున్నటువంటి డాక్టర్స్ గాని, కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తున్నటువంటి పారా మెడికల్ సబ్బంది విషయంలో గాని రకరకాలుగా వైద్య విధాన పరిషత్తులో జిల్లా ఆసుపత్రులలో పని చేస్తున్నందు వల్ల, వాళ్లకు ఉద్యోగ భద్రత లేనందు వల్ల, ఎప్పటికప్పుడు ఆవేదన చెంది పని చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. అందువల్ల ఇంత మంచి బిల్లు ఉద్యోగులకు సమస్యలు లేకుండా చేయడానికి, వాళ్ల హోదాల సమస్యలు పరిష్కరించడానికి, ఉద్యోగ సంఘాల కోరికను అనుసరించి, ఉద్యోగ సంఘాలు ఇచ్చినటువంటి వినతి పత్రం అనుసరించే ఈ బిల్లు తీసుకొని వచ్చారు. ఇప్పటికైన కూడా ప్రభుత్వం వాళ్ల సమస్యలు ఏవైతే వున్నావో, వాళ్లను అవుట్ సోర్సింగ్ నియామకాలు, వాళ్లను కాంట్రాక్ట్ బేసిక్ మీద నియామకాలు చేసినందువల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. అసలు సరిగా పని చేయని పరిస్థితిలో వున్నారు. ప్రజలకు ఆరోగ్యం అందించలేని పరిస్థితిలో వున్నారు. చాలా ఆసుపత్రులు పని చేయలేనటువంటి పరిస్థితులు వున్నాయి. అందువల్ల దానికి సంబంధించి, ఆ విషయాల వైపు కూడా ఆరోగ్య శాఖ నుంచి పూర్తిగా పరిశీలన జరగాలని, సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకమైన చొరవ చూపించాలని, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.30

డా.కె. నగేష్: అధ్యక్షా, ఈ బిల్లును మేము పూర్తిగా స్వాగతిస్తున్నాము. అయితే 1986లో వైద్య విధాన పరిషత్ ప్రారంభమయినప్పటి నుండి ఇప్పటి వరకూ కూడా దాని కింద పనిచేస్తున్న హాస్పిటల్స్‌కు సంబంధించి ప్రత్యేకమైన రిక్రూట్‌మెంట్ కాని, ప్రత్యేకమైనటువంటి నియమ నిబంధనలు కాని తయారు చేయకపోవడం వల్ల ఇబ్బంది ఏర్పడిందని ఈ బిల్లు ద్వారా అర్థమవుతోంది. ఈ బిల్లు ద్వారా 90 శాతం మంది ఉద్యోగస్తులకు లాభం జరుగుతుందని మంత్రిగారు చెబుతున్నారు, కాబట్టి ఈ బిల్లును పూర్తిగా స్వాగతించవలసిన అవసరం ఉంది. అయితే దీనికి ప్రధాన కారణం నాకు తెలిసినంతవరకూ 2000 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వానికి వైద్య విధాన పరిషత్ ద్వారా ఏరియా హాస్పిటల్స్‌ని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన కలిగింది. దాదాపు 20 హాస్పిటల్స్‌ను డాక్టర్లతో సహా, ప్రైవేటుగా కాని ఎవరయితే తీసుకుంటారో వారికి అప్పగించడానికి ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు. కాని మూడు సంవత్సరాలు మాత్రమే హాస్పిటల్స్‌ను ఉపయోగించుకొని తర్వాత ప్రభుత్వానికి అప్పచెప్పాలనే ఆలోచన అప్పుడు ఉన్న ప్రభుత్వం చేయడం వల్ల ఏ ఒక్క ప్రైవేట్ నర్సింగ్ హోమ్ డాక్టరు కాని, ఎవరూ కూడా ముందుకు రాలేక హాస్పిటల్ స్టాఫ్‌ను ఉపయోగించుకొని హాస్పిటల్‌ను నడిపే పద్ధతిని నిరాకరించడం వల్ల 2000 సంవత్సరంలో అప్పటికప్పుడు మీటింగ్ పెట్టి వారు ఆలోచించడం జరిగింది. తర్వాత ఎవరూ కూడా దానిని విడిచిపెట్టి వెళ్లకపోవడం వల్ల వరల్డ్ బ్యాంక్ రూల్స్ ప్రకారంగా అందరిని బయటకు పంపించే ఆలోచనతో ప్రభుత్వం ఆలోచించింది. దాని తర్వాత ఎవరూ ముందుకు రాకపోవడం వల్ల మరొకసారి ప్రయత్నం చేశారు. అప్పటి నుండి 22 సంవత్సరాల వరకూ కూడా డాక్టర్లు కాని, ఎంప్లాయిస్ కాని అందరూ కూడా అక్కడే డిప్యుటేషన్‌లో ఉండడం వల్ల వారికి ప్రమోషన్ వచ్చే పరిస్థితి కాని, వైద్య విధాన పరిషత్‌లో రెగ్యులర్ ఎంప్లాయిగా ఫీల్ అయ్యే అవకాశం రాలేదు. ఇప్పుడు వస్తుందని అనుకుంటే దాదాపుగా 22 సంవత్సరాల సర్వీసు అంటే, అందరూ కూడా రిటైర్‌మెంట్‌కు దగ్గరలో ఉన్నారనుకుంటాను. కాబట్టి రిటైర్ అయిన వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ సరైన పద్ధతిలో తీసుకురావలసిన అవసరం ఉంది, కనుక ఈ బిల్లుకు పూర్తి మద్దతును ఇస్తున్నాను. అయితే ఒకటే ఒకటి, 1986 చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం, ఒకసారి మాత్రమే విలీనానికి అవకాశం ఉంది. కాని తర్వాత అనేకసార్లు విలీనానికి ఎందుకు అవకాశం కల్పించారు? వైద్య విధాన పరిషత్‌లో ఉన్న వాళ్లు కలవడానికి ఒకే ఒక సారి అవకాశం ఇచ్చినపుడు రెండవసారి, మూడవ సారి, నాల్గవసారి ప్రభుత్వ పరంగా ఎందుకు ఇచ్చారు? అప్పుడు

ఉన్న డాక్టర్లను, ప్యారా మెడికల్ స్టాఫ్‌ను, సిబ్బందిని డైలమాలో పడేసి, వాళ్లు ఎక్కడా సెటిల్ కాకుండా, డైరక్టర్ ఆఫ్ హెల్త్‌కు వెళ్లకుండా, వైద్య విధాన పరిషత్‌లోనే పనిచేసే విధంగా చేయడం జరిగింది. కాబట్టి అప్పుడు ఉన్న పరిస్థితుల్ని మరి మీరు అధ్యయనం చేయవలసిందిగా, అదే విధంగా ఈ బిల్లు ద్వారా ఇప్పుడు అవకాశం కల్పించినందుకుగాను ఈ బిల్లుకు నేను పూర్తిగా మద్దతు ఇస్తున్నాను. అదే విధంగా ఇందాక నరేందర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, ఏరియా హాస్పిటల్స్ అన్నింటిని ట్రామా సెంటర్లుగా మార్చవలసిన అవసరం ఉంది. ఎందుకు అంటున్నాం అంటే, ప్రభుత్వం తరపున మీరు బెనిఫిట్స్ ఇస్తున్నారు కాబట్టి, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలంటే, కనీసం హైవేస్ మీద ఉన్న ఏరియా హాస్పిటల్స్‌ను ముందుగా ట్రామా సెంటర్లుగా మార్చాలి. హైదరాబాద్--వరంగల్ హై మీద చాలా మంది యాక్సిడెంటుల్లో చనిపోతున్నారు. ఇటీవలనే ఒక కర్వ్ దగ్గర వరంగల్ నుండి వస్తున్న 13 మంది ఎన్.ఆర్.ఐ.లు యాక్సిడెంటులో చనిపోయారు. కాబట్టి హైదరాబాద్--వరంగల్ హై వే మీద ఆలేరు మరియు భువనగిరిల్లో ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలి. అదే విధంగా నా నియోజకవర్గంలోని యాదగిరి గుట్ట దేవస్థానానికి ప్రతి రోజు 50 నుండి 60 వేల మంది భక్తులు వస్తుంటారు. అక్కడ ప్రస్తుతం కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉంది. దాన్ని ఏరియా హాస్పిటల్‌గా కన్వర్ట్ చేయవలసిందిగా కోరుతూ, ఈ బిల్లుకు మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, అందరూ ఈ బిల్లును సమర్థిస్తూ మాట్లాడారు. నేను కూడా దాన్ని సపోర్టు చేస్తున్నాను. మెట్‌పల్లిలో వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ ఉంది. అక్కడ డాక్టర్లు ఉండరు, నర్సులు ఉండరు, చప్రాసీ ఉండడు, ఎక్విప్‌మెంట్ ఉండదు. దీని గురించి ఎన్నిసార్లు చెప్పినా సరైన చర్యలు తీసుకోవడం లేదు. డాక్టర్లు లేకుండా తాలూకా హాస్పిటల్ ఎట్లా పనిచేస్తుంది? ఒక స్పెసిఫిక్ ఎగ్జాంపుల్ చెపుతాను. ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌కు చెందిన పది మంది ఎంప్లాయిస్‌ను ఏదో కన్వర్ట్ చేశారంట. అదే విధంగా తనను కూడా చేయమని పదకొండవ ఉద్యోగి, శ్రీనివాస్ దరఖాస్తు పెట్టుకుంటే, అసలు ఆ పది మందికి చేసిందే కరెక్టు కాదు, కాబట్టి నీకు చేయమని రిజక్టు చేశారంట. నేను దానికి ప్రొటెస్టు తెలుపుతున్నాను. పదకొండవ ఆయనకు ఎందుకు న్యాయం జరగదని ప్రశ్నిస్తూ, ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.

డా.సిహెచ్. వంశీ కృష్ణ (అచ్చంపేట): అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు ప్రవేశపెట్టిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన బిల్లును స్వాగతిస్తున్నాం. ముఖ్యంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఏవయితే ఉన్నాయో వాటిల్లో పని చేసే సిబ్బంది సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసే బిల్లు ఇది. ముఖ్యంగా గతంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది, డాక్టర్లు గాని, ప్యారా మెడికల్ స్టాఫ్ గాని, చాలా వరకు డెప్యూటేషన్ మీద పనిచేస్తున్నారు. ముఖ్యంగా డైరక్టర్ ఆఫ్ హెల్త్ లేదా డైరక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నుండి వచ్చి, డెప్యూటేషన్ మీద పని చేయడం వల్ల వారి ఉద్యోగ భద్రతకు ప్రమాదం ఏర్పడింది. ముఖ్యంగా ప్రమోషన్ విషయంలో కాని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ విషయంలో కాని కొన్ని ఇబ్బందులు తలెత్తిన దృష్ట్యా, ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పనిచేసే సిబ్బందికి ఇదొక మంచి అవకాశం. పేరెంట్ డిపార్టుమెంట్ అయిన డైరక్టర్ ఆఫ్ హెల్త్ నుండి వచ్చి దాదాపు 15,20 సంవత్సరాల నుండి వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్నారు. తిరిగి ఈ డాక్టర్లు తమ పేరెంట్ డిపార్టుమెంట్‌కు వెళ్లినపుడు అదే స్థాయి హోదా అక్కడ వారికి లభించడం లేదు. కాబట్టి వైద్య విధాన పరిషత్‌లోనే వారి సర్వీసుల్ని ఈ బిల్లు ద్వారా రెగ్యులరైజ్ చేయడం వల్ల వారికి మేలు కల్గుతుంది.

సా.5.40

అదే పద్ధతిలో ఇప్పుడు అవకాశం కల్పిస్తున్నందుకుగాను ఈ బిల్లుకు నేను పూర్తిగా మద్ధతు ఇస్తున్నాను. అదే విధంగా ఇందాక నరేందర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, ఏరియా హాస్పిటల్స్ అన్నింటిని ట్రామా సెంటర్లుగా మార్చవలసిన అవసరం ఉంది. ఎందుకు అంటున్నాం అంటే, ప్రభుత్వం తరఫున మీరు బెనిఫిట్స్ ఇస్తున్నారు కాబట్టి, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలంటే, కనీసం హైవేస్ మీద ఉన్న ఏరియా హాస్పిటల్స్‌ను ముందుగా ట్రామా సెంటర్లుగా మార్చాలి. హైదరాబాద్--వరంగల్ హై మీద చాలా మంది యాక్సిడెంటుల్లో చనిపోతున్నారు. ఇటీవలనే ఒక కర్వ్ దగ్గర వరంగల్ నుండి వస్తున్న 13 మంది ఎన్.ఆర్.ఐ.లు యాక్సిడెంటులో చనిపోయారు. కాబట్టి హైదరాబాద్--వరంగల్ హై వే మీద ఆలేరు మరియు భువనగిరిల్లో ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయాలి. అదే విధంగా నా నియోజకవర్గంలోని యాదగిరి గుట్ట దేవస్థానానికి ప్రతి రోజు 50 నుండి 60 వేల మంది భక్తులు వస్తుంటారు. అక్కడ ప్రస్తుతం కేవలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాత్రమే ఉంది. దాన్ని ఏరియా హాస్పిటల్‌గా కన్‌వర్ట్ చేయవలసిందిగా కోరుతూ, ఈ బిల్లుకు మద్ధతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

అయితే ఈ సందర్భంగా ఈ బిల్లు ద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు తెలియచేస్తాను. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఎక్కువ శాతం డివిజనల్ స్థాయిలో ఉన్నాయి. ఒక్కొక్క సెంటర్‌లో 100 నుండి 200 పడకలు ఉన్నాయి. అవి 15 నుండి 20 మండలాలు లేదా , రెండు, మూడు నియోజకవర్గాల పరిధుల్లో ఉంటున్నందు వల్ల వాటిపై వర్క్ లోడ్ ఎక్కువుగా ఉంది. అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు చాలా మంది స్పెషలైజ్డ్ డాక్టర్లు. వారు 24 గంటలూ పని చేయవలసి ఉంది. ముఖ్యంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దలు డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు చేస్తున్న కృషి వల్ల ఈవేళ ఆంధ్రప్రదేశ్ హరితాంధ్రప్రదేశ్ వైపు పయనిస్తోంది. ఈవేళ దేశంలోనే Hyderabad city is nothing but Medical City. అంటే, హైదరాబాద్ సిటీలో ఉన్న హాస్పిటల్స్ దేశంలో ఎక్కడా లేవు. ప్రతి విభాగానికి ఒక ప్రత్యేక హాస్పిటల్ ఉంది. అంతేకాకుండా ప్రభుత్వం, 108,104 అత్యవసరం సర్వీసులు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో చాలా వరకు డాక్టర్లు బాగా పనిచేస్తున్నారు. అయితే వర్క్‌లోడ్ బాగా పెరిగిన కారణంగా మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను--అక్కడ పనిచేసే డాక్టర్లకు, ప్యారా మెడికల్ స్టాఫ్‌కు సాలరీస్ బాగా పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా చాలా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రస్తుతం బ్లడ్ బ్యాంకులు లేవు. నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్ మీద చాలా ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రమాదానికి గురైన రోగులు సకాలంలో బ్లడ్ దొరకకపోవడం వల్ల చనిపోతున్నారు. వారిని సమీపంలోని రిఫరల్ ఆసుపత్రులకు తీసుకుని వెళ్లే లోపలే ప్రాణాలు పోతున్నాయి. కాబట్టి నా విజ్ఞప్తి ఏమిటంటే, ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తప్పనిసరిగా ఒక బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి. అదే విధంగా సి.ఎం.ఆర్.ఎఫ్. కింద రూ. 426 కోట్ల రూ.లను ఈ ప్రభుత్వం విడుదల చేసింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో సిఎంఆర్‌ఎఫ్ కింద నిధులు విడుదల చేయడం అనేది జరగనే లేదు. ఆ ఘనత మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారికే దక్కుతుంది. స్వయంగా డాక్టర్ అయిన గౌ.ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో ప్రతి మారుమూల ప్రాంతానికి వైద్య సేవలు విస్తరింపచేయాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే డాక్టర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేసే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. నేను ఒక డాక్టరుగా సభా ముఖంగా రాష్ట్ర ప్రజల తరఫున, అదే విధంగా మెడికల్ డిపార్టుమెంట్ సిబ్బంది తరఫున వారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లుకు నేను స్వాగతం పలుకుతున్నాను. మొన్ననే మంత్రిగారు మా సిటీలోని డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌కు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవానికి రావడం జరిగింది. వారు వెళ్లిపోయిన తర్వాత రోజు ఆ హాస్పిటల్‌కు సంబంధించి జరిగిన అడ్వయిజరీ కమిటీ సమావేశానికి నేను హాజరయ్యాను. చాలా హాస్పిటల్స్‌లో మధ్యాహ్నం 12, ఒంటి గంట అయిన తర్వాత ప్యారా మెడికల్ స్టాఫ్ ఎవరూ ఉండటం లేదు. అత్యవసర కేసుల్ని కూడా చూసే పరిస్థితి లేదు. ఎందుకంటే ప్యారా మెడికల్ స్టాఫ్ కేవలం పన్నెండు, ఒంటి గంట వరకు మాత్రమే పని చేస్తారు. షిఫ్టు పద్ధతుల్లో పనిచేయడం లేదు. District Hospital is supposed to work 24 hours in all the District Headquarters. పక్కనే పోలీసు స్టేషన్ ఉంది. పోలీసులు ఏ కేసునైనా పంపిస్తే, ఉస్మానియాకు పంపించేస్తారు. యాక్సిడెంట్ అయిన వాళ్లను కనీసం లోపలికి కూడా రానీయరు. అక్కడ ఎక్స్ రే తీసే స్టాఫ్ ఉండరు. ఒక్కడే ఒక్కడు ఉంటాడు. వాడు మధ్యాహ్నం అయితే వెళ్లిపోతాడు. ల్యాబ్ టెక్నీషియన్స్ ఎవరూ ఉండరు. దాని కారణంగా ఈరోజు 24 గంటలపాటు పనిచేయవలసిన డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ ఒకటే షిఫ్టులో పనిచేస్తున్నాయి. అవుట్ సోర్సింగ్ ద్వారా అయిన డిస్ట్రిక్ట్ హాస్పిటల్లో స్టాఫ్‌ను తీసుకోవాలని మేము అనేకసార్లు చెప్పాము. అదే విధంగా వైద్య విధాన పరిషత్ కింద ఉన్న డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను స్ట్రెంథన్ చేయవలసిన అవసరం ఉంది. అనేక హాస్పిటల్స్‌లో శానిటేషన్ కూడా సరిగా ఉండటం లేదు. దాని విషయంలో కూడా చర్యలు తీసుకోవాలి. హాస్పిటల్స్‌కు రోగులు వస్తారు. కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. కాబట్టి దానిపైన కూడా ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలి. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ పరిధిలో నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్లను విడదీసి, వాటిని బలోపేతం చేయాలనే ఆలోచన చేసి వైద్య విధాన పరిషత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యం కిందకు వచ్చిన పి.హెచ్.సి.ల్లో సిబ్బంది విషయంలో గాని, మెడికల్ ఎక్విప్‌మెంట్ విషయంలో గాని, సిబ్బంది సర్వీసు విషయంలో గాని నిధుల కొరత లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో దాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఈనాడు ఈ సెంటర్లో ప్రయివేటు హాస్పిటల్స్‌కు ధీటుగా అన్ని సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వచ్చిన తర్వాత హాస్పిటల్స్‌కు కూడా బాగా డబ్బులు వస్తున్నాయి. కాబట్టి ప్రయివేటు హాస్పిటల్స్‌కు ధీటుగా డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌ను కూడా డెవలప్ చేయవలసిన అవసరం ఉందని తెలియచేస్తూ, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్లును సమర్థించినందుకు గౌ.సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రత్యేకంగా వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించడం జరుగుతోంది. సామాన్య పేదలకు ఉచిత వైద్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, హాస్పిటల్స్‌ను స్ట్రెంథన్ చేయాలని, ముఖ్యంగా ఏరియా హాస్పిటల్స్‌ను, జిల్లా ఆసుపత్రులను స్ట్రెంథన్ చేసి, తగిన సిబ్బందిని నియమించి, వాటిల్లో మంచి మందులను సప్లయ్ చేసి అన్ని రకాలుగా పేదవాడిని వైద్యపరంగా ఆదుకోవాలనే భాగంగానే వైద్య విధాన పరిషత్ కింద పనిచేస్తున్న హాస్పిటల్స్ యొక్క సిబ్బంది సర్వీసుల్ని రెగ్యులరైజ్ చేసే ప్రయత్నంగా ఈ బిల్లును తీసుకుని రావడం జరిగింది. ఈమధ్యనే 534 మంది స్పెషలిస్టులను, 135 డెంటల్ డాక్టర్లను, ప్యారా మెడికల్ సిబ్బందిని నియమించడానికి ప్రయత్నం చేశాము. కొంత మందికి పోస్టింగ్ కూడా ఇవ్వడం జరిగింది. కొంత మంది తమ సాలరీస్ విషయంలో కొంత వ్యత్యాసం ఉంది, మాకు న్యాయం చేయాలని చెప్పి ఈ మధ్య ఆందోళన చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు, తప్పకుండా వారికి సాధ్యమైనంతవరకు ఎక్కువ వేతనాలు పెంచే ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. సాధ్యమైనంతవరకు అన్ని హాస్పిటల్లో

మందులు ఉండే విధంగా, శానిటేషన్ మెరుగుదలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. అదే విధంగా డాక్టర్లను, సిబ్బందిని కూడా నియమించడం జరిగింది. అదే విధంగా గౌ.సభ్యులు చెప్పినట్లుగా, ఇప్పటికే ట్రామా సెంటర్లను స్ట్రెంథన్ చేయడమయింది. మొన్ననే 120 మంది స్పెషలిస్టు డాక్టర్లను నియమించడం జరిగింది. గఫూర్‌గారు కొన్ని విషయాలు చెప్పారు. ఆర్డినెన్స్‌ను ఎందుకు అత్యవసరంగా జారీ చేయవలసి వచ్చిందని. డి.పి.సి. మీటింగు పూర్తి చేసి వెంటనే పోస్టింగులు ఇచ్చే నిమిత్తం జారీ చేయడమయింది. అందువల్ల వెంటనే ఈ బిల్లును కూడా ఇప్పుడు తీసుకుని రావడం జరిగింది. చాలా మంచి ఉద్దేశ్యంతో తీసుకుని రావడం జరిగింది. అదే విధంగా ప్రమోషన్ పొందిన వారికి పోస్టింగు కూడా ఇవ్వడం జరిగింది. 610 జి.ఓ. తప్పకుండా అమలు చేయాలని కూడా గౌ.సభ్యులు చెప్పారు. దాన్ని తప్పకుండా అమలు చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. అదే విధంగా వారు మాట్లాడుతూ గూడూరు పి.హెచ్.సి.కి సంబంధించి విజిలెన్స్ రిపోర్టు వచ్చింది, దాని మీద యాక్షన్ తీసుకోలేదని అన్నారు. ఆ విషయాన్ని తప్పకుండా పరిశీలించి, తగు చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము. అదే విధంగా సీనియార్టీని ప్రొటెక్టు చేయాలన్నారు. స్టాఫ్ సీనియార్టీ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా తప్పకుండా ప్రయత్నం చేస్తాము.

అదే విధంగా చాడా వెంకటరెడ్డిగారు చెప్పింది సమంజసమే. సాధ్యమైనంత వరకు ఆ పని పూర్తి చేసే ప్రయత్నం చేయడం జరుగుతుంది.

నగేష్‌గారు మాట్లాడుతూ యాదగిరిగుట్టలోని పి.హెచ్.సి.ని ఏరియా హాస్పిటల్‌గా కన్వర్ట్ చేయమన్నారు. దానిపైన తప్పకుండా చర్య తీసుకుంటాము.

కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ 24 గంటలపాటు పనిచేయడం లేదని, ముఖ్యంగా ప్యారా మెడికల్ స్టాఫ్ మధ్యాహ్నం తర్వాత ఉండటం లేదన్నారు. ఆ విషయంలోనూ, శానిటేషన్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. వారు చెప్పిన విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము.

సా . 5 . 50

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఇంప్లిమెంట్ అవుతున్నది . రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెట్టడం వలన గవర్నమెంట్ హాస్పిటల్స్ స్ట్రెంగ్తెన్ అవుతాయని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ప్రైవేటు హాస్పిటల్స్ మాదిరిగానే, ప్రభుత్వ హాస్పిటల్స్ కూడా స్ట్రెంగ్తెన్ చేసే విషయంలో వారిని అభినందిస్తున్నాను . సభ్యులు చెప్పిన విషయాలను కూడా ఇందులో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది కాబట్టి బిల్‌ను పాస్ చేయవలసిందిగా గౌరవసభను కోరుతున్నాను .

**Statutory Resolution:**

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.8 of 2008) promulgated by the Governor on 14th August, 2008. "

(PAUSE)

The motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (L.A. Bill No.31 of 2008) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2, 3, 1, Enacting Formula & Long Title:</u>**

CHAIRMAN: The question is:

" That the Clauses 2, 3, 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI VANAMA VENKATESHWARA RAO(Minister for A.P.V.V.P): Sir, I beg to move:

" That the Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (L.A. Bill No.31 of 2008) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Vaidya Vidhana Parishad (Amendment) Bill, 2008 (L.A. Bill No.31 of 2008) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

చట్టబద్ధ తీర్మానము

**3. 2008,** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) ఆర్డినెన్సు (**2008**/ఆర్డినెన్సు నెం.**4** )

(నిరాకరించబడినది)

CHAIRMAN: Now I request Sri M.A. Gafoor to move the Statutory Resolution.

SRI M.A.GAFOOR: Speaker Sir, I beg to move

" That this House disapproves the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.4 of 2008) promulgated by the Governor on 12th June, 2008. "

CHAIRMAN: The Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లులు

## 3. 2008, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు (2008/ఎల్.ఎ.బిల్ నెం.6 ) (ఆమోదించబడినది)

SRI MOHD. FAREEDUDDIN (Minister for cooperation): Sir, I beg to move:

" That the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C. Bill No. 6 of 2008) (As passed by the Legislative Council) be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Now, I request the Hon'ble Minister to elaborate the objects and reasons of the Bills.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ : సార్, ఇది చాలా చిన్న బిల్లు . గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘాలకు సంబంధించిన డిస్కాంలలో విలీనం కావలసి ఉన్నందున ప్రభుత్వ సంఘాల పర్సన్ ఇన్‌చార్జిల కాలపరిమితి పొడిగించుకుంటూ వస్తున్నది . ఎపి సహకార సంఘాల చట్టం 32/7 చట్టం ప్రకారం పర్సన్ ఇన్‌చార్జి కమిటీని మూడు సంవత్సరముల కొరకు ప్రభుత్వ పూర్వ అనుమతితో రిజిస్ట్రార్ మొత్తం ఆరు సంవత్సరాల వరకు తగిన కారణలు చూపుతూ , ప్రభుత్వం నియమించుకుంటూ ఉండే వీలుంటుంది . ఈ ఆరు సంవత్సరాల గరిష్ట పరిమితి దాటినందున యాక్ట్ నెం . 32 ఆఫ్ 1998 లో ఆంధ్రప్రదేశ్ రూరల్ ఎలక్ట్రిసిటీ కోపరేటివ్ సొసైటీస్ టెంపరరీ ప్రొవిజన్ చట్టం ద్వారా సెక్షన్ 32/7 నుండి మినహాయింపు ఇచ్చారు . పర్సన్ ఇన్‌చార్జి కాల పరిమితి 31 . 3 . 2000 వరకు ఉండుటకు అవకాశం కల్పించారు . అయినప్పటికీ ఎలక్ట్రిసిటీలో వస్తున్న పాలసీ మార్పులపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల కారణంగా, ఈ పర్సన్ ఇన్‌చార్జి నియామకం మరికొంతకాలం పెంచవలసి ఉన్నందున 31 . 3 . 2008 వరకు ఇట్టి కాలపరిమితిని సంవత్సరాల వారీగా పెంపొందిస్తూ చట్టం తేవడం జరిగింది . ఎపి గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ నెం . 4/2008, తేదీ 12 . 6 . 2008 ఎపి రూరల్ కోపరేటివ్ యాక్ట్, 1990 ని సవరణ చేస్తూ, పర్సన్ ఇన్‌చార్జి ద్వారా పదవీకాలాన్ని 31 . 3 . 2009 వరకు పొడిగింపు చేశారు . ఇట్టి ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత తెచ్చేందుకు గాను ప్రస్తుత బిల్ ప్రవేశపెట్టబడింది .

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, 1998 లో ఇలాంటి చట్టాన్ని టిడిపి తరఫున ప్రవేశపెట్టినపుడు ఈ కోపరేటివ్ చట్టాలకు ఎన్నికలు ఒకసారి కాదు, రెండుసార్లు కాదు 5, 6 పర్యాయాలు 6 సంవత్సరాల వరకు పర్సన్ ఇన్‌చార్జిని పెట్టుకుంటూ, ఎన్నికలు లేకుండా చేయడం మంచిదికాదని పోరాడిన వాడిని ఈరోజు మళ్లీ అదే పోరాటానికి సిద్ధపడడం ఒక విచిత్రమైన సంఘటన

. అప్పుడు మా వొత్తిడి వలన 1998 మార్చి వరకు మాత్రమే పర్సన్ ఇన్‌చార్జిని పెట్టే అధికారం ఉంటుంది. 1998 మార్చి తరువాత మళ్లీ 2008 మార్చి తరువాత అలాంటి పొడిగింపు ఉండదు. 2008 వరకే అని చెప్పారు. పది సంవత్సరాలు పొడిగించారు. ఇప్పుడు ఆ 2008 మార్చి ఐపోయింది కాబట్టి మరొక సంవత్సరం పొడిగించాలని మీరు అంటున్నారు. మార్చి దగ్గరకు వస్తున్నది. అసెంబ్లీ ప్రొరోగ్ అయింది కాబట్టి ఆర్డినెన్స్ తెచ్చారు. ఒకటి, రెండు చోట్ల పర్సన్ ఇన్‌చార్జిని పెట్టేశారు. దీనికి మేము వ్యతిరేకించినా, అనుకూలించినా ప్రయోజనం లేని ప్రసంగం అవుతుంది. అయినా దీనివెనుక మంత్రిగారు రాశారు. ఈ పర్సన్ ఇన్‌చార్జిని పెట్టే ప్రవృత్తి, లేక సంస్కృతి ఇది ఏ మాత్రం మంచిది కాదు. ఎన్నికలు పెట్టుకున్నపుడు, సహకార సంఘాలు పెట్టుకున్నపుడు, సహకార సంఘాలకు సభ్యత్వం ఉన్నపుడు, వారు దానిని సరిగా నడుపుతున్నపుడు పర్సన్ ఇన్‌చార్జిని పెట్టాల్సిన అవసరం ఏమిటి ? ప్రజాస్వామ్యంలో సాధ్యమయినన్ని సంస్కరణలు కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ మొదలుకుంటే, అన్నింటిలో కూడా సహకార పద్ధతులలో ప్రజల ప్రత్యక్ష ప్రమేయాన్ని బాధ్యతను, స్వయం పరిపాలనను, వారి లాభనష్టాలు వాళ్లే చూసుకోవడం, నష్టాలు తగ్గించుకోవడం, లాభాలు పెంచుకోవడం తమ పరిపాలన శాఖకు సంబంధించి తామే నిర్ణయించుకునే సూత్రం ప్రపంచవ్యాప్తంగా చాలా ఉత్తమమైన సూత్రమని, ఆచరణయోగ్యమైనదని, ఎక్కడ సహకార సంఘాలు, సంస్థలు బలంగా ఉంటాయో అక్కడ సమస్యలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ప్రజలు తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటారు అనే సిద్ధాంతం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపులోకి వచ్చి చాలా సంవత్సరాలయింది. మనం దానినే అనుసరిస్తున్నాము. నేర్చుకుంటున్నాము. న్యాయంగా ఇది మీకందరికీ తెలుసు. 1975 లో విద్యుత్‌రంగంలో సహకార సంస్థలు పెట్టి రూరల్ ఎలక్ట్రికల్ కోపరేటివ్ సొసైటీలు అనే పద్ధతిలో మనదేశంలో ప్రారంభమయింది. అప్పుడు కూడా నేను ప్రయత్నం చేయడంలో ముందున్నాను. ఆనాటి అమెరికన్ ప్రభుత్వం అమెరికన్ ఎయిడ్ అని పెట్టి, మేము ఇలాంటి సహకార సంఘాలు భారతదేశంలో 5 సహకార సంఘాలకు డబ్బులు ఇస్తాము, పెట్టుబడి పెడతామని అడిగితే భారతప్రభుత్వం వారు ఆంధ్రదేశంలో కూడా ఒక సొసైటీ పెట్టుకోండి అని చెప్పడం జరిగింది. అనాడు ప్రభుత్వాన్ని నేను ప్రయత్నం చేసి అడిగితే, వెనుకబడిన ప్రాంతం మా సిరిసిల్ల ప్రాంతమని అడిగితే, మాది వెనుకబడిన ప్రాంతం వికారాబాద్ అని చెన్నారెడ్డిగారు, బ్రహ్మానంద రెడ్డిగారు గుంటూరు అని, సంజీవ రెడ్డిగారు అనంతపూర్ అని ఈ నలుగురు దిగ్గజాలు పోటీ పడుతుంటే, అదృష్టవశాత్తు బ్రహ్మానంద రెడ్డిగారి ప్రత్యక్ష పరోక్ష ప్రోత్సాహం వలన సిరిసిల్లను సెలక్ట్ చేయడం జరిగింది. ఆంధ్రదేశంలో ఒకటిగా ఉన్న విద్యుచ్ఛక్తి సహకార సంఘం ఈ రోజున ఆంధ్రదేశంలోనే కాక, యావత్ భారతదేశంలో అత్యున్నతమైన సహకార సంఘంగా కీర్తిప్రతిష్టలు సంపాదించుకున్నందుకు నేను గర్విస్తున్నాను. మీరంతా నా గర్వాన్ని పంచుకోవాలని ప్రార్థిస్తున్నాను. కారణం ఏమిటంటే, విద్యుచ్ఛక్తి ప్రాముఖ్యత బాగా పెరిగిపోయింది. కొన్ని వందలమంది అప్పుడు ఉంటే ఇప్పుడు 45 వేల మంది సభ్యులతో మా సహకార సంఘం ఉంది. వాళ్లు తమ కష్టసుఖాలు అనుభవిస్తున్నారు, మేనేజ్ చేసుకుంటున్నారు. దానికి ఒకటికి రెండుసార్లు పర్సన్ ఇన్‌చార్జిని పెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేశాయి. అయిదేళ్లు కాగానే పర్సన్ ఇన్‌చార్జిని పెట్టడం, ఎన్నికలు పెట్టకపోవడం, ఆలస్యం చేయడం జరిగింది. దానివలన హైకోర్టుకు వెళ్లి ఎన్నికలు జరిపించుకోవడం జరిగింది.

సా.6.00

ఈవాళ మళ్లీ ఎన్నికలు జరిపించుకుని సుఖంగా సంతోషంగా నడుస్తూ వున్నాము. ఈ బిల్లు వల్ల దానికి వెంటనే నష్టం లేదు. మంత్రులు మాకు బాగా సహకరిస్తున్నారు, వారికి కూడా తెలుసు, చాలా చక్కగా నడుస్తోంది. అయితే మంత్రి గారు ఇందాక ఉద్దేశాలు చెప్పినపుడు చెప్పారు. విద్యుత్ శాఖను సంస్కరించే క్రమం కాస్త ఆగుతోంది. మీకందరికీ తెలుసు, చంద్రబాబు నాయుడు గారు సంస్కరణలను ప్రారంభించారు. ఆయన ముఖ్యమంత్రిగా వున్నపుడు జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కామ్ అని మూడు భాగాలుగా చేసారు. కొంత సంస్కరణల కార్యక్రమం జరిగింది, పనులు జరుగుతున్నాయి.

అటువంటి సందర్భాలలో అప్పుడే, ముఖ్యమంత్రిగా వున్నపుడే నేను చంద్రబాబు నాయుడు గారితో వాదించాను. మీరు డిస్కామ్‌లలో కూడా ఎక్కడెక్కడైతే సహకార సంఘాలు వున్నాయో – మా సిరిసిల్లలో ఒక సహకార సంఘం వుంది, అది కాక ఆంధ్రప్రదేశ్‌లో 3, 4 సహకార సంఘాలను ఇచ్చారు. దురదృష్టవశాత్తు అవన్నీ కూడా మూత పడ్డాయి, నష్టాలలో వున్నాయి, కష్టాలలో వున్నాయి. వాటికన్నిటికీ పర్సన్ ఇన్‌ఛార్జ్‌ను పెట్టారు. వారి కోసమే పెట్టబడింది ఈ బిల్లు. నేను ఈ బిల్లును సూత్రబద్ధంగా వ్యతిరేకిస్తున్నానే తప్ప, దానివల్ల నష్టమూ లేదు, వచ్చేదీ ఏమీ లేదు. నామినేషన్ పెట్టారు, తరువాత ఎలక్షన్ పెట్టండి. నా కోరిక ఏమిటంటే, 2009 మార్చి వస్తుంది, ఎంతో దూరం లేదు. అప్పుడు మళ్లీ బిల్లు పెట్టి మళ్లీ ఎక్స్‌టెండ్ చేసే బదులు మీ ఆలోచనా క్రమాన్ని ప్రభావితం చేయడానికే నా ప్రయత్నం . సహకార ఉద్యమాలను, సంఘాలను పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల ద్వారా తుదముట్టించకుండా సహకార సంస్థలను ప్రోత్సహించండి, దానికి కావలసిన సహకారాన్ని అందించండి. దానికి కావలసిన నూటికి నూరు శాతం ఆదర్శాన్ని నేను సిరిసిల్ల సహకార విద్యుత్ కేంద్రంతోనే ముడిపెడుతున్నాను.

కొన్ని కోట్ల రూపాయల నిల్వలు వున్నాయి. ప్రభుత్వం వారు ఫ్రీ కరెంట్ అన్నారు. మేము ఫ్రీ కరెంట్ ఇస్తున్నాము. దానికి సంబంధించిన నిధులు ప్రభుత్వం ఆలస్యంగా ఇచ్చినా తట్టుకుంటున్నాము. మేము రైతులకు సహాయం చేస్తున్నాము. అటువంటి సహకార సంఘాల ద్వారా ఇతర రంగాలు కూడా బాగు పడతాయి. విద్యుత్‌శాఖలో డిస్కమ్‌లను ప్రోత్సహించి నట్లవుతుంది. ట్రాన్స్‌కోలో మెర్జ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సిరిసిల్ల గురించి మంత్రి గారికి చాలా బాగా తెలుసు. విద్యుత్ శాఖా మంత్రి గారు, కోపరేటివ్ మంత్రి గారు మాకు బాగా సహకరిస్తున్నారు, కావలసిన సహాయం చేస్తున్నారు.

సిరిసిల్ల కోపరేటివ్ సంఘంలో ఆనాడు మేము పెట్టిన ఉద్యోగస్తులు రిటైర్ అయిపోతున్నారు. వారి స్థానంలో కొత్తగా ఉద్యోగులను పెట్టాలంటే ఇంజనీర్లను వేసుకోవాలి, అందుకు ప్రభుత్వం అనుమతి కావాలి. ప్రభుత్వం అనుమతినివ్వదు. కొత్త ఉద్యోగాలు నిషేధమంటారు. పోనీ మా వారికి ప్రమోషన్లు ఇద్దామంటే మెట్రిక్యులేట్స్‌ను, అండర్ మెట్రిక్యులేట్స్‌ను ఇంజనీర్లుగా ఎట్లా పెట్టాలి ? కనీసం ట్రాన్స్‌కో నుంచి డెప్యుటేషన్ మీద ఇవ్వండంటే, మా దగ్గర సరుకు లేదు, సిబ్బంది లేదంటారు. ఆ రకంగా సహకార సంస్థలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. చేస్తాను, చూస్తాను అంటారు, మా దగ్గర సరుకు లేదంటారు.

నేను ఎక్కువ టైమ్ తీసుకోను. ఈ సిద్ధాంతాన్ని మనమందరమూ సానుకూలంగా అర్థం చేసుకోవాలి. పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను పెట్టుకుని వారికి ఉద్యోగాలు కల్పించాలి, పెత్తనాలు చేయాలి, గౌరవాలు ఇవ్వాలి అనే వెనుకటి ధోరణి మానుకుని, ప్రజల చేత, ప్రజల ద్వారా సహకార సంఘాలు లక్ష్యాలు సాధించాలనే విధంగా

వాటిని బాగు చేయాలనే విధంగా మన విధానాలు వుండాలని కోరుకుంటున్నాను. ఈ విధమైన గతి 2009లో కూడా సహకార సంస్థలకు పట్టకూడదని కూడా నేను కోరుకుంటున్నాను.

2008 మార్చ్ లాస్ట్ డేట్, ఆ తరువాత ఎలక్షన్లే తప్ప నామినేషన్లు వుండవు అన్నారు. మరి 2008 వచ్చేసింది, 2009 వరకూ పొడిగించారు. రేపు కూడా ఈ పరిస్థితి రాదని నమ్మకమేమిటి ? ఎవరు వస్తారో, ఎవరు పోతారో తెలియదు. అందుకే ఈ సూత్రాన్ని శాశ్వతం చేసి, సహకార సంఘాలు చక్కగా నడుస్తున్నపుడు వాటిని ఏ మాత్రమూ మార్చకుండా, పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను పెట్టకుండా, డెమాక్రటిక్ విధానంలో ఎలక్షన్ల ద్వారా ఎవరి పనులు వారు చేసుకునేలా ప్రభుత్వం సహకరించాలి తప్ప ప్రభుత్వం తమకు ఇష్టం వచ్చిన విధంగా ఎవరినో రుద్దే ప్రయత్నం, పద్ధతీ మానుకోవాలని కోరుకుంటూ, ఈ బిల్లును సూత్రబద్ధంగా నేను వ్యతిరేకిస్తున్నాను. నా వ్యతిరేకత లాంచన ప్రాయమే తప్ప ఎందుకూ ఉపయోగించదని కూడా నమ్ముతున్నాను.

శ్రీ ఎం.ఎ గఫూర్ : సర్, ఈ బిల్లుకు సంబంధించినంత వరకూ మేము కూడా సూత్రబద్ధంగా వ్యతిరేకిస్తున్నాము. మనకు 9 రెస్కోలు వున్నాయి. ఇందులో ఐదింటిని ఇప్పటికే మెర్జ్ చేసేసారు. ఇంక 4 మిగిలి వున్నాయి. అందులో సిరిసిల్లలో మాత్రమే ఎలక్టెడ్ బాడీ వుంది. మిగతా వాటికి అన్ అఫిషియల్‌గా కాని, అఫిషియల్‌గా కాని, ఆర్డినెన్స్ బలంతో రెస్కోలు ఏవైతే వున్నాయో, వివరంగా పెద్దలు రాజేశ్వర రావు గారు చెప్పారు.

ఒకనాటి అవసరాల దృష్ట్యా ఈ రెస్‌కోలను రైతులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో పెట్టారు, ఇప్పుడు రెస్కోలు పనిచేస్తునాయి. వీటికి డిస్కమ్స్ స్టేటస్ ఎందుకు ఇవ్వకూడదు ? డిస్కమ్స్ పనే ఇవి చేస్తున్నాయి. అట్లా డిస్కమ్స్ స్టేటస్ ఇచ్చి స్ట్రెంగ్దెన్ చేస్తే ప్రజల యొక్క పార్టిసిపేషన్ ఇందులో వుంటుంది. ఆ రకంగా చేయవచ్చు అనుకున్నపుడు నిజంగా సహకారోద్యమాన్ని కాని, ప్రజల యొక్క పాత్రను ప్రమోట్ చేయాలని అనుకుంటే, ఈ పనిని ఎప్పుడో చేసే వారము. కాని సహకారోద్యమం గత 10 సంవత్సరాలుగా బాగా నష్టపోతూ వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సహకారోద్యమం మిగులుతుందని అనుకున్నాము. ఈ ప్రభుత్వం సహకారోద్యమానికి పూర్వ వైభవం తీసుకువస్తుందని అనుకున్నాము కాని, అందుకు వారు కూడా సిద్ధంగా లేరని ఈ బిల్లు చూస్తే అర్థమవుతుంది.

నేను మనవి చేస్తున్నదేమిటంటే, వాటికి డిస్కమ్స్ స్టేటస్ ఇవ్వండి. ఎలక్టెడ్ బాడీని, ప్రజలయొక్క పార్టిసిపేషన్‌ను పెట్టండి. ఆల్‌రెడీ ఆర్డినెన్స్ పెట్టారు, బిల్‌ను మూవ్ చేసారు. 2009 మార్చ్ నాటికైనా ఎలక్షన్లు పెట్టాలని డిస్కమ్‌ల స్టేటస్ ఇచ్చి నాణ్యమైన సేవలను ప్రజలకు అందించాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, పెద్దలు రాజేశ్వర రావు గారు చాలా సుదీర్ఘంగా, స్పష్టంగా ఈ గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలకు సంబంధించిన స్థితిగతులపైన వివరణ ఇచ్చారు. ప్రధానంగా వారు ఇదే సభలో 1998లో గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో వచ్చినపుడు కూడా ఆనాడు వ్యతిరేకించి, 2008 వరకే ఇది వుంటుందని ప్రస్తావించారు. అయితే ఇప్పుడు వున్న విధంగా 2008 మార్చి వరకూ అయిపోయింది అనుకుంటే, 2009 మార్చ్ వరకూ ఇచ్చారు. అయితే గత ప్రభుత్వం వున్న సమయంలో ఒక రకంగా సహకార

స్ఫూర్తిని దెబ్బ తీసే ప్రయత్నం సాగింది. సహకార సంఘం ఎంత బలపడితే తద్వారా ప్రజలకు అంత న్యాయం జరుగుతుంది, సహాయం జరుగుతుందనేది ముఖ్యోద్దేశం .

ఈ రోజున చూస్తే నామినేటెడ్ బాడీస్‌ను పెట్టి పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను అపాయింట్ చేసుకోవడం ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశ్యం . ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్నదేమిటంటే, దొడ్డిదారిన అధికారాన్ని కొనసాగించడం. ఇటువంటి ప్రక్రియ ఇప్పుడు కొనసాగుతోంది. మనం ప్రజాస్వామ్యంలో వున్నాము. వాస్తవంగా సక్రమంగా నడుస్తున్న సహకార సంఘాలు, విద్యుచ్ఛక్తికి సంబంధించిన గ్రామీణ సహకార సంఘాలను సహకార రంగంలో కొనసాగించేందుకు ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోందో అర్థం కావడం లేదు. ఎలక్షన్లు పెడితే సరిపోతుంది.

ఎలక్షన్లు పెట్టకుండా పర్సన్ ఇన్‌చార్జెస్‌తో గడువు పొడిగించడం ఒక అన్‌డెమాక్రటిక్ ప్రాసెస్‌గా భావిస్తున్నాను. అటువంటి పద్ధతులను అనుసరించడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు రాదు. డిస్కామ్‌లలో విలీనం చేయడానికి సమయం పడుతుందని వివరించారు. డిస్కామ్‌లకు ప్రభుత్వం ఎట్లా సహకరిస్తుందో అట్లాగే దీనికి కూడా సహకరించాలని కోరుతున్నాను. ఎప్పుడో ఏర్పాటు చేయబడిన సంస్థ సక్రమంగా నడుస్తూ వుంటే ప్రభుత్వం దానిని సహకార స్ఫూర్తితో కొనసాగించాలి కాని ఇటువంటి పద్ధతులకు పాల్పడకూడదని భావిస్తున్నాను. అందువల్ల మేము దీనిని సూత్రప్రాయంగా వ్యతిరేకిస్తున్నాము.
సా.6.10

దీనిని పునరాలోచించడం మంచిది. భవిష్యత్తులో 2009కి అయినా సక్రమంగా ఎన్నికలు నిర్వహించడానికి ఆలోచించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. నగేష్‌: ఈ బిల్లుకి సంబంధించి రాజేశ్వరరావుగారు చెప్పిన మాటలకు పూర్తిగా మద్దతు ఇస్తూ, అడిషనల్‌గా ఒక మాట చెప్పదలచుకున్నాను. రాజేశ్వరరావుగారి మాటలు న్యాయబద్ధంగా ఉన్నాయి. ఈ బిల్లుకి సంబంధించి చూస్తే, దీనిలో రెండు ఉన్నాయి. 2008 నుండి 2009 వరకూ అంటే ఆరు నెలలయితే ఎన్నికలు కాబట్టి మళ్లీ ఎన్నికల సమయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి సమయం అయ్యే అవకాశం ఉంది. మళ్లీ ఆరు నెలల తరువాత రాజకీయ అనిశ్చిత రాకుండా 2009 బదులు 2010 పెట్టమనండి. ఆ రకంగా అయితే వారిలో ఒక స్పష్టత ఏర్పడి పని చేసుకునే అవకాశం ఏర్పడుతుంది. అదే విధంగా దీనిలో మొత్తం ఎన్ని సంఘాలో తెలియదుకానీ, నాకు తెలిసినది కుప్పం, కదిరి, జోగిపేట, చీపురుపల్లి, సిరిసిల్లా దీనిలో కొన్ని డిస్‌కామ్‌లలో కలిసాయి. మిగిలినది సిరిసిల్లా, చీపురుపల్లి అంటున్నారు. అవి జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనులు డిస్‌కామ్‌కన్నా చాలా చక్కగా పని చేస్తున్నాయి. వారు డొమెస్టిక్ కనెక్షన్, అగ్రికల్చర్, కమర్షియల్ అన్నీ సమర్థవంతంగా పని చేస్తున్నారు. వారికి పూర్తిగా డెమోక్రాటిక్ వేలో అవకాశం కల్పించాలని కంపల్‌సరీ తయారుచేయవలసివస్తే వాటిని ఖచ్చితంగా టైమ్ ఇచ్చి పర్సన్ ఇన్‌ఛార్జ్‌ని కాకుండా వాటికి న్యాయం చేయాలని కోరుతూ, దీనికి మద్దతు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పేరు పొందింది. గుజరాత్, మహారాష్ట్రాలలో అనేక గ్రామాల్లో తిరిగాను. పెద్దలు మంత్రిగారు కన్నా లక్ష్మీనారాయణగారు ఇప్పుడే వెళ్లారు. అక్కడ ప్రతి గ్రామంలో ఉన్న మహిళలు, యువత, రైతులు అంతా కూడా ఈ కోఆపరేటివ్ బ్యాంకులు ఏర్పాటు చేసుకొని ఉన్నారు. చూస్తుంటే చాలా ముచ్చటేస్తోంది. గ్రామాల్లో వారు, బ్యాంకుల వారి సహాయ సహకారాలను

పొందుతున్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఏ అవసరం ఉన్నా, ఆ బ్యాంకులకు వెళ్లి లోన్స్ తీసుకుంటున్నారు. గుజరాత్, మహారాష్ట్రలలో చిన్న చిన్న గ్రూప్స్ చేసుకొని వారంతా కలిసికట్టుగా చక్కగా ఉన్నారు. కోఆపరేటివ్ మూవ్‌మెంట్ అక్కడ బాగా పని చేస్తోంది. మన రాష్ట్రంలో కూడా గ్రామీణ ప్రాంతంలో కోఆపరేటివ్ మూవ్‌మెంట్ పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. అనేక సంవత్సరాలుగా దీనిని టోటల్‌గా ముంచేస్తూ వస్తున్నాము. ఈ రోజు విద్యుత్ సహకార సంఘాలున్నాయి. దానికి ప్రభుత్వం మీద అదనపు భారం పడదు. ఎన్నికలు నిర్వహించినంతమాత్రాన అదనంగా ఆర్థిక భారం ఉండదు. పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా, ఆఫీసర్‌ని కాదు. ఒక పొలిటీషియన్‌ను పెడుతున్నాము. రాజేశ్వరరావుగారు సిరిసిల్లా గురించి చెప్పారు. చాలా బాగా అక్కడ నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వం తీసుకొంటున్న పథకాలు ఆ సహకార సంఘాల ద్వారా ఉచిత విద్యుత్, ఇతరత్రా అందరికి వారు ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఏ నష్టాలు లేకుండా లాభాలు ఉన్నప్పుడు ఎందుకు ఈ కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌ని కొద్దోగొప్పో ఆదర్శవంతంగా ఉన్న దానిని చంపాలనుకుంటున్నామో తెలపాలి ప్రభుత్వం చెప్పాలి చాలా క్లియర్‌గా వ్రాసారు. గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలను స్వతంత్ర్య సంస్థల్లా కొనసాగించాలా లేక ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కోలో విలీనం చేయాలా అనే విషయం గురించి నిర్ణయం తీసుకోవడానికి అందుకు సంబంధించి అనుసరించవలసిన పద్ధతుల గురించి అంతిమ నిర్ణయం తీసుకోవడానికి మరి కొంత సమయం పడుతుంది. వీరు కోర్ట్‌కి భయపడుతున్నారు. ఎందుకంటే, ఇప్పటికే సిరిసిల్లా కోర్ట్ ద్వారా ఆదేశాలు తెచ్చుకుని ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగింది. ప్రభుత్వం వాటిని మెర్జ్ చేస్తే కోర్ట్‌కి వెళతారనే భయంతో మెర్జ్ చేయడం లేదు. ఎలక్షన్స్ జరపడం లేదు. ఎలక్షన్స్ జరిగితే రాజకీయంగా ఎవరు వస్తారోఅనే భయం. ఇదే అసెంబ్లీలో ఇటువంటి చట్టాన్నే ఆమోదించాము. పర్సన్ ఇన్‌ఛార్జ్‌గా నియమించే అవకాశం ఉన్న చట్టాన్ని తీసుకువచ్చారు. తరువాత మళ్లీ దీనిని తీసుకువచ్చారు. తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే కోఆపరేటివ్ మూవమెంట్‌ని ప్రోత్సహించాలి. ఉన్న కొద్దో గొప్పో కోఆపరేటివ్ వ్యవస్థని పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చింది. అవసరమయితే గ్రామాల్లో ఉన్న యువతకి మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఉన్నటువంటి కోఆపరేటివ్ మూవ్‌మెంట్ కొత్త కొత్త బ్యాంకులవారు సొంతంగా ఏర్పాటు చేసుకుని ఏ గ్రామానికి ఆ గ్రామంలో చాలా సక్సెస్‌ఫుల్‌గా ఆదర్శవంతంగా నిర్వహిస్తున్నారు. అవన్నీ లాభాల బాటలో నడుస్తున్నాయి. ఎవరినీ దేహీఅని అడగడం లేదు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పుడు సహాయపడడం జరుగుతోంది కాబట్టి మన రాష్ట్రంలో కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌ని పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. కొత్తగా ఈ పర్సన్ ఇన్‌ఛార్జ్ విషయానికివస్తే, కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌కి పూర్తిగా నేను వ్యతిరేకం. సిద్ధాంతపరంగా కోఆపరేటివ్ మూవ్‌మెంట్ అనేది అనుకూలమే. అయినా, దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. బిల్లు పెట్టారు. ఆర్డినెన్స్ తెచ్చారు. కాలవ్యవధి అయిన తరువాత ఖచ్చితంగా డిస్‌కామ్‌లో మెర్జ్ చేయకుండా ఎలక్షన్స్ నిర్వహిస్తామని మంత్రిగారు చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను. కోఆపరేటివ్ మూవ్‌మెంట్ అనేది ఉంటే, ప్రభుత్వం మీద అదనపు భారం పడుతుందా అనేది మంత్రిగారు తమ ద్వారా చెప్పాలని కూడా కోరుతున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్ ): అధ్యక్షా, ఈ వ్యవస్థ చాలా మంచిది. కానీ ఈ వ్యవస్థ పూర్తిగా గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయింది. అన్నీ ప్రధానంగా మంత్రిగారు ఈ బిల్లుని ప్రవేశపెట్టారు. దీనిని మేము స్వాగతించవలసిన అవసరం ఎందుకు ఉందంటే, ఎక్కడయితే ఎన్నికలు లేవో ఆయా ప్రాంతాల్లో టైమ్ 31.3.08కి ముగిసిపోయిందో అక్కడ పర్సన్ ఇన్‌ఛార్జ్‌ని కొనసాగించేటట్లు వీలు కల్పించే విధంగా చట్టం తెస్తున్నారు. ఇది మంచిదే. తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే, గతంలో మా మెదక్ జిల్లాలో సంజయ్ కోఆపరేటివ్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ సొసైటీ ఉండింది. అక్కడ మా దురదృష్టం ఏమిటంటే,

అది పూర్తిగా రాజకీయపరంగా సాగిన సొసైటీ. దాని ఛైర్మన్ ఎవరయినా పూర్తిగా తమ పార్టీకి సంబంధించిన వారికే స్తంభాలు, వారి పార్టీకి సంబంధించిన వారికే ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం, ఆ విధంగా అధోగతిపాలు కావడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జోగిపేట, మెదక్ రెండు నియోజకవర్గాలకు 'స్కార్'అనే సొసైటీని పూర్తిగా ట్రాన్స్‌కోలో విలీనం చేయాలని మేమే ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ముఖ్యంగా రాజేశ్వరరావుగారు చెప్పారు. సిరిసిల్లా సొసైటీకి సంబంధించి చెప్పారు. అప్పుడు అక్కడ చాలా మందికి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ దొరకని స్థితి ఏర్పడిందని అన్నారు. ఇందులో పని చేసే ఉద్యోగస్థులకు పే స్కేల్, పెన్షన్ మొదలయినవి, సిబిసిడి ఎల్, ఉద్యోగులకు వర్తించే విధంగా, వీరిని ఆ విధంగా పరిగణనలో తీసుకొని ఉన్న సొసైటీలను ట్రాన్స్‌కోలో విలీనం చేసే విధంగా చట్టం తీసుకువస్తే ఇంకా బాగుంటుందని చెబుతూ దీనిని స్వాగతిస్తున్నాము.

మహమ్మద్ ఫరీదుద్దీన్: గౌరవసభ్యులు సిహెచ్. రాజేశ్వరరావు, గఫూర్, చాడా వెంకటరెడ్డి, డా.నగేష్, కిషన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డిగార్లు మినహా మిగతా సభ్యులందరూ ఎలక్షన్స్ కండక్ట్ చేయాలనీ, ఈ వ్యవస్థని కాపాడాలని అన్నారు. ఎలక్షన్స్ కండక్ట్ చేయకపోవడానికి కారణాలు ఉన్నాయి.

సా.**6.20**

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్‌ను స్థాపించకపూర్వం విద్యుత్ టారిఫ్‌ను ప్రభుత్వమేనిర్ణయించేది. ఆంధ్ర ప్రదేశ్ఎలక్ట్రిసిటీ కమీషన్‌ను స్థాపించిన పిదప డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు, సహకార సంఘాలకు కమీషన్‌వారు లైసెన్సులిచ్చి టారిఫ్‌ను నిర్ణయిస్తున్నారు. సహకార సంఘాలకుప్రతి సంవత్సరం లైసెన్స్ రెన్యూవల్ చేస్తున్నారు. కాని ఎలెక్టెడ్ బాడీలకు ఐదు సంవత్సరాల టెన్యూర్ వుంటుంది. ఎలెక్ట్ అయిన తరువాత సిరిసిల్ల విద్యుత్ సహకార సంఘానికి ఐదు సంవత్సరాల టెన్యూర్ వచ్చింది కాని లైసెన్స్ ఒక సంవత్సరానికే వుంది. ఎందుకంటే భవిషత్ పరిస్థితి ఎలా వుంటుందో అనిశ్చితంగా వుంటుంది. ఇంకొక ప్రధాన కారణమేమంటే గ్రామీణ సహకార విద్యుత్ వ్యవస్థ పరిధి ఎక్కువగా వుంటుంది. ఎక్కువ మంది సభ్యులుంటారు. రు. 300 వాటా ధనం కట్టిన సభ్యులకు మాత్రమే ఓటు హక్కుంటుంది. కాని కొంతమంది సభ్యులు మాత్రమే వాటా ధనం చెల్లించి ఓటు హక్కు కలిగివుంటారు. అందుకే తమకు కావలసిన వారి చేత మాత్రమేవాటా ధనం చెల్లించుకొని ఓటు హక్కు కల్పించడం జరుగుతున్నది. సభ్యులందరికీ ఓటు హక్కు కల్పించాలన్న ప్రజాస్వామ్యస్ఫూర్తికి భిన్నంగా ఈ సంఘాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. అందువల్ల ప్రజాస్వామ్యానికి ఈ వ్యవస్థలో దెబ్బ తగులుతున్నది. ఉదాహరణకు ఇంతకుముందు గౌరవ సభ్యులు సిరిసిల్ల గ్రామీణ విద్యుత్‌సహకార సంఘం గురించి చెప్పారు. అది కేవలం ఒక తాలూకాకేపరిమితమైనది. అందుకే ఆ సంఘంలో జరుగుతున్న పనులకు పక్క గ్రామాలలో జరుగుతున్న పనులకు గల తేడాల విషయంలో తగాదాలు కలుగుతుంటాయి. ఎందుకంటే ఒక సంఘంలో ఎక్కువ ట్రాన్‌సఫార్మర్లు ఇచ్చారని పక్కనున్న దానిలో తక్కువగా వున్నాయని, ఇలాపేరలల్‌గా రెండు వ్యవస్థలు కొనసాగడం వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొనే అవకాశాలున్నాయి. అందుకే ఈసహకార సంఘాలను డిస్కంలలో విలీనం చేయాలనే ఆలోచన మొన్న కేబినెట్‌లో తీసుకోవడం జరిగింది. ఇది ఇంకా ప్రాసెస్‌లో వున్నది. దాని సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవటం జరుగుతుంది. ఈ బిల్లు కేవలం 2009 మార్చి వరకు ఆయా సంఘాల పర్సన్ ఇన్‌ఛార్జ్‌ల కొనసాగింపు కోసం తీసుకువస్తున్నది. ఆ తరువాత కాలానికి అడగటం లేదు. కావున సభ్యులందరూ ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN: I think lot of Members have expressed their opinions.

**Statutory Resolution:**

CHAIRMAN: The question is:

" That this House disapproves the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.4 of 20008) promulgated by the Governor on 12th June, 2008. "

(PAUSE)

The Motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C. Bill No.6 of 2008) (As passed by the Legislative Council) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2, 3, 1, Enacting Formula & Long Title:**

CHAIRMAN: The question is:

" That the Clauses 2, 3, 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 2, 3, 1, Enacting Formula & Long Title were added to the Bill.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః స్పీకర్ సర్, నేను ఇదివరకేమనవి చేశాను. మంత్రి గారి సమాధానంలో రెండు కొత్త విషయాలు చెప్పారు. గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలను డిస్కంలలో కలపటానికి కేబినెట్ నిర్ణయం చేసిందని చెప్పారు. వాటిని డిస్కంలలో కలపాలన్ననిర్ణయం ఇంకా తీసుకోలేదనే మాట ముఖ్యమంత్రి గారు స్వయంగా చెప్పారు. అంతవరకు పర్సన్ ఇన్‌ఛార్జ్‌లను తెచ్చుకోవటం కోసం ఎక్స్‌టెండ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః రెస్కోలను డిస్కంలలో కలపాలన్న నిర్ణయం తెలుగుదేశం పార్టీ గతంలో తీసుకున్న నిర్ణయం . ఆ డెసిషన్‌ను ప్రస్తుత గవర్నమెంటు తీసుకున్నది కాదు. అప్పట్లో తీసుకున్న నిర్ణయం మేరకు విద్యుత్ సహకార సంఘాలను కలుపగా ఇంకా కొన్ని వున్నాయి. వాటిని కూడా కలపాలన్న భావనే తప్ప ఇప్పుడు కొత్తగా తీసుకున్ననిర్ణయం కాదు. అది పాతదే సార్. ఆ ప్రాసెస్‌కే టైం పొడిగిస్తున్నారు తప్ప కొత్త నిర్ణయం కాదు. ఈ నిర్ణయం పాతదే.It is an old decision.Because now it is under process.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః నేను అంగీకరిస్తున్నాను. పాత నిర్ణయమే. అది ప్రాసెస్‌లో వుంది. విద్యుత్ సహకార సంఘాలను రద్దు చేసి డిస్కంలలో మెర్జ్ చేయాలన్న పాత ప్రభుత్వ నిర్ణయాన్నిఈ కొత్త ప్రభుత్వం ఇప్పుడు సమర్థించబోతున్నది. నిర్ణయం ఇంకా ఫైనల్‌చేయలేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ

ప్రభుత్వమా లేక ఈ ప్రభుత్వమా అని కాదు. ఈ ఆలోచన సరియైనది కాదు. అప్రజాస్వామికమైనది. మంత్రి గారు కారణాలు చెప్పారు. అవును ట్రాన్స్‌కోలో లంచగొండితనముంది. లేకపోతే అవి సరిగా పని చేయటం లేదు. లేదా పక్కపక్క గ్రామాలలో అక్కడ కొన్ని ఎక్కువగా వున్నాయని, ఇక్కడ కొన్నితక్కువగా వున్నాయనే గందరగోళ పరిస్థితులున్నాయి. రు. 300 కడితేనే సభ్యులకు ఓటు హక్కుంటుంది. ఆ మొత్తాన్ని అందరూ కట్టలేకపోవచ్చు. అలాంటి ఏవైతే సౌకర్యాలులేవంటున్నారో అవి కల్పించండి. అలాంటి సౌకర్యాలు కల్పించటానికి అవసరమైన సవరణలు చేయండి. రూల్స్‌ను సవరించండి. ఎంత మంది వినిమయదారులున్నారో వారందరికీ ఓటు వేసే సౌకల్యం, సౌకర్యం ప్రభుత్వం ద్వారా కల్పించండి. ఆ విధంగా ప్రజాస్వామ్యాన్ని సంపూర్ణం చేయండి. అస్తవ్యస్తంగా వున్న వాటిని చక్కదిద్దే బాధ్యత కొరకే కదా మీరున్నది? మెర్జ్ చేస్తామంటే ఎలా? నేను రాజకీయంగా చెప్పటం లేదు. ఈ ఆలోచన దుష్ట ఆలోచన. అటువంటి దుష్ట విధానం కొనసాగుతున్నది దానిని మీరైనా సవరించండి. మార్చి, 2009 నాటికి ఎవరుంటారో ఎవరు పోతారో, ఏమౌతుందో అంటే కుదరదు. సహకార వ్యవస్థలో విద్యుత్ సంఘాలు వుండి తీరాలి. దానికి అవసరమైన ప్రోత్సాహకాలు మీరు కల్పించాలని కోరుతూ ఆశిస్తున్నాను. ఆ సాహసం మీరు చేయండి. వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి ఒక సమగ్రమైన బిల్లును పెట్టి ఎట్టి పరిస్థితుల్లోనైనా సహకార సంఘాల వ్యవస్థ మంచిగా పని చేసేవిధంగా ప్రజాస్వామ్య పద్ధతులలోనే వాటిని పరిరక్షించాలని ఆ విధంగా చేసి మంచి పేరు సంపాదించుకోండని కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, నేను చెప్పిందల్లా గతంలోచేసిన నిర్ణయానికి సంబంధించి ఇటీజ్అండర్ ప్రాసెస్ అన్నాను. ఇటీజ్ అండర్ వే, ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నాను. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో నిర్వీర్యమైన సహకార వ్యవస్థను డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లాభాల బాటలో పయనించేలా చర్యలు తీసుకుంది. సహకార సంఘాల వ్యవస్థను మరింత బలపరచటానికే ఈ ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటున్నది. దానికనుగుణంగానే కార్యక్రమాలు చేస్తున్నది.

SRI MOHD. FAREEDUDDIN(Minister for Cooperation): Sir, I beg to move:

" That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C. Bill No.6 of 2008) (As passed by the Legislative Council) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2008 (L.C. Bill No.6 of 2008) (As passed by the Legislative Council) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 4. 2008, జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుశిల్ప శాస్త్ర, లలితకళల విశ్వవిద్యాలయం బిల్లు

(2008/ఎల్.ఎ.బిల్ నెం.4 ) (శాసన పరిషత్తు ఆమోదించిన విధంగా)
(ఆమోదించబడినది)

CHAIRMAN: We will club the Bill No.4 & 5 and take it up together.

SRI R. CHENGA REDDY: (Minister for Technical Ecudation & Higher Education) Sir, I beg to move:

" That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C. Bill No.4 of 2008) (As passed by the Legislative Council) be taken into consideration. "

CHAIRMAN: Motion moved.

## చట్టబద్ధ తీర్మానము

**4. 2008,** ఆంధ్రప్రదేశ్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల ఆర్డినెన్సు
(2008/ఆర్డినెన్సు నెం.13 ) (నిరాకరించబడినది)

SRI NOMULA NARASIMHAIAH: Sir, I beg to move:

" That this House disapproves the Jawaharlal Nehru Technological Universities Ordinance, 2008 (A.P. Ordinance No.13 of 2008) promulgated by the Governor on 17th August, 2008. "

CHAIRMAN: The Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

**5. 2008,** ఆంధ్రప్రదేశ్ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల బిల్లు
(2008/ఎల్.ఎ.బిల్ నెం.5 ) (శాసన పరిషత్తు ఆమోదించిన విధంగా)
(ఆమోదించబడినది)

SRI R. CHENGA REDDY(Minister for Technical Ecudation & Higher Education): Sir, I beg to move:

" That he Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C. Bill No.5 of 2008) (As passed by the Legislative Council) be taken into consideration. "

CHAIRMAN: Motion moved. Now, I request the Hon'ble Minister to explain the objects and reasons of the Bills.

శ్రీ ఆర్.చెంగారెడ్డిః అధ్యక్షా, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 1972లోస్థాపించబడింది.The Act 16 of 1972. దీని ఉద్దేశం విద్యావకాశాలను మెరుగుపరచాలని, ప్రత్యేకంగా Engineering, technology, architecture and fine arts.

సా.6.30

ఆ యూనివర్శిటీకి సంబంధించి టీచింగ్, లెర్నింగ్ అండ్ రిసోర్సెస్, వివిధ ఫీల్డ్స్‌లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఇవన్నీ చేయడం జరుగుతోంది. Architecture and Fine Arts is a specialized subject. అది ఎక్కువ ప్రాముఖ్యత, ప్రాధాన్యత కలిగింది కాబట్టి ఈ Architecture and Fine Arts కు ఒక సెపరేటు యూనివర్శిటీ వుంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో, Urban planning, building services, interior designing, environmental planning, sculpture, animation, cinematography, graphics, visualization and painting లలో స్పెషలైజేషన్ చేయడానికి ఈ యూనివర్శిటీ ఉపయోగపడుతుందని, ఇది ప్రజోపయోగంగా ఉంటుందని ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. సెపరేటుగా ఏర్పాటు చేయబడిన ఈ Architecture and Fine Arts University యొక్క హెడ్ క్వార్టర్స్‌ను హైదరాబాదులో పెట్టడం జరుగుతోంది. అప్పుడు లెజిస్లేచర్ సెషన్‌లో లేదు కాబట్టి ఆర్డినెన్స్ తీసుకరావడం జరిగింది. దీన్ని బిల్లు రూపేణా ఇప్పుడు హౌస్‌లో ప్రవేశపెట్టింది. దీని యొక్క ప్రత్యేకత, ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని, దీన్ని గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇది అవసరం కాబట్టి, దీని మీద పెద్దగా చర్చ వుండదని నేను భావిస్తున్నాను.

అదే విధంగా ఈ జెయన్‌టియుకు సంబంధించి ఇంజినీరింగ్ టెక్నాలజీని సెపరేటు చేస్తూ, టీచింగ్, లెర్నింగ్ అండ్ రీసెర్చ్ లను అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేసింది. Jawaharlal Nehru Technological University is an affiliating University. ఈ యూనివర్శిటీ క్రింద number of Engineering Colleges, MBA, MCA, Pharmacy, Architecture కాలేజీలున్నాయి. వాటి ఇంపార్టెన్స్ పెరిగింది కాబట్టి 2008-09 లో మొత్తం ఈ యూనివర్శిటీ క్రింద వున్న కాలేజీల సంఖ్య 652కు పెరిగింది. భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక యూనివర్శిటీ క్రింద 652 కాలేజీలు వుండడం అన్నది నిజంగా మనకు గర్వకారణం . పరిపాలన సౌలభ్యత కోసం దీన్ని ప్రత్యేక యూనివర్శిటీగా చేయాలనే ఉద్దేశ్యంతో, High Power Committee constituted by the Government of Andhra Pradesh అన్ని విధాలా ఆలోచన చేసి, other regions of the State లో అంటే హైదరాబాదుతో పాటు, కాకినాడ మరియు అనంతపూర్ లలో ఇప్పటికే వున్న JNTU లను మూడు ప్రత్యేక యూనివర్శిటీలను చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా చేయడం జరిగింది. ముఖ్యంగా మీకు తెలుసు , తమిళనాడు రాష్ట్రంలో గల అన్నా యూనివర్శిటీని పరిపాలనా సౌలభ్యం కోసం రీజియన్‌వైజ్‌గా నాలుగు యూనివర్శిటీలుగా చేయడం జరిగింది. ఆవిధంగా చేయడం వల్ల యూనివర్శిటీ పరిపాలన బాగా జరుగుతోంది. మన రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం రీజియన్‌వైజ్‌గా ఏర్పాటు చేయబడిన ఈ యూనివర్శిటీలలో డిఫరెంట్ కోర్సెస్ పెట్టి అక్కడ ఇన్నోవేషన్, ఒక ప్రత్యేకతను కల్పించి, భారతదేశంలోనే హైదరాబాదు, కాకినాడ,అనంతపూర్ జెయన్‌టియులు పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తాయనే నమ్మకం వుంది. అందుకే ఈ బిల్లు తీసుకరావడం జరిగింది. కాబట్టి దీన్ని కూడా గౌరవ సభ్యులు ఎలాంటి డిస్‌కషన్ లేకుండా ఆమోదించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ కె. కళావెంకట్రావ్ (ఉనుకూరు): అధ్యక్షా, జెయన్‌టియు కు సంబంధించి మరో రెండు క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తూ మూడు యూనివర్శిటీలుగా విడదీయడం మంచిదే, ఈ బిల్లును మా పార్టీ తరపున స్వాగతిస్తున్నాం . అలాగే టెక్నికల్‌గా ఆర్కిటెక్చర్ మిగతా విభాగాలకు సంబంధించి ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేయడం కూడా మంచిదే . ఎన్ని ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వస్తే సమాజంలో అట్టడుగున వుండే వారికి అన్ని అవకాశాలు ఎక్కువగా వస్తాయి. మండలానికి ఒక ఇంజినీరింగ్ కాలేజీని పెట్టడం వల్ల ఈనాడు మనం ఏ కంట్రీకి పోయినా లక్షల కొలది మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వాళ్లే కనిపిస్తున్నారు. యూనివర్శిటీలను

పెంచుకుంటూ పోతున్నపుడు ఫ్యాకల్టీ గానీ, వేరే ఇతర జాబ్స్ విషయంలో గానీ రోస్టర్ మెయిన్‌టెయిన్ చేయడంలో ప్రభుత్వం స్ట్రిక్ట్‌గా వుండాలి. ఎడ్యుకేషన్ ఎప్పుడైతే పెరుగుతుందో అప్పుడు మనం సాంఘిక న్యాయం ఇవ్వవలసిన పరిస్థితి వుంటుంది. ముఖ్యంగా ఈ గవర్నమెంటు, సెమీ గవర్నమెంటులో అంటే కార్పోరేషన్స్‌లో రోస్టర్ మెయిన్‌టెయిన్ చేయడమనేది, సర్వీసు కమిషన్ ద్వారా నియామకాలు జరుగుతాయి కాబట్టి అది చక్కగా జరుగుతుంటుంది. అయితే యూనివర్శిటీ అనేసరికి, ఆటానమస్ బాడీ కాబట్టి, ప్రభుత్వ పర్యవేక్షణ జరుగుతోంది కాబట్టి అక్కడ రోస్టర్ మెయిన్‌టెయిన్ చేయడం లో అనేకమైన అవకతవకలు జరిగిన సంఘటనలు మేము చదువుకున్నపుడు చూశాం . తర్వాత వైజాగ్ లో కొంతమంది స్టూడెంట్స్ వచ్చి కలిసినపుడు కూడా తెలిసింది, still it is going on అన్నది తెలుస్తోంది. అందువల్ల యూనివర్శిటీలు పెట్టడమన్నదాన్ని మేము స్వాగతిస్తున్నాం, కానీ యూనివర్శిటీలో వుండే పాలక విభాగంలో, అదే విధంగా వైస్ ఛాన్సలర్స్ గానీ, రెక్టార్స్ గానీ, యూనివర్శిటీ రిజిస్ట్రార్స్ ను నియమించినపుడు ఈ సాంఘిక న్యాయమన్నది సమాంతరంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. గతంలో ఒక ప్రొఫెసర్‌ను నియమించాలన్నా, ఒక డాక్టరేట్ వున్న వ్యక్తిని నియమించాలన్నా, ఆయా వర్గాలలో అర్హత గల వారు లభ్యమయ్యే వారు కాదు, సాంఘిక న్యాయం చేయడానికి అవకాశం లేని పరిస్థితులుండేవి, విజ్ఞానం వుండే వారినే నియమించిన పరిస్థితులను చూశాం . కానీ ఇప్పుడు పిహెచ్‌డి లు, డాక్టరేట్స్ గల వారు అనేక వర్గాల నుంచి చాలా మంది లభ్యంగా వుంటున్నారు. వీళ్లందరికి మనం న్యాయం చేస్తే అవకాశాలు వస్తాయి. సాంఘిక న్యాయం అన్నది మనం ప్రత్యేకంగా చేయనక్కర్లేదు. అందువల్ల మంత్రిగారిని కోరేదేమంటే, పాత యూనివర్శిటీలలో గానీ, కొత్త యూనివర్శిటీలలో గానీ సక్రమంగా రోస్టర్ మెయిన్‌టెయిన్ అయ్యేలా చూడాలి . అదే విధంగా రిజిస్ట్రార్స్, రెక్టార్స్, మిగతా పాలక విభాగాలలో గానీ, వైస్ ఛాన్సలర్స్‌ను నియమించే సమయంలో సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇక్కడేదో మనం డిస్‌కస్ చేస్తున్నామన్నది గాకుండా, law ను తీసుకొచ్చేటపుడే దానికి కావలసిన జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటె చక్కగా జరుగుతుందని కోరుతూ, ఈ రెండు బిల్లులను తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాలుగో బిల్లుకు సంబంధించి కొన్ని అభ్యంతరాలు వున్నప్పటికీ, ఈ టెక్నాలజీకి సంబంధించి వారు చూపించిన పద్ధతుల్లో చూస్తే టెక్నాలజీ పరిస్థితి లేదు . దీంట్లో అదనంగా కొన్ని ఇబ్బందులున్నాయి. మంత్రిగారు దయచేసి గమనించవలసిందేమంటే, మీరు చెబుతున్నటువంటి పద్ధతుల్లో ఇది చిన్న బిల్లే . కానీ సెక్షన్-24(జె) ఒకసారి చూస్తే, అది స్పెసిఫిక్‌గా వుంది. Section-24(j) …. Fees to be charged for the courses of study, research, experimentation and practical training in the Constituent colleges and for admission to the examinations for degrees, diplomas and certificates of the University… ఇక్కడ మనం గమనించవలసిందేమంటే, ఫీజు ఛార్జ్ చేయడానికి వీలు బిల్లులోనే వుంటే అది కార్యరూపంలోకి వచ్చేసరికి, క్రింది స్థాయికి వచ్చేసరికి చాలా అగాధం ఏర్పడే ప్రమాదం వుంది.

సా.6.40

శ్రీ నోముల నర్సింహయ్య : మనం గమనించాల్సిందేమంటే, ఫీజు చార్జ్ చేయడానికి వీలుందనే విషయం బిల్లులోనే వుంటే అది కార్యరూపంలోకి వచ్చేటప్పటికి, రూల్స్‌లోకి వచ్చేటప్పటికి చాలా అగాధం ఏర్పడే ప్రమాదం మాత్రం వుంది. ఇది పేద విద్యార్థులకు గాని, ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులకు గాని చాలా ఇబ్బందికరమైన అంశంగా వుంటుందనేది నాకున్నటువంటి అభిప్రాయం. దీంట్లో సెక్షన్ 33 కి సంబంధించి కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి వుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కి సంబంధించి –"Every appointment made to

the services of the university, as constituted under the statutes, shall conform to such rule of reservation for Scheduled Castes, Scheduled Tribes and Backward Classes as may be made under the Statutes of the University except where the Government by general or special order exempts any category from its applicability keeping in view the general policy enunciated by the Government from time to time." అందుకని, ఇక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా ఖచ్చితంగా దెబ్బతినడానికి అవకాశం వుందనేది గమనించాలి. మన గోరంత సందిస్తే, పెద్ద సందు పెట్టడానికి బ్యూరోక్రాట్స్ ఏమాత్రం వెనుకాడరు, వాళ్లకుండే వెస్టెడ్ ఇంట్రస్ట్ వాళ్లకుంటుందనే విషయం మనం గమనించాల్సిన అవసరముంది. కాబట్టి, చట్టం చేసేటప్పుడే ఆ జాగ్రత్త తీసుకుంటే అది ఉపయోగకరంగా వుంటుంది, ఇది క్లారిఫై చేయవలసిన అవసరముంది.

ఇకపోతే, సెక్షన్ 34 కు సంబంధించి పెద్దలు చెంగారెడ్డి గారికి బాగా తెలుసు. ఏ రకమైన అజిటేషన్స్ లేకుండా వుంటాయా? పాపకే సొంత తల్లి పాలివ్వకపోతే, అరుపులు అరుస్తుంది, కానీ ఏ రకమైన అజిటేషన్స్ వుండకూడదనే ఒక ఆలోచనతో వున్నట్లుగా మాత్రం వుంది, ఇది చాలా ప్రమాదకరంగా వుందనే విషయాన్ని కూడా మీరు గమనించాలి. తరువాత, మీరొకసారి సెక్షన్ 27 చూడండి. "Where the arrears of any loan or advance granted by the University to any college or institution or person is not paid before the date specified therefor, the Council may, without prejudice to any other mode of recovery, issue a certificate for the recovery of the amount." అంటే రెవిన్యూ రికవరీ యాక్టు లాంటిది, ఇది న్యాయమౌతుందా? అంత చేసినా కావాల్సినటువంటి ఆర్థిక పరిపుష్టత లేకపోవడం వలనే అది చెల్లించలేని పరిస్థితి. దాన్ని కూడా మనం జబర్దస్తీగా నెత్తిన బండవేసేటువంటి పరిస్థితి వుంటే, అది అంత సవ్యంగా వుండదు. దానితోబాటు చిన్న టెక్నికల్ మిస్టేక్స్ The applicable to him under the Jawaharlal Technological University, Hyderabad. అని వుంది సెహ్రూ అనేది లేదు, హైదరాబాదు to which the college, in which he is studying అని వుంది. అందుకని నేను అనేదేమంటే, ఉద్దేశం మంచిదే... కానీ, ఈ లొసుగులన్నీ ఎటువైపు పోతాయి? క్లారిటీ లేకపోవడం వల్ల ఇప్పటికే యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు వచ్చి ఎవడికి డబ్బుంటే వాడూ, వాడి పిల్లలే బయటదేశాల్లో చదువుతున్నారు, ఎవడికి డబ్బుంటే వాడే అందలం మీదుంటున్నాడు. మన కాన్స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ ప్రకారంగా, కాన్స్టిట్యూషనల్ స్పిరిట్ ప్రకారంగా upliftment to the poor అనేది వుంది. వెల్ఫేర్ స్టేట్ మనది. వెల్ఫేర్ స్టేట్, అప్‌లిఫ్ట్‌మెంట్, సోషలిస్టు తరహా రాజ్యాంగం మనదైనప్పుడు, మరి ఈ రకమైనటువంటివి మిస్ కావడం వల్ల తప్పుడు అర్థం వచ్చేటువంటి పరిస్థితి వుంటుంది కాబట్టి, ఈ బిల్లులో వీటిని సరిచేస్తే ఉపయోగం వుంటుంది. లేకపోతే, మీరు వీటిని ఆలోచించకపోతే, ఖచ్చితంగా అది మీకూ, మాకూ అందరికీ తెలుసు.... నాకంటే, మినిస్టరు గారికి చాలా ఎక్కువ అనుభవం వుంది, అన్ని రకాలుగా ఇది ఎంతో కొంత పెద్ద వాళ్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా ఏర్పడుతుంది. నిరంకుశమైనటువంటి పద్ధతుల్లో, ప్రజాస్వామ్య హక్కులు లేనటువంటి పద్ధతుల్లో తయారవుతుంది. ఇది బేసికల్‌గా మీరు అర్థం చేసుకోవాలనేది, బిల్ నెం. 4 గురించి మా పార్టీ తరపున మా విజ్ఞాపన.

రెండవ అంశమేమంటే, బిల్లు నెం. 5. ఇది చాలా మంచి బిల్లు. ఎందుచేతనంటే, ఎటువైపు నుంచి చూసినా మంత్రి గారు చెప్పిన విధంగా దీన్ని ఆమోదించాల్సిందే. ఎందుకంటే, ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించింది కాబట్టి. మీరు బయటకు పోయి చదివారేమో గాని, నేను పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసే రోజుల్లో అయితే, ఈ ఎంబిఏ అంటే పచ్చ కర్పూరం లాంటిది, ఎంసిఏ అయితే లేనే లేదు, ఈ ఫార్మసీ కళాశాలలైతే దాదాపు అగుపడకపోయేది. దాదాపుగా 636 కాలేజీలయ్యాయి. ఈ ఇంజనీరింగ్ టెక్నాలజీకి

సబంధించినటువంటి ఇన్స్టిట్యూట్‌లకు వీటిని జోడించేసరికి అసలు కంటే, కొసరు తూకం ఎక్కువైంది. ఆ విధంగా అయిన తరువాత వారు చెబుతున్నది కరెక్టే. యాజమాన్యం విషయంలోగాని, నియంత్రణ విషయంలో గాని, దాని లోపాల విషయంలో గాని, పరిశీలన జరగడం లేదూ.... బాగుంది... కానీ, మీరు ఏమంటున్నారు? విశ్వ విద్యాలయాలు తయారు చేస్తామనంటున్నారు. ఇప్పుడే పెద్దలు కళా వెంకట్రావు గారు చెప్పారు. ఎవరైనా విశ్వ విద్యాలయాలు చేసినప్పుడు ఏమనుకుంటారు సార్? ఒక మంచి వైస్ ఛాన్సలర్ వస్తారు, వారి ద్వారా ఆ విశ్వ విద్యాలయానికి సంబంధించిన వాతావరణం గాని, భోధనా విషయాలలో గాని, అన్ని రకాలుగా బాగుంటుందని అనుకుంటారు. మీరు ఒకసారి కాకినాడ జెఎన్‌టియూకి సంబంధించి చూస్తే, ఎట్లా అపాయింట్ చేసారు అనే విషయాలు పత్రికల్లో తాటికాయంత అక్షరాల్లో వచ్చినా అది మీకేం పట్టదు. అందుకని నేనదేమంటే, మీకు కనీస ఆలోచన వుండాలి. ఇందులో నేనెవర్నో మావాళ్లను తీసుకువచ్చి పెట్టమనడం లేదు, మార్క్సిస్టు పార్టీ నాయకులను పెట్టమనడం లేదు. మేధావులను తీసుకువచ్చి పెట్టమని చెబుతున్నాను. మీరు ఆలోచించేటప్పుడైనా, కనీసం ఎవరున్నారు, ఏమిటనేది చూసుకోకపోతే ఎట్లా అవుతుంది?

సార్, మా విప్ గారు అప్పుడే, ఏడు గంటలకే అంత అలసిపోతే ఎట్లా? ఇంకా చాలా వుంది. పాపం బెంగాల్లో ఆయనపోయి, ఎంత ముట్టించినా దివిటీ వెలగలేదు. మళ్లీ జరిగిందేమంటే, బెంగాల్లో లాగా highly qualified వాళ్లను పెట్టడం కాదు. వాళ్లకు పర్మిషన్ ఇచ్చి మీరు పోటీ చేయండని చెప్పి, ఇన్‌సర్వీస్ వాళ్లను, యూనివర్సిటీ వాళ్లతో పోటీ చేపిస్తున్నారు. సోదరా! కిరణ్‌కుమార్ రెడ్డి గారూ.... మీరు రాజకీయాల్లోకి మేధావుల్ని ఆహ్వానించేవాళ్లు కాదు, మేతావులను ఆహ్వానించేవాళ్లు. అందుకనే, నేను చెప్పదలుచుకున్నదేమంటే, మీరు యూనివర్సిటీని మూడుగా విభజిస్తున్నారు..బాగుంది. ఆ విధంగా విభజిస్తున్నప్పుడు, మీరు ఆ రకమైనటువంటి ఎథికల్ విషయాల్లో కూడా వెనక్కు తగ్గకుండా వుంటే బాగుంటుంది. ఆ విషయాలను ఆలోచించమని మిమ్మల్ని కోరుతున్నాను. ఇప్పుడున్నటువటి పరిస్థితుల్లో, మీరు దీన్ని మూడు విభాగాలుగా చేసిన తరువాత, మేము అన్ని రకాలుగా రూపం కల్పిస్తామని చెబుతున్నారు. కానీ నాకు మాత్రం ఒక అనుమానం వస్తోంది సార్. మంత్రి గారు మొన్ననే చెప్పినారు–ఏమీ బాధపడాల్సిన పని లేదు, మేము డబ్బు గేదర్ చేసినాం , అన్నీ గేదర్ చేసినాం అని. మీరు ఉన్నత విద్యా ప్రమాణాలను పెంచడానికి, ఉన్నత విద్యను అన్వేషించి, ఇంకా అతి సూక్ష్మంగా లోపలికి పోవడానికి డాక్టరేట్లు, ఫిలాసఫర్లను తయారు చేయడమనేది ఈ యూనివర్సిటీల ఉద్దేశమైనప్పటికీ, దాంట్లో బోధనాసిబ్బంది లేరు.

మన కాలంలో బోధనా సిబ్బంది ఇంత దుర్మార్గంగా లేరు సార్. ఏదీ... అవర్లీ బేసిస్, ప్రొఫెసర్ మూడు గంటలు పనిచేయాలి, ఇంత తీసుకుని పోవాలి. బయట ఎక్కడో పనిలో వుంటాడు. అలాంటి వ్యక్తి, విద్యార్థులకోసం తన మేథస్సును మొత్తం పెట్టి, దాన్ని మొత్తానికి మొత్తంగా జీర్ణించుకుని, పిల్లలకు అర్థమయ్యే విధంగా చెబుతాడా? ఇది దారుణం కాదా? కాంట్రాక్టు బేసిస్‌లో, అభద్రతా భావంతో వున్న ప్రొఫెసర్లు వుంటే ఎట్లా విశ్వ విద్యాలయాల్లో టీచింగ్ వుంటుంది? మీ టీచింగ్‌కు సంబంధించి మీరు ఒక్కసారి కూడా ఆలోచించుకోరా? అందుకోసమని మీరు అటువైపు కూడా ఆలోచించండి. సార్, ఇల్లు అలకంగానే పండుగకాదు! అది మా కంటే ఎక్కువ మంత్రి గారికి బాగా తెలుసు, చాలా ప్రక్రియ వుంటుంది. ఏదో కాగితాల మీద ఇన్ని యూనివర్సిటీలు తెచ్చాం, అన్ని యూనివర్సిటీలు తెచ్చాం అనేది కాదు. మీరు బోధనా సిబ్బందికి సంబంధించి, ప్రొఫెసర్లకు సంబంధించి, ఇతర స్టాఫ్‌కు సంబంధించి, చూడాల్సిన పద్ధతుల్లో చూడకపోతే, మీరు మూడు చేసినా దండగే ఆరు చేసినా దండగే. అందుకని, మీరు ముందు ఈ నార్మ్స్‌ను అనుసరించి దయచేసి ఆ రకంగా వుండాల్సిన.....

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య గారిని త్వరగా ముగించాలని గౌరవ ఛైర్మన్ సూచించారు)

సార్, బిల్లులో కూడా మీరు తొందరపెడితే, ఇక ఎప్పుడు మాట్లాడనిస్తారు సార్? సార్, మీకు ఎలాబరేటివ్‌గా నేను ఒక్కసారి చెప్పాలనుకుంటున్నాను. నేను వయస్సులో చిన్నవాణ్ణి, మీరు కూడా చిన్నవారే. ఒకసారి ఆ లైబ్రరీలోకి పోయి చూడండి. బిల్లు మీద ఎంత మాట్లాడటం జరిగిందో. మా వాళ్లు మాట్లాడుతుంటే, మీరు ఇర్రిలెవెంట్ అంటున్నారు... లేదు... ఆ సబ్జెక్టుకు సంబంధించిన అన్ని అంశాలు గంటల తరబడి బిల్సును గురించి చర్చించిన దాఖలాలున్నాయి. కావాలంటే, మీరు తరువాత రోశయ్య గారిని ఒకసారి కన్సల్ట్ చేయండి. అందుకని మేమనేదేమంటే, ఈ రోజు యూనివర్సిటీలకు సంబంధించి ఈ పరిస్థితి వుంటే, నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అర్థించేదేమంటే, పునాది గట్టిగా లేకుండా గోడ నిలబడుతుందా? అది మా జానారెడ్డి గారికి బాగా తెలుసు, మా రోశయ్య గారికి బాగా తెలుసు. ఉపాధ్యాయులకు సంబంధించి, అసలు ఎం.ఇ.ఓ.లే లేరు, హెడ్‌మాస్టర్లే లేరు. అంతా ఎక్కడుందయ్యా? అంటే రాష్ట్రపతి గారి దగ్గరుంది, ఆ ఫైలు కదలడానికి కష్టమవుతుంది అన్నారు.

మిస్టర్ ఛైర్మన్: నర్సింహయ్య గారూ... మీరు స్కూల్సు గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒక్క నిమిషం. నేనెందుకు చెబుతున్నానంటే...పునాది గట్టిగా వుండాలంటున్నాను. ' పునాది గట్టిగా వుంటేనే, గోడ గట్టిగా వుంటుందిరా' అని మా నాన్న, మా అమ్మ ఎప్పుడూ చెప్పేవాళ్లు. అందుకనే, క్రింది స్థాయి చదువు ఆ రకంగా వుంటే, పైన ఎంత రంగులు పూసుకున్నా – పైన పటారం లోన లొటారం లాగా వుంటుందనే మాట ప్రభుత్వానికి సూటిగా చెప్పదలుచుకున్నాను. అందుకని, ఈ విద్యకు సంబంధించినటువంటిది ప్రభుత్వ బాధ్యత. మంత్రి గారు ఈ బిల్లు పెట్టారు, అది నేను కాదనడం లేదు. యూనివర్సిటీలకు సంబంధించిన బిల్లిది.
సా. 6.50

యూనివర్శిటీ బిల్లు ఇది. వీళ్లు యూనివర్శిటీకి ఎప్పుడు వస్తారు? క్రింద ఉన్నటువంటి ప్రాసెస్ కంప్లీట్ అయితే కదా పైకి వచ్చేది. క్రిందే లుకలుకలుంటే పైకి ఎప్పుడు వస్తాడు, మేధావి ఎప్పుడవుతాడు, డాక్టరేట్ ఎప్పుడు పొందుతాడు, అన్ని రకాలుగా ఆలోచించే వాడు ఎప్పుడవుతాడు? ఇది ఇర్రెలెవెంట్ అయితే నేను నా మాటలను వెనక్కి తీసుకుంటాను. ప్రభుత్వం ఆ కోణం వైపు నుండి కూడా ఆలోచించాలి. ఇంతకు ముందే చూసాము. జానారెడ్డి గారి బలం అటు నెడుతుంది, చదువుల తల్లి ఇటు నెడుతోంది. చదువుల తల్లికి జానారెడ్డి గారికి మధ్య ఉన్న గొడవ చూడలేక నేను ఇప్పుడు మాట్లాడుతున్నాను. రాష్ట్రపతి భవన్ పార్లమెంట్‌కు దగ్గరలోనే ఉంది. బిల్ నెం 4,5కి సంబంధించి నేను కేటగారికల్‌గా చెప్పాను. వీటి విషయంలో కూడా మంత్రి గారు ఖచ్చితమైన పద్ధతిలో క్లియర్ చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లా వెంకట్‌రెడ్డి(మునుగోడు): అధ్యక్షా, బిల్. నెం.4ను మేము ఆహ్వానిస్తున్నారు. మంత్రి గారు తెలియజేసినట్లుగా లలిత కళలు, వాస్తు శిల్ప శాస్త్రానికి చాలా ప్రాధాన్యత ఉంది. కాబట్టి ఆ యూనివర్సిటీని నెలకొల్పి మంచి సదుపాయాలను ఏర్పాటు చేస్తే, వారు స్వతంత్రంగా జీవించడానికి మంచి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. కాబట్టి అది నామక: యూనివర్శిటీ కాకూడదని, అన్ని సదుపాయాలు కల్పించాలని

కోరుతున్నాను. ఏ సదుద్దేశ్యంతో యూనివర్శిటీని నెలకొల్పుతున్నామో, అందులో చదివే విద్యార్థులు సంతృప్తి చెందేటట్లుగా ఉండాలని కోరుతున్నాను. ఇది ప్రథమ యూనివర్శిటీ కాబట్టి first impression is the best impression కాబట్టి ఆ యూనివర్శిటీని నెలకొల్పాలని కోరుతున్నాము. అధ్యక్షా, ఇక బిల్ నెం.5. ఇది చాలా ముఖ్యమైన బిల్. ఈ బిల్లును కూడా మేము సమర్థిస్తున్నాము. పరిపాలనా సౌలభ్యం కోసం జె.ఎన్.టి.యుని మూడు యూనివర్శిటీలుగా విభజించి, కాకినాడ, అనంతపురం, హైదరాబాద్‌లలో నెలకొల్పుతామని మంత్రి గారు చెప్పారు. దానికి సంబంధించి 652 కాలేజీలున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కువ కాలేజీలున్నాయి. అందువల్ల, హైదరాబాద్, రంగారెడ్డికి ఒక యూనివర్శిటీని పెట్టి, తెలంగాణాలో మరొక యూనివర్శిటీని నెలకొల్పితే బాగుంటుందని ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నాను. అది వెనుకబడిన జిల్లా అయిన నల్గొండలో పెడితే మంచిదే. వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాము. అందువల్ల నాలుగు యూనివర్శిటీలు పెడితే బాగుంటుందని కోరుతున్నాను. రంగారెడ్డి, హైదరాబాద్‌లలో ఎక్కువ కాలేజీలున్నాయి. ఇది సూపర్‌విజన్ కోసమే కాబట్టి, హైదరాబాద్ కేంద్రంగా ఒకటి, తెలంగాణాలో ఒకటి, రాయలసీమలో ఒకటి, కోస్తాలో ఒకటి పెడితే బాగుంటుంది. హైదరాబాద్ కాకుండా మూడు యూనివర్శిటీలు పెట్టాలని నా విజ్ఞప్తి. జనార్థన్ రెడ్డి గారు ప్రైవేట్ కాలేజీలను ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత ప్రైవేట్ కాలేజీలు వేగవంతం అయ్యాయి. ఇప్పుడు మరీ వేగవంతరం అయ్యింది. ఎవరడిగితే వారికి కాలేజీలనిచ్చేస్తున్నారు. వాటి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. అనుమతులిస్తున్నారు, అవి ఓపెన్ అవుతున్నాయి. కాని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండడం లేదు. కాలేజీలలో టీచర్స్ లేరు, ల్యాబ్స్ లేవు, బిల్డింగ్స్ లేవు. ఒక దగ్గర బిల్డింగ్స్ ఉంటే మరొక దగ్గర కాలేజీలు నడుపుతున్నారు. రకరకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. అజమాయిషీ కొరవడింది. యు.జి.సి రూల్స్ కూడా ప్రైవేట్ కాలేజ్ వాళ్లు అమలుచేయడం లేదు. మేనేజ్‌మెంట్ కోటాకు హద్దు లేదు. డబ్బు వసూలుకు నియంత్రణ లేదు. వాళ్ల ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ఒకొక్క కాలేజ్‌లో ఒక ఇంజనీరింగ్ సీట్‌కి అయిదు లక్షలు అడుగుతున్నారు. ఒకొక్క సంవత్సరం ఒకొక్క సబ్జెక్ట్‌కి డిమాండ్ వస్తుంది. మేనేజ్‌మెంట్ కోటాకు లిమిట్ ఉండాలి, రిజర్వేషన్ ఉండాలి. ఇవన్నీ పాటించడం లేదు. ప్రైవేట్ కాలేజీలలో ఎడ్యుకేషన్ క్వాలిటీ సరిగ్గా ఉండడం లేదు. విద్యార్థులకు చదువుకోవాలనే అభిలాష ఉంటుంది. ఎక్కడ తక్కువ ఫీజు ఉంటుందో అక్కడకు వెళ్తున్నారు. ప్రైవేట్ కాలేజీలకు అనుమతులిచ్చినా వాటి మీద నియంత్రణ తీవ్రతరం చెయ్యవలసిన అవసరం ఉందని, వీటన్నిటినీ పాటిస్తే కొంత ప్రయోజనం ఉంటుందని మంత్రి గారికి తెలియజేస్తూ ఈ బిల్లును సపోర్ట్ చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీషర్‌రావు(సిద్దిపేట): అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్ నెం. 4,5 ఉద్దేశ్యాలు మంచివే. కాని, అమలు చేసే విధానం బాగోలేదు. దాంట్లో కొన్ని మార్పులు చెయ్యవలసిన అవసరం ఉందని తెలుపుతున్నాను. ఈ యూనివర్శిటీలను ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే, పరిపాలన సౌలభ్యం, కాలేజీలన్నీ సక్రమంగా నడిచే విధంగా చూడాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. మంత్రి గారు ఇందాక రాష్ట్రంలో 652 కాలేజీలున్నాయని అన్నారు. అవి ఇంజనీరింగ్, ఎం.సి.ఏ, ఎం.బి.ఏ కాలేజీలు. ఈ 652 కాలేజీలలో ఒక్క తెలంగాణాలోనే 350 కాలేజీలు ఉన్నాయి. 350 కాలేజీలున్న తెలంగాణా ప్రాంతానికి ఒకే యూనివర్శిటీ పెట్టారు. 116 కాలేజీలున్న రాయలసీమలో ఒక యూనివర్శిటీ పెట్టారు, 189 కాలేజీలున్న ఆంధ్రాలో ఒక యూనివర్శిటీ పెట్టారు. ఏ విధంగా పెట్టారు? ఒక ప్రాతిపదిక అంటూ ఉండాలి కదా. మీరు కొత్తగా యూనివర్శిటీని ప్రారంభించాలనుకున్నప్పుడు, కాలేజీల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకున్నప్పుడు తెలంగాణాలో ఇంకొక రెండు యూనివర్శిటీలు వచ్చే అవకాశం ఉంది. లేదూ, జిల్లాల సంఖ్యను ప్రాతిపదికగా

తీసుకుంటే, నాలుగు జిల్లాలున్న చోట ఒక యూనివర్శిటీ ఇచ్చారు. తెలంగాణాలో పది జిల్లాలున్నాయి, ఆ ప్రాతిపదికన తెలంగాణాలో రెండు యూనివర్శిటీలు రావాలి. 350 కాలేజీలలో దాదాపు 200 కాలేజీలు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఉన్నాయి. మిగతా 150 కాలేజీలు తెలంగాణాలోని రిమోట్ ఏరియాస్‌లో ఉన్నాయి కనుక వాటి మీద ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి. వీలైతే ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపిస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంకొక యూనివర్శిటీని తెలంగాణాలో ప్రారభించవలసిన అవసరం ఉందని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్తున్నాను. తెలంగాణా వెనుకబడిందని, తెలంగాణాకి పెద్ద పీట వేస్తామని, తెలంగాణాకు ప్రయారిటీ ఇస్తామని అందరూ చెబుతున్నారు. దీనికి ఒక చరిత్ర ఉంది. 1972 వ సంవత్సరంలో JNTUని వరంగల్‌లో ప్రారంభించారు. అప్పుడు దానికి వి.సిగా నియామకం కాబడిన వ్యక్తి ఆంధ్రా ప్రాంతానికి చెందిన వాడు. వరంగల్ అంటే తెలంగాణా ప్రాంతం, వరంగల్‌లో నక్సలైట్లుంటారు, అది వెనుకబడిన ప్రాంతం, నేను అక్కడికి వెళ్లను, అది హైదరాబాదులోనే ఉంటేనే నేను వైస్ ఛాన్సలర్‌గా పనిచేస్తానంటే అప్పుడు JNTUని వరంగల్ నుండి హైదరాబాద్‌కి మార్చారు. ఆనాడు అది వరంగల్‌లో ఉండి ఉంటే ఇప్పుడు ఇంకొక యూనివర్శిటీ తెలంగాణాకు వచ్చేది. ఆనాడు వరంగల్‌లో ప్రారంభించబడిన JNTUని హైదరాబాద్‌కి తీసుకురావడం జరిగింది. ఉత్తర తెలంగాణాలో ముఖ్యంగా వరంగల్ లాంటి పెద్ద పట్టణంలో ఇంకొక యూనివర్శిటీని ప్రారంభించాలి. తెలంగాణా ప్రాంతానికి సమ న్యాయం చెయ్యాలని మేము అడుగుతున్నాము. కాలేజీల సంఖ్య చూసినా, జిల్లాల సంఖ్య చూసినా ఏ విధంగా చూసినా తెలంగాణా deserves one more University. గతంలో ఈ విషయాన్ని విస్మరించి ఇప్పుడు నేను చెప్పడం లేదు. ఈ ఆలోచన ప్రభుత్వానికి వచ్చినప్పుడు ఉన్నత విద్యా శాఖ అధికారులకు, ముఖ్యమంత్రి గారికి, పత్రికా ముఖంగా ఈ విధంగా చాలా సందర్భాలలో మేము చెప్పాము. తెలంగాణాకు అన్యాయం జరుగుతుంది, తెలంగాణాలో ఒక యూనివర్శిటీ రావాలి, ఒక ప్రాతిపదిక అంటూ లేకుండా జరుగుతుంది అని చెప్పాము. ఖచ్చితంగా ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి అని చెప్పినప్పటికీ ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. అందువల్ల మళ్లీ మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. మాకు హక్కు ఉంది. మా హక్కు ప్రకారం తెలంగాణాలో ఇంకొక యూనివర్శిటీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇంకొక విషయాన్ని కూడా ఆలోచించాలి. ఈరోజు JNTU హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్శిటీ విజయవాడ కేంద్రంగా పనిచేస్తుంది. JNTU పరిపాలనా సౌలభ్యం కోసం మూడు విభాగాలుగా విభజించినప్పుడు ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్శిటీని ఎందుకు మూడు విభాగాలుగా విభజించలేరని అడుగుతున్నాను.

రా.7.00

శ్రీ టి. హరీష్‌రావు : దానికి సంబంధించిన ఒక భాగాన్ని తెలంగాణా ప్రాంతంలోని హైదరాబాదులో ఎందుకు ప్రారంభించరు? ప్రతి సంవత్సరం పీజీకి సంబంధించిన అడ్మిషన్ల విషయంలో తెలంగాణాకు చెందిన విద్యార్థులు విజయవాడకు వెళ్లి నానా ఇబ్బందులు పడి, అక్కడ అడ్మిషన్లలో ఎన్నో అవకతవకలు జరిగినా చెప్పుకునే నాథుడులేక ఎన్నోసార్లు ఇబ్బంది పడుతున్నారు. ప్రతిసంవత్సరం తెలంగాణకు చెందిన మెడికల్ పీజీ పిల్లలు, మా దగ్గరకు వచ్చి వాళ్ల బాధలు చెప్పుకుంటూ వుంటారు – మాకు అన్యాయం జరిగింది అని. ఏదైనా ఒకే విధానముండాలి. తెలంగాణలో వున్న జెఎన్‌టియూ హెడ్ క్వార్టర్స్‌ను మూడు ముక్కలు చేసినప్పుడు, మరి ఆంధ్ర ప్రాంతంలో వున్న ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీని కూడా మూడు భాగాలుగా చేయండి. దేనికైనా

ఒకే ప్రాతిపదిక వుండాలి, ఒక్క జెఎన్‌టియూను మాత్రమే చేయడం సబబు కాదు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ విషయంలో కూడా ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

ముఖ్యంగా అధ్యక్షా, ఇంకా బాధాకరమైన విషయమేమంటే, అసలు యూనివర్సిటీల విషయంలోనే మాకు అన్యాయం జరిగింది. పోనీ, ఆ ఇచ్చిన యూనివర్సిటీకన్నా, తెలంగాణా వైస్ ఛాన్సలర్‌ను ఇచ్చారా అంటే, నాలుగు యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తే, నాలుగు యూనివర్సిటీలకు నలుగురు వైస్ ఛాన్సలర్లను ఆంధ్రా వాళ్లనే చేసారు కానీ, తెలంగాణా వాళ్లను ఒక్కరినీ చేయలేదు. ఇంత పెద్ద తెలంగాణలో మీకు ఎలిజిబుల్ వున్న ఒక్క వైస్ ఛాన్సలర్ కూడా కనపడటంలేదా? తెలంగాణలో ప్రాంతంలో ఇద్దరిని ఇచ్చారు. తెలంగాణా ప్రాంతంలో ఒకటి ఫైన్ ఆర్ట్స్ పెట్టారు పెడితే... నాలుగు యూనివర్సిటీల్లో తెలంగాణా.....

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మీరెవరన్నా మాట్లాడండి బ్రదర్. నేను కూర్చుంటాను. మేమేమన్నా తప్పు చెబితే తప్పు చెప్పానని చెప్పండి, మేము కూర్చుంటాము. ఇప్పుడు... నాలుగు యూనివర్సిటీల్లో తెలంగాణా వాళ్లకి ఒక్కరికైనా ఇవ్వరండీ? తెలంగాణా ప్రాంతంలో పుట్టి పెరిగిన వాళ్లు ఒక్కరు కూడా మీకు దొరకలేదండీ? మరి మాటల్లో చెబుతూ వుంటారు – తెలంగాణ ప్రాంతానికి పెద్ద పీట, తెలంగాణకు అన్నీ ఇస్తున్నాము అని. అసలు లెక్క ప్రకారం చూస్తే, 350 కాలేజీలకు రెండు యూనివర్సిటీలు రావాలి, అదీ రాలేదు. ఆ వచ్చిన ఒక్క యూనివర్సిటీకన్నా వైస్ ఛాన్సలర్‌ను తెలంగాణా వాళ్లకిచ్చారా అంటే, అదీ లేదు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీని డివైడ్ చేయరు. అసలు ఈ అడ్మిషన్స్ విషయంలో కూడా అవకతవకలు జరుగుతా వుంటాయి. ప్రతి సంవత్సరం కూడా మెడికల్ కౌన్సిలింగ్‌లో, ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌లో తెలంగాణా పిల్లలకు అన్యాయం జరుగుతూ వుంది. దీనివల్ల ప్రతిసంవత్సరం పిల్లలు బాధపడుతూ వున్నారు. ఏదైతే ఓపెన్ కాంపిటీషన్ 15 శాతం వుందో, అది ముందు ఫిలప్ చేయండి, 85 శాతం లోకల్ రిజర్వేషన్ కోటాను తరువాత ఫిలప్ చేయాలని సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం స్పష్టంగా చెబుతున్నప్పటికీ కూడా, ఇటు మెడికల్ కౌన్సిలింగ్‌లో, అటు ఇంజనీరింగ్ కౌన్సిలింగ్‌లో ముందు లోకల్ కోటా నింపుతావున్నారు. తద్వారా ముఖ్యంగా హైదరాబాదు నగరంలో ఏ పిల్లలైనా, తెలంగాణా పిల్లలు కావచ్చు, ఆంధ్రా పిల్లలు కావచ్చు, మారుమూల ప్రాంతంలో వుండే తెలంగాణా పిల్లలు కావచ్చు, హైదరాబాదులో చదువుకోవాలనేటువంటిది అందరికీ డ్రీముంటుంది. కానీ ఏమౌతుందంటే, మీరు ముందు 15 శాతం ఓపెన్ కాంపిటీషన్ ముందు ఫిలప్ చేయకపోవడం వల్ల, తెలంగాణా ప్రాంత పిల్లలు హైదరాబాదులో సీట్లు కోల్పోతున్నారు, లోకల్ కోటా క్రింద వాళ్లు వెళ్లిపోతున్నారు. మరి ఆ మెరిట్ ఓపెన్ కాంపిటీషన్‌లో ఫిలప్ చేయకపోవడం వల్ల తెలంగాణా ప్రాంతంలో చాలా మంది పిల్లలు తమ అవకాశాలను కోల్పోతున్నారు. మేము గతంలో, ఈ సంవత్సరం మెడికల్ కౌన్సిలింగ్ జరిగే సమయంలో అక్కడ ధర్నా, ఆందోళనా కార్యక్రమాలు చేసి, మా యొక్క ప్రొటెస్ట్‌ను కూడా టిఆర్ఎస్ పార్టీ పక్షాన చెప్పాం. ముఖ్యమంత్రి గారికి కూడా మెమొరాండం ఇస్తే, దాని మీదేదో ఉన్నతస్థాయి సమావేశం పెట్టామన్నారు, పెద్దలు హోం మంత్రి జానారెడ్డి గారు కూడా మరి ఆ సమావేశంలో పాల్గొని, టీవీలో కూడ చెప్పారు – మేము ఆ తప్పును గుర్తించాం, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ తప్పును సరిచేస్తాం అన్నారు. కొన్ని ఏళ్లుగా తెలంగాణాకు అన్యాయం జరిగింది. అదేదో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎందుకు చేస్తారు? ఈ విద్యాసంవత్సరం నుంచే దాన్ని ఎందుకు సరిచేయలేకపోయినారు? అని నేను అడుగుతావున్నాను. ఎన్ని రోజులు ఈ అవకతవకలు జరగాలని అడుగుతావున్నాం. అంటే తెలంగాణా విద్యార్థులు గాని, మేము గాని పోరాటం చేస్తే గాని, ఈ ప్రభుత్వం ఆ తప్పులను గుర్తించదు. అంటే, ఈ

తప్పులు ఇంకా ఎన్ని రోజులు జరగాలి? అందువల్ల మేము కోరతావున్నాం, ఈ ఇంజనీరింగ్ అడ్మిషన్స్ విషయంలో గాని, మెడికల్ కౌన్సిలింగ్‌లో గాని జరుగుతున్న అవకతవకలను వెంటనే సరిచేయాలి, తెలంగాణా విద్యార్థులకు న్యాయంగా రావాల్సినటువంటి సీట్లను కేటాయించాలి.....

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్‌రావు గారిని తమ ఉపన్యాసం త్వరగా ముగించాలని గౌరవ చైర్మన్ సూచించారు )

సార్.. ఒక్క నిమిషం సార్. మేమేమీ తప్పులు చెప్పడం లేదు కదా సార్. చాలా వాస్తవాలు సార్ – I am related to the subject only. మేమేమీ ఇతర విషయాలు కూడా చెప్పడం లేదు. అందువల్ల ఈ అడ్మిషన్స్ విషయంలో కూడా దీన్ని రెక్టిఫై చేయాలని, వైస్ ఛాన్సలర్ల విషయంలో కూడా కనీసం తెలంగాణా ప్రాంతంలో వుండే యూనివర్సిటీలకు, తెలంగాణా వైస్ ఛాన్సలర్లని నియమించాలని కోరుతున్నాం. ఉదయం ట్రిబుల్ ఐటీకి సంబంధించి ఒక క్వశ్చన్ వుండింది. యాక్చువల్‌గా దాన్ని మాట్లాడలేకపోయినాము గాని, ట్రిబుల్ ఐటీ వైస్ ఛాన్సలర్‌ను కూడా ఇంకా నియామకం చేయలేదు, కానీ ట్రిబుల్ ఐటీ యూనివర్సిటీనైతే తీసుకువెళ్లి కడపలో పెట్టుకున్నారు. స్టేట్ హెడ్‌క్వార్టర్‌లో పెట్టాల్సిన యూనివర్సిటీని తీసుకుపోయి కడపలో పెట్టారు. సరే యూనివర్సిటీని అక్కడ పెడితే పెట్టారు గాని, కనీసం దాని వైస్ ఛాన్సలర్‌నన్నా తెలంగాణా వాళ్లను నియమించాలి, తెలంగాణా వారికి న్యాయం చెయ్యాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదేవిధంగా అధ్యక్షా, ఇకపోతే ఇంజనీరింగ్ కాలేజీలు గురించి కూడా ఆలోచన చేయాలి. ఏదైతే జెఎన్‌టియూ ఇంజనీరింగ్ కాలేజీ... వేరే సబ్జెక్టు కాదు. ఈ రోజు రాయలసీమ ప్రాంతంలో అనంతపురంలో జెఎన్‌టియూ కాలేజీ ఇంతకుముందు నుంచే వుండేది. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, కడపలో ఒక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టుకున్నారు. సరే నాలుగు పెట్టుకోవచ్చు. వారు ముఖ్యమంత్రి గారు, పెట్టుకోవచ్చు, మేమేం దాన్ని వ్యతిరేకించడం లేదు. నాలుగు జిల్లాలున్న రాయలసీమలో ప్రభుత్వ పరంగా రెండు ఇంజనీరింగ్ కాలేజీలు అయిపోయాయి. మా తెలంగాణాలో పది జిల్లాలున్నాయి, అదేవిధంగా మాకూ ఒక ఐదు ఇంజనీరింగ్ కాలేజీలుకావాలి, మాకూ సమన్యాయం చేయండి, మా వాటా మాకివ్వండి అని చెప్పి అడుగుతా వున్నాను. మరి ఇదెక్కడి పద్ధతి. మీరు రెండవది తీసుకున్నారు, మిమ్మల్ని మేం వ్యతిరేకించడం లేదు. నాలుగు జిల్లాల్లో అనంతపూర్, కడపలో రెండు ఇంజనీరింగ్ కాలేజీలైనప్పుడు, మా తెలంగాణా పది జిల్లాల్లో అయిదు వుండాలి కదా అధ్యక్షా! ఇది ఎక్కడా కూడా పాటించడం లేదు. ఏదైనా కూడా పది జిల్లాలను ఒకే గాటన, నాలుగు జిల్లాలను ఒకే గాటన కలపడం వల్ల, ముఖ్యంగా తెలంగాణా ప్రాంత విద్యార్థులు చాలా తీవ్రంగా నష్టపోతావున్నారు. ఈ నష్టపోయినటువంటి మూడు ఇంజనీరింగ్ కళాశాలలను కూడా తెలంగాణా ప్రాంతంలో మళ్లా కేటాయించాలని, యూనివర్సిటీలను కూడా ఇక్కడ ఏర్పాటుచేయాలని, ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీని కూడా డివైడ్ చేసి, తెలంగాణా కేంద్రంగా ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీని పెట్టాలని, తెలంగాణా యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను తెలంగాణా వాళ్లనే నియమించాలని మీ ద్వారా మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మురళి మోహన్(ఎచ్చర్ల) : అధ్యక్షా, ఈ రోజు ఈ బిల్లు నెంబర్లు 4, 5 చాలా మంచి ఉద్దేశాలతో పెట్టడం జరిగింది. ముఖ్యంగా, ఈ 3 జెఎన్‌టియూలకు సంబంధించి, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఈ రోజు ప్రపంచంలోనే ఒక మంచి యూనివర్సిటీగా గుర్తింపు పొందింది. ఈ రోజు భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా, ఈ రాష్ట్రంలో 652 కాలేజీలు ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు

జరుగుతున్నాయి. దగ్గరదగ్గరగా రెండు లక్షల సీట్లు కూడా భర్తీ అవుతున్నాయి. మరి భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ రోజు సాంకేతిక విద్య ఈ రాష్ట్రంలో డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు వచ్చిన తరువాత పుంజుకోవడం జరిగింది. అదేవిధంగా, పరిపాలనా సౌలభ్యం కోసం కాకినాడలో, అనంతపూర్‌లో, హైదరాబాద్‌లో కూడా యూనివర్సిటీలు మూడు ప్రారంభించడం జరిగింది. చాలామంది స్టూడెంట్స్ సర్టిఫికెట్ల కోసం హైదరాబాదు రావడానికి వారు ఇబ్బందిపడుతున్నారు, అవే కాకుండా, టీచింగ్‌కు సంబంధించి, ఇంజనీరింగ్‌లో ప్రొఫెసర్లు ఒక కాలేజీ నుంచి మరొక కాలేజీకి వెళ్లి ఇన్స్పెక్షన్స్ చేయడం మొదలైన పరిపాలనా ఇబ్బందులు వుండటం వల్ల, ఈ రోజు ఐటీ ఎంతగా వచ్చినా కూడా, అన్ని విధాలా మూడు ప్రాంతాలకు యూనివర్సిటీలివ్వాలని ఈ రోజు జె.ఎన్.టి.యూ.ని ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, ఈ రోజు డా.. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యంగా బీసీ విద్యార్థులందరికీ, రమారమి రు. 400 కోట్లు ఈ టెక్నికల్ ఎడ్యుకేషన్ మీద ఖర్చుపెట్టడం జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేదు. ఈ రోజు రాజశేఖర్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం వల్ల, మన ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే అగ్రగామిగా వుంటుందని తెలియజేస్తున్నాను. ఇది చాలా మంచి నిర్ణయం. ఈ టెక్నికల్ యూనివర్సిటీలు ఎక్కువవ్వడం, ఇంజనీరింగ్ యూనివర్సిటీలు ఎక్కువవ్వడం వల్ల, ఈ రోజు ప్రతి పల్లెటూర్లో కూడా, ప్రతి ఇంట్లో ఒక ఇంజనీరింగ్ చదివే విద్యార్థి వుండే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు రు. 30 వేలు, మెడికల్ స్టూడెంట్స్‌కు రు. 65 వేలు, ఎంబిఏ, ఎంసీఏ చదివే విద్యార్థులకు, బీసీ విద్యార్థులకు ఫీజు – రీఇంబర్స్ చేయడం జరుగుతూ వుంది. ఈ బిల్లు పెట్టడం వల్ల వీసీలైతేనేమి, రిజిస్ట్రార్‌లైతేనేమి, టెక్నికల్ అయితేనేమి, అన్నీ చూసుకున్నా సామాజిక న్యాయం, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చూసి అందరికీ సమన్యాయం చేయడం జరుగుతుంది. టీచింగ్ స్టాఫ్‌లో కూడా చాలా మందికి అవకాశాలు వచ్చి సమన్యాయం జరుగుతోంది. ఏవిధంగా చూసినా, అన్ని విధాలా ఈ బిల్లు బాగా ఉపయోగకరం, దీన్ని నేను సమర్థిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, బిల్లు నెంబరు 4 మరియు 5 లో, ముందుగా బిల్లు నెంబరు 5 గురించి మాట్లాడతాను. ఇప్పుడున్నటువంటి జెఎన్‌టియూ పరిధిలో మొత్తం 636 కాలేజీలు వచ్చాయి కాబట్టి, వాటిని విభజించి మూడు విశ్వవిద్యాలయాలుగా మారిస్తే బాగుంటుందనే ఆలోచన రావడం చాలా సంతోషం. మరి, యూనివర్సిటీలు వచ్చినపుడు, దానికి సంబంధించిన మౌళిక వసతుల కల్పన, అనుభవం గలిగిన సిబ్బంది, దానికి కావాల్సినటువంటి నిధులపై మనం దృష్టి పెట్టవలసి వుంటుంది. ఈ రోజు నిజామాబాద్‌లో వున్నటువంటి తెలంగాణ యూనివర్సిటీ గాని, నల్గొండలో వున్నటువంటి యూనివర్సిటీ గాని, ఈ విధంగా చాలా ఉదాహరణలున్నాయి.

రా. 7.10

ఉదాహరణలు చాలా వున్నాయి, ఈ విశ్వ విద్యాలయాలకు సరైన నైపుణ్యమున్న సిబ్బంది లేక దయనీయమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎందుకంటే , నిజామాబాద్ యూనివర్శిటీ ప్రారంభం చేసి దాదాపు రెండు సంవత్సరాలవుతున్నా ఈ నాటికి కూడా అక్కడ సరైన సిబ్బంది లేరు కనుక సిబ్బంది విషయం గూర్చి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ప్రైవేట్ మెడికల్ కాలేజీలో వున్న సిబ్బంది కాని, గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో వున్న సిబ్బందిని కాని , గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో వున్న సిబ్బందిని కాని కొత్తగా వస్తున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యం ఎక్కువ వేతనాలు ఇస్తామని ఆశ చూపి తీసుకువెళ్ళుచున్నవంటి పరిస్థితి వున్నది. ఇప్పటికి కూడా, ఎంసెట్‌లో టాప్ ర్యాంక్స్ వచ్చిన వారు రీజనల్

ఇంజనీరింగ్ కాలేజీల్లో, గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజీలనే మొదట ప్రిఫర్ చేసి చేరుతున్నటువంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. గత 7,8 సంవత్సరాల నుండి మన రాష్ట్రంలో సాంకేతిక రంగానికి సంబంధించిన విద్యార్థులు విశేషమైన ప్రతిభ కనబరుస్తున్నారు. రాష్ట్రానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు, ఐటీ విద్యార్థులు , మెడికల్ విద్యార్థులు అనేక దేశాల్లో మన రాష్ట్రం యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నటువంటి విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. కొత్తగా పెట్టే యూనివర్శిటీల్లో నైపుణ్యం కల సిబ్బంది యొక్క అవసరం చాలా వుంటుంది. దీనిపై కూడా దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరమున్నది. ప్రైవేట్ కళాశాలల్లో సిబ్బందికి శాలరీలు బాగా వున్నాయి. గవర్నమెంట్ కాలేజీల్లో వున్న సిబ్బంది పైన కూడా ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించి వారికి ఏ రకమైన శిక్షణ ఇద్దాం, ప్రత్యేకమైన కోర్సులు ఏ రకంగా పెడదాము , ఎక్కడ నుండి తీసుకుందాం అనే విషయాలతోపాటు స్పెషల్ రిక్రూట్‌మెంట్ విషయంలో కూడా ఆలోచన చేయవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదే విధంగా టాలెంట్ వున్న సిబ్బందిని రక్షించుకోవలసిన అవసరమున్నది. ఈ రోజు వున్నటువంటి జెఎన్‌టీయుని మూడు భాగాలుగా విభజించారు. చాలా సంతోషం. కాకినాడ, అనంతపురంలో ఏవైతే కొత్తగా పెడుతున్నామో అలాగే కరీంనగర్ జిల్లా జగిత్యాలలో వున్నటువంటి కొండగట్టు ఇంజనీరింగ్ కళాశాలను కూడా ఒక యూనివర్శిటీగా తెలంగాణాలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయవలసిన అవసరముందని ఈ సందర్భంగా కోరుతున్నాను. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను కూడా కలిపి రాయలసీమ జిల్లాలకు ఒక యూనివర్శిటీని పెట్టాం. అదే విధంగా 7, 8 ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి కాకినాడలో ఒక యూనివర్శిటీని పెడుతున్నాము. కాబట్టి సుమారు 10 జిల్లాలు వున్న తెలంగాణలో కూడా జగిత్యాలలో వున్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలను యూనివర్శిటీగా మార్చడానికి జీవన్‌రెడ్డి గారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తెలంగాణ జిల్లాల్లో కూడా మరో టెక్నికల్ యూనివర్శిటీని ఏర్పాటు చేయవలసిన అవసరముందని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా, ఈ రోజు కొత్తగా వచ్చే మూడు యూనివర్శిటీలకు పేర్లు పెట్టడం జరిగింది. హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌లో వున్న టెక్నికల్ యూనివర్శిటీకి జవహర్‌లాల్ నెహ్రూ పేరు పెట్టండి. అనంతపురం, కాకినాడలో వున్నటువంటి యూనివర్శిటీలకు అక్కడున్నటువంటి ప్రముఖులకు సంబంధించిన పేర్లు పెట్టవలసిందిగా నేను ఎమండ్‌మెంట్స్ ఇచ్చాను. ఉదాహరణకు, కాకినాడ యూనివర్శిటీకి అల్లూరి సీతారామ రాజు పేరు కాని, అనంతపురంలో వున్న యూనివర్శిటీకి విశ్వేశ్వరయ్య గారి పేరు కాని లేకపోతే ఈ రాష్ట్రంలో వున్న అనేకమంది ప్రముఖుల్లో ఎవ్వరో ఒకరి పేరును పెట్టవచ్చు. అదే విధంగా ఆర్కిటెక్చర్ యూనివర్శిటీని కూడా జవహర్‌లాల్ నెహ్రూ పేరు మీద పెడుతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ పేరు మీద ఇప్పటికే ఒక యూనివర్శిటీ వున్నది. ఇప్పటికే ట్రిబుల్ ఐటీకి సంబంధించి రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వ విద్యాలయం అని పేరు పెట్టారు. ఎంతవరకూ ఈ రెండు కుటుంబాలకు సంబంధించిన పేర్లు తప్ప మన రాష్ట్రానికి సంబంధించిన సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరు కాని, విశ్వేశ్వరయ్య గారి పేరు కాని, స్వాతంత్ర్య సమర యోధులైన అల్లూరి సీతారామరాజు గారి పేరు కాని , తెన్నేటి విశ్వనాథం గారి పేరు కాని, గౌతు లచ్చన్న గారి పేరు కాని లేకపోతే నీలం సంజీవరెడ్డి గారి పేరు కాని, సంజీవయ్య గారి పేరు కాని ఈ రకమైన పేర్లను పెట్టవలసిన అవశ్యకత ఎంతైనా వుందని చెపుతూ అనంతపురంలో వున్నటువంటి యూనివర్శిటీకి అదే పేరు, కాకినాడలో వున్నటువంటి యూనివర్శిటికి అదే పేరు పెట్టడం వల్ల ప్రజల్లో చాలా కన్ఫ్యూజన్ వస్తోంది కాబట్టి విభజించినప్పుడు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుచున్నాను. జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ అనే విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాం. దీనికి కూడా జవహర్‌లాల్ నెహ్రూ పేరు పెట్టారు. ఒక కుటుంబానికి సంబంధించి ఎన్ని యూనివర్శిటీలుంటాయి? ఉదాహరణకు విశ్వకర్మ వృత్తులకు సంబంధించినటువంటి కమ్మరికాని, వడ్రంగి కాని, శిలా శిల్పం కాని ట్రెడిషనల్‌గా ఈ ఆర్కిటెక్చర్‌కు సంబంధించిన వృత్తులు మన రాష్ట్రంలో వున్నాయి. కాబట్టి

ఆర్కిటెక్చర్ విశ్వ విద్యాలయానికి విశ్వకర్మ విశ్వ విద్యాలయం అని పేరు పెట్టండి. లేకపోతే ఆ నాడు 'మయ ' సభను నిర్మాణం చేసినటువంటి మాయుని పేరును పెట్టండి. లేక పోతే స్వామి వివేకానంద ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం అని పెట్టండి. కొత్తగా పెట్టే మూడు, నాలుగు యూనివర్శిటీలన్నింటికి జవహర్‌లాల్ నెహ్రూ పేరే పెడుతున్నారు. ఇదెక్కడ అన్యాయం? ప్రజల్లో కన్‌ఫ్యూజ్ వస్తోంది. రాజీవ్ గాంధీ గారి పేరు, జవహర్‌లాల్ నెహ్రూ పేరు, ఇందిరాగాంధీ పేర్లను ఈ ప్రభుత్వం ప్రారంభించే అన్ని ప్రాజెక్టులకు, అన్ని యూనివర్శిటీలకు, అన్ని పథకాలకు పెడుతున్నందువలన వినడానికే విడ్డూరంగా వుంది. ప్రజలు అసహ్యాయించుకునే పరిస్థితి వస్తోంది. ఆ నాయకుల మీద అందరికి గౌరవం వుంది కాని పదే పదే అయిన దానికి, కాని దానికి అవే పేర్లు పెడితే ప్రజలు అసహ్యాయించుకుంటారు.

( కాంగ్రెస్ పార్టీ శాసల సభ్యుల అంతరాయం.)

కాబట్టి ప్రభుత్వం కొత్తగా పెట్టే ప్రాజెక్టులకు ,పథకాలకు , యూనివర్శిటీలకు తెలుగు వారి పేర్లు తెలుగు ఆత్మ గౌరవానికి సంబంధించిన కొంత మంది పేర్లను పెట్టవలసిందిగా కోరుతూ, నేను ఇచ్చిన ఎమండ్‌మెంట్స్‌ను అంగీకరించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు మిత్రులు వెంకటరావు గారు, నోముల నరసింహయ్య గారు, కిషన్ రెడ్డి గారు , వెంకటరెడ్డి గారు, హరీష్ గారు, మురళీ గారు నాలుగు మరియు ఐదు బిల్లుల మీద మాట్లాడి , వారి సూచనలు, సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా కళా వెంకట్రావు గారు మాట్లాడుతూ కొత్తగా పెట్టే యూనివర్శిటీలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ ఇంప్రూవ్ చేయవలసిన అవసరముందన్నారు. జెఎన్‌టియు, హైదరాబాద్ యూనివర్శిటీకి ఏ విధంగా అయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫ్యాకల్టీ అభివృద్ధి చేశామో అదే విధంగా కాకినాడ యూనివర్శిటీకి కాని, అనంతపురం యూనివర్శిటీకి కాని అదే విద్యా ప్రమాణాలతో తప్పక అభివృద్ధి చేయడం జరుగుతొందని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. తరువాత సామాజిక న్యాయం కలుగచేయాలన్నారు. ఇప్పటికే ఎన్నో యూనివర్శిటీలు పెట్టి సామాజిక న్యాయం కలుగచేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా నెరవేరస్తున్నాం. గౌ. ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అన్ని విధాల ఆలోచన చేసి రోస్టర్ మేయిన్‌టెనెన్స్‌లో కాని, సామాజిక న్యాయం కలుగచేయడంలో కాని చిత్తశుద్ధితో పనిచేస్తున్నారనే విషయాన్ని సభకు తెలియచేస్తున్నాను. శ్రీ నోముల నరసింహయ్య గారు మాట్లాడుతూ - he has mentioned about the Rule of Reservation - Section 27 (1) Subject to the provisions of this Act and Statutes. నోముల నరసింహయ్య గారు ఇక్కడ లేరు. The Executive Council has powers under section 12 to determine and regulate the policies of the University. అధ్యక్షా, Now, Reservation is not applicable for the post of Professors as per the Guidelines of University Grants Commission. This is applicable all over India. However, reservations will be applicable for all other teaching posts, non-teaching posts. కాబట్టి వారు అడిగిన దానికి సమాధనం కూడా చెప్పడం జరిగింది. ఇంకా, హరీష్ గారు మాట్లాడుతూ, ఇన్ని కాలేజీలు తెలంగాణలో వున్నాయి, మూడు యూనివర్శిటీలే పెట్టారు, హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో మరొక యూనివర్శిటీ పెట్టవలసిన అవసరముందన్నారు. వారికి తెలుసు. రాజకీయంగా మాట్లాడితే నేనేమి సమాధానం చెప్పలేను కాని నిజంగా చూచినప్పుడు, హైదారాబాద్ జెఎన్‌టీయుకి దేశంలో ఎంత పేరు ప్రఖ్యాతులున్నాయో వేరే చెప్పనవసరం లేదు. ఎన్ని కాలేజీలున్నా, హైదరాబాద్‌లోనే హైదరాబాద్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్స్ వున్నాయి కాబట్టి జెఎన్‌టీయు హైదరాబాద్‌లోనే వుంది కనుక అన్ని విధాల ఈ కాలేజీలను కంట్రోల్

చేయడానికి, మానిటరింగ్ చేయడానికి , కొత్త కోర్సులు ఏవైనా ఇన్నోవేషన్ చేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి కూడా వీలవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రా. 7.20

కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ యూనివర్శిటీకి జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ పేరు పెట్టారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ గారు మన దేశానికి ప్రధానమంత్రిగా పనిచేసి అంతర్జాయంగా 'ది ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా' అనే పేరును సంపాదించుకున్న మహనీయుడు. ఆయన పేరుతో నెలకొల్పిన జవహర్‌లాల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నేడు దేశంలో ప్రథమస్థానం సంపాదిచుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. అందుచేత జెఎన్‌టియు, అనంతపురం జెఎన్‌టియు, కాకినాడ అనే పేర్లు పెట్టడం సబబుగా అనిపించి, అన్ని విధాలుగా అలోచించి ఈ పేరు పెట్టడం జరిగింది. యూనివర్శిటీ యొక్క గుడ్‌విల్ కూడా ఉపయోగపడుతుంది. Centre of Excellence in each JNTU. Centre of Excellence ను అభివృద్ధి చెయ్యడం కోసం ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుంది. కాబట్టి, ఈ జెఎన్‌టియుకి అందరు బలపరిచారు, స్వాగతించారు. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించమని గౌరవ సభ్యులను కోరుతూ ముగిస్తున్నాను.

CHAIRMAN: The question is:

" That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C. Bill No.4 of 208) (As passed by the Legislative Council) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause - 2**

CHAIRMAN: The question is:

" That the Clause - 2 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause 2 was added to the Bill.

**Non-Official Amendment for Clause-3:**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That in sub-clause (1) of Clause 3 for the words "Jawaharlal Nehru Architecture and Fine Arts University" **Substitute** with the words "Vivekananda Architecture and Fine Arts University or Maya Architecture and Fine Arts University"

CHAIRMAN: The non-official amendment moved. The question is:

" That in sub-clause (1) of Clause 3 for the words "Jawaharlal Nehru Architecture and Fine Arts University" **Substitute** with the words "Vivekananda Architecture and Fine Arts University or Maya Architecture and Fine Arts University"

(PAUSE)

The Motion was negatived and the non-official amendment was lost.

**Clause - 3:**

CHAIRMAN: The question is:

" That Clause - 3 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause - 3 was added to the Bill.

**Non-Official Amendment for Clause - 4:**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That Add the following as item (xxiii) to sub-clause (2) of Clause 4:
' (xxiii) to study indigenous, traditional architectural forms of India with a view to sustain and further ancient architecture.' "

CHAIRMAN: The non-official amendment moved. The question is:

" That Add the following as item (xxiii) to sub-clause (2) of Clause 4:
' (xxiii) to study indigenous, traditional architectural forms of India with a view to sustain and further ancient architecture.' "

(PAUSE)

The Motion was negatived and the non-official amendment was lost.

**Clause - 4:**

CHAIRMAN: The question is:

" That Clause - 4 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause 4 was added to the Bill.

**Clauses 5-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title:**

CHAIRMAN: The question is:

" That Clauses 5-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 5-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI R. CHENGA REDDY(Minister for Technical Edcuation and Higher Education): Sir, I beg to move:

" That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C. Bill No.4 of 2008) (As passed by the Legislative Council) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008 (L.C. Bill No.4 of 2008) (As passed by the Legislative Council) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**Statutory Resolution:**

CHAIRMAN: The question is:

" That this House disapproves the Jawaharlal Nehru Technological Universities Ordinance, 2008 (A.P. Ordinance No.13 of 2008) promulgated by the Governor on 17th August, 2008. "

(PAUSE)

The Motion was negatived and the statutory resolution was lost.

CHAIRMAN: The question is:

" That the Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C. Bill No.5 of 2008) (As passed by the Legislative Council) be taken into consideration. "

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause - 2:**

CHAIRMAN: The question is:

" That the Clause - 2 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause - 2 was added to the Bill.

**Non-Official Amendment for Clause - 3:**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That Add the following as item (a) to sub clause (1) of Clause 3:

'(1)(a) the University with Hyderabad as Headquarters will have the original name Jawaharlal Nehru Technological University;

the University with Kakinada as Headquarters will be named as Alluri Seetharamaraju Technological University;

the University with Anantapur as Headquarters is called as Mokshagundam Visheshwaraiah Technological University.' "

CHAIRMAN: Non-Official amendment moved. The question is:

" That Add the following as item (a) to sub clause (1) of Clause 3:

'(1)(a) the University with Hyderabad as Headquarters will have the original name Jawaharlal Nehru Technological University;

the University with Kakinada as Headquarters will be named as Alluri Seetharamaraju Technological University;

the University with Anantapur as Headquarters is called as Mokshagundam Visheshwaraiah Technological University.' "

(PAUSE)

The Motion was negatived and the non-official amendment was lost.

**<u>Clause - 3:</u>**

CHAIRMAN: The question is:

" That Clause - 3 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause - 3 was added to the Bill.

**<u>Clauses 4-10:</u>**

CHAIRMAN: The question is:

" That the Clauses 4-10 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 4-10 were added to the Bill.

**<u>Non-Official Amendment for Clause - 11:</u>**

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

" That Add the words 'with proven track record' after the words 'four eminent persons' in sub clause (1) (vi) of Clause 11. "

CHAIRMAN: The non-official amendment moved. The question is:

" That Add the words 'with proven track record' after the words 'four eminent persons' in sub clause (1) (vi) of Clause 11. "

(PAUSE)

The Motion was negatived and the non-official amendment was lost.

**<u>Clause - 11:</u>**

CHAIRMAN: The question is:

" That the Clause - 11 do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clause 11 was added to the Bill.

**<u>Clauses 12-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title:</u>**

CHAIRMAN: The question is:

" That the Clauses 12-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was adopted and the Clauses 12-47, Schedules, Clause 1, Enacting Formula & Long Title were added to the Bill.

SRI R. CHENGA REDDY(Minister for Technical Education and Higher Education): Sir, I beg to move:

" That the Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C. Bill No.5 of 2008) (As passed by the Legislative Council) be passed. "

CHAIRMAN: Motion moved. The question is:

" That the Jawaharlal Nehru Technological Universities Bill, 2008 (L.C. Bill No.5 of 2008) (As passed by the Legislative Council) be passed. "

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House was adjourned at 7.26 p.m., to meet again at 8.30 a.m., Friday the 5th September, 2008)